అదృశ్య ప్రపంచం గూర్చి లేఖనములు ఏమి చెప్తున్నాయి?

దాని సంగతులు.

# పరలోక సంబంధమైనది

మైఖేల్. యస్. హైజర్

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| **మొదటి అధ్యాయం** | : | లేఖనములను విశ్వసించుట |
| **రెండవ అధ్యాయం** | : | అదృశ్య ప్రపంచము: దేవుడు మరియు దైవములు |
| **మూడవ అధ్యాయం** | : | ఒకప్పుడు వున్న రాజులు మరియు భవిష్యత్ రాజులు |
| **నాలుగవ అధ్యాయం** | : | దైవిక తిరుగుబాటుదారులు |
| **అయిదవ అధ్యాయం** | : | విశ్వము యొక్క భూగోళశాస్త్రం |
| **ఆరవ అధ్యాయం** | : | వాక్యము, నామము, మరియు దూత |
| **ఏడవ అధ్యాయం** | : | యుద్ధం యొక్క నియమాలు |
| **ఎనిమిదవ అధ్యాయం** | : | పరిశుద్ధ స్థలం |
| **తొమ్మిదవ అధ్యాయం** | : | ఆత్మ సంబంధమైన యుద్ధం |
| **పదియవ అధ్యాయం** | : | సాధారణ దృష్టిలో దాగివుండుట |
| **పదకొండవ అధ్యాయం** | : | అదృశ్య ప్రపంచం యొక్క ఉద్దేశం |
| **పన్నెండవ అధ్యాయం** | : | మేఘారూఢుడు |
| **పదమూడవ అధ్యాయం** | : | గొప్ప తిరోగమనం |
| **పద్నాలుగవ అధ్యాయం** | : | ఈ లోక సంబంధులం కాదు |
| **పదిహేనవ అధ్యాయం** | : | దైవ స్వభావములో పాలిభాగస్థులు |
| **పదహారవ అధ్యాయం** | : | దూతలను పరిపాలించుట |

ముగింపు

క్షమాపణ ప్రార్థన

రచయిత నుండి కోరిక

# పరలోక సంబంధమైనది

అదృశ్య ప్రపంచం గూర్చి బైబిల్ ఏం చెప్తుంది–మరియు దాని సంగతులు

మైఖేల్. యస్. హైజర్

అనువాదం

పరలోక సంబంధమైనది
ప్రచురణ హక్కులు : మైఖేల్.యస్.హైజర్, 2015

పరలోక సంబంధమైనది : డచ్ అనువాదం
2017, miqlat
రచయిత యొక్క అనుమతిలో ఈ పుస్తకము అనువదించబడింది మరియు ప్రచారం చేయబడింది. ఈ అనుమతి miqlat.org ద్వారా పబ్లిష్ చేయబడిన అనువాదానికి మాత్రమే అన్వయించబడుతుంది. miqlat.org అనునది యునైటేడ్ స్టేట్స్‌లోని 501(c)(3) ద్వారా అనుమతించబడిన లాభాపేక్షలేని సంస్థ. కాబట్టి ఈ అనుమతి యిదే భాషలో వున్న ఏ అనువాదానికి గాని, లేకా యితర భాషల అనువాదానికి గాని అనుమతించబడదు.

ISBN
అనువాదకుడు :

నా యొక్క తల్లిదండ్రులైన
Ed మరియు Jan speraw లకు అంకితం.
ఈ రాకడను ఎవరు చూస్తారు?
మనకు తెలుసు అని నేను అనుకొంటున్నాను.
1 సమూయేలు 1:1–28.

# ఆంగ్ల రచనకు సంబంధించి కృతజ్ఞతలు

అదృశ్య ప్రపంచము అను పుస్తకము ఆధారంగా పరలోక సంబంధమైనది అను ఈ పుస్తకము వ్రాయబడింది కాబట్టి, ఆ పుస్తకంలో చెప్పబడిన కృతజ్ఞతలు యిక్కడ కూడా చెప్పడం మంచిది అని భావిస్తున్నాను.

నాయొక్క విద్యా సంబంధ జీవితములో బిబ్లికల్ థియాలజీ యొక్క అదృశ్య ప్రపంచము మరియు దైవిక సభ ప్రధాన అంశాలుగా వుండబోతున్నాయి అని నేను నిర్ణయించుకున్న తరువాత Online లో సంభాషించే గ్రూపును తయారు చేసిన వారికి వందనములు. నేను దానిని దైవిక సభ స్టడీ గ్రూపు అని పిలవడం ఆశ్చర్యమేమికాదు. 2004లో నా డాక్టరేట్ విద్యలో పట్టభద్రున్ని అయిన తరువాత మరియు లోగోస్ బైబిల్ సాఫ్ట్‌వేర్‌లో పనిచేయడం ప్రారంభించిన తరువాత DCSG కనుమరుగైపోయింది. అయినప్పటికి దానిలో సంభాషించిన విషయాలు ఈ రెండు పుస్తకాలు వ్రాయడానికి నన్ను సిద్ధం చేసాయి.

అదృశ్య ప్రపంచము మొదటిలో ది మిత్ దట్‌ఈజ్ ట్రూ అనే శీర్షికతో ప్రారంభించబడింది. నేను దానిని నా వెబ్‌సైట్ మరియు నానవల అయిన ది ఫేకెడ్‌ను చదివే వారి కొరకు వ్రాయడం జరిగింది. దానిలో వున్న ఎక్కువ విషయాలు మొదటిగా న్యూస్ లెటర్‌లోను తరువాత బ్లాగ్‌లోను వచ్చేవి. ఆ ఆలోచన ప్రతినెలా ఒక క్రొత్త విషయాన్ని అందించేలా నాకు బాధ్యతనిచ్చింది. "ది మిత్ బుక్" అనే పుస్తకము యొక్క పూర్తి రచన 2012లో ముగించబడింది. పాఠకుల యొక్క స్పందనను బట్టి ఈ రచనలు అభివృద్ధి చెందుతూ వచ్చాయి. రచనలు పంపేవారి యొక్క కొంతమంది జాబితా కూడా అదృశ్య ప్రపంచం యొక్క కృతజ్ఞతలలో పొందుపరచడం జరిగింది.

అదృశ్య ప్రపంచం యొక్క "మరియు", "అందుచేత", "పరలోకసంబంధమైనది" అను ఈ పుస్తకాలను పబ్లిష్ చేయడంలో వెనుక ఉండి నడిపించిన వారు ఎవరనగా ఫెయిత్‌లైఫ్ కార్పోరేషన్ / లోగోస్ బైబిల్ సాఫ్ట్‌వేర్ యొక్క ముగ్గురు కార్యనిర్వాహకులు : బాబ్‌ప్రిటబెట్, డాలేప్రిటబెట్, మరియు బిల్‌నెయిన్‌హ్యూస్. నా రచనను ముందుకు తీసుకువెళ్ళడంలో వారు విజయం సాధించడం మాత్రమే కాదు, ఈ పుస్తకంలో వున్న అంశాలను సంస్కరించవలసిన అవసరం వుందని వారు ముందుగానే చూశారు దాని ఫలితమే పరలోక సంబంధమైనది అను ఈ పుస్తకం.

డావే లాంబెర్ట్, అదృశ్య ప్రపంచం అను నా పుస్తకానికి ఎడిటర్‌గా వున్నారు. పరలోక సంబంధమైన అను ఈ పుస్తకాన్ని కూడా ఆయనే ఎడిట్ చేశారు. అతని యొక్క ఆలోచనలు మరియు అనుభవం ప్రతి పేజిలోను కనబడతాయి. నా మదిలో నిలిచిపోయే వ్యక్తులలో ఆయన ఒకరు.

చివరిగా, నా సతీమణి డ్రెన్నాకు నేను కృతజ్ఞుడను ఎందుకంటే నాకు ప్రతీదీ సాధ్యమయ్యేలా తను సహాయపడింది.

### ఈ అనువాదానికి కృతజ్ఞతలు

miqlat.org కు విరాళాలిచ్చిన ప్రతి ఒక్కరికి వందనములు

మీ సహాయం లేకుండా, ఈ పుస్తకాన్ని అనువదించడం సాధ్యమయ్యేది కాదు.

# మొదటి అధ్యాయం

# లేఖనములను విశ్వసించుట

పరిశుద్ధ గ్రంథం ఏమి చెప్తుందో నీవు విశ్వసిస్తున్నావా?

ఈ ప్రశ్న, పరిశుద్ధ గ్రంథమును చదివే ఏ క్రైస్తవునికైనా కష్టంగా అనిపించవచ్చు, కాని యిది కష్టమైన ప్రశ్న అని నేను అనుకోను. ఎందుకంటే, బైబిల్ అనేకమైన అశ్చర్యకరమైన సంగతులను కలిగి వుంది. ప్రత్యేకించి ఈ ఆధునిక ప్రపంచంలో కొంతమంది నమ్మలేని ఎన్నో విషయాలను బైబిల్ కలిగివుంది.

దేవుడే శరీరధారియై యేసుక్రీస్తుగా ఈ లోకమునకు వచ్చాడు, మరియు సిలువ మీద మరణించి, మరణము నుండి తిరిగి లేచాడు అన్న గొప్ప సంగతులను గూర్చి నేను మాటలాడటం లేదు. మరియు దేవుడు ఇశ్రాయేలు ప్రజలను ఐగుప్తు బానిసత్వము నుండి విడిపించి ఎర్ర సముద్రములో ఆరిన నేలమీద నడిపిపించిన గొప్ప అద్భుతములను గూర్చి నేను మాట్లాడటంలేదు. ఎందుకంటే ఎక్కువ శాతం క్రైస్తవులు ఈ సత్యాలన్నింటిని విశ్వసిస్తారు. ఒకవేళ యేసుక్రీస్తు దేవుడు అని నమ్మకుండా, లేకా లేఖనములలో వున్న అద్భుతములను విశ్వసించకుండా నీవు క్రైస్తవుడవు అని చెప్పుకోవడంలో అర్థమేముంది?

అయితే ఈ సత్యాలను గూర్చి కాకుండా తరచుగా బైబిల్‌లో ప్రస్తావించబడిన అంశాలు మరియు సంఘములో అరుదుగా వినే అదృశ్య ప్రపంచమును గూర్చి నేను మాటలాడలని అనుకొంటున్నాను.

ఉదాహరణకు, 1 రాజులు గ్రంథం 22 వ అధ్యాయములో ఇశ్రాయేలు దేశమునకు ఒక దుర్మార్గపు రాజుగా వున్న ఆహాబు యొక్క ప్రస్తావన కనబడుతుంది. యితడు రామోత్గిలాదు అనే స్థలమందు శత్రువులలో యుద్ధము చేయుటకు యూదారాజు యొక్క సైన్యముతో కలసి వెళ్ళాలని అనుకుంటాడు.అయితే యూదా రాజు భవిష్యత్ యందు ఆశక్తి గలవాడై, ఒకవేళ వారు యుద్ధం చేస్తే ఏమవుతుందో తెలుసుకొవాలని అనుకుంటాడు. కాబట్టి ఈ యిద్దరు రాజులు అహబు ప్రవక్తలను విచారించగా వారు ఆహాబు ఏమైతే వినాలనుకుంటున్నాడో దానికి అనుకూలంగా చెప్తారు. ఆ విషయం యిద్దరు రాజులకు తెలుసు. కావున మీకాయ అనే యెహోవా ప్రవక్తను ఆడుగుటకు నిర్ణయించుకున్నారు. అతడు చెప్పినది ఆహాబుకు శు భవర్తమానముగా లేదు. ఎందుకంటే అతడు చెప్పినది యిలాగువుంది:

" మీకాయా యిట్లనెను – యెహోవా సెలవిచ్చిన మాట ఆలకించుము : యెహోవా సింహాసనసీనుడై యుండగా పరలోక సైన్యమంతయు ఆయన కుడి పార్శ్వమునను, ఎడమ పార్శ్వమునను నిలిచి యుండుట నేను చూచితిని. ఆహబు రామోత్గిలాదు మీదికి పోయి అక్కడ ఓడిపోవునట్లుగా ఎవడు అతనిని ప్రేరేపించునని యెహోవా సెలివియ్యగా, ఒకడు ఈ విధముగాను, మరియెకడు ఆ విధముగాను యోచనచెప్పుచుండిరి. అంతలో ఒక ఆత్మ యెదుటికి వచ్చి యెహోవా సన్నిధిని నిలువబడి – నేను అతనిని ప్రేరేపించెదననగా యెహోవా ఏ ప్రకారము నీవతనిని ప్రేరేపించుదువని అతని నడిగెను. అందుకతడు నేను బయలుదేరి అతని ప్రవక్తల నోట అబద్ధమాడు ఆత్మగా వుందునని చెప్పగా ఆయన–నీవు అతని ప్రేరేపించి జయము నొందుదువు. పోయి ఆ ప్రకారము చేయమని అతనికి సెలవిచ్చెను. యెహోవా నిన్నుగూర్చి కీడు యోచించి నీ ప్రవక్తల నోట అబద్ధమాడు ఆత్మను ఉంచియున్నాడు " ( 1 రాజులు 22:19 –23)

యిక్కడ బైబిల్ ఏమి చెప్తుందో నీవు నమ్మగలవా?నిజముగా దేవుడు భూమి మీద ఏంజరుగుతుందో నిర్ణయించడానికి

ఆత్మల సమూహముతో సంప్రదిస్తాడా?

యూదా పత్రిక నుండి మరొక ఉదాహరణ :

" మరియు తమ ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాస స్థలమును విడిచిన దేవదూతలను, మహదినమున జరుగు తీర్పు వరకు కటిక చీకటిలో నిత్య పాశములతో ఆయన బంధించి భద్రము చేసెను " ( యూదా 1: 6)

నిజముగా దేవుడు కొంతమంది దూతలను కటిక చీకటిలో బంధించి వుంచాడా? వాస్తవమా?

నేను ముందుగానే ప్రస్తావించిన రీతిగానే బైబిల్ అనేకమైన ఆశ్యర్యకరమైన సంగతులతో నింపబడివుంది. నేను చాలా మంది క్రైస్తవులను కలసికొనడం జరిగింది. వారిలో ఎక్కువ మందికి బైబిల్‌లో తక్కువ వివాదాస్పదముగా వున్న విషయాలలో అనగా యేసుక్రీస్తు, ఆయన పరిచర్యను గూర్చిన భోదలనుగూర్చి యిబ్బంది వుండదుగాని ఆదృశ్య ప్రపంచంను గూర్చి ప్రస్తావించబడిన అంశాలలో మాత్రం అర్ధంచేసుకోలేక వాటిని వదిలేస్తూవుంటారు. అటువంటి సంఘటనలను నేను దగ్గరగా చూసాను నేను నాభార్య కలసి ఒక సంఘమును దర్శించడం జరిగింది. అక్కడ సంఘకాపరి పేతురు మొదటి పత్రికను వరుసక్రమంలో ప్రసంగిస్తున్నారు. కాని మేము దర్శించినరోజు 1 పేతురు 3:18:22 వరకు వున్నవచనముల భాగాన్ని ధ్యానించకుండా వదిలి వేస్తున్నట్టు చెప్పారు. ఎందుకంటే అవి అదృశ్య ప్రపంచమును గూర్చిన అంశాలు మరియు అవి అతని సిద్ధాంత ప్రకటనకు సరిపోవు. ఆవచనములలో ఈ రీతిగా వుంది.

" ఏలయనగా మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు, అనీతిమంతులకొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయములో చంపబడియు, ఆత్మ విషయములో బ్రదికింపబడి పాపముల విషయములో ఒక్కసారే శ్రమపడెను. దేవుని దీర్ఘశాంతము ఇంకా కనిపెట్టు చుండినప్పుడు పూర్వము నోవాహు దినములలో ఓడ సిద్దపరచబడుచుండగా అవిధేయులైనవారియొద్దకు అనగా చెరలో వున్న ఆత్మలయొద్దకు, ఆయన ఆత్మ రూపిగానే వెళ్ళి ప్రకటించెను " ( 1 పేతురు 3:18. 20)

ఈ చెరలో వున్న ఆత్మలు ఎవరు? ఎక్కడ వుంటారు? ఆ సంఘకాపరికి ఈ విషయాలు తెలియవులేదా సమధానం చెప్పడానికి కూడా ఆయనకు యిష్టం లేదు. అందుచేత ఆ వచనములను ఆయన సులభముగా వదిలి వేసాడు.

ఒక బైబిల్ పండితునిగా యిటువంటి ప్రాముఖ్యమైన వచనములను నేను నేర్చుకొన్నాను ( మరియు యింకా అనేకమైన లేఖనములలో బహు తక్కువగా ప్రస్తావించబడిన అంశాలు. తక్కువగా అర్థం చేసుకొనబడే అంశాలు కూడా) అవి దేవుని గూర్చి అదృశ్య ప్రపంచమును గూర్చి మరియు మన జీవితాలను గూర్చి చాలా అంశాలు భోధిస్తాయి. నమ్మశక్యం కాకపోవచ్చు గాని యిటువంటి క్లిష్టతరమైన అంశాలను అర్థంచేసుకుంటే, దేవునిని గూర్చి మన అలోచనను అవి మార్చివేస్తాయి అంతేకాకుండా ఎందుకు యిక్కడ వున్నాము, మన గమ్యం ఏంటి అనే అనేకమైన విషయాలను భోధిస్తాయి. 1 కొరింథి పత్రికలో, కొరింథి సంఘములో వున్న విశ్వాసులు వారి మధ్య ఏర్పడిన వ్యాజ్యములను తీర్చుటకు అవిశ్వాసుల దగ్గరకు వెళ్ళుటను గూర్చి అపోస్తులుడైన పౌలు విచారం వ్యక్తం చేసాడు. ఆరీతిగా చేయడంవల్ల సమయం వృధా మరియువిశ్వాసం మీద ప్రతికూల ప్రభావం వుంటుందని పౌలు భావించాడు. అందుచేత పౌలు ఈ రీతిగా ఖండించాడు" పరిశుద్దులు లోకమునకు తీర్పు తీర్చుదురని మీరెరుగరా?....... మనము దేవదూతలకు తీర్పు తీర్చుదమని ఎరుగరా?(1కొరింథి 6:2-3)

లోకమునకు తీర్పుతీర్చుడమా? దేవదూతల మీద పరిపాలన చేయడమా? పౌలు మాట్లాడుతున్న అంశం క్లిష్టమైనది మరియు జీవితాలను మార్చగలిగే అంశం. పరిశుద్ధ గ్రంధం అదృశ్యప్రపంచములో వున్నవాటితో మన జీవితాలకు మన

నిత్యత్వానికి సంబంధం కలుపుతుంది. ఒకానొక దినమున లోకమునకు తీర్పుతీరుస్తాం. అదేరీతిగా పౌలు చెప్పిన రీతిగా, దేవదూతలను కూడా పరిపాలిస్తాం.

కొరింథి సంఘమునకు అలాగే మనకు పౌలు ఈ విషయాలను తేట పరచడంలో గల ఉద్దేశం ఏమిటంటే, బైబిల్‌లో పొందు పరచబడిన అంశాలు అనగా దేవుడు మనలను ఏరీతిగా నిర్మించాడు మరియు ఏరీతిగా పరలోకపు కుటుంబముతో మనం పాలిభాగస్థులుగా ఉండాలని దేవుడు ఆశపడుతున్నాడో గ్రహించాలని కుటుంబ భాంధవ్యాలను తెలిపే పదాలు, కుటుంబం మరియు కలిసి పనిచేయుట, కలసి దేవున్ని ఆరాధించుట వంటివి బైబిల్‌నందు ఆకస్మికముగా ప్రస్తావించబడలేదు కాని దేవుడు ప్రారంభము నుండి మానవ జాతి అంతా తన కుటుంబం మరియు సృష్టి మీద తన పరిపాలనలో పాలి భాగస్తులు కావాలని కోరుతున్నాడు.

పరలోకమందు జరిగేది, భూమిమీద కూడా జరగాలి అన్న అలోచనా విధానం మనకందరికి తెలుసు. ఈ ఆలోచన ప్రభువు నేర్పిన ప్రార్ధనలో మనం చూడగలం (మత్తయి 6:10) ప్రారంభము నుండి కూడా మానవ కుటుంబాలు తనతో కలిసి పరిపూర్ణ ప్రపంచంలో ముందుగానే అదృశ్య ప్రపంచంలో వున్న కుటుంబంతో, పరలోక సైన్యంతో కలసి నివసించాలని దేవుడు ఆశపడుతున్నాడు. బైబిల్ వీటిని గూర్చి మాట్లాడుతుంది. దేవునిలక్ష్యం, చీకటి శక్తులను ఎదిరించుట, భవిష్యత్తులో వాటి మీద విజయం తదితర అంశాలు బైబిల్ వున్న అన్ని వ్యక్తిత్వాలు అనగా పరలోక సంబంధమైన వ్యక్తిత్వాలు ఎవ్వరైతే చాలా మంది బైబిల్ పండితుల చేత వివరించబడకుండా విసర్జించబడుతున్నారో వారిని గూర్చి చదవకపోతే మనం ప్రశంసించబడలేం.

బైబిల్‌లో ప్రస్తావించబడిన దేవుని యొక్క పరలోకసైన్యం మనకు సంబంధించిన అంశం కాదు అని తలంచవద్దు. ఎందుకంటే అవి మన జీవితంలో ప్రాముఖ్యమైన పాత్రను వహిస్తున్నాయి. బైబిల్‌లో ప్రాముఖ్యముగా ప్రస్తావించబడిన అదృశ్య ప్రపంచంను గూర్చి అర్థం చేసుకోకుండా ఆధునిక కాలంలో బైబిల్ చదివేవారు వాటిని విడిచిపెడ్తున్నారు. ఈ అంశాలను చదివి అర్థం చేసుకోవడానికి నాకు కొన్ని సంవత్సరాలు పట్టింది. ఆ ధ్యానాంశాల ఫలితమే నేను పంచుకోవాలని ఆశపడుతున్నాను. అయితే ప్రారంభంలో నేను అడిగిన ప్రశ్నను మర్చిపోవద్దు నిజముగా బైబిల్ చెప్పేది మీరు నమ్ముతున్నారా?అనే ప్రశ్న అదృశ్య ప్రపంచమును గూర్చి బైబిల్ చెప్పే విషయాలు మరియు వాటితో మీ జీవితం ఎలా ముడిపడి వుందో మీరునమ్మకపోతే మీరు ఆశీర్వాదం పొందలేరు.

2 రాజులు 6:8-23 వరకు వున్న భాగంలో, ప్రవక్తయైన ఎలీషా సమస్యలలో వుండుట మనం చూడగలం ఎలీషా మీద కోపోద్రిక్తుడైన రాజు ఎలీషా యింటిని చుట్టుముట్టుటకు తన సైన్యాన్ని పంపుతాడు అది చూసి ఎలీషా యొక్క పనివాడు భయపడినపుడు ఎలీషా తనతో యిలాగు చెపుతాడు" భయపడవద్దు, మన పక్షమున వున్నవారి కంటె అధికులై యున్నారని చెప్పి యెహోవా, వీడు చూచునట్లు దయచేసి వీని కండ్లను తెరువుము" అని ఎలీషా ప్రార్థన చేసాడు. తక్షణమే దేవుడు ఆ ప్రార్థనకు జవాబిచ్చాడు 'యెహోవా ఆపనివాని కండ్లను తెరువజేసెను గనుక వాడు ఎలీషాచుట్టును పర్వతము అగ్ని గుర్రములచేత, రథములచేతను నిండియుండుట చూచెను."

ఎలీషాచేసిన ప్రార్థనే మీగురించి నేనుకూడా చేస్తాను దేవుడు మీ కన్నులను తెరచునుగాక, తద్వారా యింతకు ముందువలె బైబిల్ గూర్చి ఆలోచించిన విధానంలో కాకుండా ఒక క్రొత్త పద్ధతిలో అర్థం చేసుకొనుటకు అదృశ్య ప్రపంచం ను గూర్చి బైబిల్ భోధించిన విషయాలు అర్థం చేసుకొనుటకు ప్రభువు సహాయం చేయును గాక!

# రెండవ అధ్యాయము
# అదృశ్య ప్రపంచము దేవుడు మరియు దైవములు

అదృశ్య ప్రపంచము మరియు మానవాతీతమైన విషయాల పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా వినోదాన్ని అందించే చిత్ర పరిశ్రమను గూర్చి ఆలోచించండి. గత దశాబ్ధకాలముగా దేవదూతలను గూర్చి, గ్రహాంతర వాసులు, భూతములు, దయ్యములు, ఆత్మలు, మంత్రములు, ఇంద్రజాలము, పిశాచాలు, తోడేలు స్వరూపము ధరించుకొనిన మనుష్యులు మరియు మానవాతీత శక్తులు కలిగిన వ్యక్తులు గురించి వేలకొలది పుస్తకాలు, టెలివిజన్ కార్యక్రమాలు మరియు చలనచిత్రాలు వచ్చాయి. హాలీవుడ్ రంగమునకు చెందిన అనేక వ్యక్తులు మానవాతీత లక్షణాలు కలిగిన వాటిని రూపొందించారు.
అవి: ఎక్స్-మెన్, యెవంజర్ (కసిదీర్చుకొనేవాడు), హ్యారీ-పోటర్, సూపర్‌మ్యాన్ మరియు ట్విలైట్ సాగ అనే చలనచిత్రాలు. ఫ్రింజ్ మరియు మానవాతీతమైన మరియు ఎక్స్-ఫైల్స్ లాంటి దూరదర్శన్ కార్యక్రమాలు క్రొత్త క్రొత్త ఆలోచనలతో నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. యివన్ని నిజముగా, పుస్తకాలలోను, కథలలోను, చిత్రాలలోను, ప్రసిద్ధి చెందుతున్నాయి కదా?
ఎందుచేత?
దానికి ఒకటే సమాధానం. మనుష్యులు సహజత్వమునకు దూరముగా పారిపోవాలని అనుకోవడమే. మనం నివసించే ప్రపంచంకన్నా, ఆశక్తిని కలిగించే ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నారు. వారు చూపించే విషయాలలో చెడుకు మంచికి మధ్య వున్న వ్యత్యాసం, విశ్వంలో వున్న విషయాలను గొప్పగా చేసి చూపించడం మనకు ఆశ్చర్యమును కలిగిస్తాయి. ది లార్డ్ ఆఫ్ రింగ్స్ ట్రయాలజి లో డార్క్ లార్డ్ సౌరోన్‌కు వ్యతిరేకంగా మధ్య ప్రాంత (గాంధల్ప్, ఫ్రోడో మరియు కంపెనీ) నాయకులచే ఇతివృత్త పోరాటాలు ఒక అర్థ శతాబ్ధానికి పైగా పాఠకులను (మరియు యిప్పుడు చలనచిత్రకారులను) ఆకర్షించాయి. అంతేకాకుండా మరో ప్రపంచపు తిరుగుబాటుదారుని మీద మరింత అద్భుతమైన విజయాన్ని సాధించడం పాఠకులను ఆకర్షించాయి.
వేరొక స్థాయిలో, ప్రజలు యితర ప్రపంచాలకు ఆకర్షించబడతారు, ఎందుకంటే ప్రసంగి గ్రంథంలో ఈ రీతిగా చెప్పబడింది. అదేమనగా దేవుడు " శాశ్వతకాల జ్ఞానమును నరుల హృదయ మందుంచియున్నాడు". (ప్రసంగి 3:11) మానవ అనుభవాన్ని మించినది, అది దైవత్వానికి సంబంధించిన దాని గూర్చి మానవ స్థితి ఎదురుచూస్తుంటుంది అపొస్తులుడైన పౌలు కూడా దీనిని గూర్చి వ్రాయడం జరిగింది. ఈ ఆలోచన దేవుడు సృష్టించిన సృష్టిలో వున్నది అని బోధించాడు. సృష్టి, సృష్టికర్తను గూర్చి సాక్ష్యమిస్తుంది మరియు మన ఆలోచనలను మించిన ప్రపంచము వుంది (రోమా 1:18:23). నిజానికి, ఈ ప్రేరణ శక్తివంతంగా అణిచివేయబడుతుందని పౌలు బోధించాడు (18వ).
అయితే మానవాతీతమైన వాటిని గూర్చి, మన పుస్తకాలలో, చిత్రాలలో, పురాణాలను ధ్యానించిన రీతిగా బైబిల్ వ్రాయబడిన సంగతులను ధ్యానించటంలేదు. ఎందుకంటే దానికి కొన్ని కారణాలు వున్నాయి. వారు ప్రత్యేక ప్రభావాలను లేకపోవటమే. కొందరికి, బైబిల్ నందు వున్న వాటిని వారు గొప్పవాటిగా లేదా వీరోచితంగా భావించడం లేదు. ఎందుకంటే, చిన్నప్పటి నుండి ఆదివారపు బడిలో నేర్చుకున్న అవే సంఘటనలు, అవే ప్రజలు అని ఆలోచించడమే వాటి యందు సంస్కృతి పరమైన అవరోధం వుంది. పురాతన గొర్రెల కాపరులు, పురాతన మనుష్యుల వస్త్రములను ధరించి, సంఘములలో ప్రదర్శించే నాటకములలో చాలామంది నటులు ప్రదర్శించే ఊరేగింపు వంటి వాటిని గుర్తించడం మనకు కష్టం.
కాని నేను విజ్ఞాన శాస్త్రానికి మించిన మరియు అతీంద్రియ శక్తులను గూర్చిన మన ఊహను అదృశ్య ప్రపంచమును గూర్చి బైబిల్ నందు బోధించబడిన విషయాలను ధ్యానించుట ద్వారా గుర్తించడం సులభమవుతుంది. సంవత్సారాల తరబడి సంఘములలో నేను వింటు వచ్చిన "అవకాశం పోగొట్టుకోవద్దు" అనే అంశం అదృశ్యమైన వాటి గూర్చి చెప్పే అంశంపై విసుగును పుట్టిస్తుంది. మరియు కనిపించని, అదృశ్య ప్రపంచంను గూర్చి సంఘాలలో చేసే బోధలు అర్థరహితంగా వుంటూ, వాటి అర్థాన్ని బలహీనపరుస్తున్నాయి.

చాలా మంది క్రైస్తవులు కనబడని అదృశ్య ప్రపంచం నిజమని కూడా ఊహించరు. దేవదూతలకు రెక్కలు వుండవు. (దేవదూతలు అని చెప్పినపుడు సెరాపులు లెక్కించబడవు. ఎందుకంటే సెరాపులు ఎక్కడా దేవదూతలు అని పిలువబడలేదు. మరియు ప్రాణులుగా కూడా పిలువబడలేదు. దేవదూతలు ఎల్లప్పుడు మానవ రూపంలో వుంటారు.) అలాగే దయ్యములకు కొమ్ములు మరియు తోకలు వుండవు. మరియు అవి మనలను పాపము చేయుటకు ప్రలోభ పెట్టవు కూడా (మనంతట మనమే పాపము చేస్తాము). మరియు బైబిల్ దయ్యముల చేత పీడింపబడుతున్న వాటిని గూర్చి బైబిల్ ఈ రీతిగా వివరిస్తుంది. అదేమనగా దయ్యములు తెలివైన రీతిలో చెడు చేయుటకు మనుష్యులను బొమ్మల వలె ఆడిస్తాయి అని. అయితే యిక్కడ ఒక విషయం గమనించాలి. అదేమనగా, దేవదూతలు మరియు దయ్యములు చాలా చిన్న పాత్ర వహిస్తున్నాయి. సంఘము అంతకు మించి వున్న గొప్పవారిని మరియు వారి యొక్క పనులను చూడలేకపోతుంది.

**<u>దైవములు వాస్తవికము :-</u>**

మొదటి అధ్యాయములో బైబిల్ చెప్పేది మీరు విశ్వసిస్తున్నారా? అనే ప్రశ్న అడగడం జరిగింది. యిది ఒక క్విజ్‌గా పరిగణించబడింది. తన యొక్క నిర్ణయాలను నెరవేర్చుట కొరకు దేవుడు దైవసంబంధమైన, ప్రత్యేక సైన్యాన్ని కలిగివున్నాడు అని బైబిల్ చెప్తుంది. యిది దేవుని సభ అని, దేవుడు తీర్పు తీర్చే స్థలం, ఆలోచన చేసే స్థలం అని పేర్కొనబడింది (కీర్తన 89:5-7, దానియేలు 7:10). దీని గురించి తేటగా వ్రాయబడిన ఒక వచనము కీర్తన 82:1. అది ఈ రీతిగా చెప్తుంది“దేవుని సమాజములో దేవుడు నిలిచియున్నాడు. దైవముల మధ్యను ఆయన తీర్పు తీర్చుచున్నాడు”.

దీని గూర్చి మీరు అలోచించినట్లయితే, యిది నిజముగా ఆశ్చర్యకరమైన వచనం. మొదటిసారి నేను దీనిని చూచినపుడు ఈ వచనము నాకు వణుకును పుట్టించింది. కాని ఈ వచనం యొక్క భావం సులభంగా మరియు తేటగా చెప్పబడుతుంది. మిగతా చోట్ల బైబిల్ ఏంచెపుతుందో అర్థం చేసుకోవడానికి కీర్తన 82:1 అను ఈ వచనమును అర్థం చేసుకోవాలి.ఈ సందర్భంలో మాత్రం, ఈ వచనం దైవములు గురించి ఏం చెపుతుంది మరియు ఈ పదము ఎలా నిర్వచించబడుతుందో అర్థం చేసుకోవాలి.

హెబ్రీ భాషలో వున్న ఎలోహీమ్ అనే పదం దైవములుఅని తర్జుమా చేయబడింది. మనలో చాలా మంది ఎలోహీమ్ అనే పదం ఏకవచన ప్రయోగం అని అనుకుంటాం. అంటే తండ్రియైన దేవునికి సంబంధించిన పేర్లలో ఒక పేరుగా భావిస్తాం. అంతకు మించి బహుళ అర్థంలో ఈ పదమును ఆలోచించడం మనకు కష్టం. కాని ఈ పదం కనబడని అదృశ్య ప్రపంచంలో నివసించే ఏ వ్యక్తికైనా వర్తిస్తుంది. అందుచేత ఈ పదం దేవునికి (ఆది 1:1), దయ్యములకు (ద్వితి 32:17), మరియు మనుష్యుల మరణం తర్వాత వుండే ఆత్మలకు కూడా వాడబడింది (1 సమూ 28:13). బైబిల్‌కు సంబంధించి, ఆత్మల యందు విశ్వాసముచే ఎవరి చిరునామా అయినా సరే ఆత్మ ప్రపంచానికి సంబంధించిన “ఎలోహీమ్” అనే పదం.

దేవుడు మాత్రమే కలిగియున్న ప్రత్యేకమైన సామర్థ్యాలను గూర్చి హెబ్రీ భాషలో వున్న పదం తప్ప మరి ఏ యితర పదము నిర్వచించలేదు. ఎలోహీమ్ అనే పదమును ఉపయోగించకుండా దేవునిని, యితర దైవములు నుండి బైబిల్ వేరుచేసింది. ఉదాహరణకు, బైబిల్ నందు చెప్పబడిన దేవున్ని, దైవపుత్రులు ఆరాధించాలి అని బైబిల్ ఆజ్ఞాపించింది (కీర్తన29:1). ఆయన వారి సృష్టికర్త మరియు వారి రాజు (కీర్తన 95:3, 148:1-5). కీర్తన 89:6-7 వచనాలలో ఈ రీతిగా చెప్పబడింది “మింటను యెహోవాకు సాటియైన వాడెవడు?దైవపుత్రులలో యెహోవా వంటివాడెవడు?” (1 రాజులు 8:23, కీర్తన 97:9). “పరిశుద్ధ దూతల సభలో ఆయన మిక్కిలి భీకరుడు”. బైబిల్ రచయితలు యిశ్రాయిలు దేవున్ని ఎవరితోనూ సమానునిగా చేయలేదు-ఆయన దేవ దేవుడు (ద్వితి 17:10, కీర్తన 136:2).

“పరిశుద్ధ దూతల సభలో” వున్న వీరందరూ నిజముగా వున్న వారే ఈ పుస్తకము యొక్క మొదటి అధ్యాయములో అహబు యొక్క పతనాన్ని నిర్ణయించడానికి దేవుడు పరలోక సైన్యముతో సంప్రదించాడు అని ప్రస్తావించాను. ఆ వాక్య భాగంలో, పరలోకానికి సంబంధించిన సభ్యులు ఆత్మలుగా పిలువబడ్డారు. ఆత్మల ప్రపంచము నిజము అని మనం నమ్మినట్లయితే మరియు అక్కడ దేవుడు, దేవుని చేత సృజింపబడిన ఆత్మలు (అనగా దేవదూతలు) నిజమని మనం నమ్మినట్లయితే, పైన ప్రస్తావించిన అనేక వచనాలలో చెప్పబడిన దేవుని యొక్క అదృశ్య సైన్యం కూడా నిజము అని మనం నమ్మాలి. లేకపోయినట్లయితే, ఆధ్యాత్మిక సంబంధమైన వాస్తవాలను మనం పెదవులతో మాత్రమే అంగీకరించినట్లవుతుంది.

పరిశుద్ధ సభలో వున్న సభ్యులు ఆత్మలుగా బైబిల్ గుర్తించింది కాబట్టి, దైవములు రాయితో కాని చెక్కతో కాని చేయబడిన ప్రతిమలు కారని మనకు అర్థమవుతుంది. పరిశుద్ధ సభలో విగ్రహాలు దేవుని కొరకు పనిచేయలేవు ప్రాచీన కాలంలో వున్న ప్రజలు యితర దైవములను విగ్రహములుగా చేసి ఆరాధించారు అన్న విషయం వాస్తవము. అయితే వారి స్వహస్తములతో చేసిన విగ్రహాలు నిజమైన శక్తులు కాదు అని వారికి తెలుసు. చేతులతో చేయబడిన ఆ విగ్రహాలు వారి దైవములకు నిదర్శనముగా వుండి బలులను స్వీకరిస్తాయి మరియు వాటిని ఆరాధించే అనుచరులకు జ్ఞానమును యిస్తాయి మరియు తాము చేసే ఆచారముల ద్వారా వారి దైవములు విగ్రహములలో నివసించి వారి దగ్గరకు వస్తారు అని భావించేవారు.

**సభ యొక్క నిర్మాణము మరియు పని :-**

కీర్తన 82:1 వచనములో దైవములుగా చెప్పబడినవారు అదే కీర్తన 6వ వచనములో సర్వోన్నతుని కుమారులుగా పిలువబడ్డారు. “దేవుని కుమారులు” అనే పదం బైబిల్ చాలాసార్లు ప్రస్తావించబడింది, ప్రత్యేకించి దేవుని సన్నిధి అని ప్రస్తావించబడిన సందర్భంలో (యోబు 1:6, 2:1)యోబు గ్రంథం 38:7 వ వచనం ప్రకారం దేవుడు భూమికి మూలరాతి వేస్తున్నపుడు మరియు మానవులను సృజించేటప్పుడు వారందరూ దేవుని దగ్గరే వున్నారు.

దేవుడు ఈ ఆత్మ సంబంధమైన వ్యక్తులను తన కుమారులుగా పిలవడం అనేది ఆశ్చర్యకరమైన విషయం. దేవుడు వారిని సృజించాడు కాబట్టి, కుటుంబానికి సంబంధించిన పదం వాడారు అని అర్థమవుతుంది. అదే రీతిగా మీ సంతానమైనా కుమారుడు లేకా కుమార్తెను కూడా అదే రీతిగా సంభోదిస్తారు. ఎందుకంటే వారి సృష్టిలో మీరు పాలు పొందారు కాబట్టి. దేవుడు వారికి తండ్రి అన్న విషయం ప్రక్కన పెడితే, దేవుడు వారికి రాజు కూడా. ప్రాచీన కాలంలో చాలా సందర్భాలలో రాజులు వారి యొక్క విస్తరించబడిన కుటుంబాల ద్వారా పరిపాలించేవారు. రాజరికం అనేది వారసులకు సంక్రమించేది. పరిపాలన అనేది కుటుంబ బాధ్యత. దేవుడు తన సభకు ప్రభువుగా వున్నాడు. మరియు తన కుమారులు దేవునితో వారికున్న సంబంధాన్ని బట్టి తరువాతి స్థానంలో వుంటారు. అయితే కొన్ని పరిణామాలు జరిగి, వారిలో కొందరు విధేయతలేని వారుగా ఎలా మారారు అనేది ఈ పుస్తకంలో ముందు ముందు ధ్యానించడం జరుగుతుంది.

దేవుని కుమారులు, నిర్ణయాలు చేసేవారిగా కూడా వున్నారు. దేవుని పని మానవ చరిత్రతో అనుసంధానించబడి వున్నదని 1రాజులు 22వ అధ్యాయం నుండి మనం తెలుసుకున్నాం. దుర్మార్గుడైన ఆహబు మరణించాలని దేవుడు సమయం నిర్ణయించినపుడు, అది ఎలా జరగాలనే నిర్ణయాన్ని తన సభకు వదిలివేసాడు.

82వ కీర్తన మరియు 1రాజులు 22వ అధ్యాయంలో ప్రస్తావించబడిన దేవుని నిర్ణయాల సభలు మనకు మాత్రమే సంబంధించినవి కాదు కాని వాటిలో కొన్ని చక్రవర్తుల యొక్క అదృష్టాన్ని లేకా భవిష్యత్‌ను కూడా నిర్ధారించాయి.

దానియేలు గ్రంథం 4వ అధ్యాయములో బబులోను రాజైన నెబుకద్నెజరు కొంతకాలం పిచ్చివాడుగా ఉండాలి అని దేవుడు శిక్షించాడు. ఈ శిక్ష "సర్వోన్నతుడగు దేవుని తీర్మానము" (దానియేలు 4:24) మరియు "జాగరూకులగు దేవదూతల ప్రకటన" (దానియేలు 4:17). జాగరూకులు అనే పదం దేవుని సభలో వున్న వ్యక్తులను గూర్చి చెప్పబడింది. యిది వారు ఏ రీతిగా మానవ వ్యవహారాలను కనిపెడుతున్నారో అన్న విషయాన్ని తెలియజేస్తుంది. వారు ఎన్నడు నిద్రపోరు.

దేవుని సభకు సంబంధించిన ఈ బైబిల్ వచనాలన్ని దేవుని సభలో వున్న వ్యక్తులు దేవుని పరిపాలనలో పాలిభాగస్థులని మనకు తెలియజేస్తున్నాయి. వాస్తవానికి దేవుడు తాను ఏమైతే చేయదలుచుకున్నాడో దానినే తీర్మానం చేస్తాడు. అయితే కనీసం కొన్ని సందర్భాలలోనైనా కొన్ని నిర్ణయాలు తీసుకొనుటకు పరలోక సంబంధమైన తన ప్రతినిధులకు దేవుడు స్వతంత్రత యిస్తాడు.

దేవదూతలు కూడా దేవుని సభలో పాలిభాగస్థులుగా వుంటారు. బైబిల్ యొక్క మూలభాషలో "దేవదూత" అనేపదం పాత, క్రొత్త నిబంధనలలో "సమాచారమందించేవాడు" గా అనువదించబడింది. "దేవదూత" అనేపదం వాస్తవానికి బాధ్యతకు సంబంధించినది. దేవదూతలు మరియు వారి బాధ్యతలు మరియు దేవుని సభలో సభ్యులుగా వున్న వారి యొక్క బాధ్యతలు గూర్చి యింకా ఎక్కువగా ఈ పుస్తకంలో తర్వాతి అధ్యాయాలలో మనం తెలుసుకొంటాం.

**ఎందుకు ఈ విషయాలు?**

ఇప్పటి వరకు ఈ పుస్తకంలో వున్న అంశాలను చదివిన తరువాత బహుశా మీ స్పందన ఎలా వుండవచ్చు. "ఆకర్షణీయమైన అంశాలు" – వీటిని బైబిల్లో యింతకు ముందెన్నడు చూడలేదు అని. కాని ఈ సమాచారమంతటిలో వున్న చిక్కులు ఏంటి? నాయొక్క అనుదిన జీవితమునకు మరియు నా సంఘ కార్యక్రమాలకు యివి ఎలాగు ఉపయోగపడగలవు అనే సందేహం మీకు రావచ్చు. దానికి సమాధానం యిదే, అదేమనగా, ఈ పుస్తకంలో పొందుపరచబడిన సత్యాలు అన్ని దేవుడు ఎవరు, ఎలా మనం ఆయనతో సంబంధం కలిగియుండగలము, మరియు భూమి మీద మన ఉద్దేశ్యం ఏంటి అని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడతాయి.

ఖచ్చితమైన సహాయం కొరకు ఆయా అధ్యాయాలలో పొందుపరచబడిన సత్యాలు అనుదిన జీవితాలకు ఎలా అన్వయించబడగలవో తెలియజేస్తూ నేను ఈ పుస్తకంలోని ప్రతి అధ్యాయాన్ని ముగిస్తాను.

ఈ అధ్యాయంలో, దేవుని యొక్క పరలోక సంబంధమైన పరిపాలన మరియు దేవునిలో ఎదుగుటకు ఈ సత్యాలు ఏరీతిగా ఉపయోగపడతాయి, చివరకి, ఎలా దేవుడు మనతో సంబంధం కలిగివుంటాడు అన్న విషయాలను బైబిల్ ఏరీతిగా చెప్పిందో ధ్యానించడం జరిగింది.

మొదటిగా, దేవుని యొక్క పరలోకపు కుటుంబపు పని, దేవుడు యిహలోక సంబంధమైన తన కుటుంబంతో ఎలా సంబంధం కలిగి వుంటాడు అనే దానికి మాదిరి. వీటిని గూర్చి తర్వాతి అధ్యాయంలో కూడా మనం ధ్యానించబోతున్నాము. కాని యిక్కడ ఒక చిన్న ఉదాహరణ : దేవునికి సభ ఎందుకు అవసరమైంది అనేదాని గూర్చి బహుశా మీరు ఆశ్చర్యపడుతూ వుండవచ్చు. దేవుడు తాను చేసే ఏ పనికైనా, చివరకి ఆధ్యాత్మిక ప్రపంచంలో అయినా ఒకరి సహాయం కోరడు. ఎందుకంటే ఆయన దేవుడు. కాని తన కార్యములు నెరవేర్చబడుట కొరకు తన కంటె తక్కువ స్థానంలో వున్నవారిని దేవుడు ఉపయోగించుకుంటాడు అని బైబిల్ ఖచ్చితంగా చెప్తుంది.

దేవునికి పరిశుద్ధ సభ అవసరంలేదు. కాని దానిని ఒక సాధనముగా ఉపయోగించుకొనుట కొరకు దేవుడు ఏర్పాటు చేసుకొన్నాడు. అంతేకాకుండా, ఆయనకు మన యొక్క అవసరం కూడా లేదు. ఒకవేళ ఆయన కావాలనుకుంటే, సువార్త అవసరమైన ప్రజలకు సువార్తను, తన వైపు మరలాలి అనుకొనే ప్రజలకు ప్రోత్సాహకరమైన మాటను అందరికి వినబడేలా తన స్వరముతో మాట్లాడవచ్చు. ప్రజలకు తన యొక్క స్వరం వినిపించుట ద్వారా యితరులను ప్రేమించమని బలవంతం చెయ్యవచ్చు. కాని ఆయన అలా చేయలేదు. తన కార్యం నెరవేర్చబడుటకొరకు నిన్ను, నన్ను ఉపయోగించుకొంటున్నాడు.

రెండవది, దేవుడు తాను చేయాలనుకొన్న పనులన్నిటిని ముందుగానే నిర్ణయిస్తాడు. కాని ఆయన అలా చేయలేదు. ఆహాబు యొక్క సంఘటనలో, తన చిత్తాన్ని ఎలా నెరవేర్చాలో నిర్ణయించుటకు దేవుడు తన యొక్క పరలోక సంబంధమైన సహకారులకు స్వతంత్రత నిచ్చాడు. మరొక మాటలో చెప్పాలంటే, వారి యొక్క యిష్టాన్ని ఉపయోగించే స్వేచ్ఛను యిచ్చాడు. ఈ విషయాన్ని బట్టి దేవుడు ప్రతి దానిని ముందుగా నిర్ణయించలేదు అని అర్థమవుతుంది. యిది కేవలం అదృశ్య ప్రపంచ విషయంలో మాత్రమే కాదు, మన ప్రపంచంలో కూడా యిది నమ్మదగిన వాస్తవం.

బైబిల్‌నందు, అదృశ్య ప్రపంచానికి ఒక నిర్మాణం వుంది. దేవుడు దానికి సర్వాధికారి. ఎవరైతే ఆయనకొరకు పనిచేస్తారో వారు ఆయన కుటుంబం. వారు దేవుడు పరిపాలనలో పాలిభాగస్థులుగా వుంటారు. అధికారాన్ని పంచుకొంటారు.

ఆశ్చర్యకరముగా, మానవజాతిని గూర్చి కూడా యిదే సత్యాన్ని బైబిల్ ప్రస్తావిస్తుంది. ప్రారంభములో ఏదేను మొదలుకొని, భూమిని తనతో కలిసి పరిపాలించుట కొరకు దేవుడు నరులను సృజించాడు. దేవుడు ఆదాము మరియు హవ్వలతో యిలాగు చెప్పాడు. “మీరు ఫలించి అభివృద్ధి పొంది, విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి”. (ఆది1:28). ఆదాము మరియు హవ్వ దేవుని యొక్క పిల్లలు, దేవుని కుటుంబం. దేవుడు వారితో కలసి నివసించాలని అనుకున్నాడు మరియు ప్రపంచమంతటిని ఏదేనులా చేయటానికి తనతో పాలిభాగస్థులను చేశాడు.

చాలా మంది పాఠకులకు యిది తెలియని అంశం. అయితే చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే, ఏదేనులో ఆదాము మరియు హవ్వ మాత్రమే దేవుని కుటుంబ సభ్యులు కాదు, దేవుని యొక్క పరలోక కుటుంబం కూడా వుంటాది. పరలోకమనేది దేవుడు మరియు ఆయన దైవికమైన కుటుంబం అయిన దేవదూతలతో మనము కలిసి నివసించే స్థలమని మనం ఆలోచిస్తాం. యిది ప్రారంభం నుండి ఉద్దేశించినది, భవిష్యత్‌లో కూడా వుండేది. పరలోకం భూమి మీదకు దిగి రావడం, ఒక నూతన, సార్వత్రిక ఏదెను నిర్మించబడటం అనే అంశంతో బైబిల్ ముగించబడటం అనేది ఏదో యాదృచ్ఛికమైన అంశం కాదు.(ప్రకటన 21-22)

మన గమ్య స్థానాన్ని అర్థం చేసుకొనుటకొరకు, విశ్వంలో దేవుని యొక్క రెండు కుటుంబాలుకలిసి వున్న మునుపటి సమయంలోనికి మనం వెళ్ళాలి. ఏదెను తోట వరకు వెనక్కి మనం వెళ్ళవలసి వుంది.

# మూడవ అధ్యాయము
# ఒకప్పుడు వున్న రాజులు మరియు భవిష్యత్ రాజులు

దేవుని యొక్క పరిశుద్ధ సభ మరియు దేవుని యొక్క అదృశ్య కుటుంబం, దేవుని యొక్క సైన్యంను గూర్చిన క్లుప్త పరిచయాన్ని మనం ధ్యానించాం. అయితే అంతకు మించి మనం చూడవలసింది యింకా వుంది. ప్రత్యేకించి ప్రముఖ పాత్రధారులైన యేసుక్రీస్తు మరియు సాతానుడు ఏ రీతిగా ఈ దృశ్యంలో వున్నారో చూడవలసి వుంది. అయితే అదృశ్య ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకునే ముందు, మన గూర్చి మనం ఒక క్రొత్త కోణంలో ఆలోచించవలసి వుంది. పరిశుద్ధ సభ ద్వారా అదృశ్య ప్రపంచాన్ని దేవుడు ఎలాగు పరిపాలిస్తున్నాడో ఆ విధానం భూమి మీద ఆయన పరిపాలనకు ఒక మాదిరి. దానినే వేదాంత పండితులు దేవుని రాజ్యము అని పిలిచారు. యిదంతా ఆదికాండములో ప్రస్తావించబడిన, ఏదెను తోట నుండి ప్రారంభమవుతుంది.

**ఏదెను – దేవుని యొక్క ప్రధాన కార్యాలయము :-**

ఏదెను తోటను గూర్చి నీవు విన్నప్పుడు మొట్టమొదటగా నీవు ఆలోచించే విషయం ఏంటి? చాలామంది ఆదాము, హవ్వను గూర్చి ఆలోచిస్తారు. అది వారి నివాసగృహము. దేవుడు వారిని ఆ స్థలములో వుంచాడు. (ఆది2:15–25)

అయితే ఏదేను దేవుని కుటుంబం కూడా. యెహెజ్కేలు ఏదేను తోటను "దేవుని తోట" గా ప్రస్తావించాడు. (యెహెజ్కేలు 28:13, 31:8–9) యిది ఆశ్చర్య పడవలసిన విషయం కాదు. వాస్తవికముగా వున్నదే. అయితే ఆశ్యర్య పడవలసిన సంగతి ఏదనగా, ఏదెనును "దేవుని తోట" అని సంభోదించిన తరువాత, యెహెజ్కేలు దానిని "దేవునికి ప్రతిష్టింపబడిన పర్వతము" అని సంభోదించాడు (యోహెజ్కేలు 28:14). చాలా మట్టుకు ప్రాచీన మతాలలో ఆహ్లాదకరమైన తోటలు మరియు ప్రవేశించుటకు వీలు కాని పర్వతములు దేవుళ్ళకు నివాస స్థలములుగా ఎంచబడ్డాయి. ఏదెను తోటను గూర్చి ఈ రెండు వర్ణనలు బైబిల్ వివరిస్తుంది. ఏదేను అనునది దేవుని యొక్క నివాసము అందుచేత దేవుడు తన పనులను అక్కడే నిర్వహించాడు. అది దేవుని యొక్క ప్రధాన కేంద్రం లేకా ప్రధాన కార్యాలయం.

మరియు దేవుడు ఎక్కడో వుంటాడో, దేవుని యొక్క సభ కూడా దేవునితో వుంటాది.

**దేవుని స్వరూపులు :-**

బైబిల్లో ఒక ప్రధానమైన వచనం, ఏదెనులో దేవుడు మరియు దేవుని యొక్క సభ వున్నారన్న ఆలోచన మనకు యిస్తుంది. ఆది 1:26 లో దేవుడు ఈ రీతిగా చెప్పాడు. "మన స్వరూపమందు, మన పోలిక చొప్పున నరులను చేయుదము". దేవుడు తన ఆలోచనను ఒక సమూహమునకు ప్రకటిస్తున్నాడు. ఎవరితో ఆయన మాట్లాడుతున్నాడు? – ఆయన పరిశుద్ధ సైన్యంతో, ఆయన యొక్క సభతో మాట్లాడుతున్నాడు. త్రిత్వములో వున్న యితర వ్యక్తులతో దేవుడు మాట్లాడటం లేదు; ఎందుకనగా, వారు చేయని దానిని గూర్చి దేవుడు తెలుసుకోడు. దేవుడు సంభోదించిన సమూహం నేర్పించేదేమిటంటే దేవుడు నిర్ణయించిన దానిని గూర్చి నేర్పిస్తుంది.

ఈ ప్రకటన సులభంగా అర్థం చేసుకోవచ్చు. నాకైతే యిలా అనిపిస్తుంది. నా స్నేహితులతో "పిజ్జా తెచ్చుకుందాం రండి" "ఈ పని చేద్దాం రండి" అని సులభంగా అర్థమయ్యే రీతిలో చెప్పినట్టు. అయితే యిక్కడ ఒక విషయాన్ని మనం మర్చిపోకూడదు. దేవుడు తన నిర్ణయాన్ని అమలు పరచడానికి సమూహన్ని సంప్రదించడు.

యింతకు ముందు, యితర పరిశుద్ధ సభలను మనం ధ్యానించిన రీతిగా, దేవుని సభలో వున్న సభ్యులు ఈ నిర్ణయంలో పాలిభాగస్థులు కాదు. తర్వాతి వచనంలో నరులు సృజించబడినపుడు (ఆది1:27), దేవుడు ఒక్కడు మాత్రమే వారిని సృజించాడు. మానవ జాతి సృష్టి అనేది స్వయముగా దేవునిచే మాత్రమే జరిగిన కార్యం. "పిజ్జాను గూర్చి నేను చెప్పిన ఉదాహరణ ఒకసారి ఆలోచిస్తే, నా ప్రకటన తర్వాత అందరిని పిజ్జా దొరికే స్థలమునకు నడిపించి, వారి ధనమును కూడా నేను చెల్లిస్తే, వారందరి పని నేను చేసినట్లు.

యిదే విషయాన్ని యిక్కడు అర్థం చేసుకోవాలి."

నరులను దేవుడు సృజించబోతున్నాడు అన్న విషయం యిక్కడ అర్థమవుతుంది. దేవుని సభలో వున్న సభ్యులకు నరులను సృజించే శక్తి లేదు. కాని అది యింకొక అర్థాన్నిస్తుంది. అదేమనగా ఆది1:27లో నరులు దేవుని స్వరూపంలో చేయబడ్డారు.

("దేవుడు తన తన స్వరూపంలో నరుని సృజించాడు"). 26వ వచనంలో చెప్పబడిన "మన పోలిక" ఏమైంది మరి?
నిజానికి, ఆది 1:26:27 వచనాలలో "మన స్వరూపం మరియు తన స్వరూపం" పదాల వ్యత్యాసం ఒక క్రొత్త విషయాన్ని మనకు బయలు పరుస్తుంది.
దేవుని ప్రకటన – " మన పోలిక చొప్పున నరులను చేయుదము" అను దానికి అర్థం దేవుడు మరియు దేవుడు ఎవరితోనైతే మాట్లాడుతున్నాడో వారు కొన్ని విషయాలలో సమానంగా వున్నారు. అది ఏమైనప్పటికి, దేవుడు మానవులను సృజించిన తరువాత మానవులు కూడా ఆ పోలికలలో పాలిభాగస్థులుగా వుంటారు. ఏదో ఒక దానిలో మనం దేవున్ని పోలి వుండటం మాత్రమే కాదు, దేవుని సభలో వున్న వ్యక్తులను కూడా పోలి ఉంటాం.
ఆ ఏదో ఒకటి అనేది "దేవుని స్వరూపం" గా ప్రస్తావించబడింది. ఆది1:26 యొక్క సరియైన అనువాదం దేవుడు నరులను తన పోలికలాగా సృజించాడు. మానవులుగా వుండటం అంటే దేవుని పోలికలో వుండటం నిజానికి చెప్పాలంటే, మనం దేవుని యొక్క ప్రతినిధులం.
దేవుని స్వరూపం అనగా వివేచన లాంటి సామర్థ్యాన్ని దేవుని ద్వారా మనకు యివ్వబడింది అని కాదు. మన సామర్థ్యాలను మనం కోల్పోవచ్చు, కాని దేవుని స్వరూపిగా మనకున్న స్థానాన్ని మాత్రం కోల్పోము. అది మానవులముగా వుండమని మనలను కోరటం లేదు! కాని నరుడు, పుట్టినది మొదలుకొని మరణం వరకు, ఎప్పటికి నరునిగాను మరియు దేవుని స్వరూపి గాను ఉంటాడు. యిందుచేతనే మానవ జీవితం పరిశుద్ధమైనది.

దేవునికి మనం ఎలా ప్రతినిధులముగా వుండగలము? యింతకు ముందు అధ్యాయంలో మనం ధ్యానించాము. అదేమనగా దేవుడు తన అధికారాన్ని అదృశ్య ప్రపంచంలో వున్న తన సైన్యంతోను, దైవిక వ్యక్తులతోను పంచుకుంటాడు అని. అదే పనిని భూమి మీద నరులతో కూడా ఆయన పంచుకుంటాడు. దృశ్యమైన వాటిపైన మరియు అదృశ్యమైన వాటిపైన దేవుడు రాజుగా వున్నాడు. ఆయన పరిపాలిస్తాడు. తన అధికారాన్ని ఆధ్యాత్మిక ప్రపంచంలోను మరియు మానవ ప్రపంచంలో వున్న తన కుటుంబంతో పంచుకుంటాడు. దేవుడు కోరుకున్న విధముగా ప్రపంచాన్ని మార్చుటకు మరియు దేవునితో కలసి ఆనందించుటకు, దేవుని ప్రణాళికలో పాలి భాగస్థులుగా మనం యిక్కడ వున్నాము.
దానిని మనం ఎలా చేయాలో దేవుడు మనకు క్రమక్రమముగా చూపించాడు. దేవునికి ప్రతినిధిగా యేసుక్రీస్తు మనకు మంచి ఉదాహరణ. ఆయన అదృశ్యదేవుని స్వరూపిగా పిలువబడ్డాడు. (కొలస్సీ 1:15) మరియు దేవుని యొక్క ప్రతిబింబంగా కూడా పిలువబడ్డాడు. (హెబ్రీ 1:3). ఆ కారణమును బట్టి, మనం యేసుని పోలి నడుచుకోవాలి. (రోమా 8:29, 2 కోరింథీ 3:18).

**రెండు సభలు, ఒక గమ్యస్థానం :–**

దీనంతటిలో కొంత చలనం వుండటాన్ని బహుశా మీరు గమనించారని నేను అనుకొంటున్నాను. ప్రాథమికంగా చెప్పాలంటే మానవులు భూమి మీద దేవుని యొక్క అధికార వ్యవస్థ, దేవుని యొక్క సభ. దేవుని సన్నిధిలో, దేవుని యొక్క పరలోకపు కుటుంబంతో కలసి నివసించుటకు మనం సృజించబడ్డాం. ఆయన యందు ఆనందించుటకు మరియు ఆయనను నిత్యము సేవించుటకు మనం సృజించబడ్డాము. నిజానికి, భూమిమీద అది జరిగింది కూడా. ఏదేను అనునది పరలోకం మరియు భూమి కలసిన స్థలం. దేవుడు మరియు దేవుని సభలో వున్న సభ్యులు మానవులవలె ఒకే స్థలంలో జీవించారు.
కాని చివరకు ఏమైంది?
దేవుడు ఆదాము, హవ్వలతో ఈ రీతిగా చెప్పాడు, " మీరు ఫలించి అభివృద్ధి పొంది, విస్తరించి భూమిని నిండించి దానిని లోపరుచుకొనుడి" (ఆది1:28). దేవుని స్వరూపులకు యివ్వబడిన లక్ష్యం యిది. సృష్టి మీద సేవకులుగా రాజులుగా వుంటూ దేవునికి పరిచర్య చేస్తారు. మానవుల యొక్క పని ఏమనగా దేవుని రాజ్య వ్యాప్తి కొరకు భూమి అంతా విస్తరించాలి. మరియు ఏదేనును విశ్వమంతా వ్యాప్తి చేయాలి. ఈ పని యిద్దరు వ్యక్తులకు చాలా పెద్దది. అందుచేత ఆదాము మరియు హవ్వ సంతానోత్పత్తి చేయాలని దేవుడు ఆశించాడు.

అయితే, ఆదాము మరియు హవ్వ మరియు వారి సంతానం అపజయం పాలైనారు. మానవులు పాపం చేశారు. ఒకవేళ అలా జరిగివుండకపోతే భూమి అంతా కూడా క్రమక్రమముగా ఒక అందమైన ఏదేను ప్రపంచంలా మారి వుండేది. మనము పరిపూర్ణమైన భూమి మీదనే నిత్యజీవమును పొందుకునే వారం. దేవుడు మరియు దేవుని యొక్క ఆత్మ సంబంధమైన కుటుంబంతో కలిసి జీవించే వాళ్ళం.

దేవుడు మానవులను ప్రేమించాడు. కావున ఆయన ఆదాము, హవ్వలను క్షమించాడు కాని అప్పటినుండి మిగతా మానవ జాతి అంతా ఆదాము మరియు హవ్వ యొక్క అడుగుజాడలలో నడవడం ప్రారంభించారు. మనమందరము పాపము చేసి, మరణమునకు పాత్రులం అయ్యాము దేవుని ప్రమేయం లేకుండానే (రోమా6:23). మనమందరం క్షయమైన వారం, కావున పాపులం, మనకు రక్షణ అవసరం.

మనమందరం దైవిక కుటుంబముతో, దేవుని సభతో కలిసి వుండాలని మరియు దేవుని సన్నిధిలో నివసించాలనే దేవుని ఆలోచన బైబిల్ చెప్తున్న కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలను గ్రహించుటకు సహాయం చేస్తుంది.

యిది, బైబిల్ విశ్వాసులను "దేవుని కుమారులు" లేకా "దేవుని పిల్లలు" (యోహాను1:12, 11:52) గలతీ 3:26, 1 యోహాను 3:1-3) అని ఎందుకు సంభోదిస్తుందో వివరిస్తుంది. యిది, ఎందుచేత విశ్వాసులు దేవుని కుటుంబానికి "దత్తత" చేయబడ్డారో వివరిస్తుంది. (గలతీ 4:5-6, రోమా 8:14-16). యిది, ఎందుచేత మనం దేవునికి మరియు ఆయన రాజ్యమునకు వారసులమో వివరిస్తుంది. (గలతీ 4:7, తీతుకు 3:7, యాకోబు 2:5) మరియు ఎలా "దేవ స్వభావమునందు పాలివారమో" వివరిస్తుంది. (2 పేతురు1:4 మరియు 1యోహాను3:2). యిది, ప్రభువు తిరిగి వచ్చిన తరువాత, ఆయన విశ్వాసులకు "పరదైసులో వున్న జీవవృక్ష ఫలములు భుజింపనిత్తును" (ప్రకటన 2:7) అని ఎందుకు చెప్పాడో వివరిస్తుంది. యిది, జనులను ఏలుటకు తన అధికారిన్ని యిస్తానని దేవుడు ఎందుకు వాగ్ధానం ఎందుకు చేశాడో వివరిస్తుంది. (ప్రకటన 3:21) మనమందరం ఈ జీవితం ద్వారా ఏదేను కొరకు వెళ్తున్నాం. పరలోకం భూమి మీదకు తిరిగి రాబోతుంది.

మన జీవితానంతరం మనం చేయబోయేది అదే – నూతన ఏదేను ప్రపంచాన్ని పరిపాలిస్తాం. వాస్తవికముగా ఆదాము మరియు హవ్వ దేనియందు ఆనందించుటకు చేయబడ్డారో దానియందు మనం ఆనందించబోతున్నాం. నిత్యజీవం అనేది వీణలు వాయిస్తూ, 24 గంటలు పాడుతూ వుండటం కాదు, యిది నిర్ధోషమైన సృష్టిని, ఊహకు అందని దేవుని యొక్క పరిపూర్ణతను, తిరిగి లేచిన యేసు మరియు మన తోటి దేవుని స్వరూపులు అనగా మానవులు మరియు దైవికమైన వ్యక్తుల యొక్క సారాన్ని కనిపెట్టడమే.

**ఎందుకు ఈ విషయాలు :-**

యిది మనకు నచ్చకపోవచ్చు, కాని దీనినంతటి నుండి జీవితాలను మార్చే ఎన్నో ఆలోచనలు ఉద్భవించాయి. మన జీవితాలు దేవునికి ప్రాతినిధ్యంగా మరియు దేవుని యొక్క భవిష్యత్ ప్రణాళికలు, వాటిని, అనగా ఆ ప్రణాళికను మనం యిప్పటివరకు చూడకపోయినా, ప్రతిరోజు మనం వేసే అడుగు మన మార్గాన్ని మారుస్తాయి అన్న మనస్సాక్షితో మనం జీవించుటకు దోహదపడుతున్నాము.

దేవుని యొక్క వాస్తవికమైన ప్రణాళిక ఏదనగా భూమి అంతటిని ఏదెనులా మార్చడము. ఏదేనులో వునట్లుగా తన మంచి పరిపాలనను భూమి యందంతట విస్తరింపజేయడంలో మానవులు పాలిభాగస్థులుగా వుండాలని దేవుడు ఆశపడుతున్నాడు. ఆయన ఆదాము, హవ్వలతో, మీరు సంతానాన్ని విస్తరింపజేసి, సృష్టిని పరిపాలించండి అని చెప్పాడు. (ఆది 1:26-28) మానవుని పతనం తర్వాత కూడా ఈ ఆజ్ఞ మరువబడలేదు. నిజానికి, జలప్రళయం లాంటి కఠోర పరిస్థితుల తర్వాత కూడా ప్రస్తావించబడింది. (ఆది 8:17, 9:1). ఏదేను నాశనం అయినప్పటికి, అది తిరిగి సమకూర్చబడాలని దేవుడు ఆశించాడు. చివరకి, తన పరిపాలన, తన రాజ్యం, యేసుక్రీస్తు తిరిగి వచ్చినపుడు పరిపూర్ణముగా తిరిగి రాబోతున్నాయి మరియు దేవుడు ఒక క్రొత్త ఆకాశాన్ని మరియు క్రొత్త భూమిని సృజించబోతున్నాడు. (ప్రకటన 21 మరియు 22 అధ్యాయాలు, ఏదేనును పోలి వున్నట్టు కనపడుతుంది) ఈ లోపులో, దేవుని యొక్క సత్యాన్ని మరియు యేసు యొక్క సువార్తను అంతటా విస్తరింపజేయాలి. అంతేకాకుండా, ప్రతి స్థలములోను, మనం కలిసికొనే ప్రతి వ్యక్తికి దేవుని ప్రతినిధులముగా వుండాలి. యిక్కడ, యిప్పుడు ఏదేను తిరిగి సమకూర్చబడుటకు మనం దేవుని ప్రతినిధులముగా వున్నాము. ఆ ప్రణాళికను ప్రభువైన యేసుక్రీస్తు ముగింపుకు తెచ్చే దినము వరకు ఎదురుచూస్తూ మనం పనిచేయాలి.

ఉద్దేశపూర్వకంగా మన గూర్చిమనం ఆలోచించేదేమంటే మనం దేవుని ప్రతినిధులం. ఆయన స్వరూపులం. అనగా అర్థమేమిటంటే మనం నిర్ణయాలు తీసుకొనేవారము.

క్రైస్తవులు, పాపములో యిక నశించిపోరు గాని, పరిశుద్ధాత్ముని యొక్క సహాయంతో దేవుని ప్రణాళికలను నెరవేర్చగలగాలి. దేవునితో వుండే జీవితం యొక్క మంచితనం గూర్చి విస్తరింపజేయడానికి యిక్కడ మనం వున్నాం మరియు దేవునితో వుండే జీవితం నందు వారు ఎలాగు ఆనందించగలరో తెలియజేయడానికి సువార్త అవసరమైన ప్రజలకు ప్రకటించాలి. మన జీవితాలు చాలా మంది ప్రజలతో మిళితమై వున్నాయి. వారి జ్ఞాపకాలు, వారి జీవితాల ద్వారా మరియు ఎవరినైతే ప్రభావితం చేయగలమో వారందరితో సంభాషించాలి.

మనం దేవునితో వుండే జీవితానికి లేకా దేవుడు లేని జీవితానికి ఒక సాదృశ్యంగా వున్నాము. తటస్థంగా వుండుట అనే ప్రసక్తే లేదు.

మానవులందరూ దేవుని స్వరూపంలో వున్నారు అన్న జ్ఞానం, మానవ జీవితమును పరిశుద్ధముగా చూచుటకు బలవంతం చేస్తుంది. ఈ జ్ఞానం జీవము మరియు మరణం గూర్చి తీసుకొనే విలువలతో కూడిన నిర్ణయాల వరకు విస్తరించి వుంటుంది.

యిది యితరులను మనం ఎలా చూస్తున్నాం మరియు వారితో ఎలా సంబంధమును కలిగి వుంటాము అనే దానిపై ప్రభావము చూపుతాయని మనం నేర్చుకున్నాం. దేవుని ప్రపంచములో జాతి బేధము లేదు. దేవునికి ప్రాతినిధ్యం వహించేవారికి అన్యాయం అననూకూలమైనది. యింటిలో, పనిచేసే స్థలంలో గాని, లేకా ప్రభుత్వంలో గాని అధికారాన్ని దుర్వినియోగపరచడం దైవికమైన లక్షణం కాదు. ఏదేనులో దేవుడు తన పిల్లలతో యిలాగు ప్రవర్తించలేదు. కావున మనతోటి దైవ స్వరూపులతో ప్రవర్తించే విధానంలో దైవలక్షణం కాని వాటికి చోటు లేదు.

చివరిగా, దేవునికి ప్రాతినిధ్యం వహించడం అనగా ప్రతి పని కూడా ఆధ్యాత్మిక పిలుపు అని గుర్తించి దేవునిని గౌరవించడం. ప్రతిన్యాయమైన ఉద్దేశం మన ప్రపంచాన్ని ఏదేను వరకు తీసుకువెళ్ళడానికి మరియు మన తోటి దైవస్వరూపులకు ఆశీర్వాదాలు తీసుకు వస్తున్నాయా లేదా అనే దానికి దోహదపడుతున్నాయి.

దేవుడు పరిచర్యలో వున్న వారిని మాత్రమే పరిశుద్ధులుగా లేకా ప్రత్యేకమైన వారిగా చూడటంలేదు. మనలో వున్న ప్రతి ఒక్కరిని, మనం ఎక్కడ ఉన్నామో అక్కడ నుండే మనలను దేవునికి ప్రతినిధులుగా దేవుడు చూస్తున్నాడు. చీకటికి వ్యతిరేకంగా మనం నిలబడాలి, దేవునితో మన జీవితాన్ని అందరితో పంచుకోవాలి అనేది మన అనుభవమై వుందా లేదా అని మనం పరిశీలన చేసుకోవాలి. ఈ అవకాశాన్ని మనం ఉపయోగించుకోవాలి.

ఏదేను పట్ల దేవుని ప్రణాళిక విషయంలో మనం ప్రేక్షకులుగా వుండిపోతే, ఆ దర్శనం అంతే త్వరగా చచ్చిపోతుంది. దేవుడు మాత్రమే పరిపూర్ణమైనవాడు. పరిపూర్ణతలేని వ్యక్తుల చేతులలో స్వతంత్రత అనేది, చివరికి దైవికమైన వారి చేతులలో వున్నా సరే, అది నాశనకరమైన ఫలితాలను యిస్తుంది.

# నాలుగవ అధ్యాయం
# దైవిక తిరుగుబాటు దారులు

పరిపూర్ణత లేని వ్యక్తుల చేతులలో స్వతంత్రత వుంటే, వారు దైవికమైన వారైనా లేకా మానవులైన సరే, నాశనకరమైన ఫలితాలు వుంటాయి అనే ఆలోచనతో గత అధ్యాయాన్ని ముగించాను. అది తక్కువగా వివరించబడింది. బైబిల్ యొక్క యొదటి అధ్యాయాలలో కొన్ని విపత్తులు, మానవులు మరియు దైవిక వ్యక్తులతో ముడిపడి వుండటం అనేది, ఈ అంశాన్ని వివరిస్తుంది.

దేవుడు తన అధికారాన్ని అదృశ్య ప్రపంచంలో వున్న వ్యక్తులతో మరియు భూమి మీద వున్న వ్యక్తులతో పంచుకోవడానికి నిర్ణయించుకున్నాడు అన్న విషయాన్ని జ్ఞాపకం చేసికొనండి."మన పోలిక చొప్పున నరులను చేయుదుము" (ఆది1:26) అన్న దేవుని మాటకు అది నేపధ్యము మరియు దేవుడు తన స్వరూపంలో నరులను సృజించాడు అన్నది వాస్తవము. దైవ సంబంధ వ్యక్తులు మరియు మానవులు దేవుని స్వరూపంలో వున్న వారే. మనము ఆయన అధికారాన్ని పంచుకుంటున్నాము మరియు దేవునితో కలిసి పరిపాలించే పరిపాలకులుగా మనం దేవునికి ప్రాతినిధ్యం వహిస్తున్నాము.

మరొక ప్రక్క, అది అద్భుతమైన నిర్ణయం. స్వేచ్ఛా సంకల్పం అనేది దేవునిలా వుండటంలో ఒక భాగం. అది లేకపోతే మనం దేవుని పోలి వుండలేం. స్వేచ్ఛా సంకల్పం లేకుండా, ప్రేమ మరియు స్వీయ త్యాగం అనే అంశాలు మరణిస్తాయి. నీవు ఒకవేళ "ప్రేమ" అనే కార్యక్రమమునకు మాత్రమే పరిమితమైతే దానిలో నిర్ణయం వుండదు. అది వాస్తవం కాదు. లిఖిత పదాలు మరియు కార్యములు నిజమైనవి కావు. ఈ ఆలోచన నన్ను అసలైన స్టార్‌వార్ చిత్రాలలో చివరిదైన, **ద రిటర్న్ ఆఫ్ ది జేడి** వరకు తీసుకొని వెళ్తుంది. ఓబియన్ కెనోబి యొక్క ఆత్మ తన తండ్రియైన లూకాతో యిలాగు చెప్తాడు, డార్త్ వాడర్, "మనిషి కంటె ఎక్కువైన యంత్రం యిప్పుడు లేదు". అయినప్పటికి, ముగింపులో, అది నిజం కాదు అని మనం కనుగొంటాం. వాడర్ తన సొంత జీవితాన్ని త్యాగం చేసి చక్రవర్తి నుండి లూకాను రక్షిస్తాడు. ఎందుకంటే అతడు కార్యములు నిర్వహించే ఒక యంత్రం కాదు. అతని యొక్క నిర్ణయం అతని హృదయంలో నుండి, మానవత్వంలో నుండి మరియు తన వ్యక్తిగత స్వేచ్ఛా సంకల్పం నుండి వచ్చింది.

కాని దేవుని నిర్ణయానికి ఒక చీకటి కోణం వుంది. వివేచన కలిగిన వ్యక్తులకు స్వతంత్రత యివ్వడం అంటే అర్థం తప్పుడు నిర్ణయాలు తీసుకొనే అవకాశముంది లేకా ఉద్దేశపూర్వకంగా తిరుగుబాటు చేస్తారు. మరియు అది ఖచ్చితంగా జరుగుతాది కూడా, ఎందుకంటే దేవుడు మాత్రమే పరిపూర్ణమైనవాడు దేవుడు మాత్రమే నమ్మదగినవాడు కాబట్టి. ఈ కారణం చేతనే, ఏదేనులో తప్పులు జరిగాయి.

## పరదైసులో సమస్య :-

ఏదేను యొక్క నిర్మాణమును గూర్చి ఒకసారి ఆలోచించండి. అక్కడ ఆదాము మరియు హవ్వలు ఒంటరిగా లేరు. దేవుడు తన సభతో అక్కడ వున్నాడు. భూమి అంతటిని పరిపాలించుటకు ఏదేను అనునది దైవిక వ్యక్తులకు మరియు మానవులకు ప్రధాన కార్యాలయం. (ఆది1:26-28) మరియు ఏదేను యొక్క జీవితాన్ని మొత్తం భూమి అంతట విస్తరింపజేయుటకు ఏదేను ప్రధాన కార్యాలయం . కాని ఆ సభలో ఒక్క వ్యక్తి మాత్రం దేవుని ప్రణాళికతో సంతోషంగాలేడు.

ఆదికాండం 1వ అధ్యాయంలో మనం చూచిన రీతిగానే, ఏదేను యితర దైవికమైన వ్యక్తులకు కూడా యిల్లు అన్న సూచనలు ఆదికాండము 3వ అధ్యాయంలో కనపడతాయి. 22వ వచనంలో, ఆదాము మరియు హవ్వలు పాపము చేసిన తరువాత, దేవుడు యిలా చెప్పాడు."ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు, ఆదాము మనలో ఒకని వంటివాడాయెను." ఆ పదం ఆది 1:26లో మనం గమనించిన అదే పదం. (మన పోలిక)

ఆదికాండము 3వ అధ్యాయములో వున్న ప్రధాన పాత్ర సర్పము, నిజముగా పాము కాదు అని మనకు తెలుసు. అతడు నిజానికి జంతువు కాదు. ఒక జంతు ప్రదర్శనశాలలో అతనిని గాజు వెనుకకు పెట్టడానికి ఎలాంటి ప్రయత్నం జరగలేదు మరియు అతడు ఆశ్యర్యకరంగా కూడా వుండదు. అతడు ఒక దైవికమైన వ్యక్తి. ప్రకటన 12:9వ వచనము యితనిని అపవాదిగా, సాతానుగా గుర్తించింది.

కొంతమంది క్రైస్తవులు, ప్రకటన 12:7-12 ఆధారంగా సృష్టి చేయబడిన కొద్దికాలానికే, దేవదూతల తిరుగుబాటు మొదలయిందని భావిస్తుంటారు :

"అంతటా పరలోకమందు యుద్ధము జరిగెను. మిఖాయేలును అతని దూతలను ఆ ఘట సర్పముతో యుద్ధము చేయవలెనని యుండగా, ఆ ఘట సర్పమును దాని దూతలను యుద్ధము చేసిరి గాని గెలువలేకపోయిరి. గనుక పరలోకమందు వారికిక స్థలము లేకపోయెను.

కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాది యనియు సాతాననియు పేరుగల ఆది సర్పమైన ఆ మహ ఘటసర్పము పడద్రోయబడెను. అది భూమి మీద పడద్రోయబడెను. దాని దూతలు దానితో కూడా పడద్రోయబడిరి" (ప్రకటన 12:7-9)

కాని వాస్తవానికి పరలోకములో జరిగిన యుద్ధం క్రీస్తు యొక్క జనన వృత్తాంతముతో మిళితమై వున్నట్లుగా ప్రస్తావించబడింది. (ప్రకటన 12:4-5,10).

"దాని తోక ఆకాశ నక్షత్రములలో మూడవ భాగము నీడ్చి వాటిని భూమి మీద పడవేసెను. కననై యున్న ఆ స్త్రీ కనగానే, ఆ శిశువును మ్రింగివేయవలెనని ఆ ఘట సర్పము స్త్రీ యెదుట నిలిచియుండెను. సమస్త జనములను ఇనుపదండముతో ఏలనైయున్న యొక మగశిశువును ఆమె కనగా, ఆమె శిశువు దేవుని యొద్దకును, ఆయన సింహాసనమునొద్దకును కొనిపోబడెను."

మరియు ఒక గొప్ప స్వరము పరలోకమందు ఈలాగు చెప్పుట వింటిని, రాత్రింబగళ్ళు మన దేవుని యెదుట మన సహోదరుల మీద నేరము మోపు వాడైన అపవాది పడద్రోయబడియున్నాడు గనుక ఇప్పుడు రక్షణయు, శక్తియు, రాజ్యమును మన దేవునివాయెను. ఇప్పుడు అధికారము ఆయన క్రీస్తుదాయెను.

ఏదేనులో జరిగిన సంఘటనలు, దేవుని స్వరూపములు-మానవులు లేకా దైవికమైన వ్యక్తులు దేవుని చిత్తాన్ని వ్యతిరేకించినట్లుగా గాని లేకా తిరుగుబాటుచేసినట్లుగా బైబిల్‌లో చెప్పబడలేదు. పరిస్థితులు అనూహ్యంగా / నాటకీయంగా మార్పు చెందాయి. (ఆదికాండము 3వ అధ్యాయం)

సర్పము యొక్క నేరము ఏదనగా దేవుని యొక్క అధికారాన్ని తిరస్కరించుటను స్వేచ్ఛగా ఎన్నుకోవడమే. వాస్తవానికి చెప్పాలంటే, ఆదాము, హవ్వలు కుటుంబ పనులలో నిమగ్నమై వుండాలని దేవుడు ఉద్దేశించాడు. వారు ఏదేనును భూమి యంతట విస్తరింపచేయాలి. కాని వారి శత్రువు, వారు అక్కడ వుండకూడదు అనుకున్నాడు. తనను తాను దేవుని స్థానంలో వుంచుకొన్నాడు. అతడు తన హృదయములో యిలాగు అనుకొన్నాడు.

"నేను ఆకాశమున కెక్కిపోయెదను, దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును. ఉత్తర దిక్కుననున్న సభా పర్వతము మీద కూర్చుందును" (యోషయా 14:13).

అతడు ఒక అనాగరికమైన మేల్కొలుపును పొందాడు. సర్పము యొక్క మోసం ద్వారా ఆదాము మరియు హవ్వలు పాపములోనికి నెట్టివేయబడ్డారు కాబట్టి, దేవుని కుటుంబం నుండి బహిష్కరించబడ్డాడు. (యెహెజ్కేలు 28:14-16) మరియు బైబిల్ భాషలో చెప్పాలంటే నేలమట్టము వరకు నరుకబడ్డాడు. (యెషయా 14:12). ఎక్కడైతే మరణం పరిపాలిస్తాదో, అక్కడ జీవము నిత్యము వరకు వుండదు. జీవమునకు ప్రభువుగా వుండవలసిన వాడు, మరణమునకు ప్రభువైనాడు, దాని అర్థం మానవులందరికి తనను తాను శత్రువుగా ప్రకటించుకొన్నాడు.

ఏదేనులో ఈ సంఘటనలు జరిగిన నాటి నుండి భూమి మీద వున్న అక్షయత కోల్పోయింది. ఒక క్రొత్త ఏదేనులో దేవునితో కలసి నిత్యము జీవించాలంటే మానవులందరూ విమోచింపబడటం అవసరం.

పతనం అనేది శాపముల యొక్క వరుసక్రమం. సర్పమునకు యివ్వబడిన శాపములో ఒక ప్రవచనం పొందుపరచబడి వుంది. స్త్రీ యొక్క సంతానము మరియు సర్పము యొక్క సంతానము శత్రువులుగా వుంటారని దేవుడు చెప్పాడు. "అందుకు దేవుడైన యెహోవా సర్పముతో ...నీకును స్త్రీకిని, నీ సంతానమునకును ఆమె సంతానముకును వైరము కలుగజేసెదను" (ఆది 3:14-15). స్త్రీ యొక్క సంతానం ఎవరు? మానవులందరు. మరి సర్పము యొక్క సంతానం ఎవరు? అది బాగా వింతగా వుంటుంది. అపొస్తులుడైన యోహను మనకు ఒక ఉదాహరణ యిస్తున్నాడు. యేసును ద్వేషించే యూద నాయకుల గూర్చి యేసు వారితో చెప్పాడు మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు (యోహను 8:44) మరియు తనను అప్పగించిన ఇస్కరియోతు యూదాను గూర్చి యేసు ఈ రీతిగా సంభోదించాడు. "సాతాను" (యోహను 6:70). అతని వలె ఎవరైతే చేస్తారో మరియు దేవుని ప్రణాళికలకు వ్యతిరేకంగా నిలువబడినవారు ఎవరైనా సరే వారు సర్ప సంతానమే.

**చెడ్డ సంతానం :-**

సమస్య తలెత్తడానికి ఎక్కువ సమయం పట్టలేదు. ఆదాము, హవ్వల యొక్క కుమారులలో ఒకడు నరహంతకుడిగా మారిపోయాడు. కయీను, హేబేలును హత్యచేయుట ద్వారా అతడు "దుష్టుని సంబంది" అని తెలియజేస్తుంది. (1యోహాను 3:12). బైబిల్‌లో మానవ జనాభా పెరిగినట్లు గానే, చెడుతనము కూడా విస్తరించింది. (ఆది 6:5)

యిప్పుడు అదృశ్య ప్రపంచంలోని మరియొక అపరాధము ఏమనగా, యిది ఆదివారం ప్రసంగాలలో ప్రస్తావించబడకపోయినప్పటికి, ఈ విషయం భూమి మీద దుర్మార్గత విస్తరించుటలో ప్రభావితం చూపింది. ఈసారి ఒక్కరి కంటే ఎక్కువ మంది తిరుగుబాటు చేసారు. దుర్మార్గత అనే అంటువ్యాధి మానవుల ద్వారా ఎలాగు విస్తరించబడిందో ఆది 6:5లో ప్రస్తావించబడింది. యిది 6:1-4 వచనాలలో ప్రస్తావించబడిన నెఫీలులు అనే వ్యక్తులకు దేవుని కుమారులు భూమి మీద ఎలాగు తండ్రులుగా మార్చబడాలో తెలిసిన సంఘటనకు అనుసంధానమై వుంది.

ఆదికాండములో ఏం జరిగింది అనేదాని గూర్చి బైబిల్ ఎక్కువగా ప్రస్తావించలేదు, కాని ఈ సంఘటన గూర్చి బైబిల్‌లో యితర చోట్ల ప్రస్తావించబడిన అంశాలు మరియు నూతన నిబంధన రచయితలకు తెలిసిన యూదుల రచనలో ఈ విషయాలు ప్రస్తావించడం జరిగింది.

ఉదాహరణకు, జలప్రళయమునకు ముందు పాపం చేసిన దేవదూతల గూర్చి పేతురు మరియు యూదా వ్రాశారు. (2వ పేతురు 2:4-6, యూదా 5-6వ) వాటిలో కొన్ని బైబిల్‌కు సంబంధం లేకుండా యూదుల రచనల ఆధారాల నుండి చెప్పడం జరిగింది. దేవుని కుమారులు ఎవరైతే అపరాధం చేశారో వారు భూమి క్రింద బంధించబడారు అని పేతురు మరియు యూదాలు చెప్పారు. మరొక మాటలో చెప్పాలంటే, అంత్య దినాల వరకు కూడా, వారి సమయాన్ని పాతాళంలోనే గడపాలి. "ప్రభువు దినము"అని బైబిల్ పిలుస్తున్న దేవుని ఆఖరి తీర్పు దినమందు వారు తీర్పులో పాలు పొందుతారు.

పేతురు మరియు యూదా పత్రికలలో వున్న ఆధారాలు బైబిల్ పండితులకు బాగా తెలుసు. వాటిలో ఒక పుస్తకము 1వ హనోకు గ్రంథం. యేసుక్రీస్తు వున్న దినాలలో వున్న యూదులకు మరియు ఆదిమ సంఘంలో వున్న క్రైస్తవులకు, అది పరిశుద్ధమైనది, మరియు దైవావేశము కలిగిన పుస్తకము కాకపోయినా వారికి యీ పుస్తకము బాగా పరిచయము. కాని పేతురు మరియు యూదా వారి వారి పత్రికలలో ఈ గ్రంథంలో వున్న సమాచారము జోడించడం అవసరము అని భావించారు.

ఈ ఆధారాలు ఊహించేదేమంటే దేవుని కుమారులు, దైవిక జ్ఞానమును మనుష్యులకు యివ్వడానికి సహాయం చేసివుండవచ్చు, తద్వారా వారు తప్పిపోయి వుంటారు, లేదా దేవునిని పోలి వారి వారి స్వంత స్వరూపంలో కొందరిని సృజించాలని అనుకొని వుండవచ్చు. దయ్యములు ఎక్కడ నుండి వచ్చారు అనే దానికి కూడా వివరణను వారు పొందుపరచారు. దయ్యములు అనేవి జలప్రళయమునకు ముందు చనిపోయిన నెఫీలుల శరీరములనుండి విడదీయబడిన ఆత్మలు. వారు భూమి మీద సంచరిస్తూ మానవులను బాధపడుతుంటాయి. మరియు వారి శరీరములను పునరావృతం చేసుకొనుట కొరకు వెదుకుతూ వుంటాయి. ఆదికాండము తరువాత వచ్చే బైబిల్ పుస్తకాలలో, ఆది 6:1-4 వచనాలలో పేర్కొనబడిన నెఫీలుల సంతానము, అనాకీయులుగా మరియు రెఫాయియులుగా పిలువబడ్డారు (సంఖ్యా 13:32-33, ద్వితి 2:10-11). రెఫాయియులలో కొందరు సర్పము ఎక్కడికి అయితే పడద్రోయబడిందో అక్కడికి వెళ్ళి అక్కడ వున్న పాతాళలోకములో వున్న ప్రేతలను రేపుచున్నారు.

ఈ ఆలోచనలును బట్టి ఆదిమ యూదుల రచయితలు ఆదికాండం 6:1-4 వచనాలలో వున్న ముప్పును అర్థం చేసికొన్నారు. ఎక్కడైతే దైవిక వ్యక్తులు మానవులు కలిసి జీవించారో ఆ ఏదేను తోటను వారి సొంత పద్ధతిలో రూపొందించుటకు దేవుని కుమారులు ప్రయత్నం చేస్తున్నారు.

వాస్తవికమైన శత్రువు ఏమని భావించాడో అదే రీతిగా, దేవుని కంటే ఎక్కువగా భూమి మీద జరిగేవి శ్రేష్ఠము అని భావించారు. దేవుని ప్రణాళికయైన తన పరిపాలనను పునరుద్ధరించుటకు సవరణ చేయడం అనేది బహు హేయమైన పరిస్థితిగా ముగించబడుతుంది.

కేవలం ఆదికాండం 6:1-4 వచనాలలో వున్న సంఘటన సర్పము యొక్క సంతానానికి ప్రతిధ్వని మాత్రమే కాదు, అంతకంటే ఎక్కువగా బహిరంగముగా దేవునిని వ్యతిరేకించడం. యిది రాబోయే అధ్వాన్నమైన పనులకు ముందుంది. మోషే మరియు యెహోషువ కాలంలో, కొందరు ప్రత్యర్థులు వాగ్దాన భూమిలోనికి ప్రవేశించి అక్కడ వున్న బలవంతులైన వంశాలను చెల్లాచెదురు చేశారు. ఈ బలవంతులు వివిధ రకాలు అయిన పేర్లతో పిలువబడ్డారు. సంఖ్యా 13:32-33 వచనాలలో వారు అనాకీయులుగా పిలువబడ్డారు.

వారు ప్రత్యేకించి బ్రతికి వున్న నెఫీలుల సంతానంగా చెప్పబడ్డారు.
ఆదికాండం 6:1-4 వచనాలలో చెప్పబడ్డ దేవుని కుమారులు తిరిగి యిక్కడ చెప్పబడ్డారు. పాత నిబంధన చెప్పేదేమంటే ఇశ్రాయేలీయులు బలవంతులైన ఈ శత్రువులతో దావీదు కాలము వరకు యుద్ధములు చేశారు. దావీదు గొల్యాతును చంపాడు (1సమూ 17) మరియు దావీదు యొక్క మనుష్యులు వారికున్న ముప్పును గ్రహించి గొల్యాతు సహోదరులను చివరికి సంహరించడం జరిగింది. (2వ సమూ 21:15-22)

**ఎందుకు ఈ విషయాలు :-**

సర్పము మీద ప్రవచనాత్మకమైన శాపము మరియు దైవిక వ్యక్తుల యొక్క అపరాధము సంభవించిన వెంటనే వేదాంత పండితులు చెప్తున్నట్లుగా ఆత్మ సంబంధమైన పోరాటం ప్రారంభమయింది. మంచికి, చెడుకి మధ్య యుద్ధం, దేవునికి వ్యతిరేకంగా మరియు దేవుని ప్రజలకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభమయింది. ఈ యుద్ధం రెండు ప్రపంచముల మధ్య జరిగే పోరాటంగా వుంది. ఒకటి దృశ్య ప్రపంచం మరియు రెండవది అదృశ్య ప్రపంచం.
యివి మనకు క్రొత్త విషయాలుగా అనిపించినప్పటికి, అవి మనకు ప్రాముఖ్యమైన పాఠమును నేర్పిస్తున్నాయి. మానవ గమ్యస్థానానికి వచ్చినపుడు దేవుడు దైవిక పోటిని కలిగివున్నాడు. యిప్పటికి కలిగివున్నాడు. భూమ్మీద దేవుని చిత్తానికి మరియు మానవాళికి వ్యతిరేకత అనేది యింకా సజీవంగా వుంది. అదృశ్య ప్రపంచంలోను మరియు మానవాళి మధ్యలో కూడా. అయితే పరలోకము మరియు భూమి తిరిగి ఎలా ఐక్యపరచబడతాయి అనే దానికి దేవుడు తన స్వంత ప్రణాళికలను కలిగివున్నాడు. శత్రు జోక్యం శిక్షించబడదు. మానవులు చాలా విలువైనవారు. తన యొక్క మానవ కుటుంబం పట్ల దేవుని యొక్క స్వంత ప్రణాళిక మార్చబడదు లేకా తారుమారు చేయబడదు.
ఈ భాగములన్ని కొన్ని అనుకూలమైన పాఠములను కూడా భోదిస్తాయి. నిరంతరముగా దేవునికి వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధం వెనక్కి తిరిగి గుర్తించినట్లయితే, దేవుని స్వరూపుల పట్ల, మానవ మరియు దైవికమైన వ్యక్తుల పట్ల, స్వతంత్రత అనే తన యొక్క స్వభావ లక్షణాన్ని ఎవరైతే పంచుకుంటారో వారి పట్ల దేవుడు తీసుకున్న నిర్ణయంగా కనబడినప్పటికి, చెడుతనానికి దేవుడు కారణం కాదు.
అవిధేయత చూపమని దేవుడు ఎక్కడా తన స్వరూపంలో చేయబడిన వారిని ప్రోత్సహించినట్లుగా మనకు బైబిల్‌లో ఎక్కడా కనబడదు. లేకా వారి యొక్క అవిధేయత ముందుగానే నిర్ణయించబడలేదు. దేవునికి భవిష్యత్ అంతా తెలుసు అన్న వాస్తవం, అవిధేయత ముందుగానే నిర్ణయించబడింది అనే అర్థం కాదు. ఈ విషయం కొన్ని భాగాల నుండి మనం అర్థం చేసుకోవచ్చు 1సమూ 23:1-14 లో ఫిలిష్తీయుల నుండి దావీదు కెయిలా పట్టణమును రక్షిస్తాడు. యుద్ధం అయిన తరువాత, దావీదు కెయిలా పట్టణములో వున్నాడని సౌలుకు తెలిసింది. దావీదు తన సింహాసనాన్ని ఎక్కడ తీసుకుంటాడో అనే భయంతో దావీదును చంపాలని ఎప్పటి నుండో సౌలు ప్రయత్నిస్తుంటాడు. కెయిలా పట్టణములో దావీదు పట్టుబడతాడు అన్న ఆశతో సౌలు తన సైన్యాన్ని కెయిలాకు పంపిస్తాడు. దావీదు, సౌలు యొక్క ఆలోచనను వినినప్పుడు, అతడు దేవుని ప్రార్థిస్తాడు.
"కెయిలా జనులు నన్ను అతని చేతికి అప్పగించుదురా? నీ దాసుడనైన నాకు వినబడినట్లు సౌలు దిగి వచ్చునా? ఇశ్రాయేలీయుల దేవా యెహోవా, దయచేసి నీ దాసుడనైన నాకు తెలియజేయుమని ప్రార్థింపగా-అతడు దిగి వచ్చునని యెహోవా సెలవిచ్చెను....వారు నిన్ను అప్పగించుదురని సెలవిచ్చెను" (1సమూ 23:11-12).
ఆ సమయంలో మనం అక్కడుంటే మనము ఏమి చేస్తామో, దావీదు కూడా అదే చేశాడు. తాను ఆ పట్టణములో నుండి ఎంత త్వరగా తప్పించుకోగలడో అంత త్వరగా తప్పించుకొన్నాడు. ఈ సంఘటనలు దేవుని భవిష్యత్ జ్ఞానమును బట్టి ముందుగా నిర్ణయించబడలేదు అని తెలియజేస్తున్నాయి. 1 సమూయేలు 23వ అధ్యాయంలో ఎన్నడు జరుగని రెండు సంఘటనలను గూర్చి దేవునికి ముందుగానే తెలుసు. దైవికమైన తిరుగుబాటు మరియు మానవ అపజయము వుంటాది అని దేవునికి ముందుగానే తెలుసు అంటే అవి జరగాలని ఆయన నిర్ణయించినట్టు అర్థం కాదు. భవిష్యత్ జ్ఞానముకు, ముందుగా నిర్ణయించడం అనేది అవసరం లేదు.

పతనం యొక్క సంఘటనలను ఈ కోణం నుండి మనం చూడాలి. ఆదాము, హవ్వలు పతనమవుతారని దేవునికి తెలుసు. కాని ఆయన ఆశ్చర్యపోలేదు. ఆయనకు సమస్త విషయాలు, నిజము మరియు సాధ్యమయ్యేవి అని తెలుసు. కాని వాస్తవం ఏమిటంటే ఈ ప్రపంచంలోనికి దుర్మార్గత మరియు తిరుగుబాటు యొక్క ప్రవేశాన్ని కూడా దేవుడు చూడగలిగాడు. పతనమైన దైవిక వ్యక్తులు మరియు మానవులు మానవాళి అంతటిని తిరుగుబాటు చేయుటకు ప్రోత్సహిస్తున్నారు అంటే, దేవుడు దానికి కారకుడు కాదు. గ్రహించాలి.

మన స్వంత జీవితాలలో మనం అనుభవించే చెడుతనమును కూడా యిదే కోణంలో మనం చూడాలి. దేవుడు పతనాన్ని ముందుగానే చూశాడు మరియు దానిని సరిదిద్దడానికి ఒక చక్కటి ప్రణాళికతో కూడా సిద్ధముగా వున్నాడు. మనం పాపములో పుడతామని మరియు మనం పడిపోతామని కూడా దేవునికి తెలుసు. కాని ఆ పతనాలను దేవుడు ముందుగా నిర్ణయించలేదు. మనం పాపం చేసినపుడు, మన పాపాన్ని మనం స్వంతం చేసుకోవాలి. మనం పాపమును కోరుకుంటున్నాము. కాబట్టి మనం పాపము చేస్తున్నాము. అది దేవుని చిత్తమని మనం చెప్పజాలము, లేకా ముందుగానే నిర్ణయించబడింది. కాబట్టి తప్పులేదు అని కూడా చెప్పలేము.

అయితే దేవుడు మనలను ప్రేమించాడు "మనమింకను పాపులమై యుండగానే, క్రీస్తు మనకొరకు చనిపోయెను. (రోమా 5:6-8). మనం ఏం చేస్తామో తెలిసి కూడా మనలను ప్రేమించాడు. పాపము చేయుటకు అనుమతి మాత్రమే కాదు, సువార్తయందు విశ్వాసముంచి, క్రీస్తు కొరకు జీవించుటకు అనుమతిని కూడా ఆయన మనకు యిచ్చాడు.

చెడు విషయాలు ప్రజలకు, క్రైస్తవులకు కూడా సంభవిస్తాయి అని దేవునికి తెలుసు మరియు మనకు కూడా అనుభవ పూర్వకముగా తెలుసు దుర్మార్గత అనేది ప్రపంచంలో వుంది ఎందుకంటే ప్రజలు (దైవ సంబంధమైన వారు కూడా) చెడు చేయుటకు స్వతంత్ర కలిగి వున్నారు. చెడు విషయాలను ముందుగా నిర్ణయించడానికి లేకా ఘోరమైన నేరములు చేయమని మరియు గొప్ప కార్యములు చేయుటకు పాపములు జరుగుతాయని నిర్ణయించుటకు మన దేవుడు వక్రీకరించబడిన దేవుడు కాదు. దేవుడు దుర్మార్గతను కోరుకోడు. వాటిని తృణీకరించే విధంగా ఆయన ప్రణాళికలు వుంటాయి. వాటిని జయించే విధంగా మరియు చివరికి వాటికి తీర్పు తీర్చే విధంగా వుంటాయి.

యిప్పటికిప్పుడే దుర్మార్గమును దేవుడు ఎందుకు బహిష్కరించడు అని మనం అడగవచ్చు. దానికి ఒక కారణం వుంది. దేవుడు దుర్మార్గతను బహిష్కరించడమంటే తన స్వరూపంలో చేయబడిన వారిని, అనగా దైవ సంబంధమైన వ్యక్తులను మరియు మానవులను, తనలాగ ఎవరైతే పరిపూర్ణులుగా లేరో వారందరిని బహిష్కరించాలి. ఒకవేళ చెడుతనము అనే ఈ సమస్యను పరిష్కరించవచ్చు. కాని అది దేవుని యొక్క వాస్తవికమైన ఆలోచన, యితర దైవ సంబంధమైన ప్రతినిధులను మరియు మానవులను తనతో నివసించుటకు, తనతో పరిపాలించుటకు వారిని సృజించడం అనేది ఒక పెద్ద పొరపాటు అవుతుంది. దేవుడు ఎన్నడు పొరపాట్లు చేయడు.

మనం ఈ రీతిగా కూడా ఆలోచిస్తాం. దేవుడు మానవులకు స్వతంత్రత యిచ్చి వుండకూడదు అని. అప్పుడు చెడుతనము ఎలా వుంటుంది? అని. మనకు స్వతంత్రత యివ్వాలని ఆయన కోరుకున్నాడు. ఒక మతిలేని బానిసలుగా లేకా ఒక మరయంత్రాలుగా మనలను ఉండటానికి ఆయన కోరుకోలేదు. స్వతంత్రత కలిగి వుండుటకు యిది ఒక మార్పు. అయితే స్వతంత్రత కలిగి వుండుటకు యిది ఒక మార్పు. అయితే స్వతంత్రత అనేది దేవునితో మనం పంచుకునే ఒక స్వభావం కాబట్టి, అది లేకుండా వాస్తవానికి మనం దేవుని స్వరూపులం కాలేము. దేవుడు ఒక మర మనిషి కాదు. ఆయన మనలను తన పోలికలో చేశాడు. అది పొరపాటు కాదు కూడా మార్పులతో కూడిన నిర్ణయాలను తీసుకోవడానికి దేవుడు మానవత్వం అన్న ఆలోచనను బహుగా ప్రేమించాడు. కాబట్టి చెడుతనము లోకములో ప్రవేశించిన తరువాత, మానవాళిని విమోచించుటకు ఏదేనును తిరిగి నిర్మించుటకు, ప్రతి బాష్ప బిందువును తుడిచి వేయుటకు దేవుడు ఒక చక్కటి ఆలోచనను కలిగి వున్నాడు కూడా. (ప్రకటన 7:17, 21:4)

దేవునికి వ్యతిరేకంగా నిరంతరంగా జరుగుతున్న యుద్ధంను గూర్చి మనం చూశాం అయితే దేవుడు యుద్ధ వ్యూహాలను కలిగి వున్నాడు. కాని ఆయన మొదటి అడుగు వేయకముందే పరిస్థితి యింకా దారుణంగా మారబోతుంది.

# అయిదవ అధ్యాయం

# విశ్వము యొక్క భూగోళశాస్త్రం

గడిచిన అధ్యాయములో దైవికమైన వ్యక్తుల యొక్క అపరాధములను గూర్చి ధ్యానించాము. మానవాళి పట్ల దేవుని ప్రణాళికను మరియు తన యొక్క పరిపాలన పునరుద్ధరించడానికి దేవుడు వేసిన ప్రణాళికను నిలిపివేయుటకు అదృశ్య ప్రపంచంలో వున్న వారు కలసి తిరుగుబాటు చేశారు. ఈ అధ్యాయంలో మరొక తిరుగుబాటు, ప్రజల నుండి ఉద్భవించినది మనం చూడబోతున్నాము. ఈ తిరుగుబాటు ద్వారా ఏర్పడిన సంకట స్థితిలో మనం యింకా పాలిభాగస్థులుగా వున్నాము, మరియు ఆ సంకటస్థితి అదృశ్య ప్రపంచంలో వున్న వ్యక్తులతో కూడా మిళితమైవుంది. దేవుని యొక్క పునరుద్ధరణ వ్యూహాల కొరకు ఏర్పడిన పోరాటం మరింతమైన చెడుతనముగా మార్చబడింది. తిరిగి మరలా ఆస్థితి యేసుక్రీస్తు యొక్క రాకడయందే పరిష్కరించబడుతుంది.

**బాబేలు గోపురం :-**

బాబేలు గోపురంను గూర్చిన సంఘటన, బైబిల్ సంఘటనలన్నిటిలో, ఏకకాలంలో బాగా తెలిసిన మరియు తక్కువగా అర్థం చేసుకొనబడిన సంఘటన. ఈ సమయంలో దేవుడు భూమి మీద వున్న మానవులందరి భాషలు తారుమారు చేసినట్లుగా పిల్లలు ఆదివారపు బడిలో నేర్చుకుంటారు.

జలప్రళయం తరువాత, భూమియందతట విస్తరించమని ఆదాము, హవ్వలకు యిచ్చిన ఆజ్ఞనే దేవుడు మరలా తిరిగి ప్రస్తావించాడు. మానవుల ద్వారా తన యొక్క పరిపాలన ప్రభావాన్ని విస్తరింపజేయటానికి దేవుడు ప్రయత్నాలు మొదలు పెట్టాడు. మరొకసారి, అది కుదరలేదు. ప్రజలు తిరస్కరించారు. తిరుగుబాటు అనేది వారి హృదయాలలో వుండుటను బట్టి, దాని కంటె శ్రేష్ఠమైన అలోచన వుంటాది అని వారు తలంచారు. చెదిరి పోకుండా వుండటానికి వారు ఒక గోపురం కట్టాలని నిర్ణయించుకొన్నారు. (ఆది11:4) ఈ తర్కవాదన కష్టంగా అనిపిస్తుంది. అద్భుతమైన ఆ గోపురం వారిని ప్రముఖులుగా చేయబోతుంది. (ఆది 11:4) కాని అది భూమియందంతట విస్తరించకుండా ఎలా ఆపగలుగుతుంది?

సమాధానం గోపురంలో వుంది. పురాతన బబులోను మరియు దానిచుట్టూ వున్న పట్టణాలు ఈ గోపురం చుట్టూ నిర్మించబడ్డాయని బైబిల్ పండితులకు మరియు పురావస్తు శాస్త్రవేత్తలకు తెలుసు. ఈ నిర్మాణాల యొక్క ఉద్దేశం ఏమనగా, ప్రజలను, దేవుళ్ళను కలిసికొనగలిగే చోట స్థలాలను ఏర్పరచడం. వారు ఆలయ మండలాల్లో భాగంగా వున్నారు. ప్రపంచాన్ని ఏదేనులా మార్చడం, దేవుని జ్ఞానమును మరియు ప్రతి స్థలమందు దేవుని పరిపాలనను విస్తరింపజేయుటకు బదులుగా, ప్రజలు ఒక స్థలములోనికి దేవున్ని తీసుకురావాలని ఆశించారు.

అది దేవుని ప్రణాళిక కాదు, దాని యందు దేవుడు ఆనందించలేదు. మరలా తన సభలో వున్న వ్యక్తులతో దేవుడు యిలా చెప్పాడు "మనము దిగిపోయి వారిలో ఒకని మాట ఒకనికి తెలియకుండా అక్కడ వారి భాషను తారుమారు చేయుదము రండి" (ఆదికాండము 11:7). దేవుడు ఆ రీతిగా చేశాడు కూడా. తద్వారా మానవులందరు వేరైపోయారు మరియు చెదిరిపోయారు. ఆదికాండము 10వ అధ్యాయములో వున్న దేశముల జాబితా ఎలాగు వచ్చాయో అనేదానికి, ఈ సంఘటన వివరిస్తుంది.

ఈ సంఘటన అంతా ఎక్కువ మంది క్రైస్తవులకు తెలుసు. కాని ఒక్క విషయం వారికి తెలియదు.

**దైవములు మరియు వారి దేశములు :-**

బాబేలు గోపురం దగ్గర ఏం జరిగింది అనే దానిని కేవలం ఆదికాండం 11వ అధ్యాయం మాత్రమే వివరించటంలేదు కాని, ద్వితి 32:8-9 వచనాలలో కూడా ఈరీతిగా వివరించబడింది.

"మహోన్నతుడు జనములకు వారి స్వాస్థములను విభాగించినపుడు, నరజాతులను ప్రత్యేకించినపుడు, ఇశ్రాయేలీయుల లెక్కను బట్టి (Sons od God) ప్రజలకు సరిహద్దులను నియమించెను. యెహోవా వంతు ఆయన జనమే, ఆయన స్వాస్థ్యభాగము యాకోబే".

కొన్ని బైబిల్ తర్జుమాలు "దేవుని కుమారులు" అను పదమునకు బదులుగా "ఇశ్రాయేలీయులు" అని అనువదించాయి. కాని వాస్తవానికి బాబేలు గోపుర సమయంలో ఇశ్రాయేలు ఉనికిలో లేదు. బాబేలు సంఘటన తర్వాత దేవుడు అబ్రహామును పిలిచాడు. (ఆది 12). కావున "ఇశ్రాయేలీయులు" అన్న పదం సరియైనది కాదు. బైబిల్ యొక్క పురాతన ప్రతులైన మృత సముద్రం దగ్గర దొరికిన ప్రతులలో "దేవుని కుమారులు " అన్న పదం వున్నట్లుగా కనుగొనడం జరిగింది.

యిక్కడ పదాలు ముఖ్యమైనవి. దేవుడు జనములను విభజించినప్పుడు, వారు దేవుని కుమారుల మధ్య విభజించబడ్డారు. తన యొక్క దైవిక సభలో వున్న వ్యక్తులకు దేవుడు దేశములను నియమించాడు. ఎందుచేత యితర దేశాలు, యితర దేవుళ్ళను ఆరాధిస్తున్నాయి అనే దానికి బైబిల్ యిచ్చిన వివరణ యిది. బాబేలు సంఘటన వరకు, దేవుడు మానవులతో సంబంధం కలిగి వుండాలని ఆశించాడు. కాని బాబేలు దగ్గర జరిగిన తిరుగుబాటు దానిని మార్చివేసింది. తనయొక్క దైవ సభలో వున్న వ్యక్తులు యితర దేశాలను పరిపాలించాలి అని దేవుడు నిర్ణయించాడు.

దేవుడు మానవులకు తీర్పు తీర్చాడు. ఏదేనులో ప్రారంభించిన దేవుని రాజ్యానికి సంబంధించిన ఆలోచన జలప్రళయం తర్వాత కూడా వారు ప్రారంభించలేదు. అందుచేత ఒక క్రొత్త దేశాన్ని తయారు చేయాలని దేవుడు నిర్ణయించాడు. ఆయన "భాగము" ద్వితి 32:9లో చెప్పబడిన రీతిగా, యిశ్రాయేలు జనాంగమే. అబ్రహాము యొక్క పిలుపుతో, బాబేలు సంఘటన జరిగిన తర్వాత అధ్యాయం ఆదికాండ 12లోనే దేవుడు దీనిని చేసాడు.

యితర దైవములకు దేవుడు సరిహద్దులను నియమించుట అనేది పాతనిబంధన అంతటిలో కనబడుతుంది. ఎలా? మిగతా పాతనిబంధన అంతా ఇశ్రాయేలు దేవుడు మరియు అందులో నివసించే ప్రజలతో ఎలాంటి సంఘర్షణ కలిగివున్నారో వివరిస్తుంది. దేవుని యొక్క వాస్తవికమైన ఉద్దేశం అదికాదు. నిజమే, బాబేలు దగ్గర దేశములకు దేవుడు తీర్పు తీర్చాడు. కాని ఎప్పటికి ఆ దేశములు విడువబడాలని దేవుడు ఉద్దేశించలేదు. దేవుడు అబ్రహాముతో నిబంధన చేసినపుడు, ఈ విషయం స్పష్టంగా చెప్పాడు. అబ్రహాము మరియు అతని యొక్క సంతానం ద్వారా "భూమి యొక్క సమస్త వంశములు ఆశీర్వదించబడతాయి" అని (ఆది 12:3). ఎక్కడో ఒక చోట ఆయా దేశములన్నిటిని తిరిగి తన కుటుంబంలోనికి తీసుకురావాలని దేవుడు ప్రణాళిక కలిగివున్నాడు. పౌలు వీటన్నిటిని ఎరిగి వున్నాడు. ఏథెన్సులో తాను చేసిన ప్రసంగంలో అన్యులైన తత్వవేత్తలలో పౌలు యిలాగు చెప్పాడు."మరియు యావద్భూమిమీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొనుందురేమోయని, తన్ను వెదుకు నిమిత్తము నిర్ణయకాలమును వారి నివాస స్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు" (అ.కా 17:26-27).

మోషే ద్వారా "ఆకాశ సైన్యమును ఆరాధించకూడదని దేవుడు తన ప్రజలకు హెచ్చరిక యిచ్చాడు. (ద్వితి 4:19-20). యిదే పదం మరొక చోట దైవ సభలో వున్న వ్యక్తులకు కూడా వాడబడింది. (1రాజులు 22:19).

అ.కా 17:26-27 ద్వారా స్పష్టంగా చెప్పేదేమంటే, ఏదోఒక విధముగా దేశములు దేవునిని వెదకాలి అనేది దేవుని యొక్క ఉద్దేశం.

కాని యితర దేశముల మీద ఏర్పాటు చేయబడిన దైవములు ఈ ప్రణాళికలో రెండు రకాలుగా జోక్యం చేసుకొన్నారు.

కీర్తన 82:1లో యింతకు ముందు మనం చూశాం, అదేమనగా దేవుడు దైవముల సభలో నిలిచియున్నాడు అని. ఎందుకు అనేది ఈ కీర్తన అంతా తెలియజేస్తుంది. యితర దేశముల దైవములు ఆయా దేశములను అన్యాయముగా పరిపాలిస్తున్నారు. దేవుడు ఆశించిన దానికి విరుద్ధముగా మరియు న్యాయ సూత్రాలకు విరుద్ధముగా వారు పరిపాలిస్తున్నారు. సభ ప్రారంభమవగానే దేవుడు వారి మీద అభియోగం మోపుతున్నాడు : "ఎంతకాలము మీరు అన్యాయముగా తీర్పు తీర్చుదురు? (కీర్తన 82:2). వారి యొక్క అన్యాయాన్ని గద్దించిన తర్వాత, యింకొక రెండు వచనముల తర్వాత, అంధకారములో తిరుగుతున్న ప్రజలు నిజమైన దేవున్ని వద్దకు వచ్చే మార్గాన్ని చూపించడంలో యితర దైవములు ఏరీతిగా సహాయం చేయలేదో దేవుడు వివరిస్తున్నాడు.

"జనులకు తెలివిలేదు వారు గ్రహింపరు, వారు అంధకారములో ఇటు అటు తిరుగులాడుదురు, దేశమునకున్న అధారములన్నియు కదులుచున్నవి" (కీర్తన 82:5)

విచారమేమిటంటే, నిజమైన దేవున్ని వెదకటానికి బదులుగా, ఇశ్రాయేలు ప్రజలు "వారికి నియమింపబడని దేవతలను" ఆరాధించడం ప్రారంభించారు. (ద్వితి 29:26,మరియు ద్వితి 32:17). దీనికి దేవుని యొక్క ప్రతిస్పందన చాలా కఠినముగా మరియు చాలాత్వరగా వచ్చింది. (కీర్తన 82:6-7)

మీరు దైవములనియు, మీరందరు సర్వోన్నతుని కుమారులనియు నేనే సెలవిచ్చుయున్నాను. అయినను ఇతర మనుష్యులు చనిపోవునట్లు మీరును చనిపోవుదురు, అధికారులలో ఒకడు కూలునట్లు మీరును కూలుదురు".

దైవములు వారి అక్షయతను కోల్పోయి, యితర మనుష్యుల వలె మరణిస్తారు. (కీర్తన 82:7) ఈ తీర్పు అంత్యదినాలకు సంబంధించినది అని యితర భాగముల నుండి మనం గ్రహించగలము. (యెషయా 34:1-4). 82వ కీర్తన ముగింపులో, అన్యజనులందరూ దేవునికే స్వాస్థ్యముగా వుంటారు అన్న ఆశాభావాన్ని రచయిత వ్యక్తం చేస్తున్నాడు. ఈ కోరిక నూతన నిబంధనలో ఎలా తీర్చబడిందో, తర్వాత మనం చూస్తాం.

**ద్వితి యోపదేశకాండం 32వ అధ్యాయం యొక్క ప్రపంచపు కోణం :-**

ద్వితియోపదేశకాండం 32వ అధ్యాయం యొక్క ప్రపంచపు కోణంను బట్టి, బైబిల్ నందు వున్న భౌగోళిక శాస్త్రం విశ్వమంతట వుంది. భూమి పరిశుద్ధమైనది అనగా యెహోవాకు ప్రతిష్టితమైనది కావచ్చు, లేకా దేవుని యొక్క అధికారం కావచ్చు. ఈ ప్రపంచపు కోణం బైబిల్‌లో చాలా చోట్ల ప్రతిబింబిస్తుంది. ఉదాహరణకు, పాతనిబంధనలో దానియేలు గ్రంథం యితర దేశాలు కొంతమంది దైవిక "అధిపతుల" చేత పరిపాలించబడుతున్నాయని సూచిస్తుంది. (దానియేలు 10:13, 20-21). మరొక ఉదాహరణ : దావీదు, సాలు రాజు నుండి పారిపోతున్నప్పుడు, ఇశ్రాయేలు భూభాగాన్ని విడిచి, ఫిలిష్తీయ దేశ సరిహద్దులలోనికి ప్రవేశించడానికి బలవంతం చేయబడ్డాడు. 1 సమూయేలు 26:19 లో దావీదు ఈ రీతిగా అంగలారుస్తున్నాడు, "నీవు దేశమును విడిచి అన్యదేవతలను పూజించమని నాతో చెప్పి, యెహోవా స్వాస్థ్యమునకు హత్తుకొనకుండా నన్ను వెలివేయుచున్నారు". దావీదు యితర దేవతలను హత్తుకొనలేదు. అలాగే అతడు ఎక్కడికి వెళ్ళినా తన దేవున్ని మాత్రం విడిచిపెట్టలేదు. కాకపోతే ఇశ్రాయేలు దేశం పరిశుద్ధమైన భూమి, నిజ దేవునికి చెందిన భూభాగం. అయితే దావీదు అన్య దైవము యొక్క పరిపాలన భూభాగంలో యిరుక్కుని పోయాడు.

ఈ విషయానికి సంబంధించి నాకు అత్యంత యిష్టమైన పాత నిబంధన సంఘటన 2 రాజులు 5వ అధ్యాయంలో కనబడుతుంది. నయమాను సిరియా దేశమునకు సైన్యాధిపతి. అలాగే అతడు కుష్టురోగి కూడా. యొర్దాను నదిలో ఏడు సార్లు మునగమని ఎలిషా చెప్పిన సూచనను పాటించిన తరువాత, అద్భుతంగా అతడు కుష్టురోగం నుండి స్వస్థపరచబడ్డాడు. నయమాను ఎలిషాతో యిలాగు చెప్పాడు, "ఇశ్రాయేలులో వున్న దేవుడు తప్ప లోకమంతటి యందును మరియొక దేవుడు లేడని నేను ఎరుగుదును. (2 రాజులు 5:15) ప్రవక్త అతని యొక్క బహుమానమును తీసుకోనపుడు, నయమాను రెండు కంచరగాడిదలు మోయపాటి మన్ను నీ దాసుడనైన నాకు ఇప్పించకూడదా? అని విధేయతతో అడిగాడు. మట్టి?, ఎందుకు మట్టి అడిగాడు? ఎందుకంటే ఆ భూమి ఇశ్రాయేలు దేవునికి సంబంధించినది. అది పరిశుద్ధమైనది.

నూతన నిబంధనలో కూడా యిటువంటి ఆలోచన మనం చూడటం ఆకస్మికముగా సంబవించినది కాదు. విరుద్ధమైన దైవిక వ్యక్తులను గూర్చి పౌలు విభిన్న పదాలను వాడటం జరిగింది. (ఎఫెసీ 1:20-21, 3:10, 6:12, కొలస్సీ 1:16, 2:15). ప్రధానులు, అధికారులు, లోకనాధులు, సింహాసనములు. యివన్ని వీటితో సరిపోల్చదగినవిగా ఉన్నాయి? ఈ పదాలన్ని భౌగోళికమైన అధికారాన్ని వివరించుటకు తెలిసిన పదములు.

తాను విన్న కొన్ని సంగతులను గూర్చి కొరింధి సంఘమునకు రెండు పత్రికలు వ్రాశాడు అపోస్తులుడైన పౌలు. మొదటి పత్రికలో, లైంగిక పరమైన పాపములో జీవిస్తూ మారు మనస్సు పొందకుండా జీవిస్తూ వున్న వ్యక్తిని సంఘము నుండి వెలివేయమని సంఘపు పెద్దలకు చెప్పాడు. (1 కొరింధీ 5:1-13). ఆసక్తికరంగా, వారు, అట్టి వానిని "సాతానుకు అప్పగింపవలెను" అని పౌలు వ్రాశాడు. ఈ భాష ఎటువంటి అర్థానిస్తుంది?

పౌలు యొక్క ప్రకటన, పాత నిబంధనలో చెప్పబడిన విశ్వము యొక్క భౌగోళశాస్త్ర ప్రపంచకోణం యొక్క నేపధ్యంలో అర్థం చేసుకోవాలి. పాతనిబంధన వేదాంతములో, యెహోవా యొక్క "స్వాస్థ్యభాగము" ఇశ్రాయేలు మరియు కనాను భూభాగాన్ని ఆయన ఇశ్రాయేలియులకిచ్చాడు. ఆయన యొక్క సన్నిధి ఆ భూమిని పవిత్రపరచి, పరిశుద్ధముగా చేసింది. ప్రారంభములో, యెహోవా యొక్క సన్నిది ప్రత్యక్షపు గుడారములో వుంది. ఇశ్రాయేలియులు విశ్రాంతి కొరకు ఆగి, గుడారములను ఏర్పరచుకొన్నప్పుడు, ఇశ్రాయేలు యొక్క శిబిరమంతటిని పరిశుద్ధ భూమిగా మార్చుటకొరకు, నిబంధన మందసమును మధ్యలో వుంచేవారు. తరువాత, కనాను ప్రాంతాన్ని నివాసస్థలముగా ఇశ్రాయేలియులు తీసుకొన్నప్పుడు, యెహోవా యొక్క సన్నిధి దేవాలయములో వుండి, వాగ్ధాన భూమిని పరిశుద్ధ భూమిగా పవిత్రపరుస్తుండేది. దేవుడు మరియు తన ప్రజలు వారి నివాస స్థలములో వుండేవారు. యిప్పుడు, దేవుని సన్నిధి విశ్వాసుల హృదయాలలో వుంటుంది. మనము దేవుని ఆలయమై వున్నాను. (1కొరింధీ 6:19,

2 కొరింధీ 6:16, రోమా 8:9). దాని యొక్క అర్థం ఏమనగా, క్రీస్తు శరీరముగా పిలువబడుతున్న విశ్వాసులు, దేవుని యొక్క నూతన ప్రజలు, నూతన ఇశ్రాయేలు జనాంగము. పౌలు దానిని గలతీ 3వ అధ్యాయంలో స్పష్టంగా చెప్పాడు.

అబ్రహాము యొక్క నిజమైన సంతానము, తరువాత, దేవుని యందు విశ్వాసముంచినారు.

"యేసుక్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తీస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో యూదుడని, గ్రీసుదేశస్థుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు. యేసుక్రీస్తు నందు మీరందరు ఏకముగా వున్నారు. మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రహాము యొక్క సంతానమై వుండి వాగ్ధాన ప్రకారము వారసులైయున్నారు." (గలతీ 3:7, 26-29)

విశ్వాసులు - మరియు విశ్వాసులు కూడుకునే స్థలాలు -పరిశుద్ధమైనవి. అక్కడ నుండి పాపము బహిష్కరించబడాలి. ఇశ్రాయేలు శిబిరం చుట్టూ వున్న భూమివలె, మరియు యితర దైవముల అధికారం క్రింద వున్న చుట్టు ప్రక్కల దేశాలు అపవిత్రమైన స్థలాలుగా ఎలాగు ఉద్భవించాయో, అదేరీతిగా నూతన కాలంలో, మరియు యిప్పుడు, ఈ ప్రపంచం పరిశుద్ధత లేని భూమిగా వుంది. అందుకే మారుమనస్సు పొందని విశ్వాసిని సాతాను అధికారంలోనికి, ప్రపంచంలోనికి అప్పగించమని పౌలు ఆజ్ఞాపించాడు. సంఘము నుండి వెలివేయడం అంటే పరిశుద్ధత లేని స్థలానికి, భూభాగానికి పంపడమే. ఎందుకంటే పాపము దానికి సంబంధించినది.

## ఎందుకు ఈ విషయాలు?

విశ్వము యొక్క భౌగోళిక శాస్త్రము అనునది బాబేలు గోపురం వద్ద దేశములకు దేవుడు తీర్పు తీర్చిన ఫలితము, ఇశ్రాయేలు యొక్క పోరాటానికి యిది నేపధ్యము. యిది సువార్త యొక్క దశకు కూడా ఏర్పాటు చేయబడింది.

సిలువపై యేసు చేసిన పని యొక్క శుభ వర్తమానం ఏమనగా దేవుని ప్రజలుగా యూదులు మాత్రమే కాదు కాని యేసు నందు విశ్వాసముంచిన వారందరు (గలతీ 3). శిష్యులు సర్వలోకములోనికి వెళ్ళినపుడు, సాతాను యొక్క అధికారం, దేవుని యొక్క భూభాగంగా మార్చబడింది. దేశములను తిరిగి నియంత్రించుటకు దేవుని యొక్క రాజ్యం అభివృద్ధి చెందుతుంది.

యిక్కడ పాఠం ఏమిటంటే ఈ ప్రపంచం మన నివాస స్థలము కాదు. అంధకారం భూగోళాన్ని విస్తరించింది. అవిశ్వాసులు తప్పనిసరిగా అంధకార శక్తుల యొక్క బందీలుగా వున్నారు. వారు విడిపించబడటానికి వారికి సువార్త అవసరం. మరొక విషయం మర్చిపోవద్దు : సువార్త అనేది మన యొక్క ఆయుధం. ప్రధానులను మరియు అధికారులను నేరుగా ఎదుర్కొనే అధికారం మనకు లేదు. దీనికి సంబంధించి అపొస్తులులు మనకు అప్పగించిన కృపావరము ఏది లేదు. కాని నమ్మకత్వమైన సువార్త ప్రకటన బంధీలుగా వున్నవారిని మార్చగలదు.

సువార్త కొరకైన గొప్ప ఆజ్ఞ (Great Commission) అనునది ఒక ఆధ్యాత్మిక యుద్ధ ప్రణాళిక. ముందున్న అధ్యాయాలలో దీనిని గూర్చి యింకా ఎక్కువగా మనం నేర్చుకొంటాం.

మరొక పాఠం ఏమనగా : నిజమైన విశ్వాసుల యొక్క ప్రతి సమూహాన్ని పరిశుద్ధ భూమిగా చూడవలసిన అవసరం మనకు వుంది. బాహ్య ప్రదర్శనలు, కట్టడములు మరియు సంఘం యొక్క సంఖ్య పట్ల దేవునికి చింతలేదు. విషయం ఏమిటంటే, ఎక్కడ యిద్దరు ముగ్గురు ఆయన నామములో కూడి వుంటారో, అక్కడ యేసు వారి మధ్యన వుంటాడు. (మత్తయి 18:20) ఆ స్థలం పవిత్రమైనది. ప్రతి సంఘం, అది ఎంత చిన్నదైనా కావచ్చు లేకా ఎవరికి తెలియనిది కావచ్చు, అయినప్పటికి ఆధ్యాత్మిక యుద్ధంలో ముందు వరసలో వుండాలి. ప్రతి సంఘానికి యిదే పని యివ్వబడింది. తద్వారా అంధకార శక్తులు ఎంతమాత్రము నిలువనేరవు.

యేసుక్రీస్తు యొక్క పరిచర్యను గూర్చి ధ్యానించినపుడు విశ్వము యొక్క భౌగోళిక శాస్త్రంను గూర్చిన ఆలోచనను మరొకసారి ధ్యానించుదాం. ప్రపంచదేశాలు దేవుని చేత తీర్పు తీర్చబడి వేరు చేయబడినవి. తన స్వాస్థభాగమును మరియు తన ప్రజలను ప్రారంభించుటకు మరియు కోరుకొనుటకు యిది సమయము.

# ఆరవ అధ్యాయము
# వాక్యము, నామము మరియు దూత

గత అధ్యాయములో బైబిల్ యొక్క విశ్వ భౌగోళిక శాస్త్రం గూర్చి మనం నేర్చుకొన్నాం. బాబేలు గోపురం వద్ద మానవ తిరుగుబాటుకు స్పందనగా, దేవుడు దేశములను విడిచిపెట్టాడు. వాటిని ఆయన తన పరలోకపు సభలో వున్న సభ్యులకు అనగా దేవుని కుమారులకు అప్పగించాడు. (ద్వితి 32:8-9) యిప్పుడు విడిచిపెట్టిన దేశాలకు బదులుగా భర్తీ చేయడానికి, నూతన జనాంగాన్ని, తన స్వంత దేశాన్ని అతడు నిర్మించాలి. భూమి మీద తన రాజ్యాన్ని తిరిగి ప్రారంభించడానికి వారు అతని ప్రతినిధులుగా వుంటారు. కాని ఆ పని ఒక భయంకర పోరాటంగా నిరూపించబడింది, యితర దైవములు మరియు వారి అధికారములో వున్న ప్రజలు ఇశ్రాయేలు దేశమునకు మరియు దేవునికి భీకర శత్రువులుగా మారారు.

దేవుని యొక్క నూతన జనాంగము అబ్రాము అనే వ్యక్తితో ప్రారంభించబడింది. తరువాత అతని పేరు అబ్రహాముగా మార్చబడింది. బాబేలు వద్ద తీర్పు జరిగిన వెంటనే, దేవుడు అతన్ని దర్శించాడు.

**అబ్రహాము వాక్యమును కలిసికొనుట :-**

ఆదికాండం 12వ అధ్యాయములో దేవుడు అబ్రహామును దర్శించిన సంగతి చాలామంది క్రైస్తవులకు తెలుసు. తాను ఎన్నడు చూడని స్థలమునకు, తన యింటిని విడిచి వెళ్ళమని దేవుడు అబ్రహాముకు చెప్పాడు. దేవుడు ఆయనను నడిపిస్తానని వాగ్దానం చేస్తాడు. అబ్రహాముకు తాను దేవునిగా వుంటానని చెప్తాడు మరియు ప్రత్యేకమైన నిబంధన వాగ్దానాలను అతనికి యిస్తాడు. అబ్రహాము, శారా వృద్ధులైనప్పటికి వారికి కుమారుని అనుగ్రహించి ఆశీర్వదిస్తాడు. ఆ కుమారుని నుండి విస్తారమైన ప్రజలు వస్తారు – వారే భూమి మీద దేవుని కుటుంబముగా నిర్మించబడతారు. అతని ద్వారా దేశములు ఆశీర్వదించబడతాయి.

అబ్రహాము దేవుని ఎదుర్కొన్న అనుభవం, పరలోకము నుండి ఒక స్వరము అబ్రహాముకు వినబడుట ద్వారా లేకా దేవుడు దర్శనమందు అబ్రహాముకు కనిపించాడని మనం భావిస్తుంటాం. యిలా ప్రవక్తలతోను మరియు యితర ప్రజలతోను దేవుడు మాట్లాడాడు అన్నది బైబిల్ స్పష్టంగా చెప్తుంది.

కాని అబ్రహాము విషయములో అలా జరగలేదు. అంతకు మించిన అనుభవాలు దేవుడు జరిగించాడు. ఒక వ్యక్తిగా ఆయన వచ్చాడు. దేవుడు మరియు అబ్రహాము ముఖాముఖిగా మాట్లాడుకున్నారు.

దీనికి సంబంధించిన సూచన ఆదికాండం 12:6-7 వచనాలలో కనబడుతుంది. దేవుడు అబ్రహాముకు ప్రత్యక్షమయ్యాడు. (ఆదికాండం 15:1-6). ఈ సమయమందు దేవుడు అబ్రహాము వద్దకు “యెహోవా వాక్యము”గా దర్శనమందు వచ్చాడు. యిది ఏదో అతని తలలో వినిపించిన స్వరము కాదు, కాని ఆ “వాక్యము” అబ్రహామును బయటకు తీసుకొని వచ్చి మరియు ఆకాశ నక్షత్రాలను చూపించి, ఆరీతిగా లెక్కించలేనంతగా తన సంతానాన్ని చేస్తానని చెప్పాడు. (ఆది 15:5)

యితర సందర్భాలలో కూడా దేవుడు ఒక వ్యక్తిలా అబ్రహాముకు ప్రత్యక్షమయ్యాడు. (ఆది 18వ అధ్యాయం) అతని కుమారుడైన ఇస్సాకుకు కూడా అలాగే ప్రత్యక్షమయ్యాడు. (ఆది 26:1-5) మరియు ఇస్సాకు కుమారుడు యాకోబుకు కూడా అలాగే ప్రత్యక్షమయ్యాడు. (ఆది 28:10-22, 31:11-12, 32:24-30)

“వాక్యము” లేకా దేవుని స్వరము అనునది ఊహించని స్థలాలలో దేవునిని, మానవ రూపంలో చూపించే ఒక భావ వ్యక్తీకరణ. నాకు యిష్టమైన భాగం ఒకటి 1 సమూయేలు 3వ అధ్యాయంలో వుంది. సమూయేలు నిద్రించాలని భావిస్తున్న తరుణంలో తనను అదే పనిగా పిలుస్తున్న స్వరాన్ని అతడు విన్నాడు. ఎవరి దగ్గర సమూయేలు నివసిస్తున్నాడో మరియు ఎవరికొరకైతే సమూయేలు పనిచేస్తున్నాడో ఆప్రవక్త, ఏలీ, ఆస్వరాన్ని దేవునిగా గుర్తించాడు. 10వ వచనంలో దేవుడు సమూయేలు వద్దకు మరలా వచ్చాడు. “తరువాత యెహోవా ప్రత్యక్షమై నిలిచి ఆరీతిగా – సమూయేలు, సమూయేలు అని పిలువగా”. యిక్కడ దేవుడు మానవ రూపంలో వున్నాడని మనకు తెలుసు ఎందుకంటే అక్కడ దేవుడు నిలువబడినట్లుగా అనివుంది, మరియు ఈ అధ్యాయం యొక్క ముగింపులో “యెహోవా తన వాక్కు” చేత సమూయేలునకు ప్రత్యమగుచు వున్నాడని వ్రాయబడి వుంది కాబట్టి. (1సమూయేలు 3:19-21)

“యెహోవా వాక్కు” మానవ రూపంలో మరొక ప్రవక్తను దర్శించడం జరిగింది. అతడు యిర్మీయా. యిర్మీయా 1వ అధ్యాయంలో, ఎక్కడైతే అతడు ప్రవక్తగా పిలువబడ్డాడో ఆ సందర్భంలో, యిర్మీయా యిలాగు చెప్తాడు “వాక్కు” తన దగ్గరకు వచ్చినట్లుగా. ఆ “వాక్కు”ను యిర్మీయా దేవునిగా గుర్తించాడు. దేవుడు అతనిని తన హస్తముతో ముట్టాడు. (యిర్మీయా 1:1-9)

**మానవ రూపంలో వున్న దేవుడు :-**

దేవుడు నజరేయుడైన యేసుక్రీస్తుగా రాకమునుపే, పాత నిబంధనలో దేవుడు మానవుడిగా ప్రత్యక్షమవుతూ వచ్చాడు. దీనిని

గూర్చి మనం ఆలోచించినపుడు, యిది మనకు అర్థమవుతుంది. దేవుడు మనకు పూర్తి భిన్నంగా వుంటాడు. దేవుని యొక్క నిజమైన స్వరూపాన్ని ఏ మానవుడు చూడలేదు అని బైబిల్ సూచిస్తుంది. దేవుని యొక్క నిజమైన మహిమా – సన్నిధిని ఎవరూ చూసి బ్రతుకలేరు కూడా. బైబిల్‌లో వున్న వ్యక్తులు దేవున్ని ఎదుర్కొన్నప్పుడు వారు చనిపోతాం అని భావించారు. (ఆది 32:30) ద్వితి 5:24, న్యాయాధి 6:22–24) కాని వారు చావలేదు. ఎందుకంటే మానవ మనస్సు అర్థం చేసుకొనే స్థాయికి దేవుడు తన రూపాన్ని తగ్గించుకొన్నాడు. అగ్ని, మేఘము మరియు తరుచుగా చాలా మంది క్రైస్తవులు గుర్తించినట్లుగా, ఒక వ్యక్తిగా తగ్గించుకొన్నాడు.

చాలా సందర్భాలలో, దేవుడు మానవ రూపంలో ప్రత్యక్షమవుట అనునది "యెహోవా దూత" ప్రత్యక్షమయినట్లుగా వివరించబడింది. ఈ దూత బాగా తెలిసిన పాత్ర. ఉదాహరణకు, మండుతున్న పొదలో మోషేకు యితడు ప్రత్యక్షమయ్యాడు (నిర్గమ 3:1–3). పొదలో వున్న దేవుడు ఐగుప్తు నుండి తన ప్రజలను నడిపించటానికి మోషేను వాడుకొంటానని వాగ్దానం చేసాడు. బేతేలు దగ్గర దేవుడు యాకోబుకు స్వప్నమందు ప్రత్యక్షమయ్యాడు. (ఆది 28:10–22), అక్కడ యాకోబు అతనిని యెహోవాగా గుర్తించాడు. తరువాత దేవుని దూత స్వప్నమందు యాకోబుకు ప్రత్యక్షమై యింతకు ముందు బేతేలులో తనను కలిసికొన్న దేవుడను తానే అని చెప్తాడు. (ఆది 31:11–12)

చాలా మంది బైబిల్ భోదకులు ఈ దూతను దేవునిగా గుర్తించడానికి ఏ మాత్రం సంకోచించరు. అతడు దేవుడు అని చెప్పడానికి అనేకమైన సూచనలు వున్నాయి. బహుశా ఒక ప్రాముఖ్యమైన సంఘటన దేవుడు మోషేకు ధర్మశాస్త్రము యిచ్చిన వెంటనే జరిగి వుండవచ్చు.

ఇశ్రాయేలియులు వాగ్దాన భూమికి ప్రయాణమవ్వడానికి సిద్ధపడుతున్న వేళలో, దేవుడు మోషేకు చెప్తాడు :

"ఇదిగో త్రోవలో నిన్ను కాపాడి నేను సిద్ధ పరచిన చోటుకు నిన్ను రప్పించుటకు ఒక దూతను నీకు ముందుగా పంపుచున్నాను. ఆయన సన్నిధిని జాగ్రత్తగా నుండి ఆయన మాట వినవలెను. ఆయనకు కోపము రేపవద్దు. మీ అతిక్రమములరు ఆయన పరిహరింపడు, నా నామము ఆయనకున్నది. అయితే నీవు ఆయన మాటను జాగ్రత్తగా విని నేను చెప్పినది యావత్తు చేసిన యెడల నేను నీ శత్రువులకు శత్రువును, నీ విరోధులకు విరోధినై యుందును" (నిర్గమ 23:20–22).

ఈ దూత సాధారణమైన దూత కాదు. ఈ దూత పాపములను క్షమించగలడు (లేకా క్షమించక పోవచ్చు). దేవుని నామము ఈ దూతకు వుంది. ఈ వ్యక్తీకరణ కష్టమైనది కాని ప్రాముఖ్యమైనది. "నామము" అనేది పాత నిబంధనలో దేవునికి మాత్రమే, దేవుని సన్నిధికి లేకా దేవుని స్వరూపమునకు మాత్రమే వాడబడింది.

ఉదాహరణకు, యెషయా 30:27–28లో దేవుని యొక్క నామము ఒక వ్యక్తిగా, స్వయముగా దేవునిగా వివరించబడింది.

"ఇదిగో కోపముతో మండుచు దట్టముగా లేచు పొగతో కూడినదై యెహోవా నామము దూరము నుండి వచ్చుచున్నది. ఆయన పెదవులు ఉగ్రతతో నిండియున్నవి, ఆయన నాలుక దహించు అగ్ని జ్వాల వలె ఉన్నది. ఆయన ఊపిరి కుతకలలోతు వచ్చు ప్రవాహమైన నదివలె వున్నది.

ఈ రోజుకు కూడా నిష్ట గల యూదులు దేవున్ని "నామముగా" గుర్తిస్తారు. (Ha-Shem)

ఈదూత, మానవ రూపంలో వున్న దేవుడు అని గుర్తించడానికి ఉన్న మరొక మార్గం నిర్గమ 23:20–22 వరకు వున్న భాగాన్ని యితర వచనాలతో పోల్చి చూడాలి. మండుచున్న పొదలో నుండి మోషేను కలిసికొన్న దూత, దేవుని పేరుతో వున్న దూత, ఇశ్రాయేలియులను ఐగుప్తు నుండి వాగ్దానపు భూమికి నడిపించాడు. (న్యాయాధి 2:1–3)

కాని దేవుడు, దేవుని యొక్క సన్నిధి చేత వారు నడిపించబడ్డారు. (యెహోషువ 24:17–18, ద్వితి 4:37–38) యెహోవా, ఆయన సన్నిధి, యెహోవా దూత ఒక్కటే భావాన్ని వ్యక్తీకరించే వివిధ పదాలు–భావం దేవుడు. కాని దూత మాత్రం మానవ రూపం. బైబిల్ లోని ఒక భాగం ఈ అంశాన్ని గూర్చి దృఢంగా, అదే రీతిగా నిగూఢంగా చెప్తుంది. కొంతమంది దీనిని గమనించారు. యిది మరణపడక మీద వున్న దృశ్యం.

యాకోబు తాను చనిపోకముందు యోసేపు యొక్క కుమారులను ఆశీర్వదించాలని అనుకుంటాడు. తన యొక్క ఆశీర్వాదములో తన జీవితంలో జరిగిన సంఘటనలు, దేవునితో తనకున్న అనుభవాలను జ్ఞాపకం చేసుకొంటాడు. తన యొక్క ఆశీర్వాదాన్ని ఈ విధానంలో ప్రారంభిస్తాడు. (ఆది 48:15–16)

"నా పితరులైన అబ్రహము, ఇస్సాకులు ఎవనియెదుట నడుచుచుండిరో ఆ దేవుడు, నేను పుట్టినది మొదలుకొని నేటివరకు ఎవడు నన్ను పోషించెనో ఆ దేవుడు, అనగా సమస్తమైన కీడులలోనుండి నన్ను తప్పించిన దూత యీ పిల్లలను ఆశీర్వదించును గాక"

అంతకు మించి, మనస్సుకు హత్తుకొనేది, గిద్యోను యొక్క పిలుపుకు సంబంధించి న్యాయాధిపతులు 6వ అధ్యాయంలో కనబడుతుంది. అక్కడే ఒకే దృశ్యంలో యెహోవా మరియు యెహోవా దూత కనబడుతున్నారు. (న్యాయాధి 6:22–23) పాత నిబంధనలో కూడా, దేవుడు ఒక్కరి కంటే ఎక్కువ వ్యక్తిగా, ఆ వ్యక్తులలో ఒకరు మానవుడిగా ప్రత్యక్షమయినట్లుగా చూడగలం.

**యేసు : వాక్యము, నామము మరియు దూత :–**

దేవుని గూర్చి వివరించబడిన అంశాలు యిప్పటి వరకు మనం ధ్యానించినవి అందరికి తెలిసినవి. నూతన నిబంధన యేసును

గూర్చి ఎలా మాట్లాడుతుందో దానికి సంబంధించిన పాత నిబంధన యొక్క భావాలు అవన్ని.
మానవ రూపంలో వున్న దేవున్ని, వాక్యమును అబ్రహాము కలిసికొన్నాడు. యోహాను 1:1లో అపొస్తులుడైన యోహాను యిలాగు వ్రాస్తాడు : "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై వుండెను". 14వ వచనంలో యోహాను "ఆవాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను" అని వ్రాశాడు.
మొదటి శతాబ్ధపు యూదులు యోహాను సువార్తను చదివినప్పుడు, అతను లేకా ఆమె యొక్క మనస్సు స్వయముగా వాక్యముగా వచ్చిన దేవుని యొద్దకు తీసుకొని వెళ్తుంది. నిజానికి, తాను అబ్రహాము పుట్టకముందే వున్న వాడనని, అబ్రహాము "తన దినము" చూశాడని యేసు ప్రకటించుకున్నాడు. (యోహాను 8:56-58)
మానవ రూపంలో వున్న దేవున్ని, యెహోవా దూతను మండుచున్న పొదలోను మరియు తర్వాత మోషే కలిసికొన్నాడు. ఆదూత ఇశ్రాయేలియులను ఐగుప్తు నుండి బయటికి రప్పించి వాగ్ధాన భూమికి నడిపించాడు. కాని యూదా తన యొక్క చిన్న పత్రికలో యిలా వ్రాశాడు, "ఈ సంగతులన్నియు మీరు ముందటనే యెరిగి యున్నను, నేను మీకు జ్ఞాపకము చేయగోరుచున్నదేమనగా, ప్రభువు ఐగుప్తులో నుండి ప్రజలను రక్షించినను, వారిలో నమ్మకపోయిన వారిని తరువాత నాశనము చేసెను" (1:5).
ఈదూత, మానవ రూపంలో వున్న దేవుడు. ఈ దూత త్రిత్వములో వున్న రెండవ వ్యక్తి తర్వాత కన్య మరియ గర్భాన జన్మించిన వ్యక్తి.
దేవుని సన్నిధి, నామము, యితరులందరి నుండి ఈదూతను వేరుగా చూపించాయి. నూతన నిబంధన కాలంలో తండ్రియైన దేవున్ని నామముగా యేసు మాట్లాడాడు. గెత్సెమనే తోటలో, సిలువ మరణానికి బంధింపబడక ముందు తన ప్రార్ధనలో యేసు యిలా ప్రార్థించాడు : "తండ్రీ, లోకము పుట్టక మునుపు నీ యొద్ద నాకు ఏ మహిమ యుండెనో ఆ మహిమతో నన్ను యిప్పుడు నీ యొద్ద మహిమ పరచుము. లోకము నుండి నీవు నాకు అనుగ్రహించిన మనుష్యులకు నీ నామమును ప్రత్యక్షపరచితిని.... వారికి నీ నామమును తెలియజేసితిని" (యోహాను 17:5-6,26). ఆయన చెప్పిన చివరి మాట యొక్క అర్థమేమిటి? ప్రజలు దేవుని నామము ఏంటో తెలుసుకోవాలని యేసు చెప్పటం లేదు. వారు యూదులు. దేవుని నామమును మనుష్యులకు ప్రత్యక్షపరిచాను అని యేసు చెప్పినపుడు, దాని అర్థం దేవున్ని స్వయముగా మనుష్యులకు ప్రత్యక్షపరిచాడు అని అర్థం. వారి కన్నుల ముందు ఆయన దేవుడుగా వున్నాడు. ఆయన శరీర ధారిగా వచ్చిన నామము.

**ఎందుకు ఈ విషయాలు :-**

బైబిల్ యొక్క భూమిని గూర్చి చాలా విషయాలు మనం ధ్యానించుకుంటూ వచ్చాం. మీకు తెలిసిన బైబిల్ సంఘటనలన్ని కూడా అదృశ్య ప్రపంచంలో జరిగే ఆత్మీయ పోరాటాన్ని గూర్చి తెలిపే సందర్భంలోనివే. యిది దైవముల మధ్య ఏర్పడిన ఘర్షణ నుండి ఒక విజేతను నిలువబెట్టిన సందర్భం.
అదృశ్య ప్రపంచాన్ని బైబిల్ కోణం నుండి చూసినపుడు, దేవుడు భయంకరమైన శత్రువులను కలిగి వున్నాడు, తాను సృజించిన యితర దైవములు ఒకప్పుడు తనకు నమ్మకముగా వుండి తరువాత వారి స్వంత మార్గాలను అనుసరించారు. ఈ తిరుగుబాటు చేసిన దైవములనే పౌలు ప్రధానులు, అధికారులు, అంధకార సంబంధులగు లోకనాధులు, అదృశ్య ప్రపంచంలో వున్న సింహాసనములు అని సంభోదించాడు. (ఎఫెసీ 6:12, కొలస్సీ 1:16). వారు యిప్పటికి వున్నారు. నూతన నిబంధన వారు వెళ్ళిపోయారని చెప్పటం లేదు. దేవుని పరిపాలనను వ్యతిరేకించుటకు, సువార్త ద్వారా తన ప్రియమైన మానవ కుటుంబానితో నిత్య కలయిక అందకుండా చేయటానికి వారు యింకా జీవిస్తున్నారు.
ఈ అంధకార శక్తులలో ఒకరు మృతులకు ప్రభువుగా వున్నాడు. ఆదాము, హవ్వలు మోసపరచబడి ఫలితముగా వారి అక్షయతను కోల్పోయిన నాటినుండి యితడు మానవులందరిపైన హక్కును కలిగివున్నాడు. యెహోవా ప్రజలను నిర్మూలం చేయాలనేది అతని యొక్క లక్ష్యం. ఈ లక్ష్యం ఇశ్రాయేలియులు కనానులో ప్రవేశించినపుడు తిరుగుబాటు చేసిన దైవ పుత్రులందరి మనస్సులో వుంది. భూమిన స్వాధీనం చేసికొనకుండా దేవుని ప్రజలను నిరోధించడానికి వారిని చంపివేశాడు. ఒక్కసారి ఇశ్రాయేలియులు కనాను భూమిలో ప్రవేశించిన తరువాత కూడా, అంధకార శక్తుల యొక్క లక్ష్యం అలాగే నిలిచివుంది. కాని వారి వ్యూహం మార్చబడింది. అది దేవుని ప్రజలు యితర దైవములను ఆరాధించేలా ప్రోత్సహించడం, తద్వారా యెహోవా వారిని వదిలించుకునేలా చేయడం. అదే జరిగింది. దేవుడు తన ప్రజలను చెరలోనికి పంపాడు.
అయితే అంధకార శక్తులకు మరొక విషయం కూడా తెలుసు: యెహోవా తన ప్రణాళికను విడిచిపెట్టలేదు. నిజమైన తిరుగుబాటుదారుల మీద శాపము ముందుగా ప్రకటించబడింది. అదేమనగా, ఒక దినాన్న, స్త్రీ సంతానం, ఏదేనులో మానవ అపజయాల ద్వారా కలిగిన ఫలితాలను మార్చటానికి, రాబోతున్నాడు.
ఏదో ఒక దినాన్న వాగ్ధానము చేయబడిన వ్యక్తి వస్తాడు అని వారికి తెలుసు, దేవుని ప్రణాళిక లోకధికారులలో ఎవరికి తెలియదు అని పౌలు చెప్పినప్పటికి (1కొరింధీ 2:6-8, ఎఫెసీ 3:10, 6:12). అది ఒక మర్మము. సర్వోన్నతుడైన వ్యక్తి చేత ఉద్దేశపూర్వకంగా అందరికి మరుగుపరచబడింది.

# ఏడవ అధ్యాయం
# యుద్ధం యొక్క నియమాలు

యింతవరకు మనం నేర్చుకొన్నవి : బాబేలు వద్ద దేవుడు దేశములను మరియు వారి ప్రజలను ప్రక్కనపెట్టాడు. తక్కువ స్థాయి కలిగిన దైవములు అధికారమును తీసుకొనుటకు నిర్ణయించబడ్డారు (ద్వితి 32:8–9). దేవుడు అబ్రహాముతో ప్రారంభించినపుడు, ఇశ్రాయేలు దేశం యొక్క ప్రభావముతో ఒకానొకదినమున ఆదేశములన్నిటిని తిరిగి చేజిక్కించుకోవాలి అనే ప్రణాళికను దేవుడు కలిగివున్నాడు అనేది స్పష్టమవుతుంది (ఆది 12:3). అయితే ఇతర దేశముల దైవములు వారి యొక్క అధికారాన్ని మరియు ఆరాధనను అప్పగించుటకు బలవంతం చేయబడతారు (కీర్తన 82:6–8). దాని యొక్క అర్థం, పోరాటం – దృశ్య ప్రపంచంలోను మరియు అదృశ్య ప్రపంచంలోను జరిగే పోరాటం. ఇశ్రాయేలు అక్కడ వున్న వెంటనే, దైవముల మధ్య పోరాటం కూడా వుంటాది.

## యెహోవా ఎవరు?

బైబిల్ చరిత్రలో ఇశ్రాయేలు ఒక ప్రమాదకరమైన స్థితిలోకి నెట్టివేయబడటానికి ఎంతోకాలం పట్టలేదు. యోసేపు యొక్క వృత్తాంతము, (ఆది 37–50 అధ్యాయాలు) ఇశ్రాయేలు ప్రజలు ఎందుకు ఐగుప్తుకు వెళ్ళారో వివరిస్తుంది. యోసేపు యొక్క సహోదరులు యోసేపుకు చేయతలచిన కీడును, కరువునుండి ఇశ్రాయేలు ప్రజలను రక్షించే విధంగా దేవుడు మార్చాడు. (ఆది 46:3–4,50:20). అది జరిగిన వెంటనే ఇశ్రాయేలు ప్రజలను ఐగుప్తు వదిలిపెట్టమని దేవుడు చెప్పలేదు. యోసేపును గౌరవించిన ఫరో మరణిస్తాడు మరియు అతని స్థానంలో ఇశ్రాయేలుకు శత్రువుగా వుండబోయే ఫరో వస్తాడు అని దేవునికి తెలుసు (నిర్గమ 1వ అధ్యాయం). ఐగుప్తీయులు ఇశ్రాయేలియుల చేత బలవంతగా పనిచేయించుకుంటారు అన్న విషయాన్ని దేవుడు భవిష్యత్ దృష్టితో చూశాడు (ఆది 15:13–16). తగిన సమయమందు ఇశ్రాయేలు ప్రజలను తాను విడిపిస్తాడు అన్న విషయం కూడా తనకు తెలుసు.

కాని ఎందుకు ఎదురుచూడటం? దేవుడు ఎల్లప్పుడు శ్రమపట్ల ఒక మంచి ఉద్దేశాన్ని కలిగివున్నాడు. మనం దానిని ఎప్పుడు గుర్తించలేం. ఈ సంఘటనలో అది లేఖనముల ద్వారా మనకు స్పష్టంగా అర్థమవుతుంది.

మోషే ఐగుప్తు నుండి పారిపోయి, అరణ్యములో నివసించిన తరువాత తిరిగి అతనిని ఐగుప్తుకు పంపుటకు మండుచున్న పొదలో నుండి దేవుడు అతనిని పిలిచాడు (నిర్గమ 3:1–14). దేవుని యొక్క ఆజ్ఞలు సామాన్యంగా చెప్పబడ్డాయి. “నా జనమును పోనిమ్మని” ఫరోకు చెప్పండి అని, అయితే ఫరో యితర ఆలోచనలు కలిగి వున్నాడు. ఫరో ఐగుప్తులో తన అధికారాన్ని మరియు దర్పాన్ని ప్రదర్శించుకుంటూ ఒక దేవుని వలె వున్నాడు. హెబ్రీ గొర్రెల కాపరుల యొక్క అదృశ్య దేవుడు చెప్పినది చేయుటానికి ఫరో సిద్ధంగా లేడు. మోషే యొక్క దేవుడు నిజమైనవాడు అన్న విషయం కూడా ఫరోకు తెలియదు. అతడు అపహాస్యంగా జవాబిచ్చాడు “నేను అతని మాట విని ఇశ్రాయేలియులను పోనిచ్చుటకు యెహోవా ఎవడు?” (నిర్గమ 5:2).

భాధకరమైన ఒక సమాధానాన్ని అతడు పొందుకోబోతున్నాడు. దేవుడు దానిని నిర్ణయించాడు. దేవుడు మోషేతో యిలాగు చెప్పాడు “నేను అతని హృదయమును కఠినపరచెదను, అతడు ఈ జనులను పోనియ్యడు (నిర్గమ 4:21)”. దేవుడు తన ప్రజలను తీసుకొనుటకు యుద్ధం చేయబోతున్నాడు. కొన్ని శతాబ్ధాలు వారు ఇశ్రాయేలియులను బాధించిన తరువాత, ఐగుప్తు మరియు అక్కడి దేవతలు శిక్షించబడుటకు యిది సమయం. ఫరో యొక్క హృదయం కఠినపరచబడటం అనేది ఈ ప్రణాళికలో ఒక భాగం. బైబిల్ మనకు చెప్పేదేమంటే ఐగుప్తు దైవములే లక్ష్యంగా తెగుళ్ళు ఏర్పడ్డాయి–ప్రత్యేకించి, చివరి తెగులు అయిన, తొలి సంతతిని హతము చేయడం, (నిర్గమ 12:12, సంఖ్యా 33:4), అనేది ఫరో యింటిని అవమానపరుచుటకు ఏర్పాటుచేయబడింది. “అర్ధరాత్రి వేళ జరిగిన దేమనగా, సింహాసనము మీద కూర్చున్న ఫరో మొదలుకొని చెరసాలలోనున్న ఖైదీ యొక్క తొలిపిల్ల వరకు ఐగుప్తు దేశమందలి తొలిపిల్లల నందరిని పశువుల తొలిపిల్లలన్నిటిని యెహోవా హతము చేసెను (నిర్గమ 12:29).

ఫరో దేవుని అపహాస్యం చేశాడు, ఫలితంగా తీర్పులు అన్ని అతనికి వ్యతిరేకంగా మారాయి. పౌలు యిదే విషయాన్ని తర్వాత ప్రస్తావించాడు. “మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు, మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును” (గలతీ 6:7). ఆశించిన రీతిగా ఇశ్రాయేలియులకు ఐగుప్తు నుండి విడుదలయివ్వటానికి ఐగుప్తీయులు త్వరపడ్డారు. దూరమున వున్న కనాను లాంటి ప్రాంతాలు ఇశ్రాయేలు దేవుడు ఐగుప్తుకు మరియు అక్కడి దేవతలకు ఎలా తీర్పు తీర్చాడో విన్నారు. (యెహోషువ 2:8–10, నిర్గమ 15:16–18,యెహోషువ 9:9).

మోషే చివరికి తిరిగి వచ్చినపుడు, మోషే మామయైన యిత్రో, ఒక చిన్న మాటలో యిలా చెప్పాడు : "యెహోవా, సమస్త దేవతలకంటె గొప్పవాడని యిప్పుడు నాకు తెలిసినదనెను" (నిర్గమ 18:11).

ఎర్ర సముద్రము దాటిన తరువాత, ఓడిపోయిన ఫరో మరియు అతని సైన్యమును చూచి మోషే అడిగిన ప్రశ్న కంటే ఆశ్చర్యకరమైనదేమి కాదు యిది. అది: యెహోవా, వేల్పులలో నీవంటి వాడెవడు" (నిర్గమ 15:11).

ఐగుప్తు నుండి బయటకు వచ్చిన తరువాత మరియు ఎర్రసముద్రమును దాటిన తరువాత, ఇశ్రాయేలియులు వారు శ్రేష్టమైన వారని గుర్తించారు. చివరికి భూమి మీద వారి నివాస స్థానము మరియు వారి ప్రధాన కార్యలయమైన, సీనాయి పర్వతము మీద వారి దేవున్ని వారు కలిసికొనబోతున్నారు.

నిజానికి, ఇశ్రాయేలియులకు దేవుని గూర్చి పెద్దగా తెలియదు. నిర్గమ కాలంలో లేఖనములు లేవు. దేవున్ని గూర్చి వారికి తెలిసిన జ్ఞానమంతా, తరతరములుగా వారి వారి తల్లిదండ్రుల నుండి విన్న సంఘటనల నుండి గ్రహించినదే. బైబిల్‌లో వున్న సంఘటనలను యిప్పుడు మనం చూడగలుగుతున్నాము. సీనాయి అనే తరగతిలో ఇశ్రాయేలియులు దేవుని గూర్చి చాలా నేర్చుకోవలసి వుంది.

## ఇశ్రాయేలు-దేవుని కుటుంబం మరియు యిహలోక ప్రతినిధులు :-

నిర్గమముకు ముందు, ఫరో యెదుట మోషే నిలువబడినపుడు, దేవుని వర్తమానాన్ని అతడు ఫరోకు ప్రకటించాడు : "ఇశ్రాయేలు నా కుమారుడు, నా జ్యేష్ట పుత్రుడు, నన్ను సేవించునట్లు నా కుమారుని పోనిమ్ము " (నిర్గమ 4:22-23). ఈ సందర్భంలో, దేవుడు కుమారుని కలిగివున్నాడు అనే ఆలోచన, ప్రాముఖ్యముగా, అబ్రహము యొక్క సంతానమంతటికి వర్తిస్తుంది. ఈ ఆలోచన మనలను దేవునిచే సృజించబడిన ఆదాము, హవ్వల వరకు తీసుకెళ్తుంది.

దేవునికి మానవ కుటుంబం కావాలి. తాను సృజించిన ప్రజలతో, తాను సృష్టించిన భూమి మీద నివసించాలని ఆయన ఆశపడుతున్నాడు. తన యొక్క మానవ కుటుంబం తనతో కలసి నివసించాలని మరియు తనను సేవించాలని దేవుడు కోరుకుంటున్నాడు. ప్రజలు విస్తరించాలి మరియు వారు భూమి అంతటిని ఏదేనులా మార్చాలని ఆయన కోరుకుంటున్నాడు. కాని బాబేలు గోపురం వద్ద మానవులను ఆయన విడిచిపెట్టినపుడు, తిరిగి అబ్రహామును పిలిచేంత వరకు, ఆయనకు పిల్లలు లేరు.

ఇశ్రాయేలు దేవుని యొక్క నూతన కుటుంబం. తన వాస్తవికమైన ప్రణాళిక వరకు వెనక్కి వెళ్ళడానికి యిది సమయం. భూమ్మిద ఆదాము, హవ్వలు దేవుని స్వరూపులుగా వున్న రీతిగా, ఆస్థానాన్ని ఇశ్రాయేలియులు భర్తీ చేయబోతున్నారు.

సీనాయి దగ్గరకు వెళ్ళడం అంటే యింటికి తిరిగి రావడమే. పరిశుద్ధ సభ కూడా అక్కడే వుంది, దేవుని ప్రణాళిక తిరిగి ఎలా అమలు పరచబడుతుందో కనిపెడుతున్నారు. దేవునికి మరియు అతని ప్రజలకు మధ్య నిబంధనగా వున్న ధర్మశాస్త్రమునకు వారు సాక్షులుగా వున్నారు.

## దేవుని సభ ద్వారా అందించబడిన దేవుని ధర్మశాస్త్రం :-

దేవుడు పది ఆజ్ఞలను యిచ్చినపుడు పరలోకపు సభ సీనాయి కొండమీద వున్నది అని చెప్పినపుడు మీకు ఆశ్యర్యకరముగా వుందా? నిర్గమమును గూర్చి మరియు సీనాయికి ప్రయాణమును గూర్చిన చిత్రాన్ని మీరు ఎప్పుడైనా చూస్తే, దానిలో మీరు దూతలను చూడరు. కాని వారు అక్కడ వున్నారని బైబిల్ చెప్తుంది. దేవుని ధర్మశాస్త్రమును వారు అందించారని కూడా చెప్తుంది (అ.కా 7:52-53, హెబ్రీ 2:1-2).

"దేవుని యొక్క వ్రేలితో" ధర్మశాస్త్ర ం వ్రాయబడిందని కూడా చెప్పబడింది (ద్వితి 9:9-10). ఈ భాష మనకందరికి తెలిసినవే-దేవుడు మానవ రూపంలో వుండుట. సీనాయి కొండ మీద దేవుడు, మానవుడిగా ప్రత్యక్షమయ్యాడు, ఆదికాండ సంఘటనలో యెహోవా దూతగా ప్రత్యక్షమయిన రీతిగానే, దేవుడు మరియు తన యొక్క పరలోకపు సభ కలసి మోషేకు మరియు ఇశ్రాయేలియులకు ధర్మశాస్త్రమును అందించారు.

ధర్మశాస్త్రము యివ్వబడిన తరువాత, మోషే, అహరోను, అహరోను యొక్క కుమారులు, మరియు ఇశ్రాయేలియులలో డెబ్బదిమంది పెద్దలు మానవరూపంలో వున్న ఇశ్రాయేలు దేవున్ని వారు చూశారు. ఈ సందర్భంలో వారు అన్నపానములు పుచ్చుకున్నారు. (నిర్గమ 24:9-11). యేసుక్రీస్తుకాలంలో, ఆఖరి రాత్రి భోజనం, అయన రక్తమైన నూతన నిబంధనకు ముద్రగా ఉన్నట్టుగా, ఈ ఆహారం సీనాయి మీద ఇశ్రాయేలులో దేవుడు చేసిన నిబంధన, ధర్మశాస్త్రము యివ్వబడినందుకు పుచ్చుకున్నారు.

ఇశ్రాయేలీయులు పరిశుద్ధముగా వుండాలని దేవుడు వారికి ధర్మశాస్త్రమును యిచ్చాడు. (లేవి 19:2). యితర ప్రజలనుండి ఇశ్రాయేలీయులు ప్రత్యేకముగా వుండాలని దేవుడు కోరుకున్నాడు. భూమి మీదనున్న యితర దైవములందరికి పూర్తిగా ప్రత్యేకంగా దేవుడు వున్నట్లుగా, దేవుని ప్రజలు కూడా, యితర ప్రజలు నుండి వేరుగా వుండవలసిన అవసరం వుంది.

పరిశుద్ధత అంటే అర్థం ఏమిటి? దాని వెనకాల వున్న ఆలోచన ఏమిటి? పరిశుద్ధత అంటే కష్టంగా వుండటం అని కాదు, పరిశుద్ధత అనగా దేవునితో గుర్తించబడటం, దేవునికి ప్రతిష్ఠించబడటం మరియు దేవుని ద్వారా మన జీవితంలోనికి వచ్చే ప్రతి మంచి విషయమునందు ఆనందించటం. ఇశ్రాయేలీయులు, యితర దేశాలన్ని తన వద్దకు వచ్చేలా ఆకర్షించాలని దేవుడు కోరుకుంటున్నాడు (ద్వితి 4:6-8, 28:9-10). యిందుచేతనే బైబిల్ ఇశ్రాయేలీయులను "యాజకరూపమైన రాజ్యముగాను" (నిర్గమ 19:6) మరియు "అన్యజనులకు వెలుగుగాను" పేర్కొంది (యెషయా 42:6, 49:6, 51:4, 60:3). ఇశ్రాయేలు దేశమంతా అబ్రహము స్థానాన్ని స్వతంత్రించుకొని యితర దేశములన్నిటికి ఆశీర్వాదకరముగా వున్నారు. (ఆది 12:3).

**యదార్థత యందు నమ్మకముంచుట:-**

దేవునితో సరిగా వుండటం అనేది రక్షణను గూర్చి మాట్లాడుటకు వున్న మరో మార్గం. ఆదివారపు బడిలో తరచుగా విన్న విధంగా, రక్షణ అనేది ఇశ్రాయేలీయులకు నియమాలకు విధేయత చూపించడం ద్వారానో, లేకా ధర్మశాస్త్రమును పాటించడం ద్వారానో రాలేదు. పాత నిబంధనలో అయినా, క్రొత్త నిబంధనలో అయినా, రక్షణ అనేది సంపాదించుకొనేది కాదు, లేకా అశించేది కాదు. అది విశ్వాసము ద్వారా దేవుని కృపచేత అనుగ్రహించబడిన వరము.

ఇశ్రాయేలీయులు కూడా, మనవలె క్రీస్తు యొక్క మరణ, పునరుత్థానముల యందు విశ్వాసముంచాలి. వారి దేవుడు యితర దైవములందరికి దేవుడు అని, వారిని ఆయన తన ప్రజలుగా చేసుకొన్నాడని విశ్వసించాలి. దైవములందరికి దేవుడైన వాని దగ్గరకు వెళ్ళడానికి వారికి మాత్రమే అవకాశముంది.

ధర్మశాస్త్రము ద్వారా ఇశ్రాయేలీయులకు రక్షణ లభించలేదు-వారు యధార్ధంగా దేవుని యందు విశ్వాసముంచిన విధానాన్ని బట్టి రక్షణ లభించింది. ఇశ్రాయేలీయులకు రక్షణ అనేది వాగ్దానముల యందు విశ్వాసము మరియు దైవములందరిపైన దేవుడుగా వున్న వాని వ్యక్తిత్వముపైన విశ్వాసము మరియు యితర దైవములను ఆరాధించకుండుట ద్వారా లభించింది. యిది హృదయము నుండి కలిగిన విశ్వాసము మరియు యదార్థత ద్వారా లభించింది తప్ప, దేవుని దగ్గర నుండి మంచిని సంపాదించుకొనుట ద్వారా కలుగలేదు.

దావీదు రాజు వ్యభిచారము మరియు నరహత్య లాంటి దుర్మార్గపు పనులు చేశాడు. (2సమూయేలు 11). ధర్మశాస్త్రం ప్రకారం, అతడు ధర్మశాస్త్రాన్ని అతిక్రమించాడు కాబట్టి తాను చేసిన నేరములను బట్టి అతడు మరణమునకు పాత్రుడు. అయినప్పటికి, యెహోవా మాత్రమే సర్వోన్నతుడైన దేవుడు అన్న తన విశ్వాసజీవితములో తప్పిపోలేదు. తన యొక్క యధార్థతను యితర దైవమునకు అప్పగించలేదు. తద్వారా దేవుడు అతనిపైన కనికరము చూపించాడు.

నూతన నిబంధనలో కూడా యిదే విధానం. సువార్త యందు విశ్వాసముంచడం అనగా, ఇశ్రాయేలు దేవుడు మానవుడిగా భూమి మీదకు వచ్చాడు, మనందరి పాపముల నిమిత్తము తనంతట తానే సిలువపైన మరణించాడు, మూడవ దినమున మరణము నుండి తిరిగి లేచాడు అని విశ్వసించుట. ఈ విశ్వాసాన్ని మనము ఖచ్చితంగా అవలంబించాలి. మరియు యితర దైవములందరిని విడిచిపెట్టి మనయొక్క యధార్థతను యేసుపట్ల కనుపరచాలి. రక్షణ గురించి యితర దైవములు ఏమి చెప్పినప్పటికి, బైబిల్ మాత్రం, యేసునామములో తప్ప మరి ఏనామములో రక్షణ లభించదు అని చెప్తుంది. (అ.కా 4:12) మరియు ఆ విశ్వాసము చెక్కుచెదరకుండా నిలిచి వుండాలి. (రోమా 11:17-24, హెబ్రీ 3:19, 10:22, 38-39). వ్యక్తిగత వైఫల్యం అనేది, యితర దైవములకు తెలిపినట్లుగా యేసుకు అసమ్మతిని తెలిపినట్టుకాదు, దేవుడు మాత్రమే ఆ వ్యత్యాసాన్ని చెప్పగలడు.

**ఎందుకు ఈ విషయాలు :-**

నిర్గమములోని మరియు సీనాయి దగ్గర జరిగిన అనుభవాలలో చాలా వరకు మనోహరమైన సాదృశ్యాలున్నాయి. మానవ రూపంలో వున్న దేవునితో మోషే మరియు యితరులు సీనాయి కొండమీద అన్నపానములు పుచ్చుకొనుట అనే దృశ్యం మన దృష్టిని సరియైన మార్గములోనికి నడిపిస్తుంది. అక్కడ మోషేతో పాటు డెబ్బది మంది పెద్దలున్నారు. బాబేలు గోపుర సంఘటన తర్వాత, దేవుడు దేశములను విభజించిన జాబితాను ఆదికాండం 10వ అధ్యాయములో లెక్కించినట్లయితే, ఖచ్చితంగా అవి 70 వుంటాయి.ఇశ్రాయేలు దేవుడు దేశములకు తీర్పు తీర్చినపుడు, ఆ దేశములు దేవుని కుమారులకు – తక్కువ స్థాయి కలిగిన దైవములకు,

ఏర్పరచబడ్డాయి (ద్వితి 4:19-20, 32:8-9). ఎందుకు 70 మంది పెద్దలు, 70 మంది దేవుని కుమారులు, 70 విభజించబడిన దేశాలు?

దీనికి సమాధానాలు బహిరంగంగా వున్నాయి. యేసుక్రీస్తు తన పరిచర్యను భూమి మీద ప్రారంభించినపుడు, 70 మంది శిష్యులను ఆయన పంపాడు.(లూకా 10:1). యిది సువార్తను గూర్చిన గొప్ప ఆజ్ఞ **Great Commission** కంటే ముందు జరిగినది. ఈ సంఖ్య ఒక ఆలోచనను యిస్తుంది. అదేమనగా, యేసు యొక్క శిష్యులు దేవుని రాజ్య పరిపాలన కొరకు తిరిగి ఆదేశాలను సంపాదించుకోబోతున్నారు. అంత్యదినాలలో ఈ రాజ్యము ఒక ముగింపు స్థాయికి, ఒక నూతన ఏదేను ప్రపంచంలా మారబోతుంది. (ప్రకటన 21-22 అధ్యాయాలు) 70 అనే సంఖ్య తిరిగి చెప్పబడటం అనేది ఒక వర్తమానం : భూమి మీద దేవుని నూతన కుటుంబం అయిన ఇశ్రాయేలు, అబ్రహాము యొక్క సంతానం, పోగొట్టుకున్న వాటిని తిరిగి సంపాదించబోతున్నారు.

కాని యిది అంతటితో ఆగిపోలేదు. అపొస్తులుడైన పౌలు గలతీ 3వ అధ్యాయములో యిలా వ్రాస్తాడు, అదేమనగా విశ్వాసులు అబ్రహాముకు యివ్వబడిన వాగ్ధానములను స్వతంత్రించుకుంటారు అని. యేసునందు విశ్వాసముంచిన ప్రతి వ్యక్తి విశ్వాసము ద్వారా అబ్రహాము యొక్క సంతానమే (గలతీ 3:26-29).

అనగా దాని అర్థం యితర దైవముల నుండి తిరిగి ఈ దేశాలను సంపాదించే లక్ష్యం నీకు, నాకు వుంది. యితర దైవముల పరిపాలనలో వున్న వ్యక్తులను యేసు యొక్క విశ్వాసములోనికి నడిపించడం మన లక్ష్యం. మనము భూమి మీద దేవుని యొక్క నూతన మానవ సభ, మరియు మనము మహిమ శరీరములోనికి మార్చబడినపుడు, నూతన ఏదేనులో దేవుని యొక్క దైవిక కుటుంబంతో కలుస్తాం.

బైబిల్ ఈ ఆలోచనలను చాలా సందర్భాలలో ప్రస్తావిస్తుంది.

విశ్వాసులు అంత్యదినాలలో యేసుతో పాటుగా రాజ్యాధికారాన్ని స్వతంత్రించుకుంటారని ప్రకటన గ్రంథం వివరిస్తుంది. (ప్రకటన 3:21). అనగా దాని అర్థం, బాబేలు సంఘటన జరిగిన నాటి నుండి దేశములను పరిపాలిస్తున్న దేవుని కుమారుల స్థానంలోనికి మనం మార్చబడతాం. ఈ కారణం చేతనే, విశ్వాసులు దేవుని పిల్లలగుటకు అధికారముంది అని యోహాను చెప్తాడు (యోహాను 1:12, 1 యోహాను 3:1-3). వాస్తవానికి, అంత్యదినాలలో దైవికమైన వ్యక్తులే, కాని విరుద్ధంగా మారిన దేవుని కుమారుల స్థానంలోనికి మార్చబడతాం.

యిందుచేతనే పౌలు కూడా, విశ్వాసులకు పత్రిక వ్రాస్తున్నప్పుడు యిలాగు వ్రాశాడు, వారి వ్యాజ్యముల పరిష్కారం కొరకు లోక సంబంధమైన న్యాయస్థానాలకు వెళ్ళవద్దు అని హెచ్చరిస్తూ, "మనము దేవదూతలకు తీర్పు తీర్చుదమని యెరుగరా?" (1కొరింధీ 6:3) అని వ్రాశాడు. మనము దైవిక వ్యక్తులుగా (మహిమ రూపంలోకి), నూతన భూమి మీద మార్చబడిన తరువాత, మనము దేవదూతలను మించిన వారుగా వుండబోతున్నాము. ఒకానొక దినాన్ని మనము యేసుక్రీస్తు స్వారూప్యతలోనికి మారబోతున్నాము. మరియు విరుద్ధమైన దైవముల చేత నియంత్రించబడుతున్న దేశములను యేసుక్రీస్తుతో కలసి పరిపాలించబోతున్నాము. (1యోహాను 3:1-3, 1కొరింధీ 15:35-49), ప్రకటన 2:26) విశ్వాసులు, ఆత్మసంబంధమైన అబ్రహాము సంతానము, చివరకి ఏదేను యొక్క ఓటమి నుండి పొడిగించబడిన మరణము అనే శాపాన్ని, దేశాల యొక్క వైఫల్యాన్ని మార్చబోతున్నారు.

మనం జీవించాలంటే దీనిని మనం విశ్వసించాలి. పాత నిబంధనలో ప్రతి ప్రణాళిక మనలను నడిపిస్తుంది. ఏదేను గూర్చి ఆలోచింపజేస్తుంది.

దేవుని యొక్క రెండు కుటుంబాలు, ఒకటి దైవికమైనది, మరియొకటి మానవ సంబంధమైనది కలసి ఏదేనును పరిపాలించాలని మరియు ఏదేనులో కలసి నివసించాలని దేవుడు కోరుకుంటున్నాడు. ఆప్రణాళిక తిరుగుబాటుదారుల చేత నాశనమయింది. కాని ఐగుప్తు నుండి ఇశ్రాయేలియులను విడిపించుట ద్వారా ఉజ్జీవింపబడింది. అబ్రహాము యొక్క సంతానము నుండి, ఏదేను యొక్క ఓటమిని మార్చుడానికి అభిషక్తుడు వస్తాడు. (ఆది3:15). ఇశ్రాయేలు లేకపోతే, మనకు గమ్యం ఉండేది కాదు.

# ఎనిమిదవ అధ్యాయం
# పరిశుద్ధ స్థలం

ఇశ్రాయేలియులు సీనాయి పర్వతము వద్ద ఒక సంవత్సరము గడిపారు. ఎందుకు అంత దీర్ఘకాలం? వారు అప్పటకే దేవునితో నిబంధనలోనికి ప్రవేశించారు మరియు పది ఆజ్ఞలు పొందుకున్నారు. అయినప్పటికి వారు నేర్చుకోవలసింది యింకా చాలా వుంది. అది వాగ్ధానముల యందు విశ్వాసముంచటం మరియు వారి పితరులైన అబ్రహాము, ఇస్సాకు, మరియు యాకోబుల యొక్క దేవుని పట్ల యధార్థంగా వుండటం. మరొక విషయం ఏమనగా దేవుడంటే ఎవరు మరియు దేవుడు ఏమైవున్నాడో వారు తెలుసుకొనవలసి వుంది.

## పరిశుద్ధత యొక్క భావం:-

చాలా క్రొత్తవైన న్యాయవిధులు మరియు పాత నిబంధన యొక్క ఆచారాలు, దేవుడు యితరమైన వాటి కంటే భిన్నమైన వాడు అని ప్రజలకు బోధించుటకు ఏర్పరచబడ్డాయి. ఆయన యొక్క స్వభావములోను మరియు వ్యక్తిత్వంలోను ఆయన పూర్తిగా అసాధారణమైన వారి, ఆయన పూర్తిగా మానవజాతికి లేకా మరేదైనా దానికి మించినవాడు. ఇశ్రాయేలియులకు, ఈ సత్యం అన్ని కాలములలోను బయలుపరచబడింది. లేకపోయినట్లయితే, దేవునిని వారు ఒక సాధారణమైన వ్యక్తిగా తలంచివుండేవారు.

దేవుని యొక్క విశిష్టత అనే ఆలోచనకు సంబంధించి బైబిల్ నందు వాడబడిన పదం "పరిశుద్ధత". దానిఅర్థం ప్రత్యేక పరచబడుట లేకా "వేరుగా వుండుట". ఈ భావన ఖచ్చితంగా నైతిక విలువల గూర్చి మాత్రము కాదు గాని, దేవుని యొక్క ప్రత్యేకమైన నైతిక విలువలకు సంబంధించి మనము ఎలా ప్రవర్తిస్తున్నాము అనే ఆలోచనకు కూడా సంబంధించినది (లేవి 19:2).

పరిశుద్ధతకు సంబంధించి జ్ఞానముతో కూడిన వివరణను దేవుడు యిశ్రాయేలియులకు యివ్వలేదు కాని, ప్రాచీన ఇశ్రాయేలులో తన యొక్క భిన్నత్వమైన జీవితం విస్తరించాలని కోరుకున్నాడు. యిది ఆచారముల ద్వారా (సాదృశ్యరూపకమైన కార్యములు) మరియు పరిశుద్ధ స్థలములను సమీపించే నియమాల ద్వారా నెరవేర్చబడినదని బైబిల్ మనకు తెలియజేస్తుంది.

## దేవుడు "భిన్నంగా" ఎలా వుంటాడు?

ఈ ప్రశ్నకు క్లుప్త సమాధానం "ప్రతి విధానంలోను",కాని అది చాలా వింతైనది. అంతకు మించిన, అర్థాన్ని బైబిల్ మరియు ఇశ్రాయేలియుల సమాజం కొరకు నియమించబడిన ఆచారాలు మరియు నియమాలు ప్రతిబింబిస్తున్నాయి.

ఉదాహరణకు, దేవుడు కేవలం ఇశ్రాయేలియుల యొక్క జీవమునకు మూలము మాత్రమే కాదు కాని ఆయనే స్వయముగా జీవమై వున్నాడని బైబిల్ చెప్తుంది. ఎక్కడైతే మరణము, రోగము, మరియు పరిపూర్ణత లేని జీవితాలు వున్న ఈ భూమికి ఆయన దేవుడు కాదు. ఆయన ప్రపంచం అదృశ్య ప్రపంచము. మన ప్రపంచము యిహలోక భూమికి సంబంధించినది. తన యొక్క సన్నిధి ద్వారా మరొక ప్రపంచంలో లేకా తాను అడుగుపెట్టిన యిహలోక స్థలమును ఆయన పరిశుద్ధముగా చేసియున్నాడు. మనం ఆక్రమించుకొన్న స్థలం సాధారణమైనది. దేవుడు సాధారణమైన దానికి పూర్తి భిన్నమైనవాడు.

ప్రాచీన ఇశ్రాయేలులో, ఈ ఆలోచనలు ప్రజలకు వాస్తవముగా తెలియజేయబడ్డాయి. మరియు దేవుని వలె వారు వున్న భూమిని కూడా పరిశుద్ధ పరచడానికి వారు పిలువబడ్డారు. పాత నిబంధనలో వున్న చాలా నియమాలు ఈ పరిశుద్ధతను నియంత్రిస్తాయి.

ఇశ్రాయేలియులు కొన్ని కార్యముల ద్వారా లేకా నియమముల ద్వారా పరిశుద్ధ స్థలములో ప్రవేశించుటకు అనర్హులుగా (అపవిత్రులుగా) ఎంచబడతారు. లైంగిక అపవిత్రత, రక్తస్రావం, కొన్ని శారీరక వైఫల్యాలు, మరియు మృత దేహమును ముట్టుకొనుట (మానవ దేహమైన లేకా జంతువుదైనా), యివన్ని ఇశ్రాయేలియులను అపవిత్రులుగా చేస్తాయి. చనిపోయిన జంతు కళేబరములను పీక్కొని తినే కొన్ని రకాల పక్షులను తినకుండా ఇశ్రాయేలియులు నిషేదించబడ్డారు. (ఉదా: గద్ధ, గబ్బిలము, లేవి 11:13-19) మరియు మృతదేహముల పైనకాని లోపల కాని కనిపించే జంతువులను కూడా తినకూడదు. (ఉదా: బల్లులు, చిన్న పందికొక్కు, లేవి 11:24-40).

ఈ సందర్భాలలో, అపవిత్రత అనేది నైతికతకు సంబంధించినది కాదు కాని దేవుని యొక్క పరిపూర్ణతకు అననుకూలముగా వుండుట ద్వారా ప్రాణమును కోల్పోవుట అనుదానికి సంబంధించినదిగా వుంది. ఈ తర్కం సాధారణమైనప్పటికి, మన ఆధునిక మనుష్యులకు యిది దూరంగా వున్నట్టు అనిపిస్తుంది. రక్తస్రావం కోల్పోవుట మరియు లైంగిక జీవితం ద్వారా ఏర్పడిన స్రావం సృజించబడిన మరియు జీవించుచున్న జీవితం కోల్పోయిన గ్రహింపు వస్తుంది. దేవుడు, జీవమును పోగొట్టుకొనుట అను

అంశానికి సంబంధించిన వాడు కాదు కాని ఆయన జీవమును యిచ్చేవాడు. అటువంటి వాటిని కోల్పోయిన తరువాత "పరిశుద్ధత"ను కోరుకొనుట అనేది దేవుని యొక్క స్వభావాన్ని జ్ఞాపకం చేస్తుంది. యిటువంటి "పరిశుద్ధత" మృతకళేబరమును ముట్టుకొన్న తరువాత కూడా అవసరం. ఒక వ్యక్తి గాయపడినా, శారీరక వైకల్యం కలిగినా అతడు పరిశుద్ధ స్థలమునకు వెలుపల ఉండాలి, ఎందుకంటే ఆయా సందర్భాలలో పరిపూర్ణత లేని జీవితం అనేది దేవుని యొక్క పరిపూర్ణతకు సరిపోదు.

ఈ నియమములన్ని అదృశ్య ప్రపంచపు కుటుంబానికి నడిపించుటకు ఉద్దేశించబడ్డాయి.

**అపవిత్రత యొక్క సమస్యను పరిష్కరించుట :-**

అపవిత్రముగా ఉండటం మరియు పరిశుద్ధ స్థలమునకు ప్రవేశించే అర్హత లేకపోవడం అనేది ప్రాచీన ఇశ్రాయేలియులకు తీవ్రమైన సమస్య. వారు ఒకవేళ అపవిత్రులుగా ఉన్నట్లయితే, బలులు మరియు అర్పణలు నిర్ణయించబడిన స్థలాలకు తీసుకురాకుడదు. దానికి పరిష్కారము, ఆచార సంబంధమైన శుద్ధీకరణ, కొన్ని సందర్భాలలో కొంతకాలము పాళెము వెలుపల ఎదురుచూడాలి.

రక్తమును బలిగా అర్పించుట యొక్క తర్కం ఏమనగా-వ్యక్తులమీద గాని లేకా వస్తువుల మీద గాని రక్తమును ప్రోక్షించి వారిని పవిత్రపరచి, పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించుటకు అర్హులుగా చేయడం అనేది మనకు వింతగా వుంటుంది. కాని రక్తబలులు వేదాంతపరమైన ఉద్దేశాలు కలిగి ఉన్నాయి. "ఒకరిస్థానంలో" అనే ఆలోచనను అవి పరిచయం చేశాయి. రక్తము ప్రాణమునకు ఆధారము కాబట్టి (లేవి 17:11), జంతువు యొక్క ప్రాణము తీయుట ద్వారా నేర్పించే పాఠము ఏమనగా తన సొంత మరణం ద్వారా తప్ప ఏవిధముగానైనా దేవుని సమీపించుట. రక్త బలి అనునది అపవిత్రపరచబడిన ఇశ్రాయేలియునికి బదులుగా కరుణతో మరొకరిని ఆ స్థానంలో వుంచడం.

యిక్కడ బోధించే అంశం ఏమిటంటే, బలిని ఒకరి స్థానంలో వుంచుట ద్వారా దేవుడు ఇశ్రాయేలియుల యొక్క ప్రాణములను కాపాడుతున్నాడు. మానవుని ప్రాణం జంతువుల ప్రాణము కన్నా పరిశుద్ధమైనది. ఎందుకంటే మానవులు దేవుని స్వరూపంలో చేయబడ్డారు. (ఆది1:26,9:6), అసాధారణమైన అద్భుతం ద్వారా అబ్రహాము మరియు శారా కుమారుని కనుట ద్వారా ఇశ్రాయేలియులు ఉనికిలోనికి వచ్చారు. (ఆది 12:1-3). అయితే పరిశుద్ధ దేవుని సన్నిధిలో మానవ జీవితాలు ప్రమాదంలో వున్నాయి. దేవుడు, జీవముపైన, మరణముపైన అధికారము కలిగివున్నాడని బలులు జ్ఞాపకం చేస్తున్నాయి. మరియు దేవుడు వారిపట్ల కృప చూపించాలని ఆశపడ్డాడు.

**భూమిమీద పరలోకము (మరియు నరకము):-**

దేవుని యొక్క భిన్నత్వం గూర్చి ప్రస్తావించబడిన వివిధ ఆలోచనలు పరిశీలిస్తే-దేవుని గూర్చి మాత్రమే కాదు. అదృశ్య ప్రపంచ సరిహద్దులను గూర్చి కూడా ఆలోచించాలి. "విభిన్నమైన రాజ్యం" అనే ఆలోచన యిశ్రాయేలు యొక్క అదృశ్య ప్రపంచ, ప్రపంచపు కోణమునకు పునాది. దేవుని సన్నిధి వున్న చోటు పరిశుద్ధమైతే, యితర చోట్ల వున్న భూమి కూడా పరిశుద్ధమే- అది సాధారణమైనది కావచ్చు లేకా మరికొన్ని సందర్భాలలో నిష్ప్రయోజనమైనది, మరియు దుర్మార్గతతో కూడివున్నది అయినా కావచ్చు.

స్వయముగా దేవుని సన్నిధి వున్న చోటు, మనకు ఏదేనును గూర్చి జ్ఞాపకం చేస్తుంది. ప్రత్యక్షపు గుడారము యొక్క చాలా లక్షణాలు మరియు దేవాలయము నిర్మించబడిన విధానం, ఎక్కడైతే పరలోకం మరియు భూమి కలసివున్నదో ఆ ఏదేనును గూర్చి ప్రజలు ఆలోచించేలా చేస్తుంది. సువర్ణ దీపస్తంభం ఒక చెట్టువలె అలంకరించబడటం (నిర్గమ 25:31-40) అనేది, ఏదేనులో వున్న జీవ వృక్షమునకు సాదృశ్యముగా వున్నది.

అది అడ్డుతెర ముందు కాపలాగా వుండి ఎక్కడైతే నిబంధన మందసం వుందో ఆ స్థలమైన అతి పరిశుద్ధ స్థలములోనికి వెళ్ళే మార్గమును మూసివేస్తుంది. ఆ మందసం మీద వున్న మూత నిర్మించబడిన విధానం దేవుని సింహాసనంగా పనిచేస్తుంది (నిర్గమ 25:10-22).

అతి పరిశుద్ధ స్థలములో వున్న కెరూబూలు, ఏదేనుకు వున్న స్పష్టమైన సంబంధం. ఏదేనులో వున్న కెరూబూలు ఏదేనులో దేవుడు నివసించే స్థలమునకు కాపలాగా వున్నాయి. (ఆది 3:24) అతి పరిశుద్ధ స్థలములో వున్న కెరూబూలు నిబంధన మందసమునకు వున్న పై కప్పుకు కాపలాగా వున్నారు. (నిర్గమ 25:18-20). తరువాత, సొలొమోను మందిరం నిర్మించిన తరువాత, ప్రత్యక్షపు గుడారము యొక్క నిర్మాణము దేవాలయము లోపలికి తరలించబడింది, మరియు రెండు కెరూబూలు దేవుని సింహాసనముగా, మందసమును దేవుని పాదపీఠముగా చేస్తూ మందసము మీద పెట్టబడ్డాయి. (2 దిన 3:9-17)

దేవాలయము కూడా ఏదేనులాగా నిర్మించబడి, పెరిగిన వృక్షములు మరియు జంతువుల బొమ్మలతో నింపబడి వుంది. (1రాజులు 6-7). పువ్వులు, ఈతచెట్లు, సింహాలు మరియు దానిమ్మ పళ్ళు దాని నిర్మాణంలో చెక్కబడ్డాయి. భూమి మీద తన మానవ కుటుంబంతో కలసి జీవించుటకు ఏస్థలమునకైతే దేవుడు ముందు వచ్చాడో ఆ స్థలాన్ని యిది దృశ్యరూపకముగా జ్ఞాపకం చేస్తుంది.

యిశ్రాయేలియులు విశ్వ భౌగోళిక శాస్త్రంలో వున్న చీకటి కోణాన్ని కూడా జ్ఞాపకం చేసుకొనవలసి వుంది. ఇశ్రాయేలు శిబిరం మరియు తరువాత ఇశ్రాయేలు దేశం పరిశుద్ధభూమి, దేవుని కుటుంబం మరియు దేవుని ప్రజలు అయితే, ఇశ్రాయేలుకు బయటవున్న భూమి అపవిత్ర స్థలం. సీనాయికి చాలాకాలం ముందు, దేవుడు దేశములను విడిచిపెట్టి వాటిని తక్కువ స్థాయి కలిగిన దైవములకు యిచ్చాడు. (ద్వితి 4:19-20, 32:8-9). ఒకానొక దినాన ఆ దేశాలను ఆయన తిరిగి సంపాదించుకుంటాడు, అయితే బైబిల్ రోజుల్లో, వారు చీకటి రాజ్యాలుగా వున్నారు.

ఇశ్రాయేలియుల యొక్క ఒక ఆచారము ఈ పాఠమును తీసుకువస్తూ, మర్చిపోలేని వివరాలను యిస్తుంది. ప్రాయశ్చిత్తార్థ దినము (YOM KIPPUR) సంవత్సరమునకు ఒకసారి జరుగుతుంది. (లేవి 16వ అధ్యాయం). యిది పరిశుద్ధ భూమి మరియు అపవిత్ర భూమిని గూర్చిన పాఠాన్ని ప్రజలకు జ్ఞాపకం చేస్తుంది.

రెండు మేకలు ఈ సంఘటనలో వున్నాయి. ఒకటి బలిగా అర్పించబడాలి మరియు మరొక సంవత్సరం వరకు వుండే మానవ అపవిత్రతను పరిశుద్ధపరచడానికి దానియొక్క రక్తంను ఆవరణమంతా ప్రోక్షించాలి. బలిగా అర్పించబడిన మేక "యెహోవాకొరకు". మరియొక మేక చంపబడలేదు. ప్రధానయాజకుడు సాదృశ్య రూపకముగా ప్రజలందరి యొక్క పాపములన్నిటిని ఆ మేకతలమీద మోపిన తరువాత అది అరణ్యములోనికి పంపబడుతుంది. ఆ మేక పేరు "అజాజేలు".

"అజాజేలు" అంటే ఎవరు? ఏమిటి? కొన్ని తర్జుమాలు అజాజేలకు బదులుగా "బలిపశువు" (SCAPE GOAT) అనే పదమును తర్జుమా చేశాయి. మృత సముద్రం దగ్గర దొరికిన ప్రతులలో, వాడబడిన హెబ్రీ పదం-ఒక దయ్యము యొక్క పేరు. వాగ్దాన భూమికి వెళ్ళుటకు, అరణ్యములో ప్రయాణము చేస్తున్న రోజులలో, ఇశ్రాయేలియులు దయ్యములకు బలి అర్పించారు (లేవి 17:7). ఎందుకంటే దయ్యపు శక్తులు వారి శిబిరాన్ని బెదిరిస్తాయని వారు భయపడ్డారు. అరణ్యము అనేది, ఇశ్రాయేలు శిబిరంకు అవతల వున్న భూమి, అందుచేత అది దురాత్మ శక్తులకు స్థలముగా వున్నది. ఈ ఆచారమును నిరోధించడానికి, "అజాజేలు" అనే మేక దానిని నెరవేర్చింది. "అజాజేలు" అనే మేక దయ్యములకు బలిగా అర్పించబడుట కొరకు కాదు-ఆ మేక ఎప్పటికి బలిగా అర్పించబడలేదు. బదులుగా, దానిని అరణ్యములోనికి పంపుట అనునది పరిశుద్ధ భూమిని (ఇశ్రాయేలు శిబిరం) పాపము నుండి సాదృశ్యరూపకంగా శుద్ధి చేసే ఒక మార్గం.

## ఎందుకు ఈ విషయాలు?

నూతన నిబంధనలో విషయాలు మారాయి, కాని కొన్ని అలానే వున్నాయి. దేవుడు యింకా భిన్నంగానే వున్నాడు. ఆయన యొక్క పరిశుద్ధత, ఆయన యొక్క సన్నిధిలో మనం ప్రవేశించాలంటే మనం పరిశుద్ధపరచబడాలని కోరుతుంది. మనకొరకు, యేసు సిలువ మీద చేసిన కార్యము యందు విశ్వాసముంచుట ద్వారా నెరవేర్చబడుతుంది.

మన పక్షమున యేసు చేసిన ప్రతీది అద్భుత సూచనలుగా వుంది. ఎక్కడైతే దురాత్మశక్తులు వుంటాయని మనం అనుకుంటున్నామో ఆ స్థలములోనికి, సాతాను శోధనలను జయించుటకొరకు ఆయన అరణ్యములోనికి వెళ్ళాడు. ఆ సంఘటన జరిగిన తరువాత ప్రారంభించిన పరిచర్య ద్వారా, "మరణము యొక్క బలముగలవానిని" అనగా అపవాదిని ఆయన జయించియున్నాడు. (హెబ్రీ2:14). పరిశుద్ధ పట్టణమునకు వెలుపల యేసు సిలువవేయబడ్డాడు (హెబ్రీ 13:12). ఎందుకంటే యెరుషలేము పరిశుద్ధ భూమి . మన పాపములు ఆయన మీద మోపబడుటను బట్టి ఆయన అపవిత్రుడుగా చేయబడ్డాడు.

యేసుయొక్క మరణము మరియు పునరుత్థానము మనలను పరిశుద్ధపరుస్తుంది, దేవుని సన్నిధిలో ప్రవేశించుటకు అర్హులుగా చేస్తుంది. మన "పాపములు తీసివేయబడ్డాయి" (రోమా 11:27, 1యోహను 3:5). మనము అపవిత్రతో కూడిన పాపులమైనప్పటికి, క్రీస్తునందు మనం వున్నట్లయితే మనం పరిశుద్ధులం మనలో పరిపూర్ణత లేకపోయినప్పటికి, యేసుక్రీస్తును బట్టి మన యొక్క పరిపూర్ణత లేని జీవితం విస్మరించబడింది. యిది చాలా సాధారణమైనది కాని గొప్పది.

మనకంటే ఎక్కువగా చాలా విషయాలలో ఇశ్రాయేలియులు ఆధ్యాత్మిక ధన్యతలు కలిగిన వారని మనము తలస్తుంటాము. ఎందుకంటే దేవుని సన్నిధి వారి మధ్యలో వుంది. అదృశ్య ప్రపంచము, విశ్వ భౌగోళిక శాస్త్రం వాస్తవికమైన ప్రపంచంలో వారు

నివసించారు. వారు కలిగివున్న ధన్యతలు మనం కూడా కలిగివుంటే దేవుని గూర్చిన నిరంతర జ్ఞాపకాలు మన జీవితంలో వాస్తవం అయివుంటే మనం కూడా వారి కంటే ఎక్కువ ఆత్మీయులం అని, ఎక్కువగా దేవుని పట్ల ఆశక్తి కలిగివుంటాము అని తలస్తుంటాము, నూతన నిబంధన వారి గూర్చి చెప్పేదేమంటే,

పరిశుద్ధ స్థలమును గుర్తించుటకు మనకు ప్రత్యక్షపు గుడారము లేకా మందిరము అవసరం లేదు. మన దేహములే పరిశుద్ధ స్థలం. పౌలు మన యొక్క దేహములను “గుడారము” (2కొరింధీ 5:4) అని సంభోదిస్తాడు. ఎందుకంటే ప్రత్యక్షపు గుడారములోను మరియు మందిరములోను వున్న అదే దేవుని సన్నిధి మనలో కూడా నివసిస్తుంది. (రోమా 8:9-11). క్రమక్రమముగా మన దేహం, భూమి మీద మన గుడారం, శిధిలమై, “చేత పనికాక దేవుని చేత కట్టబడిన”, భూమి మీదకి దిగివచ్చిన పరలోకం, నూతన ఏదేనుచే తిరిగి నిర్మించబడుతుంది. (2కొరింధీ 5:1-3, ప్రకటన 22:1-3).

పరిశుద్ధాత్మ ద్వారా, ఈ రోజున విశ్వాసుల హృదయాలలో దేవుడు నివసిస్తున్నప్పటికి, ప్రతి సంఘం, విశ్వాసులు కూడుకునే ప్రతిస్థలము కూడా-పరిశుద్ధ భూమి. యిందుచేతనే పౌలు కొరింధీ సంఘమునకు విచారముతో చెప్పేదేమంటే, మారు మనస్సు పొందకుండా పాపములో జీవిస్తూ వున్న విశ్వాసిని వెలివేయమని చెప్తూ, అట్టివానిని “సాతానుకు అప్పగింపవలెను” అని హెచ్చరిస్తాడు. (1కొరింధీ 5:5). సంఘం పరిశుద్ధ భూమి. విశ్వాసుల సహవాసమునకు వెలుపల సాతాను యొక్క పరిపాలన. ఆస్థలము పాపమునకు మరియు స్వంత-నాశనానికి సంబంధించినది.

ఆత్మ సంబంధమైన నేత్రములతో మనల్ని మనం పరిశీలన చేసుకోవటానికి యిది సమయం. మీరు దేవుని పిల్లలైతే, పరిశుద్ధ స్థలమునకు మీరు అర్హులు. నీవు ఏమి చేశావు, ఏమి చేయలేదు అనే దానిని బట్టి కాదు గాని నీవు క్రీస్తునందున్న కారణమును బట్టి, దేవునిచే దత్త పుత్రాత్మను పొందియున్నారు కాబట్టి. (రోమా 8:15, గలతీ 4:5). మీరు అంధకార సంబంధమైన అధికారములోనుండి విడిపించబడి. తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులుగా చేయబడ్డారు. (కొలస్సీ 1:13). క్రీస్తు నందు మనం ఏమైవున్నామో-మరియు ప్రపంచానికి దాని యొక్క అర్థం ఏమిటో ఎప్పటికి, ఒక్క క్షణం కూడా మర్చిపోకూడదు.

# తొమ్మిదవ అధ్యాయం
# ఆత్మసంబంధమైన యుద్ధం

బైబిల్ అనేది ఒక వివాదాస్పదమైన పుస్తకం. దేవుని వాక్యముగా దానిని చూడని ప్రజలు తరుచుగా బైబిల్ చెప్పేదానిని వ్యతిరేకిస్తుంటారు. అయితే బైబిల్‌లో వున్న కొన్ని భాగాలు క్రైస్తవులకు కూడా అసౌకర్యముగా వుంటాయి. వాగ్దాన భూమిని స్వతంత్రించుకోవడానికి ఇశ్రాయేలియులు చేసిన యుద్ధం యిక్కడ గమనించవలసిన విషయం.

ఎందుచేత? ఎందుకంటే ఎక్కువ శాతం చంపడంతో యిమిడి వుంది. యిది చాలా విచక్షణా రహితంగా కనిపిస్తుంది. ఎందుచేత కొన్ని పట్టణాలలో వున్న జనాభా అంతటిని చంపడం అవసరమయ్యింది? పురుషులు, స్త్రీలు, పిల్లలు మరియు పశువులతో సహా? ఎందుచేత అక్కడ వున్న నివాసులు లొంగిపోలేదు? వారిని చంపడం కన్నా చెరగా పట్టుకోవడం మంచిది కాదా?

ఈ ప్రశ్నలన్నిటికి సమాధానం వుంది – కాని ఆ సమాధానం క్రైస్తవులకు ఒక అసౌకర్యముగా, ఒక సమస్యగా వుండటం నేను కనుగొన్నాను. అయితే ఇశ్రాయేలు యొక్క అదృశ్య ప్రపంచ ప్రపంచపు కోణం ద్వారా చూడగలిగితేనే మీరు వారి విజయాల యొక్క ఉద్ధేశాన్ని మరియు హేతుబద్ధతను అర్థం చేసుకోగలరు.

## ఇశ్రాయేలు యొక్క మానవాతీత తర్కం :-

వాగ్దాన భూమి కొరకైన యుద్ధాలు రెండు కారణాల ద్వారా చేయబడ్డాయి అని, ఇశ్రాయేలియుల యొక్క ప్రపంచంను గూర్చి వున్న లోతైన అవగాహన ఏమనగా, వారిది మానవ సంబంధమైన నివాసం మాత్రమేకాదు కాని కనిపించని ఆత్మసంబంధమైన యుద్ధంలో వుండే ఒక బహుమతి కూడా. వాటిని గూర్చి యింతకు ముందే మనం ధ్యానించాము. అయినప్పటికి మరొకసారి జ్ఞాపకం చేసుకొందాం.

బాబేలు గోపురం దగ్గర జరిగిన సంఘటనలనుండి ఒక విషయం బయటపడుతూ వచ్చింది, దేశములు దేవునికి విరోధముగా తిరుగుబాటు చేసిన తరువాత, ఆయా దేశములలో వున్న ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగి వుండకూడదు అని దేవుడు నిర్ణయించుకున్నాడు.

బదులుగా, ఆయా దేశములను పరిపాలించుటకు, దేవుని కుమారులకు, తన యొక్క పరిశుద్ధ సభలో వున్న వ్యక్తులకు అప్పగించాడు. (ద్వితి 4:19-20, 32:8-9). తరువాత, ఆయన అబ్రహామును పిలిచాడు మరియు అబ్రహాము, శారాలు ఒక కుమారుని (ఇస్సాకును) పొందుకునేలా చేశాడు. ఆ సంతానం నుండి ఇశ్రాయేలు ప్రజలు వస్తారు.

82వ కీర్తనలో తక్కువ స్థాయి కలిగిన దైవములు అవినీతి పరులుగా మార్చబడ్డారు అని మనం నేర్చుకొన్నాం. వారు అన్యాయాన్ని అనుమతించారు. సర్వోన్నతుడైన దేవునికి బదులుగా ప్రజలు వారిని ఆరాధించారు. తద్వారా వారు దేవునికి, మరియు దేవుని ప్రజలైన ఇశ్రాయేలియులకు శత్రువులుగా మారారు.

వాటిలో కొన్ని దేశాలు, నిర్గమము తరువాత, దేవుడు తన దేశమైన యిశ్రాయేలుకు యివ్వడానికి ఉద్ధేశించిన కనాను భూమిలో వుండుట చేత, ఆ భూమిని ఆక్రమించుకున్న ప్రజలు వారికి నైతిక శత్రువులు మరియు వారి దైవములు ఇశ్రాయేలు దేశమును నాశనం చేయగలిగినంతగా చేస్తారు అని మోషే మరియు ఇశ్రాయేలియులు విశ్వసించారు.

రెండవ కారణము. ఇశ్రాయేలియులకు మరింత భయమును కలిగించింది. వాగ్దాన భూమి అయిన కనాను సరిహద్దులకు ఇశ్రాయేలియులు ప్రవేశించినపుడు ఏమి జరిగింది అనే విషయం ద్వారా యిది చక్కగా వివరించబడింది.

కనాను భూమి గురించి మరియు అక్కడ నివాసుల గురించి సమాచారం తెమ్మని మోషే 12 మంది వేగుల వారిని పంపాడు. దేవుడు వారికి చెప్పినట్లుగానే ఆభూభాగం చాలా అద్భుతమైనది, అక్కడ “పాలు, తేనెలు” ప్రవహిస్తుంటాయి అన్న విషయాన్ని ఆధారాలతో సహ వేగులవారు చెప్పారు. (సంఖ్యా 13:27) కాని వారు ఒక పిడుగులాంటి వార్తను కూడా చెప్పారు: “మేము సంచరించి చూచిన దేశము తన నివాసులను భక్షించు దేశము, అక్కడ నెఫీలీయుల సంబంధులైన అనాకు వంశపు నెఫీలీయులను చూచితిమి. మాదృష్టికి మేము మిడతల వలె ఉంటిమి, వారి దృష్టికి అట్లే ఉంటిమనిరి” (సంఖ్యా 13:32-33).

నెఫీలియుల గూర్చి యింతకు ముందే మనం సంభాషించాము. వారు దేవుని కుమారులు మరియు నరుల కుమార్తెల యొక్క చెడ్డ

సంతానం (ఆది 6:1-4). కనానులో ఇశ్రాయేలు వేగుల వారు చూచిన అనాకీయులు వారి సంతానమే, వారిలో ఎక్కువ మంది కనాను భూభాగమంతటిలో, ఇశ్రాయేలియులు ఓడించి తీసుకోవలసిన భూభాగమంతటిలో చెదరియున్నారు. (సంఖ్యా 13:28-29). భూమిని మరియు వాటి దైవములను జయించుట అనే లక్ష్యం కొంత కష్టంగా వుండేది యింతకు ముందు, యిప్పుడు అది అసాధ్యంగా కనిపించింది. యిప్పుడు భూమిని స్వతంత్రించుకొనుటకొరకు శరీరపరంగా ఉన్నత దేహులైన యోధులను వారు ఎదుర్కొన వలసివుంది.

యెహోషువ, కాలేబు, అనే యిద్దరు వేగులవారు మాత్రమే, అనాకీయులను ఓడించడానికి ఇశ్రాయేలియులకు దేవుడు సహాయం చేస్తాడు అని విశ్వసించారు. మిగతా వారు మాత్రం వారు ఓటమి పాలవుతారని ప్రజలను ఒప్పించారు. ఫరోను, అతని సైన్యమును నాశనము చేసిన దేవున్ని నమ్ముటకు బదులుగా, వారికి విజయం యివ్వమని విజ్ఞాపన చేయుటకు బదులుగా వారు యిలా చెప్పారు. "ఆ జనులు మనకంటె బలవంతులు. మనము వారి మీదకి పోజాలమనిరి" (సంఖ్యా 13:31).

దేవుడు ఈరీతిగా జవాబిచ్చాడు", ఎన్నాళ్ళవరకు ఈ ప్రజలు నన్ను అలక్ష్యము చేయుదురు? ఎన్నాళ్ళవరకు నేను వారి మధ్యను చేసిన సూచన క్రియలన్నిటిని చూచి నన్ను నమ్మకయుందురు?" (సంఖ్యా 14:11). నిజానికి, దేవుడు చాలా కోపగించుకొని బాబేలు గోపురం దగ్గర దేశములకు చేసినట్లుగానే ఇశ్రాయేలియులకు స్వాస్థ్యమియ్యును అని చెప్పాడు. మరియు క్రొత్త జనమును మరలా పుట్టిస్తానని చెప్పాడు. ఈసారి మోషేతో "నేను వారికి స్వాస్థ్యమియ్యక తెగులు చేత వారిని హతము చేసి, యీజనము కంటే మహబలము గల గొప్ప జనమును నీవలన పుట్టించెదను" (సంఖ్యా 14:12) అని చెప్పాడు.

మోషే ప్రజల పక్షముగా దేవున్ని వేడుకొన్నాడు. (సంఖ్యా 14:13-19) దేవుడు అంగీకరించాడు. కాని ప్రజల యొక్క అవిశ్వాన్ని మాత్రం ఆయన మర్చిపోలేదు. ఒక పాఠం నేర్చుకొనవలసివుంది. అది చాలా కఠినముగా వుంటాది. దేవుడు మోషేతో చెప్పాడు. "నీమాట చొప్పున క్షమించియున్నాను, అయితే నాజీవము తోడు, భూమి అంతయు యెహోవా మహిమతో నిండికొనియుండును, నేను ఐగుప్తులోను అరణ్యములోను చేసిన సూచన క్రియలను నా మహిమను చూచిన ఈ మనుష్యులందరూ ఈ పదిమారులు నామాట వినక నన్ను పరిశోధించిరి. కాగా వారి పితరులకు ప్రమాణ పూర్వకముగా నేనిచ్చిన దేశమును వారు చూడనే చూడరు, నన్ను అలక్ష్యము  చేసిన వారిలో ఎవరును దానిని చూడరు...

మీశవములు అరణ్యములోనే రాలును, మీ లెక్క మొత్తము చొప్పున మీలో లెక్కింపబడిన వారందరు, అనగా యిరువది ఏండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి నాకు విరోధముగా సణిగిన వారందరూ రాలిపోవుదురు. యెఫున్నె కుమారుడైన కాలేబును నూను కుమారుడైన యెహోషువయు తప్ప మిమ్మును నివసింపజేయుదునని నేను ప్రమాణము చేసిన దేశమందు మీలో ఎవరును ప్రవేశింపరు. యిది నిశ్చయము. అయితే-వారు కొల్లపోవుదురని నేను చెప్పిన మీ పిల్లలను నేను ఆదేశము లోపలికి రప్పించెదను. మీరు తృణీకరించిన దేశమును వారు స్వతంత్రించుకొనెదరు". (సంఖ్యా 14:20-31)

"పదిమారులు" అనునది బైబిల్ చెప్పబడిన "మరలా, మరలా" అను పదమునకు భాషారూపము (ఆది 31:7, యోబు 19:3). ఈ సందర్భంలో, దేవుడు ప్రజల యొక్క సణుగులను సహించాడు. ఐగుప్తీయులకు యిక బానిసలముగా వుండము అని సంతోషించుటకు బదులుగా, వారు పొందుకున్న ఆహారం గురించి, మరియు దేవునిచే ఎన్నుకొనబడిన వారి నాయకుడు మోషేను గూర్చి వారు సణిగారు (సంఖ్య 11:1-14, 31-35,12:1-16) కాని దేవునియొక్క సహనం కోల్పోయింది. ఈ సారి మాత్రం, వారియొక్క అవిశ్వాసం వారికి తీరని నష్టాన్ని కలిగించింది.

విశ్వాసముంచని పెద్దలందరూ చనిపోయేంత వరకూ, నలభై సంవత్సరాలు ఇశ్రాయేలియులు అరణ్యములోనే సంచరించవలసి వచ్చింది.

**రెండవ అవకాశం :-**

వాగ్ధాన భూమిని పొందుకోవడానికి ఇశ్రాయేలియులు రెండవ అవకాశాన్ని పొందుకోబోతున్నారు. ద్వితి 2-3 అధ్యాయాలలో వాగ్ధాన భూమికి తూర్పుగా వున్న ప్రాంతంలో అనగా యోర్ధాను నదికి మరొకప్రక్క, (దీనిని మన్యపు ప్రాంతం అని కూడా పిలిచారు) వున్న సరిహద్దులలో, ఇశ్రాయేలియుల యొక్క నలభై  సంవత్సరాల అరణ్యయాత్రలో వారు ఎలాగు, భాధించబడ్డారో వివరించబడింది.

మన్యపు ప్రాంతాలైన ఎదోము, యోయాబు, మరియు అమ్మోను భూభాగాలను దేవుడు అబ్రహాము సహోదరుని కుమారుడైన లోతు సంతానమునకు, మరియు యాకోబు సహోదరుడైన ఏశావు సంతానమునకు యిచ్చియున్నాడు . ఆ ప్రాంతంలో నివసిస్తున్నవారు ఎక్కువ మంది ఇశ్రాయేలియులకు బంధువులే. అయినప్పటికి వారు విభిన్నమైన వారే.

ఈ యాత్ర పట్ల ఒక ప్రత్యేకమైన ఉద్ధేశాన్ని కలిగి దేవుడు, మోషేను నడిపించాడు. యిది ఏదో దూరపు బంధువులను దర్శించే యాత్ర కాదు. యిశ్రాయేలియులు క్రమముగా బాషాను ప్రాంతపు మార్గం గుండా వెళ్ళడం ప్రారంభించారు ఈ స్థలం భయపెట్టే ప్రతిష్టను కలిగివుంది. బైబిల్ బయట వున్న ప్రాచీన సాహిత్యాలలో, బాషాను "సర్పము యొక్క స్థలముగా" పిలువబడింది. దీనికి సంబంధించిన రెండు ముఖ్య పట్టణాలు, అష్తారోతు మరియు ఎద్రెయి అనే రెండు ప్రాంతాలు ఈ యాత్రతో ముడిపడిన ప్రాంతాలుగా ప్రస్తావించబడ్డాయి. (ద్వితి 1:4, యెహోషువ 13:12). యీ రెండు పట్టణాలు మరణము యొక్క రహస్య రాజ్యానికి ముఖద్వారాలుగా పరిగణించబడ్డాయి. ఇశ్రాయేలు యొక్క అదృశ్య ప్రపంచపు సార్వత్రిక కోణంలో, దేవుడు ఇశ్రాయేలియులను నరకము యొక్క ద్వారముల గుండా నడిపించాడు.

అయితే అది పూర్తిగా కాదు.

సీహోను, ఓగు అనే యిద్దరు రాజులను ఎదుర్కొనుటకు దేవుడు ఇశ్రాయేలియులను అక్కడకు నడిపించాడు. ఈ యిద్ధరు రాజులు అమోరీయుల సంతతికి చెందినవారు (ద్వితి 3:2-3, 31:4) మరియు వీరినే బైబిల్ రెఫాయియులుగా కూడా పిలిచింది. ద్వితి 2:11లో ప్రస్తావించబడిన రీతిగా, అనాకీయులు కూడా "రెఫాయియులుగా పిలువబడ్డారు". కొన్ని సంవత్సరాల ముందు వారిలో వున్న అవిశ్వాసమును బట్టి, ఎవరిని చూసి ఇశ్రాయేలియుల వేగుల వారు భయపడ్డారో, ఆ ఉన్నత దేహులు ఆక్రమించుకున్న మరొక ప్రాంతం గుండా ప్రజలను, మోషే ద్వారా దేవుడు నడిపించాడు. (సంఖ్యా 13:32-33). వారి అవిశ్వాసము వారు నలభై సంవత్సరములు సంచరించుటకు కారణమైంది.

అయితే దేవుడు ఎందుకు వారిని అక్కడికి నడిపించాడు? ఎందుకంటే నలభై సంవత్సరాల ముగింపులో ఏమి జరుగబోతుందో ముందుగా రుచి చూడటానికి ఇశ్రాయేలియులు దేవుడు వారికిచ్చిన భూమిని స్వాధీన పంచుకోవాలంటే వారు క్రమక్రమముగా యోర్ధానును దాటాలి. యిప్పుడు దేవుడు తన ప్రజలను పరీక్షిస్తున్నాడు. ఈ సమయంలో అయినా వారు విశ్వసించి, యుద్ధం చేస్తారా? ఒకవేళ అలా జరిగితే, ఆ విజయం వారికి, ముందున్న వాటిని ఎదుర్కొనే ధైర్యమును మరియు విశ్వాసమును యిస్తుంది. ఇశ్రాయేలియులు కొన్ని సంవత్సరాలకు ముందు తోక ముడిచారు / వెనుదిరిగారు. కాని యిప్పుడు వారి కథ వేరేరీతిగా ముగించబడింది. మోషే యిలా చెప్పాడు, "మన దేవుడైన యెహోవా అతనిని మనకు అప్పగించెను (సీహోను) గనుక మనము అతనిని అతని కుమారులను అతని సమస్త జనమును హతము చేసితిమి" (ద్వితి 2:33, 3:3). ప్రవక్తయైన ఆమోసు, చాలా సంవత్సరాల తర్వాత, ఈ సందర్భాన్ని జ్ఞాపకం చేసుకుంటూ, తన ప్రవచన గ్రంథంలో యిలా వ్రాసాడు: "దేవదారు వృక్షమంత యెత్తయిన వారును సింధూర వృక్షమంత బలము గల వారునగు అమోరీయులను వారి ముందర నిలువకుండ నేను నాశనము చేసితిని గదా" (ఆమోసు 2:9).

వారి యొక్క రెండవ అవకాశాన్ని ప్రారంభించుటకు యిది కఠినమైన దారి. వారి భయాన్ని ఎదుర్కొవాలని, ఏ భయము అయితే వారిని లక్ష్యము లేకుండా నలభై సంవత్సరాలు సంచరించేలా చేసిందో, ఆ భయాన్ని ఎదుర్కొవాలని దేవుని వారిని బలవంతం చేశాడు. ఎర్రసముద్రమును పాయలుగా చీల్చిన దేవున్ని వారు కలిగివున్నారు. వారు ఆ విషయాన్ని జ్ఞాపకం చేసుకొనుటకు యిది సమయం.

**విధ్వంసానికి అంకితం :-**

ఇశ్రాయేలియులు సీహోను మరియు ఓగుకు వ్యతిరేకంగా గెలిచారు. మరియు యిక్కడ ఎందుచేత వాగ్ధాన భూమి కొరకైన యుద్ధం విధ్వంసంతో యిమిడి వుందో అనే అంశం యొక్క మొదటి రుచి యిక్కడ కనబడుతుంది.

ఆయా పట్టణములలోని వున్న జనాభా అంతా ఉన్నత దేహులైన రెఫాయియులకు నివాసముగా వుండి "నాశనమునకు అంకితం" అయింది. (ద్వితి 3:6). ఈ లక్ష్యం పగతో కూడినది కాదు. కాని నెఫీలుల సంతానాన్ని తుడిచిపెట్టడమే వారియొక్క లక్ష్యం. (ద్వితి 3:6). ఇశ్రాయేలియులకు, పడిపోయిన దైవిక వ్యక్తుల చేత, తిరుగుబాటుదారుల నుండి ఉద్భవించిన ఉన్నత దేహుల యొక్క సంతానం అంతా దయ్యపు శక్తులుగా భావించారు. వారు దయ్యపు స్వాస్థ్యముతో కలసి నివసించలేరు.

కాలం గడిచింది, ఇశ్రాయేలియులు యోర్ధాను దాటుటకు ముందే మోషే మరణించాడు. నాయకత్వం యెహోషువకు వచ్చింది. వాగ్ధాన భూమి కొరకైన యుద్ధం కొరకు అతడు ఇశ్రాయేలియులలో చాలా సైనిక శిబిరాలను నడిపించాడు, మరియు
ఈ అధ్యాయములో ముందుగా నేను ప్రస్తావించిన రీతిగా ఆశిబిరాలు రెండు కారణాలతో నడిపించబడ్డాయి: విరుద్ధమైన శత్రుదేశాలను నిర్మూలం చేయడం, ఆ క్రమంలో, ఉన్నత దేహుల వంశరక్తం అంతటిని తొలగించడం. ఆ సందర్భంలో చూచిన దేమిటంటే, వాగ్ధాన భూమికొరకైన యుద్ధం ఒక ఆత్మసంబంధమైన పోరాటం. చీకటి శక్తులకు వ్యతిరేకంగా జరిగే యుద్ధం మరియు బైబిల్ చెప్పిన నిజమైన అస్థిత్వములైన విరుద్ధమైన దైవముల ఆధిపత్యంలో వున్న శత్రువులతో జరిగే యుద్ధం.
ఈ యుద్ధం యొక్క తర్కం యెహోషువ 11:21-22 అధ్యాయంలో బాగుగా సంగ్రహించబడింది.
"ఆ కాలమున యెహోషువ వచ్చి మన్య దేశములోను, అనగా హెబ్రోనులోను దెబీరులోను, అనాబులోను యూదా మన్యములన్నిటిలోను ఇశ్రాయేలియుల మన్య ప్రదేశములన్నిటిలోను ఉన్న అనాకీయులను నాశనం చేసెను. యెహోషువ వారిని వారి పట్టణములను నిర్మూలము చేసెను. ఇశ్రాయేలియుల దేశమందు అనాకీయులలో ఎవడును మిగిలియుండలేదు. గాజాలోను గాతులోను అష్డోదులోను మాత్రమే మిగిలియుండిరి".

**ఎందుకు ఈ విషయాలు :-**

యెహోషువ యొక్క శిబిరములన్ని ఎక్కువ శాతం విజయం సాధించాయి, కాని పరిపూర్ణంగా కాలేదు. కొంతమంది ఉన్నతదేహులు తప్పించుకొన్నారు. మరియు అది అప్పటికి అంత ప్రాముఖ్యముగా అనిపించలేదు కాని, రాబోయే సంఘటనలకు ముందస్తు సూచనగా వుంది. కొన్ని గాతులో జరిగాయి. గాతు పిలిష్తీయులకు పట్టణముగా మారింది. (యెహోషువ 13:3) మరియు రాజైన దావీదు కాలము నాటికి గాతు గొల్యాతుకు నివాసస్థానముగా వుంది. (1సమూ 17:4). గాతులో, గొల్యాతు ఒక్కడు మాత్రమే ఉన్నత దేహుడు కాదు, యింకా వున్నారు (1దిన వృత్తాంతములు 20:5-8). వాగ్ధాన భూమి కొరకైన యుద్ధం జరిగే సమయంలో "నాశనానికి అంకితమైనవారు" వాస్తవానికి నాశనం చేయబడలేదు, మరియు వాస్తవం ఏమిటంటే యుద్ధం దానికి సంబంధించిన ప్రాధమిక మార్గదర్శకాలను నెరవేర్చలేకపోయింది. ఫలితంగా ఇశ్రాయేలియులు పర్యవసానాలను ఎదుర్కొన్నారు.
న్యాయాధిపతుల గ్రంధం మనకు చెప్పేదేమంటే యెహోషువ మరణించే సమయం నాటికి యుద్ధం యింకా పూర్తికాలేదు. అది యింకా పూర్తిగా గ్రహించబడలేదు కూడా. ఇశ్రాయేలియులు వారు బాగా యుద్ధం చేశారు అని అనుకొన్నారు మరియు యితర దేశములన్నిటిని నిర్మూలించమని దేవుడు చెప్పిన ఆజ్ఞకు వారు అవిధేయులయ్యారు. అయితే పాక్షిక విధేయత, అవిధేయతయే. దేవుని లక్ష్యాలను చేధించలేకపోయినందుకు గాను ఇశ్రాయేలియులు కొన్ని దశాబ్ధాల కాలం మూల్యం చెల్లించవలసి వచ్చింది. న్యాయాధిపతుల గ్రంధం భయంకరమైన కాల చక్రాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఇశ్రాయేలియులు తరుచుగా శత్రుదేశాల చేత అణిచివేయబడ్డారు, మరియు యదార్ధంగా దేవుని యందు నమ్మకముంచడం అనేది దాదాపు పూర్తిగా సన్నగిల్లింది. దావీదు మరియు అతని కుమారుడు సొలమోను కాలము వచ్చేసరికి ఈ విషయాలు పెరుగుతూ వచ్చాయి అయితే సొలొమోను గతించిన తరువాత, ఇశ్రాయేలియులు పౌర యుద్ధంలోనూ, విగ్రహారాధనలోను విచ్ఛిన్నమైనారు.
యుద్ధం యొక్క కీర్తి సాహిత్యముల అపజయము ద్వారా కప్పిపుచ్చబడింది. విజయం యొక్క ప్రక్కల నుండి ఓటమి పాలైంది. దేవుని రాజ్య పరిపాలన, ఏదేను తిరిగి నిర్మూలించాలనే అతని ప్రణాళిక, మంటల్లో కలసిపోయాయి. బాబేలు గోపురం నుండి ఉధ్భవించిన అదృశ్య ప్రపంచపు సార్వత్రిక కోణం, దుర్మార్గపు దైవముల ఆధిపత్యంలో వున్న అవిశ్వాసపు దేశములతో కలసి చెక్కుచెదరకుండా అలాగే వుంది.
ఇశ్రాయేలియులు ఓడిపోయారు, చెదరిపోయారు, మరియు వారి వాగ్ధాన భూమి యితర దైవములు మరియు వారి ప్రజల పరిపాలన క్రిందికి వచ్చింది. యిదే సార్వత్రిక కోణం నూతన నిబంధనలో కూడా వ్యాప్తిచెందింది. అంధకారశక్తులను గూర్చి వివరించుటకు పౌలు "ప్రధానులు, అధికారులు, ప్రభుత్వములు మరియు సింహాసనములు" అన్న పదములను వినియోగించాడు. ఈ పదములన్ని పూర్వకాలంలో వున్న భౌగోళిక పరిపాలనను సూచిస్తాయి.
ఇశ్రాయేలియుల యొక్క అపజయమునకు కారణం ఏదనగా, దేవుని ప్రజలుగా వుండి కూడా వారు అవిధేయులుగా విశ్వాస్యత లేనివారుగా వుండటమే. మానవులు బలహీనులు ఎందుకు దేవుడు మనతో బాధపడతాడు అని మనకు ఆశ్చర్యంగా అనిపించవచ్చు. కాని ఒకసారి మనం వెనక్కి, ఏదేను వైపుకు చూచినట్లయితే, ఎందుచేత అని మనకు తెలుస్తాది. దేవుడు మానవాళికి కట్టుబడి వున్నాడు. మనము ఆయన స్వరూపంలో వున్నాము భూమి మీద ఆయన కుటుంబంగా వున్నాము. భూమిని పరిపాలించుటకు వున్న తన అసలైన ప్రణాళికలో మనల్ని కూడా చేర్చాడు.

భూమి మీద తన సభ యొక్క పరిపాలనలో మానవ భాగస్వామ్యాన్ని దేవుడు ప్రక్కన పెట్టడం అనేది అతడు చేయలేదు అన్న వర్తమానాన్ని యిస్తుంది లేకా అది ఒక చెడు ఆలోచనగా ప్రారంభించబడుతుంది. తన లక్ష్యాలను సాధించుటకు దేవుడు అసమర్థుడు కాదు. ముందు అధ్యాయాలలో ప్రస్తావించబడిన రీతిగా, దేవుడు పొరపాటులు చేయడు.

పాత సమస్య అయిన పాపము మరియు అపజయమును ఒక క్రొత్త విధానంలో జయించుటకు యిది సమయం. ఏదేను రాజ్య పరిపాలనను ఉజ్జీవింపజేయుటకు మానవులు నమ్మదగిన వారు కాదు. దానిని నెరవేర్చుటకు దేవుడు మాత్రమే చేయగలడు. తన యొక్క నిబంధన బాధ్యతలను దేవుడు మాత్రమే నెరవేర్చగలడు. అయితే మానవులు ఏమి ప్రక్కనపెట్టబడలేదు. బదులుగా, దేవుడు మానవుడిగా వచ్చాడు. దేవుడే స్వయముగా నిబంధనలను మరియు ధర్మశాస్త్రమును నెరవేర్చిన తరువాత మానవాళి అపజయమంతటికి తగిన శిక్షను తన మీద వేసుకొని భరించాలి. అయితే ఊహించలేని పరిష్కారానికి తీసుకురావడం అనగా అర్థం, యిది అందరిని నుండి రహస్యంగా ఉంచబడాలి, అతని యొక్క ఉద్దేశాలకు విరుద్ధమైన, తెలివైన అదృశ్య ప్రపంచపు వ్యక్తులకు కూడా రహస్యంగా వుండాలి. అది అంత సులభం కాదు.

# పదియవ అధ్యాయం
# సాధారణ దృష్టిలో దాగివుండుట

పతనం ప్రారంభం నుండి, ఏదేను కొరకైన తన స్వంత ఉద్దేశాన్ని ఉజ్జీవింపజేయాలని దేవుడు ప్రయత్నం చేస్తూనే వున్నాడు. తన యొక్క దైవిక కుటుంబం మరియు మానవ కుటుంబాలతో కలసి భూమి మీద నివాసం వుండాలని ప్రయత్నం చేస్తూనే వున్నాడు. ఫలించండి మరియు విస్తరించండి, తద్వారా దేవుని యొక్క మంచి పరిపాలనను భూమియందంతటా విస్తరించబడాలి అని దేవుడు ఆదాము, హవ్వలకు చెప్పాడు. ఎక్కడైతే పరలోకం, భూమి కలసివుంటాయో, ఎక్కడైతే మానవులు, దైవిక వ్యక్తులతో కలసి ఆనందిస్తారో, మరియు ఎక్కడైతే దైవిక వ్యక్తులు భూమియందు మానవులతో ఆనందించగలరో అటువంటి స్థలముగా భూమి అంతా వుండాలని దేవుడు ఆశపడుతున్నాడు. అది ఎలా జరిగిందో మనకు తెలుసు.

**అపజయము యొక్క చరిత్ర :-**

మానవులు పాపం చేశారు మరియు దేవుని సన్నిధి నుండి వెళ్ళగొట్టబడ్డారు. ఏదేను మూసివేయబడింది. దైవిక శత్రువు అయిన సర్పము దేవుని సన్నిధి నుండి భూమి మీదకి, ఏ స్థలములోనైతే మరణము పరిపాలిస్తాదో, ఎక్కడైతే జీవము నిత్యము వరకు ఉండదో, ఆ స్థలము మీదికి బహిష్కరించబడ్డాడు, త్రోసివేయబడ్డాడు లేకా నరుకబడ్డాడు. ఫలితముగా అతడు మరణమునకు ప్రభువైనాడు, మరియు తద్వారా జీవించే ప్రతి మానవునికి లభించినదేమిటంటే, వారు పాపం చేయుటను బట్టి, పాపము యొక్క జీతము మరణము (రోమా 6:23).

జలప్రళయం తరువాత, దేవుడు ఏదేను యొక్క లక్ష్యాన్ని నోవాహుకు మరియు అతని కుటుంబానికి తిరిగి చెప్పాడు. ఫలించండి మరియు విస్తరించండి. యిది చేయవలసిన కార్యం. బదులుగా, మానవులు తిరుగుబాటు చేశారు. దేవునికి విధేయులై, దేవుని యొక్క జ్ఞానాన్ని మరియు పరిపాలనను అన్ని చోట్ల విస్తరింపజేయుటకు బదులుగా, దేవుడే వారి దగ్గరికి దిగి వచ్చేలా ఒక గోపురాన్ని కట్టారు.

మరలా అపజయం దేవుడు దానికి ఒప్పుకోలేదు. ఆయన భాషలను తారుమారు చేసి తనయొక్క దైవిక సభకు ఆయాదేశాలను పరిపాలించుటకు అప్పగించాడు. తరువాత, అబ్రహాము, శారాల ద్వారా ఒక నూతన మానవ కుటుంబాన్ని ప్రారంభించాలని ఆయన నిర్ణయించుకొన్నాడు. ఒక్కసారి తన రాజ్యపరిపాలన ఉజ్జీవింపబడిన తరువాత, అబ్రహాము యొక్క సంతానము ద్వారా ఆదేశములను తిరిగి సంపాదించుకోవాలనుకొన్నాడు (ఆది 12:3).

యిది కూడా అపజయం పాలైంది. అందుచేత తరువాత ప్రయత్నంలో, ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి బయటకు తీసుకువచ్చాడు, తరువాత సీనాయి వద్దకు, తరువాత చివరికి వాగ్దాన భూమికి తీసుకువచ్చాడు. ఇశ్రాయేలీయులు కూడా అపజయం పాలైనారు. క్రమక్రమముగా దేవుడు దావీదును, తరువాత సొలొమోనును లేపాడు. అయితే సొలొమోను చనిపోయిన తరువాత, ఇశ్రాయేలీయులు యితర దైవములను అనుసరించారు మరియు ఒకరికి వ్యతిరేకంగా ఒకరు మారారు. దేవుడు వారిని వాగ్ధానభూమినుండి చెరలోనికి పంపించాడు.

దేవుని సన్నిధి నుండి ప్రక్కన పెడితే మానవాళి చరిత్ర, అపజయాలతో కూడిన చరిత్ర. యిలా ఎందుకంటే, పతనం ప్రారంభం నుండి మానవులు నశించిపోయిన వారుగా వున్నారు. మానవులందరు దేవుని నుండి విడిపోయిన వారుగా మరియు పరిపూర్ణత లేని వ్యక్తులుగా వున్నారు. దేవుని యొక్క రాజ్యాన్ని ప్రారంభించడానికి మరియు నిర్వర్తించడానికి ఏ మానవ నాయకుడు కూడా నమ్మదగిన వాడు కాలేకపోయాడు. దేవునికి మాత్రమే చూపించవలసిన యదార్థతను వారు వ్యతిరేకించారు. వారి స్వంత మార్గంలో వారు నడిచారు. మానవులందరూ, పాపం చేసి, పతనమైపోయి, దేవునికి గొప్పశత్రువైన మరియు మరణమునకు ప్రభువైన వ్యక్తితో కలసిపోయారు. అయితే నూతన ఏదేనులో సహ-రాజులుగా వుంటూ తన యొక్క ఆశీర్వాదాలను పంచుకోవాలన్న దేవుని దర్శనం మానవులు లేకుండా జరుగదు. దేవుని ప్రణాళికను మానవులు చివరివరకు నిలబెట్టగలిగే వారుగా వుండాలంటే ఒకక్రొత్త విధానం ఉండాలి. అదేమనగా, పతనం ద్వారా వచ్చిన శాపం ఎత్తివేయబడాలి.

దానికొరకు కూడా, దేవుడు ప్రణాళికను కలిగివున్నాడు.

**పరిష్కారము మరియు సమస్య :-**

మానవులకు మించిన మానవుడు, శోధనను ఎదిరించగలిగినవాడు, ఎప్పుడు విధేయతచూపించగలిగే వ్యక్తి, రాజుగా వుండుటకు అర్హుడైన వ్యక్తి, తన స్వంత శక్తిద్వారా మరణించి తిరిగిలేచి మరణము అనే శాపాన్ని మార్చగలిగినవాడు దేవునికి అవసరం.

ఇవన్ని జరగాలంటే ఒకే ఒక మార్గం వుంది. దేవుడే స్వయముగా మానవుడిగా మారాలి. ఏదేను తిరిగి ప్రారంభించడానికి, మానవులందరి కొరకు, తన స్వంత ప్రణాళికను నెరవేర్చుటకు దేవుడు మానవుడిగా రావాలి.

పునరుత్థాన శక్తి ద్వారా మాత్రమే మానవులు క్షమించబడి యేసుక్రీస్తు యొక్క సారూప్యతలోనికి మార్చబడతారు మరియు ఏదేను ఒక వాస్తవికమైన ప్రపంచంగా వుంటుంది. (1యోహాను 3:1-3).

కాని అక్కడొక సమస్య వుంది. దేవుడే మానవుడిగా యిక్కడికి వచ్చి మరణించి మరలా తిరిగి లేచి దేవుని యొక్క వాస్తవికమైన దర్శనాన్ని తిరిగి ప్రారంభిస్తాడు అన్న ప్రణాళిక అందరికి తెలిసిపోతే-అంధకార శక్తులు దానికొరకు పడి వుండేవికావు.

యిది కొరింథీ సంఘానికి వ్రాసిన పత్రికలో పౌలు ప్రశస్తమైన రీతిలో చెప్తాడు :

"దేవుని జ్ఞానము మర్మమైనట్టుగా బోధించుచున్నాము, ఈ జ్ఞానము మరుగైయుండెను. జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు తన మహిమ నిమిత్తము నియమించెను. అది లోకాధికారులలో ఎవనికిని తెలియదు. అది వారికి తెలిసియుండిన యెడల మహిమా స్వరూపియగు ప్రభువును సిలువ వేయకపోయి యుందురు" (1 కొరింథీ 2:7-8).

ఎవరిని గూర్చి పౌలు మాట్లాడుతున్నాడు? అధికారులు అన్న పదం, పొంతిపిలాతు, మరియు యూదుల నాయకుల వంటి మానవ అధికారులను సూచిస్తుంది. అయితే పౌలు దైవికమైన వాటిని, దురాత్మశక్తులను దృష్టిలో వుంచుకొని చెప్తున్నాడు. (ఎఫెసీ 2:2). దేవుని యొక్క శత్రువులు, మానవులు మరియు దైవికమైనవారు చీకటిలో బంధింపబడివున్నారు. దైవ మానవుని యొక్క మరణ, పునరూత్థానములమీద ప్రతీది ఆధారపడివున్నది.

కాని ఈ విషయాన్ని రహస్యంగా ఎలా వుంచుతారు?

## నిగూఢమైన అభిషక్తుడు :-

ఏదేను యొక్క పున:ప్రారంభం ఎవరిమీదైతే ఆధారపడివుందో ఆ దైవమానవుడు, అభిషక్తుడు - నజరేయుడైన యేసు. కాని అభిషక్తుని యొక్క ప్రణాళిక రహస్యం అని చెప్పినపుడు యిది మీకు ఆశ్యర్యకరముగా అనిపించిందా? పాతనిబంధన అంతా చదివి, ఈ మొత్తం ప్రణాళిక అంతా మనం తెలుసుకోలేమా? మనం దానిని తెలుసుకొనలేము.

దీనిని నమ్మినా, నమ్మకపోయినా, దేవుడే మానవుడిగా వస్తాడు, అభిషక్తుడిగా వుండి, మానవాళి పాపముల నిమిత్తం ఆయన మరణించబోతున్నాడు అన్న పదమును గూర్చి పాతనిబంధనలో ఒక్క వచనం కూడా లేదు. "శ్రమపొందుతున్న సేవకునిగా" దీనికి పోలికగా వున్న యెషయా 53:11వ వచనంలో కూడా పదం లేదు. "మెస్సీయా" అనే పదం యెషయా గ్రంథంలో కాని, ఈ అధ్యాయంలో కాని ఎక్కడా కనపడదు. "సేవకుడు" అన్న పదం ఇశ్రాయేలు దేశమును సూచిస్తుంది తప్ప , ఒకే ఒక్క రక్షకుని గూర్చి మాత్రం కాదు. (యెషయా 41:8, 44:1-2, 21, 45:4, 48:20, 49:3). "మెస్సీయా" అను పదమునకు అర్థం, "అభిషక్తుడు" అని. యిది ఎప్పుడూ దావీదుకు లేకా దావీదు తర్వాత రాజుగా పరిపాలించిన అతని సంతతిలో ఎవరో ఒకరికి వర్తిస్తుంది.

వాస్తవానికి, నేను చెప్పేదానికి ఆధారం ఏమిటంటే,-మరణించి, తిరిగి లేచే దైవికమైన మెస్సీయాను గూర్చి పాతనిబంధనలో కనుగొనడం చాలా కష్టం. అది నూతన నిబంధనలో మాత్రమే కనబడుతుంది.

తాను యెరుషలేముకు వెళ్ళి అక్కడ మరణిస్తాను అని యేసు తన శిష్యులతో చెప్పినపుడు వారి ఎలా స్పందించారో ఆలోచించండి. ఆ ప్రకటన వారికి అజ్ఞాతమైనది మరియు వారిని బాధపరిచింది.

(మత్తయి 17:22-23, మార్కు 9:30-32). "నిజమే, దానిని మేము లేఖనాలలో చదివాము" అన్నట్లుగా వారు స్పందించలేదు. పేతురు అయితే యేసు అలా చెప్పినందుకు ఆయననే గద్దించాడు. (మత్తయి 16:21-23).

దేవుని యొక్క ఈ నూతన ప్రణాళిక గురించి శిష్యులకు ఎటువంటి సూచన కాని, ఆలోచన కాని లేదు. వారు కేవలం యేసును దావీదు కుమారుడిగా, దావీదు సింహాసనమునకు తగిన వారసుడిగా, పాత నిబంధన ప్రవక్తల వలె అద్భుతములు చేసే ఒక వ్యక్తిగా మాత్రమే భావించారు.

పునరుత్థానము తరువాత కూడా, శిష్యులు శ్రమ పొందిన మెస్సీయాను గూర్చి అద్భుతంగా మనోనేత్రాలు తెరువబడుట ద్వారా మాత్రమే చూడగలిగారు. మరణము నుండి తిరిగి లేచిన తరువాత, యేసు వారికి ప్రత్యక్షమై యిలాగు చెప్పాడు :

"మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడిన వన్నియు నెరవేరవలెనని నేను మీ యొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను, అప్పుడు వారు లేఖనములు గ్రహించునట్లుగా ఆయన వారి మనస్సును తెరచి" (లూకా 24:44-45).

దేవుని యొక్క నూతన ప్రణాళిక, తాను మరణించి, మరణము నుండి తిరిగి లేచుట ద్వారా పతనము యొక్క శాపాన్ని మార్చివేయడం అనునది పాతనిబంధనలో ఎక్కడా కనపడదు. బదులుగా, కొన్ని ఆధారాలు పాతనిబంధన అంతటిలో చాలా చోట్ల చెదిరిపోయి వున్నాయి. అంతా ఒకే స్థలంలో ప్రత్యక్షపరచబడలేదు. ఒక వ్యక్తి తనకు తెలిసిన దాని గూర్చి ఎదురుచూస్తాడో, ఆశిస్తాడో అప్పుడు మాత్రమే మెస్సీయాను గూర్చిన వివరణ స్పష్టంగా అర్థమవుతుంది.

తెలివైన అదృశ్య ప్రపంచపు చెడ్డవ్యక్తులకు, ప్రవచనాత్మకముగా చెప్పబడిన దావీదు కుమారుడు వస్తాడు అని తెలుసు.(మత్తయి 8:28-29, లూకా 4:31-35). పాతనిబంధన నుండి ఈ విషయం మాత్రమే వారు గ్రహించగలిగారు. కాని యేసు భూమి మీదకి వచ్చి మరణించి, తిరిగి లేచి, శాపాన్ని తీసేస్తాడని దురాత్మ శక్తులకు ఎంతమాత్రం తెలియదు.

పౌలు చెప్పిన రీతిగా, సాతానుడు మరియు దురాత్మ శక్తులు అర్థం చేసుక్నుదేమంటే, తాము ఎవరిని చంపాలనుకున్నారో వారిని గూర్చి, యేసును అప్పగించడానికి యూదాను ప్రేరేపించినట్లుగా, వారి విషయంలో ఎవరిని ప్రేరేపించలేదు. అపవాది మరియు వానితో కలుసుకొన్న వారు చాలా కార్యాలు చేశారు. దేవుడు ప్రణాళికను కలిగివున్నట్టే, వారు కూడా యేసును చంపాలనే ప్రణాళికను కలిగి వున్నారు. దానికొరకు క్రమమైన చెడు సంఘటను వారు ప్రారంభించారు చివరికి అవే వారి నాశనానికి కారణమయ్యాయి. వారిని వేరే మార్గంలో నడిపించడానికి దేవుడే రూపకల్పన చేశాడు.

**మెస్సీయాను గూర్చిన భాగాలు : -**

మూలార్థంలో, శిష్యుల కంటే ఎక్కువగా, ఎక్కువైన స్పష్టతలో మెస్సీయాను గూర్చిన వివరణాత్మక భాగాలు మనం చూడగలము. దావీదు కుమారుడే దైవికమైన మెస్సీయాగా వచ్చి, శాపమునంతటిని తొలగిస్తాడు అన్న వచనాలు లేకపోయినప్పటికి, దానికి సంబంధించిన అనుసంధాన వచనాలు మాత్రం పాతనిబంధన అంతటావున్నాయి. ఈ ప్రణాళిక ఎలా వ్యక్తీకరించబడింతో ముందుగానే చూచినవారముగా, అనుసంధాన వచనములను కనుగొని, నమూనాలను వెంబడించడం ప్రారంభించాలి.

ఉదాహరణకు, దేవుని కుమారుడు ఎవరు? అన్న ప్రశ్నకు, "యేసు" అన్నది పాతనిబంధనలో సమాధానం కాదు. ఆదాము దేవుని కుమారుడు. అతడే మొట్టమొదటి మానవుడు. ఇశ్రాయేలు దేవుని కుమారుడుగా పిలువబడ్డాడు. (నిర్గమ 4:23, హోషేయా 11:1). ఇశ్రాయేలియుల రాజులు దేవుని కుమారులుగా పిలువబడ్డారు (కీర్తన 2:7). నూతన నిబంధనలో, యేసు "కడపటి ఆదాము" గా మరియు "దేవుని కుమారుడు" గా పిలువబడ్డాడు. (రోమా 1:4, 1కొరింథీ 15:45, 2కొరింథీ 1:19, హెబ్రీ 4:4).

"దేవుని సేవకుడు" ఎవరు? అన్న ప్రశ్నను మనం అడగవచ్చు. ఆదాము దేవున్ని సేవించాడు (ఆది 2:15). ఇశ్రాయేలు దేవుని యొక్క సేవకునిగా పిలువబడ్డాడు. (యెషయా 41:8, 44:1-2, 21, 45:4, 48:20, 49:3). దావీదు మరియు అతని వంశావళిలో వున్న యితర ఇశ్రాయేలు రాజులు దేవుని సేవకులుగా పిలువబడ్డారు. (2సమూ 3:18, కీర్తన 89:3, 1రాజులు 3:7, 2దిన వృత్తాంతములు 32:16). యేసుక్రీస్తు కూడా దేవుని సేవకుడే (అ.కా 3:13, 4:30, ఫిలిప్పీ 2:1-8).

యిక్కడ చెప్పబడిన దేవుని కుమారులు మరియు దేవుని సేవకులందరూ శ్రమ పొందారా? వారి యొక్క ఉనికి భూమిమీద ఎక్కడో ఒక చోట ముగించబడిందా? ఆ ఉనికి మరలా తిరిగి ప్రారంభించబడిందా? నూతన ఏదేనులో వారికి భవిష్యత్ వుందా? వీటన్నికిని సమాధానాలు "అవును" అని. ఆదాము, ఇశ్రాయేలు, మరియు దావీదు వంశావళిలో వున్న రాజులందరూ దేవుని సన్నిధినుండి వెలివేయబడిన వారుగా వున్నారు. అనగా భూమిమీద తాను ఎక్కడైతే నివసించాడో ఆ స్థలం నుండి (ఏదేను మరయు వాగ్ధాన భూమి). అయినప్పటికి నూతన ఏదేనులో దేవునితో, తిరిగి లేచిన యేసుతో కలసి నివసించుటకు వారు విమోచించబడతారు మరియు విమోచించబడిన వారుగా వుంటారు.

యిక్కడ అంశం ఏమిటంటే, ఈ వ్యక్తులందరూ, ఏదో ఒక మార్గంలో యేసును చూపిస్తున్నారు. ఆ నమూనాలన్నిటిని ఆయన పరిపూర్ణం చేశాడు. ఆయన అసాధారణమైన దృశ్యమై ఉండి, విభజించబడిన భాగములన్ని ఒకే స్థలములోనికి కూర్చబడిన దృశ్య రూపం వలె మార్చబడ్డాడు. ప్రతీది కూడా చూచుటకు సాధారణముగా వుంది, అయినప్పటికి అర్థం లేకుండా గుర్తించలేము.

**ఎందుకు ఈ విషయాలు :-**

తెలివైన దుర్మార్గులు - సాతాను, దురాత్మలు, దేశములను పరిపాలించే తక్కువ స్థాయి కలిగిన దైవములు-వారికి ఏమి తెలియదు. వారికి దేవుని యొక్క మనస్సు లేదు, కనీసం దానిలోనికి వారు ప్రవేశించలేరు. వారు అదృశ్య ప్రపంచంలోని వారు కాబట్టి వారికి అంతా తెలుసు అని మనం భావిస్తుంటాం. అది వాస్తవం కాదు. సర్వజ్ఞుడైన వ్యక్తి ఒకే ఒక్కడు వున్నాడు. ఆయన "దేవుడు" మాత్రమే మన పక్షముగా ఉండేలా ఆయన కార్యములు జరిగిస్తాడు.

పతనమైపోయిన స్థితిని బట్టి, సాతానుడు, మానవులందరిపైనా న్యాయపరిధిని కలిగివున్నాడు. నేను చెప్పేదానికి అర్థం ఏమిటి? ఆదాము యొక్క పాపమును బట్టి, "మరణము అందరికి సంప్రాప్తమయింది" (రోమా 5:12). సర్పము శపించబడి, మరణ సామ్రాజ్యమును పరిపాలించుటకు, అంధకారంలోనికి పడద్రోయబడ్డాడు లేకా నరకము అని మనం పిలుస్తున్న దానిలోనికి పడద్రోయబడ్డాడు.

పతనాన్ని బట్టి, ప్రతి ఒక్కరు మరణించటానికి నిర్ధేశించబడి, ఎక్కడైతే అపవాది పరిపాలిస్తున్నాడో, ఆ మృతుల రాజ్యములోనికి వెళు తున్నారు.

ఈ విషయాలన్ని యేసు మొట్టమొదటి సారి వచ్చినపుడు, సిలువమీద మరణించి, మరణము నుండి తిరిగి లేచి, దేవుని ప్రణాళికయైన రక్షణను నెరవేర్చుట ద్వారా మార్చబడ్డాయి. ఏదేనును తిరిగి ప్రారంభించుటకు మొట్టమొదటి అడుగు మరణము అనే శాపాన్ని తొలగించుటకు మానవాళికి ఒక మార్గాన్ని దయచేయుటమే విశ్వసించిన వారందరూ, దేవుని యొక్క కుటుంబ మరియు రాజ్య సభ్యులుగా చేయబడతారు, మరియు మరణము యొక్క ప్రభువుకు, మరణము అనే శాపానికి యింక ఎంత మాత్రము బానిసలుగా

వుండరు. యిందుచేతనే యేసు, దేవుని రాజ్యాన్ని ఉజ్జీవింపజేసే తన పరిచర్య ప్రారంభంలో (లూకా 10:1-9) యిలా చెప్పాడు : "సాతాను మెరుపువలె ఆకాశము నుండి పడుట చూచితిని" (లూకా 10:18). తన యొక్క మరణ, పునరుత్థానములు పాపియొక్క రుణమును తీర్చగలవని, తద్వారా సాతానుకు మన ఆత్మల మీద యింకెంతమాత్రము అధికారము వుండదని ప్రభువుకు తెలుసు. యేసుక్రీస్తు యొక్క రాజ్య ప్రారంభము, మృతులకు ప్రభువుగా వున్నవానికి ముగింపు.

మనము ఎవరమో, మన యొక్క గుర్తింపు ఎక్కడ నుండి వచ్చిందో, ఖచ్చితంగా మనం జ్ఞాపకం చేసుకోవాలి. విశ్వాసులు, సంఘముగా వున్న సమూహం, క్రీస్తు యొక్క శరీరముగా పిలువబడ్డారు. మరియు క్రీస్తు శరీరము తిరిగి లేపబడింది. ఆయన తిరిగి లేచాడు కాబట్టి మనం కూడా లేపబడతాం. (1కొరింధీ 15:20-23). మృతులలోనుండి లేచిన వారిలో ఆయన ప్రధమ ఫలముగా వున్నాడు.

మనము "పరలోకమందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘం" (హెబ్రీ 12:22-24). యోహాను చెప్పిన రీతిగా "తన్ను ఎందరంగీకరించారో వారి కందరికి, అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. (యోహాను 1:12). దేవుని పిల్లలమీద సాతానుకు అధికారం లేదు ఎందుకంటే వారు మరణము నుండి లేపబడ్డారు. మృతుల రాజ్యంలో నివసించుటకు యిక కారణాలు చూడనవసరం లేదు.

దేవుడు తన హస్తాన్ని ఎవరికి బయలుపరచడు, వారు మానవులైనా, లేకా దైవికమైన వారైనా, నమ్మకమైన వారైనా లేకా వ్యతిరేకులైనా దేవుని యొక్క ఉద్దేశాలను మెస్సీయ్యా ఎలా నెరవేరుస్తాడు అనేది రహస్యంగా ఉండాలి. కాని మెస్సీయా ప్రత్యక్షమయినపుడు, వారు తెలుసుకొనుటకు దేవుడు స్పష్టమైన పదాలను యిచ్చాడు. ఆయన మానవదేహంలో వున్న దేవునిగా ఉండబోతున్నాడు, మరియు ఏదేను యొక్క రాజ్య పున:ప్రారంభము ముగింపు దశకు తేబడుతుంది. ఈ విషయాలన్ని మనం తర్వాత వచ్చే రెండు అధ్యాయాలలో చూస్తాం. ప్రజల హృదయాలలో విశ్వాసమును కలిగించడానికి మరియు అంధకార శక్తులను లయపరుచుటకు ఆ సమాచారం సరిపోతుంది.

# పదకొండవ అధ్యాయం
# అదృశ్య ప్రపంచం యొక్క ఉద్దేశం

గత అధ్యాయంలో, మెస్సీయా యొక్క వివరణ పాత నిబంధనలో దాచబడి, కేవలం సాధారణ దృష్టితో మాత్రమే వివరించిందో మనం చూశాము. ఏదేనును పున:ప్రారంభించడానికి మరియు మానవాళిని విమోచించడానికి దేవుని యొక్క ప్రణాళిక ప్రధాన మార్గం మెస్సీయా, యేసు సిలువ మీద మరణించి మరలా మృతులలో నుండి తిరిగి లేపబడటం. కేవలం మానవుడిగా రావటం ద్వారానే దేవుడు దావీదు వంశావళి నుండి ఒక మానవ సంబంధమైన రాజుగా తన ప్రజలను పరిపాలిస్తూ వారిని పాపంలో పడకుండా, మరియు ఆత్మీయంగా ఉండుటకు నిర్ధారించగలడు. కేవలం ఆరాజు ప్రజల స్థానంలో మరణించి, మృతులలోనుండి తిరిగి లేచుట ద్వారా మాత్రమే దేవుడు పాపమునకు న్యాయమైన తీర్పు తీర్చి, ఒకేసారి అందరికి రక్షణ దయచేయగలడు. కేవలం మెస్సీయా యొక్క మరణ, పునరుత్థానముల ద్వారా మాత్రమే పతనమైపోయిన ప్రజలకు యింకా దేవుని యొక్క కుటుంబ సభలో చోటు దొరుకుతుంది, మరియు వాస్తవికమైన ప్రణాళికలో భాగంలో తిరిగి ప్రారంభించబడిన ఏదేను రాజ్యంలో పరిపాలించుటకు చోటు దొరుకుతుంది.

కాని దానికొరకు అవసరమైన వాటికొరకు ఆలోచించండి. అంధకార శక్తులు యేసును చంపేలా మనుష్యులను ప్రోత్సహించేలా చేశారు. ఫలితముగా వారు ఏమి చేస్తున్నారో వారికి అర్థం కాకుండానే యేసును చంపివేశారు. కొరింధీ సంఘముతో పౌలు చెప్పిన రీతిగా (1కొరింధీ 2:6-8), ఫలితాలు ఎలావుంటాయో వారికి తెలిసినట్లయితే, వారు ప్రభువును సిలువ వేయకపోయి యుందురు.

పడిపోయిన స్థితికి వ్యతిరేకంగా మనం చూడగలిగినపుడే యేసు యొక్క జీవితం మరియు పరిచర్య మరింత అర్థవంతంగా వుంటుంది. యిది క్రొత్త నిబంధనను చదివేవారికి సులభంగా వుంటుంది, ఉదాహరణకి, యేసు యొక్క పరిచర్య యాదృచ్ఛికముగా మనలను సిలువ వరకు తీసుకువెళ్ళడం అనేది కొంతవరకు మనలను ఆకర్షిస్తుంది. వీటన్నిటికి మించి, సువార్తలు ఎప్పుడు ఒక్కటే అంశాలను వివరించలేదు-ఉదాహరణకు, యేసు యొక్క జనన వృత్తాంతము రెండు సువార్తలలో మాత్రమే కనబడుతుంది. (మత్తయి మరియు లూకా సువార్తలు) మరియు జ్ఞానుల గూర్చి ఒక సువార్తలో మాత్రమే వ్రాయబడినది. (మత్తయి2) కొన్ని సమయాలలో ఈ సంఘటనలో నిక్షిప్తమైన యేసు యొక్క కార్యములు సిలువ వరకు నడిపిస్తాయి. రోగులను స్వస్థపరచడం, దేవుని రాజ్యమును గూర్చి భోదించడం, పాపులను క్షమించడం, వేషధారణను ఖండించడం మొదలుగున్నవి - అప్పుడప్పుడే అద్భుత విషయాలను చేస్తూ ప్రయోగించే జ్ఞానుల యాధృచ్ఛిక చర్యల కంటే యివి ఎక్కువ. కన్నులతో చూచిన దానికంటే ఎక్కువగా సువార్తలలో పొందుపరచబడిన సంఘటనలలో ఎక్కువ సమాచారం వుంది. యేసు ఏం చేస్తున్నాడు అనే ప్రాముఖ్యమైన ఉప అంశం వుంది.

**బాహటమైన దుర్మార్గం : -**

యేసు యొక్క బహిరంగ పరిచర్య ప్రారంభంలో గమనించవలసిన సంఘటన ఆయన యొక్క బాప్తీస్మం అక్కడ దేవుడు, యేసును తన కుమారుడిగా బహిరంగముగా గుర్తించాడు (మార్కు 1:11) అక్కడే బాప్తీస్మమిచ్చు యోహాను కూడా ఆయనను "లోకపాపమును మోసికొని పోవు దేవుని గొర్రెపిల్ల" గా గుర్తించాడు (యోహను 1:29).మనము ఈ మాటలను యోహాను సువార్త నుండి చదువుతున్నప్పుడు. వెంటనే మనం సిలువను గూర్చి ఆలోచిస్తాము. కాని యోహను యొక్క శిష్యులు దాని గురించి ఆలోచించలేదు. వాస్తవానికి, ఎవరూ అలా ఆలోచించరు. ఎప్పుడైతే, ఆయన పరిచర్య ముగింపులోనికి వచ్చిందో, బాప్తీస్మము తరువాత మూడు సంవత్సరాలకు యేసు తన మరణము గూర్చి మాట్లాడటం ప్రారంభించాడు.ఆయన శిష్యులు ఈ ఆలోచనను తృణీకరించారు. (మత్తయి 17:22:23, మార్కు 9:30:32) ఆయన త్వరలో మరణించబోతున్నాడు అన్నమాటను చివరిగా వారి ప్రభువునుండి వారు విన్నారు. అదొక వెర్రి సంభాషణలా వుండవచ్చు వారికి. సిలువ మీద యేసు మరణించడం అనేది ప్రారంభము నుండి వున్న ప్రణాళిక అని వారు అర్థం చేసుకోలేదు. ఎందుకు అర్థం చేసుకోలేదు? ఎందుకంటే, గత అధ్యాయంలో మనం సంభాషించిన రీతిగా, స్పష్టమైన రీతిలో ఈ ప్రణాళిక పాతనిబంధనలో బహిర్గతం చేయబడలేదు.

యేసు బాప్తీస్మము పొందిన తరువాత, అపవాది చేత శోధించబడుటకు ఆత్మద్వారా అరణ్యములోనికి కొనిపోబడ్డాడు. (మత్తయి 4:1, మార్కు 1:12, లూకా 4:1-13). యేసును శోధించుటకు వచ్చిన అపవాది మనకు చెప్పేదేమనగా, సాతానుకు యేసు ఎవరో తెలుసు-దేవుని యొక్క "కుటుంబ పరిపాలను" భూమిమీద ప్రారంభించుటకు వచ్చిన మెస్సీయా అని తెలుసు. తరువాత, "అభిషక్తుడు", మెస్సీయా దావీదు వంశావలి నుండి రాజుగా వుండబోతున్నాడు అని కూడా తెలుసు.

ఈ “లోకాధికారి” యైన సాతాను (యోహాను 12:31), సాతాను అధికారముల మీద అనగా ఇశ్రాయేలును నిర్మించుటకు ముందు బాబేలు గోపురం వద్ద దేవుడు విడిచిపెట్టిన దేశముల మీద యేసు యొక్క దృష్టి ఉండబోతున్నదని అర్థం చేసుకొన్నాడు (ద్వితి 4:19-20, 32:8-9).

యేసుకు మరియు సాతానుకు మధ్య జరిగిన సంభాషణను మనలో చాలామంది జ్ఞాపకం చేసుకుంటాం. సాతానుడు మూడు విధాలుగా ప్రభువును శోధించాడు. (మత్తయి 4:3-11). సాతాను యొక్క మూడవ వ్యూహం ఏమనగా, యేసుకు ఈ లోక రాజ్యములన్నిటిని చూపించి, శోధించి దేవుని కుమారుడిగా, యేసుకు, దేవునితో వున్న సంబంధాన్ని అతిక్రమింపజేయటం. (మత్తయి 4:8-9), యేసు తిరిగి సంపాదించుకోవాలనుకున్న వాటిని గూర్చి అతడు యిలా చెప్పాడు :

“మరలా అపవాది మిగుల ఎత్తయిన యొక కొండమీదకి ఆయనను తీసుకొనిపోయి, యీ లోక రాజ్యములన్నిటిని వాటి మహిమను ఆయనకు చూపి, నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసిన యెడల వీటినన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పగా” (మత్తయి 4:8-9).

దేవుని ప్రణాళికకు సాతాను యొక్క ప్రతిపాదన ఒక తెలివైన మార్పును ప్రకటించుట. దేవుడు ఆశించిన ఫలితాన్ని అనగా తన ప్రజలగా వుండకుండా స్వాస్థ్యము కోల్పోయిన దేశాలను తిరిగి పొందడను ఉత్పత్తి చేస్తుంది. పని ముగించబడుతుంది. యేసు చేయాల్సిందల్లా దేవునికి బదులుగా సాతానును ఆరాధించడమే.

సాతాను యొక్క ప్రతిపాదన బహిర్గతం చేసేదేమంటే దేవుని యొక్క ప్రణాళిక యేసు యొక్క మరణాన్ని కోరుతుంది అని యింకా గ్రహించలేదు. యేసు అతనిని తిప్పలేదు, లేకా తన యొక్క తిరస్కారానికి గల కారణాలను వివరించలేదు.

“సాతానా, పొమ్ము” అని సామాన్యంగా మాత్రమే చెప్పాడు. దేవుడు తాను కోరుకున్న విధంగా ఎప్పుడు, ఎలా వెనక్కితీసుకోవాలో ఆయనకు తెలుసు. యేసు యొక్క పరిచర్య కేవలం దేశములను పరిపాలించటం మాత్రమే కాదు. అది కుటుంబాన్ని తిరిగి నిర్మించటంను గూర్చినది ఆ కుటుంబంలో కేవలం ఇశ్రాయేలు మాత్రము కాకుండా, అన్ని దేశముల నుండి ప్రజలను చేర్చడం అనగా అర్థం పాపమునకు ప్రాయశ్చిత్తం ఖచ్చితంగా చేయబడాలి. తన అసలైన ప్రణాళిక ఏమనగా, దేవుని యొక్క పరిపాలన తన పిల్లలతో కలసి వుంటుంది. మానవాళిని విమోచించుటకు సిలువ అనేది తప్పనిసరి అందుచేత దేవుని ప్రణాళికను ఆస్థానంలో పెట్టవలసి వచ్చింది. యేసుక్రీస్తు మోసపరచబడటం లేదు కాని, తగిన సమయమందు అపవాది మోసపరచబడబోతున్నాడు.

## ఏదేను యొక్క రుచి:-

అరణ్యములో శోధన ముగించబడిన వెంటనే, యేసు రెండు విషయాలు చేసాడు. తన మొట్టమొదటి శిష్యులను పిలవడం, (పేతురు, ఆంద్రెయ, యాకోబు మరియు యోహాను) మరియు దయ్యము పట్టిన వ్యక్తిని స్వస్థపరచడం (మార్కు 1:16-28, లూకా 4:31-5:11). శిష్యులను పిలవటం మరియు స్వస్థతలు కొనసాగటం అనే ఈ రెండు అంశాలు, ఒక నమూనాను తయారు చేయుటకు ప్రారంభముగా వున్నాయి. ఆయన యింకా ఎక్కువ మంది శిష్యులను పిలిచి, దయ్యములను పోగొట్టుటకు, ప్రతివిధమైన రోగము నుండి ప్రజలను స్వస్థపరచుటకు, వారికి అధికారమిచ్చాడు (లూకా 9:1-5).

ప్రారంభంలో యేసు పన్నెండు మంది శిష్యులను పిలిచాడు. ఈ సంఖ్య అకస్మాత్తుగా ఊహించినది కాదు. ఈ సంఖ్య ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రాలకు సంబంధించినదిగా వుంటుంది. ఇశ్రాయేలును దృష్టిలో పెట్టుకొని రాజ్యము యొక్క ప్రణాళికను యేసు ప్రారంభించాడు. వారందరూ, దేవుని యొక్క స్వాస్థ్యము, యితర దేశముల కంటే భిన్నంగా ఎన్నుకొనబడినవారు. (ద్వితి 32:8-9). పౌలు కూడా సువార్తను విస్తరింపజేయుటను యిదే కోణం నుండి ప్రారంభించాడు, యూదులతో ప్రారంభించి, తరువాత అన్యజనుల వద్దకు వెళ్ళాడు. (రోమా 1:16-17).

యేసుక్రీస్తు పన్నెండు మందితో ఆగిపోలేదు. లూకా సువార్త 10వ అధ్యాయంలో స్వస్థపరచుటకు మరియు దయ్యములను వెళ్ళగొట్టుటకు డెబ్భై మందికి పరిచర్యను అప్పగించాడు. (లూకా 10:1,9,17). ఈ సంఖ్య కూడా అకస్మాత్తుగా నిర్ణయించబడినది కాదు. అదికాండం 10వ అధ్యాయంలో వున్న దేశముల సంఖ్య.

బాబేలు గోపురం వద్ద దేశములను ప్రక్కనబెట్టి వాటిని తక్కువ స్థాయి కలిగిన దైవముల అప్పగించాడు. వారి అధికారములో వున్న దేశముల సంఖ్య, (ద్వితి 4:19-20, 32:8-9) కొన్ని తర్జుమాలు 70కి బదులుగా 72 అని ఈ వచనాలలో ప్రస్తావించాయి. అలా ఎందుకంటే పాతనిబంధన యొక్క కొన్ని ప్రాచీన ప్రతులు ఆదికాండం 10వ అధ్యాయంలో వున్న దేశముల పేర్లను ఈరీతిగా విభజించుట ద్వారా 72గా వ్రాయడం జరిగింది. ఏది ఏమైనప్పటికి, దీనికి సంబంధించిన అంశం ఒక్కటే - ఈ 70 మందిని పంపుట అనునది ఆదికాండం 10వ అధ్యాయంలో వున్న దేశముల సంఖ్యకు సంబంధించినదిగా వుంది. పన్నెండు మంది శిష్యులను పిలుచుట అనునది ఇశ్రాయేలుకు రాజ్యం రాబోతుంది అన్న సూచనగా ఎలావుందో, అలాగే 70 మందిని పంపుట కూడా రాజ్యము ఈ దేశములన్నిటిని తిరిగి సంపాదించుకోబోతుంది అన్న దానికి నిదర్శనంగా వుంది.

70 మంది తిరిగి వచ్చినపుడు (లూకా 10:17), ప్రభువు యొక్క స్పందన యిలా వుంది: “సాతాను మెరుపు వలె ఆకాశము నుండి పడుట చూచితిని” (లూకా 10:18). ఈ సందేశం నాటకీయంగా వుంది. గొప్ప తిరోగమనం జరుగుతుంది. ఒకప్పుడు

ప్రభువుకు సంబంధించిన ప్రజలపైనా సాతానుడుకి యింకా ఎంతమాత్రము అధికారము వుండదు. "విశ్వాసుల మీద నింద మోపుటకు" దేవుని దగ్గరకు వెళ్ళుటకు అతనికున్న ప్రవేశము ముగించబడింది. అతడు కేసులు లేని ఒక ప్రాసిక్యూటర్ వలె వున్నాడు.

**రండి మరియు నన్ను ఎదుర్కొనండి :-**

రాబోవుచున్న దేవుని రాజ్యంను గూర్చి మూడు సంవత్సరాలు ప్రసంగించిన తరువాత, దేవుని ప్రేమను ప్రజలకు చూపిస్తూ , ఏదేనులో జీవితం ఎలావుండబోతుందో చూపిస్తూ, తన యొక్క నిజమైన ఉద్దేశం కొరకు, యేసుక్రీస్తు ముగింపు పలకడానికి సిద్ధపడ్డాడు. చివరిసారిగా యెరుషలేముకు ప్రయాణమవుటకు ముందు, ఇశ్రాయేలుకు ఉత్తరంగా చాలా దూరం ప్రభువు తన శిష్యులను తీసుకొని వెళ్ళాడు. సిలువ మరణం గూర్చి రేకెత్తించాల్సిన అవసరం తనకు వుంది. అదృశ్యప్రపంచపు శక్తులకు సవాలు విసరడానికి ఒక మంచి శ్రేష్టమైన స్థానాన్ని ఆయన ఎన్నుకోలేదు.

ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతములకు యేసు తన శిష్యులను తీసుకొని వచ్చాడు. అది రోమాకు సంబంధించిన పేరు. పాతనిబంధన కాలములో ఈ ప్రాంతం బాషానుగా పిలువబడింది. దానిని గూర్చి మనం తొమ్మిదవ అధ్యాయంలో సంభాషించాం. బాషాను మృతుల ప్రపంచానికి ప్రధాన ద్వారముగా పేర్కొనబడింది. నరకం యొక్క ద్వారముగా పిలువబడింది. కైసరయను ప్రాంతం హెర్మోను పర్వతమునకు దిగువ భాగంలో వుంది, ఈ ప్రాంతంలోనే దేవుని కుమారులు భూమి దిగి వచ్చి తిరుగుబాటు చేశారని యూదుల యొక్క ఆలోచన (ఆది 6:1-4) క్లుప్తంగా చెప్పాలంటే, బాషాను మరియు హెర్మోను ప్రాంతాలు అంధకార దురాత్మ శక్తులకు నివాస స్థానము.

ఈ ప్రాంతంలో యేసుక్రీస్తు తనను గూర్చి ప్రాముఖ్యమైన ప్రశ్న అడిగాడు. "మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారు" (మత్తయి 16:15). "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు" అని పేతురు సమాధానమిచ్చాడు.(16వ) యేసు అతనిని అభినందించి, దానికి అదనంగా యిలా చేర్చాడు.

"సీమోను బర్ యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలు పరచెనె కాని నరులు నీకు బయలు పరచలేదు, మరియు నీవు పేతురువు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యొదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను" (17-18వ).

ప్రభువు చెప్పిన "బండ" అనే పదమును గుర్తించుటకు కొన్ని శతాబ్దాలుగా వాదనలు జరుగుతున్నాయి. ఈ పదమును అర్థం చేసుకొనుటకు వున్న ప్రధానమైన తాళం చెవి ఏదనగా ఆప్రాంతం యొక్క భౌగోళిక పరిస్థితి. కైసరయ ప్రాంతం బాషానుకు దూరంగా వున్న ఉత్తరప్రాంతం. పాత నిబంధన కాలంలో, ఈ ప్రాంతం మృతుల రాజ్యానికి ద్వారముగా పిలువబడింది.

కైసరయ ప్రాంతం పర్వతమునకు దిగువగా వుంది. "బండ" అనగా ఆపర్వతమే "పాతాళలోక ద్వారములు" అన్న పదం యేసు మరియు ఆయన శిష్యులు నిలువబడిన చోటును సూచిస్తుంది.

అంధకార శక్తులను ప్రభువు సవాలు చేస్తున్నాడు. పతనము దగ్గర, మానవులు దేవునితో వున్న నిత్య జీవాన్ని కోల్పోయారు మరియు దానికి బదులుగా మరణాన్ని మరియు దేవుని నుండి నిత్యమైన యెడబాటును పొందుకున్నారు. మరణమునకు ప్రభువు అయిన సర్పము, సాతానుగా మరియు అపవాదిగా మానవులందరి పైన అధికారాన్ని సంపాదించుకొన్నాడని తెలుసు. ప్రతి మానవుడు మృతుల రాజ్యములో అతనితో కలుసుకొంటున్నారు. అయితే దేవునికి ఆలోచనలున్నాయి. మానవుల పాపముల కొరకు శిక్షను భరించుటకు యేసును పంపడం అనే రహస్య ప్రణాళిక అనేది పాతాలలోక ద్వారములపై బహిరంగ దాడిగా ఉండబోతుంది. దేవుని రాజ్యము ముందు మరణమునకు ప్రభువుగా వున్నవాడు మరియు అతని యొక్క సైన్యం ఎంతమాత్రము నిలువనేరవు. మత్తయి 16వ అధ్యాయములో వున్న లేఖన సారాంశము ఏమనగా, యేసుక్రీస్తు, అపవాది యొక్క ద్వారము ముందుకు వెళ్ళి, అతని అధికారాన్ని సవాలు చేస్తున్నాడు. సాతానను రేకెత్తించాలని ప్రభువు ఆశపడ్డాడు. ఎందుకు?

ఎందుకంటే, దేవుని యొక్క రహస్య ప్రణాళిక ప్రతిపాదనలో భాగంగా యేసు మరణించుటకు అది సమయం.

మాటలతో కూడిన సవాలు ఒకవేళ సరిపోక పోయినట్లయితే, యేసు యింకొక అడుగు ముందుకు వేశాడు. మత్తయి, మార్కు, మరియు లూకా వీరందరు యేసు యొక్క పరిచర్యలో తరువాత సంఘటన అయిన రూపాంతర సంఘటనతో ఏకీభవించారు. మార్కు 9:2-8లో ఈ రీతిగా వుంది.

"ఆరుదినములైన తరువాత, యేసు పేతురును, యాకోబును, యోహానును మాత్రము వెంటబెట్టుకొని, యెత్తయిన యొక కొండమీదకి ఏకాంతముగా వారిని తోడుకొనిపోయి వారియెదుట రూపాంతరము పొందెను. అంతలో ఆయన వస్త్రములు ప్రకాశమానమైనవియు మిగుల తెల్లనివియు ఆయెను. లోకమందు ఏ చాకలియును అంత తెల్లగా చలువ చేయలేదు. మరియు మోషేయు ఏలియాయు వారికి కనబడి యేసుతో మాటలాడుచుండిరి. అప్పుడు పేతురు-భోధకుడా, మనమిక్కడ వుండుట మంచిది, మేము నీకు ఒకటియు, మోషేకు ఒకటియు, ఏలియాకు ఒకటియు మూడు పర్ణశాలలు కట్టుదుమని చెప్పెను. వారు మిగుల భయపడిరి గనుక తాను చెప్పవలసినదేమో అతనికి తెలియలేదు. మేఘమొకటి వచ్చి కమ్మగా, ఈయన నాప్రియ కుమారుడు, ఈయన

మాట వినుడని యొక శబ్ధము ఆ మేఘములోనుండి పుట్టెను. వెంటనే వారు చుట్టూ చూచినప్పుడు, తమ యొద్ధనున్న యేసు తప్ప మరి ఎవరును వారికి కనబడలేదు".

రూపాంతర సంఘటన హెర్మోను పర్వతము మీద జరిగింది. తాను వాస్తవముగా ఏమైవున్నాడో, దేవుని మహిమను మూర్తీభవించినవాడు అని పేతురు, యాకోబు మరియు యోహానుకు ప్రత్యక్షపరుచుటకు ప్రభువు ఈ స్థలాన్ని ఎంచుకొన్నాడు. అంధకార శక్తులు మరియు సాతానుకు ప్రభువు ఒక హెచ్చరిక యిస్తున్నాడు. నావి అనుకున్నవి తిరిగి తీసుకోవడానికి ఈ భూమి మీదకు వచ్చాను. దేవుని రాజ్యము సమీపించియున్నది. దానికోసం నేను యిక్కడ వున్నాను-దాని గూర్చి ఏమి చేస్తావో చెయ్యి".

రూపాంతరము చెందిన వెంటనే యెరుషలేముకు ప్రయాణమవుతూ తాను మరణించబోతున్నాను అని శిష్యులకు చెప్పడం అనేది ఆకస్మికం కాదు. దానిని వారు వినాలని అనుకోవటం లేదు. కాని యేసుక్రీస్తు సాతాను మరియు యితర దురాత్మ శక్తులను జయించే కార్యం వచ్చింది. యిది త్వరగా చేయాలనే ఆలోచన ఆయనను త్వరపెట్టింది. అదే యేసుక్రీస్తు కోరుకున్నాడు. ఆయన యొక్క మరణం అన్నిటికి తాళపు చెవి.

**ఎందుకు ఈ విషయాలు :-**

యేసు యొక్క పరిచర్య ఉద్ధేశపూర్వకమైనది. దేవుని రాజ్యాన్ని భూమిమీద ఉజ్జీవింపజేయుటలో తన పాత్రను గూర్చి ఆయనకు స్పష్టమైన అవగాహన ఉంది అందుచేత ఆయన తిరిగి వచ్చే రోజువరకు, అనగా ప్రపంచమంతా ఏదేనుగా మార్చబడే రోజు వరకు ఆ ఉద్ధేశం క్రమముగా జరుగుతూనే వుంటుంది.

మన జీవితాలు ఆయనవలె కీలకమైనవికావు, కాని మనలో ప్రతి ఒక్కరు, శిష్యుల వలె, ఆయన ఉద్ధేశాలను నెరవేర్చుటకు నిజమైన పాత్రలను కలిగిఉన్నాము. మనము విశ్వసించినరీతిగా మనం జీవించవలసిన అవసరం వుంది. విశ్వాసులు దేవుని యొక్క కుటుంబ సభలోనికి గమనించేవారుగా కాదుకాని పాల్గొనే వారుగా ఉండుటకు చేర్చబడ్డారు. (కొలస్సీ 1:13).

యేసు యొక్క ఉద్ధేశాలలో ఏదేను ఎలా వుండేదో ప్రజలకు చూపబడింది, మరియు దేవునితో జీవితం ఎలా ఉండబోతుందో చూపబడింది. దేవుని కుటుంబములో మరియు దేవుని పరిపాలనలో, అనారోగ్యం కాని, శరీర సంబంధమైన అసంపూర్ణత కాని ఉండదు. వ్యతిరేక శక్తులు కూడా వుండవు. దేవుని యొక్క అంతిమరాజ్యం ఏదేను తోటను మించినదిగా, ఇశ్రాయేలును మించిన విశాలమైనదిగా వుండబోతుంది. ఈ రాజ్యము ప్రపంచమంతట ఉండబోతుంది. అన్ని దేశాలను కలుపుకోబోతుంది. ఒకప్పుడు ఏదేను ఏమైవున్నదో-భూమి మీద పరలోకంలా సమస్తం ఉండబోతుంది.

మన లక్ష్యం యేసును పోలి ఉండటమే. మనము ఆయన వలె ఉండగలము, మనతోటి స్వరూపుల దేహము మరియు ప్రాణమును గూర్చిన జాగ్రత్త తీసుకుంటూ రాజునందు విశ్వాసముంచేలా వారిని నడిపిస్తూ మరియు ఆయనపట్ల యదార్థంగా వుండుటకు వారిని బలపరుస్తూ వుండగలము. "చెరలో వున్న వారికి విడుదల" మరియు "బంధింపబడిన వారికి విముక్తి" ని ప్రకటించుటకు మెస్సీయా అడుగుజాడల వలె మనకు అదృశ్య ప్రపంచపు శక్తులు అవసరంలేదు. (యెషయా 61:1). అయితే యివి ప్రాముఖ్యమైన అదృశ్య ప్రపంచపు కార్యములు. చీకటిని ప్రతిఘటించుటకు వ్యూహాత్మక దర్శనం అవసరం. ఆత్మద్వారా ఒకని యొక్క హృదయాన్ని నడిపించడానికి దయకలిగిన ఏ కార్యం కూడా ఓటమి చెందదు. సువార్త యొక్క ఏ ఉచ్చరణ కూడా నిష్ప్రయోజనముగా ఉండదు. యేసు యొక్క దయ ఆయన వర్తమానంతో సమానంగా వుంది. ఏ ఒక్కటి తగ్గిపోలేదు. ఈ నమూనాను ఏ విశ్వాసి అయిన అనుసరించగలడు. యిది రాజ్యదర్శనానికి యివ్వబడిన ఉద్యోగ వివరణ.

చివరిగా, తెలివైన దుర్మార్గత పరిమితులు కలది మాత్రమే కాదు కాని, రాజ్యము యొక్క దర్శనానికి మరియు పనికి హాని కలిగించేదిగా వుంటాదని మరొకసారి మనం జ్ఞాపకం చేయబడుతున్నాము. యేసు ముందుగానే పరలోకమునకు వెళ్ళి "దూతల మీదను, అధికారుల మీదను, శక్తుల మీదను అధికారము పొందినవాడై దేవుని కుడి పార్శ్వమున ఉన్నాడు. (1పేతురు 3:22). మనము ఆయనతో కలసి పరిపాలించుటకు నిర్ణయించబడ్డాము. (కొలస్సీ 3:1, 2తిమోతి 2:12, ప్రకటన 2:26, 3:21). భూమి మీద దేవుని రాజ్యంగా వున్న సంఘం యొక్క అభివృద్ధి మరియు పరిపూర్ణత ముందు పాతాళలోక ద్వారములు నిలువనేరవు. ఈ గొప్ప తిరోగమన చర్యలో పాల్గొనేందుకు తీసుకోవలసిన నిర్ణయం మనది.

# పన్నెండవ అధ్యాయం
# మేఘారూఢుడు

హెర్మోను పర్వతము మరియు పాతాళలోక ద్వారముల వద్ద అంధకార శక్తులకు సవాలు విసిరిన తరువాత వెంటనే తన యొక్క మరణం గూర్చి ఏరీతిగా యేసు మాట్లాడాడో గుర్తిస్తూ గత అధ్యాయాన్ని ముగించాను. ఈ సవాలు తరువాత నిర్ణయించబడిన వరుస సంఘటనలు యేసు యొక్క విచారణ మరియు సిలువ మీద ఆయన మరణించడం వరకు నడిపించాయి. క్రైస్తవులు యేసు యొక్క న్యాయ విచారణను గూర్చి చాలాసార్లు చదివి వుంటారు. కాని అక్కడ వున్న అదృశ్య ప్రపంచపు నేపథ్యము చాలా తరుచుగా నిర్లక్ష్యము చేయబడుతుంది.

యేసుకు మరణశిక్ష విధించుటకు అధికారము యూదుల అధికారము నుండి పొంతి పిలాతుకు బదిలీ చేయబడుటను అర్థం చేసుకోవాలంటే, మనము పాతనిబంధనలోని దానియేలు గ్రంధమును చదవవలసివుంది, మరియు తన పరలోకపు సైన్యముతోను, తన పరిశుద్ధ సభతోను దేవుడు కలిగి యున్న సమావేశమును గూర్చి తెలుసుకోవాలి.

**పురాతన వృద్ధుడు మరియు అతని యొక్క సభ :-**

దానియేలు 7వ అధ్యాయం ఒక క్లిష్టమైన దర్శనంతో ప్రారంభమవుతుంది. ఆదర్శనములో సముద్రములో నుండి పైకి వస్తున్న నాలుగు జంతువులను దానియేలు చూశాడు. (దానియులు 7:1-8). అవన్ని చంచలమైనవి, కాని నాలుగవ జంతువు మాత్రం భయంకరమైనది. పాతనిబంధనలో దర్శనములను వివరించేటపుడు, వస్తువులు మరియు చలించేవి ఎప్పుడు ఏదో ఒకదానిని సూచిస్తాయి, మరియు ఈ దర్శనంలో, దానియేలు యొక్క దర్శనంలో కనబడిన నాలుగు జంతువులు నాలుగు సామ్రాజ్యాలను సూచిస్తున్నాయి. యిది మనకు తెలుసు ఎందుకంటే అతని దర్శనం, దానియేలు 2వ అధ్యాయంలో పేర్కొనబడిన నెబుకద్నిజరు యొక్క కలలో వున్న అంశాలకు దగ్గరగా వుంది. అది బబులోను మరియు దాని తరువాత వచ్చే సామ్రాజ్యాలను గురించి. దానియేలు తరువాత ఏమి వివరించాడు అనే దాని మీద యిప్పుడు మన గురి వుంది.

"ఇంక సింహాసనములను వేయుట చూచితిని. మహ వృద్ధుడొకడు కూర్చుండెను ఆయన వస్త్రము హిమము వలె ధవళముగాను, ఆయన తలవెంట్రుకలు శుద్ధమైన గొర్రె బొచ్చువలె తెల్లగాను ఉండెను. ఆయన సింహాసనము అగ్నిజ్వాలల వలె మండుచుండెను. దాని చక్రములు అగ్నివలె వుండెను. అగ్నివంటి ప్రవాహము ఆయన యొద్ద నుండి ప్రవహించుచుండెను. వేవేలకొలది ఆయనకు పరిచారకులుండిరి. కోట్లకొలది మనుష్యులు ఆయన యెదుట నిలిచిరి. తీర్పు తీర్చుటకై గ్రంధములు తెరువబడెను". (దానియేలు 7:9-10).

ఈ మహ వృద్ధుడు ఇశ్రాయేలు దేవుడు అని మనకు తెలుసు. అది మనం సులభంగా గుర్తించవచ్చు, ప్రత్యేకించి యెహెజ్కేలు యొక్క దర్శనములోని దేవుని సింహాసనముతో ఈ సింహాసనమును పోల్చిచూసినపుడు సులభంగా అర్థం చేసుకోగలము. (యెహెజ్కేలు 1). అగ్ని, చక్రాలు, మరియు ఆ దర్శనములో కనబడిన సింహాసనం మీద వున్న మానవ రూపము దానియేలు దర్శనంలో కనబడిన రీతిగానే వున్నాయి.

కాని మీరు ఒక్కటి గమనించారా? అక్కడ ఒక్క సింహాసనము మాత్రమే వుందా? దానియేలు యొక్క దర్శనములో సింహాసనములు చాలా వున్నాయి. (దానియేలు 7:9). దేవుని సభలో దైవిక న్యాయస్థానంలో సరిపోవలసినన్ని సింహాసనములు వున్నాయి. (దానియేలు 7:10).

దర్శనంలో ఈ పరలోకపు న్యాయస్థానం నాలుగు జంతువులు అనగా నాలుగు సామ్రాజ్యాల యొక్క విధిని నిర్ణయించుటకు కూడుకున్నారు. నాలుగవ జంతువు చంపబడాలని మరియు మిగతా జంతువుల ప్రభుత్వమును తొలగించాలని నిర్ణయించబడింది. (దానియేలు 7:11-12). మరొక రాజు మరియు రాజ్యముచేత వారి స్థానాలు తొలగించబడ్డాయి. అక్కడ నుండి జరిగే విషయాలు యింకా ఆశ్యర్యకరముగా వుంటాయి.

**ఆకాశ మేఘారూఢుడై వచ్చిన మనుష్య కుమారుడు :-**

దానియేలు తన దర్శనాన్ని వ్యాఖ్యానిస్తూ యిలా చెప్పాడు :

"రాత్రి కలిగిన దర్శనములను నేనింకా చూచుచుండగా, ఆకాశమేఘారూఢుడై మనుష్య కుమారుని పోలినయెకడు వచ్చి, ఆ మహవృద్ధుడగువాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను. సకల జనులను రాష్ట్రములను ఆయా భాషలు మాటలాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది అదెన్నటికిని తొలగిపోదు ఆయన రాజ్యము ఎప్పుడును లయము కాదు" (దానియేలు 7:13-14).

"మనుష్య కుమారుడు" అనే పదం పాతనిబంధనలో చాలాసార్లు వాడబడింది. యిది మానవుల గూర్చి మాట్లాడుతుండటంలో ఆశ్చర్యమేమి లేదు. అయితే ఆశ్చర్యమేమిటంటే ఎలా ఈ మానవుడు ఈ భాగంలో వివరించబడ్డాడు అనేది, దానియేలు 7:13 ప్రకారం మనుష్యకుమారుడు మేఘారుఢుడై మహా వృద్ధుని దగ్గరకు రావటం అనేది ఆశ్చర్యం.

దీనికి ఎందుకు యింత ఆశ్చర్యం? ఎందుకంటే పాతనిబంధన అంతటిలో యిటువంటి వివరణ ఎక్కడ కనపడినా, అది దేవుని గూర్చి మాత్రమే వాడబడింది. (యెషయా19:1, ద్వితి 33:26, కీర్తన 68:32-33, కీర్తన 104:1-4). కాని దానియేలు 7వ అధ్యాయంలో, అదృశ్యంలో మహావృద్ధుడుగా దేవుడు ముందుగానే వున్నాడు. ఒకవేళ అది నిజమైతే, అతని దర్శనంలో, దానియేలు మానవుని వలె వున్న "రెండవ దేవున్ని" చూశాడు. యిది క్రైస్తవులు విశ్వసిస్తున్న రీతిగా దేవుడు ఒక్కరి కంటె ఎక్కువ అన్న అంశానికి సమానంగా వుంది.

అది ఖచ్చితంగా గుర్తించవలసిన అంశం :-

మత్తయి సువార్త 26వ అధ్యాయంలో, యేసు ప్రధానయాజకుని ముందు విచారణకు నిలువబడినపుడు, అతని జీవితం మరణమునకు దగ్గరగా వున్నపుడు ఈ ఆలోచనను ప్రస్తావించాడు:

"ప్రధానయాజకులను, మహాసభవారందరును, యేసును చంపవలెనని ఆయనకు విరోధముగా అబద్ధ సాక్ష్యము వెదుకుచుండిరి కాని, అబద్ధ సాక్షులనేకులు వచ్చినను సాక్ష్యమేమియు దొరకలేదు. తుదకు యిద్దరు మనుష్యులు వచ్చి - వీడు దేవాలయమును పడగొట్టి, మూడు దినములలో దానిని కట్టగలనని చెప్పెననిరి. ప్రధాన యాజకుడు లేచి-నీవు ఉత్తరమేమియు చెప్పవా? వీరు నీ మీద పలుకుచున్న సాక్ష్యమేమని అడగగా యేసు ఊరకుండెను. అందుకు ప్రధాన యాజకుడు ఆయనను చూచి, నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువైతే ఆమాట మాతో చెప్పమని జీవముగల దేవుని తోడని నీకు ఆనబెట్టుచున్నాను. నేను అందుకు యేసు-నీవన్నట్టే. యిది మొదలుకొని మనుష్యకుమారుడు సర్వశక్తుని కుడి పార్శ్వమున కూర్చుండుటయు. ఆకాశ మేఘారూఢుడై వచ్చుటయు మీరు చూతురని చెప్పగా-ప్రధానయాజకుడు తన వస్త్రము చింపుకొని-వీడు దేవదూషణ చేసెను. మనకిక సాక్షులతో ఏమి పని? ఇదిగో ఈ దూషణ మీరిప్పుడు విన్నారు. మీకేమి తోచుచున్నదని అడిగెను. అందుకు వారు-వీడు మరణమునకు పాత్రుడనిరి. (మత్తయి 26:59-66).

కయప అడిగిన స్పష్టమైన ప్రశ్నకు స్పందనగా యేసు దానియేలు 7:13వ వచనాన్ని ప్రస్తావించాడు. నిజంగా నేను ఎవరో తెలుసుకోవాలనుకుంటున్నావా, కయప? అయితే జాగ్రత్తగా విను. దానికి ప్రతి స్పందన వెంటనే వచ్చింది. దానియేలు 7:13లో చెప్పబడిన రెండవ వ్యక్తిగా వున్న దేవునిగా యేసు ఆ సందర్భంలో చెప్పుకుంటున్నాడని కయప అర్థం చేసుకొన్నాడు-పాతనిబంధనలో దేవునికి మాత్రమే చెప్పబడిన మనుష్యకుమారుని రూపమును గూర్చి చెప్పుకొంటున్నాడని అర్థం చేసుకొన్నాడు. ఆయన శరీరధారిగా వున్న దేవుడు అని చెప్పుకొన్నాడు. అది దేవదూషణ-దానికి మరణశిక్ష విధించబడాలి.

అయితే వాస్తవానికి, యేసు అది ఎరిగియున్నాడు. తనను తాను కాపాడుకోవడానికి ఆయనకు ఆశక్తిలేదు. దేవుని రాజ్యాన్ని తిరిగి ప్రారంభించుటకు, విశ్వాసులను దేవుని కుటుంబంలోనికి తీసుకురావడానికి, అంధకారశక్తులుచే నియంత్రించబడుతున్న మరియు బాబేలు గోపురం వద్ద దేవుడు తిరస్కరించిన దేశములను తిరిగి సంపాదించుటకు తాను మరణించాలి అని ఆయనకు తెలుసు.

ఆయన మరణించి అదే చేశాడు. 22వ కీర్తన, దావీదు మాటల ద్వారా సిలువ యొక్క బాహ్యసంబంధ ప్రభావం ఎలా వివరించబడిందో మనకు సుపరిచితమే. ఈ కీర్తన సిలువ వద్ద కనబడని భయంకర సంఘటనలను మనకు వివరిస్తుంది. శ్రమపొందుతున్న కీర్తనాకారుడు యిలా రోదించాడు :

"నన్ను చూచువారందరూ పెదవులు విరిచి తల ఆడించుచు నన్ను అపహసించుచున్నారు.
యెహోవా మీద నీభారము మోపుము
ఆయన వానిని విడిపించునేమో
వాడు ఆయనకు యిష్టుడు గదా, ఆయన వానిని తప్పించునేమో అందురు...
వృషభములు అనేకములు నన్ను ఆవరించియున్నవి
చీల్చుచును గర్జించుచునుండు సింహమువలె వారు నోళ్ళు తెరచుచున్నారు నేను నీళ్ళవలె పారబోయబడి యున్నాను
నా యెముకలన్నియు స్థానము తప్పియున్నవి
నా హృదయము నా అంతరంగమందు మైనము వలె కరిగియున్నది" (కీర్తన 22:7-14).

వేదనతో కూడిన ఈ వివరణ భాగం బాషాను వృషభముల వలన కలిగినది. యింతకు ముందు చెప్పిన రీతిగా, పాతనిబంధన కాలంలో, బాషాను దురాత్మతో కూడిన దైవములకు నివాసముగా మరియు మృతుల రాజ్యముగా వుంది. ఈ ప్రాంతం బయలు దేవతారధనకు కేంద్రంగా వుండి, వృషభములు మరియు ఎద్దులతో సూచించబడింది. "బాషాను దేశపు బలమైన వృషభములు" దురాత్మలకు, అంధకార శక్తులకు సూచనగా వున్నవి. ఈ ఊహ అంతా సి.యస్.లూయిస్‌చే రచించబడిన "ఇన్‌దిలయన్, ది విట్స్ అండ్ ది వార్డ్‌రోబ్" అనే పుస్తకంలో ఆకర్షణీయముగా చిత్రీకరించబడింది. ఆ పుస్తకాన్ని చదివిన వారుకాని, ఆ చిత్రమును

చూసినవారుకాని అస్లాన్ అనే పాత్రధారుడు తన జీవితాన్ని రాతపలకల మీద చెక్కబడిన తెల్లటి మంత్రగత్తెలకు ఎలా అర్పించుకున్నాడో మర్చిపోలేరు.
యేసుక్రీస్తు బహిరంగముగా సాతాను సవాలు చేసిన రీతిగానే, అస్లాన్ తెల్లటి మంత్రగత్తెను పిచ్చిదానిగా చేయుటకు ప్రయత్నిస్తాడు. ఆక్షణం నందు దుర్మార్గత యొక్క విజయం ఊహించలేని ఓటమిగా మార్పు చెందుతుంది.

**మీరు దైవములు, అయినను మనుష్యులు చనిపోవునట్లు మీరు చనిపోవుదురు :-**

ఆదాము యొక్క పిల్లల జీవితాల మీద వున్న అధికారమును సాతానుకోల్పోవుట అనేది సిలువ యొద్ద కోల్పోవడం మాత్రమే కాదు. తిరుగుబాటులో సామరస్యత కలిగిన వారు, దేశముల యొక్క అదృశ్య దైవములు, వారి యొక్క అధికారములు పతనమవడాన్ని చూస్తారు.
సర్వోన్నతుడైన దేవుడు, ఇశ్రాయేలు దేవునిచే యితర దేశములకు ఈ అదృశ్య ప్రపంచపు దైవములు నిర్ణయించబడ్డారు. (ద్వితి 4:19-20, 32:8-9). వారు ఎప్పుడు దేవునికి శత్రువులు అయ్యారో మనకు చెప్పబడలేదు, కాని వారు శత్రువులు అయ్యారు (ద్వితి 17:1-3, 29:26-27, 32:17).
82వ కీర్తన, ఈ పుస్తకము యొక్క రెండవ అధ్యాయములో మనం చూచిన కీర్తన పరిశుద్ధ సభను మనకు పరిచయం చేస్తూ, ఈ దైవములు వారి అధికారాన్ని తృణీకరించి, దుర్మార్గతను ఫలింపచేసారు అని మనకు చెప్తుంది.

"దేవుని సమాజములో దేవుడు నిలిచియున్నాడు
దైవముల మధ్యను ఆయన తీర్పు తీర్చుచున్నాడు
ఎంతకాలము మీరు అన్యాయముగా తీర్పు తీర్చుదురు?
ఎంతకాలము భక్తిహీనులయెడల పక్షపాతము చూపుదురు?
పేదలకును, తల్లిదండ్రులు లేనివారికిని న్యాయము తీర్చుడి
శ్రమగలవారికిని, దీనులకును న్యాయము తీర్చుడి
దరిద్రులను, నిరుపేదలను విడిపించుడి
భక్తిహీనుల చేతిలోనుండి వారిని తప్పించుడి
జనులకు తెలివిలేదు, వారు గ్రహింపరు
వారు అంధకారములో ఇటు అటు తిరుగులాడుదురు
దేశముల కున్న ఆధారములన్నియు కదులుచున్నవి."

దేవుడు తన పరిశుద్ధ సభను పిలుచి వారి భవిష్యత్ విషాదకరంగా వుండబోతుందని దైవములకు చెప్పినట్లుగా మిగిలిన కీర్తన మనకు వివరిస్తుంది.

"మీరు దైవములన్నియు
మీరందరూ సర్వోన్నతుని కుమారులనియు
నేనే సెలవిచ్చియున్నాను.
అయినను యితర మనుష్యులు చనిపోవునట్లు
మీరును చనిపోవుదురు.
అధికారులలో ఒకడు కూలుననట్లు మీరును కూలుదురు.
దేవా, లెమ్ము, భూమికి తీర్పు తీర్చుము
అన్యజనులందరూ నీకే స్వాస్థ్యముగా వుందురు". (కీర్తన 82:6-8).

దేశములన్నిటిని తిరిగి సంపాదించుకోవడానికి దేవుడు ఎప్పుడు నిర్ణయించుకోబోతున్నాడు? దానియేలు 7:14లో దానికి సమాధానం మనం యింతకు ముందు చదివాము.
సకలజనులను, రాష్ట్రములను, ఆయా భాషలు మాటలాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును, మహిమయు, ఆధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది. అదిన్నటికిని తొలగిపోదు. ఆయన రాజ్యము ఎప్పుడును లయముకాదు". దానియేలు 7:13-14 వచనాలలో వున్న వర్తమానం స్పష్టంగా వుంది. మనుష్యకుమారుడు రాజ్యమును పొందుకున్నప్పుడు, అది అదృశ్య ప్రపంచపు అంధకార శక్తుల యొక్క ముగింపుకు ప్రారంభముగా వుండబోతుంది. తన పునరుత్థానమందు యేసు రాజ్యమును పొందుకున్నాడు. దేవుడు "క్రీస్తును మృతులలో నుండి లేపి, సమస్తమైన ఆధిపత్యమును కంటెను. అధికారము కంటెను, శక్తి కంటెను, ప్రభుత్వము కంటెను, ఈ యుగము నందు మాత్రమే గాక రాబోవు యుగము నందును పేరుపొందిన ప్రతినామము కంటెను, ఎంతో హెచ్చుగా పరలోకమందు ఆయనను తన కుడి పార్శ్వమున కూర్చుండ బెట్టుకొనియున్నాడు".(ఎఫేసీ 1:20-21).

**ఎందుకు ఈ విషయాలు :-**

సిలువకు ముందు, మన ప్రాణముల మీద సాతాను నిత్యమైన అధికారాన్ని కలిగివున్నాడు. మానవులు అందరు మరణిస్తారు, మరియు అతని అధికారములో వున్న మృతుల రాజ్యములోనికి వెళ్తారు. యేసు యొక్క త్యాగము మరియు ఆయన పునరుత్థానము జరుగకపోతే మనం అక్కడే వుండిపోయేవారము. సిలువ మీద ఆయన చేసిన కార్యము నందు విశ్వాసముంచుట ద్వారా, ఆయనతో కూడా తిరిగి లేపబడ్డాము. యింతకు ముందు అధ్యాయములో మనము చూచిన రీతిగా, భూమి మీద దేవుని రాజ్యము ప్రారంభమయినపుడు సాతానుడు దేవుని సన్నిధి నుండి బహిష్కరించబడ్డాడు. (లూకా 10:18). విశ్వాసులకు వ్యతిరేకంగా దేవుని దగ్గర ఎటువంటి నేరారోపణలు వుండవు. మన ప్రాణముల మీద సాతానుకు యింకెంత మాత్రము అధికారము లేదు.

ఎందుకు, ఆయన కార్యము చేసినంత మాత్రానా మనం బ్రతుకుతామా? నైతిక పరిపూర్ణత లేకపోయినా రక్షణ అనేది కోల్పోదు. క్రియల ద్వారా సంపాదించలేనిది ఏదైన పేలవ ప్రదర్శన ద్వారా కోల్పోబడదు. రక్షణ అనేది యదార్థంగా విశ్వాసముంచుటను గూర్చినది, సాతాను అధికారాన్ని ఓడించుటకు యేసు ఏమి చేశాడు అనే దాని యందు నమ్మకముంచుట మరియు యితర దైవములనుండి మరియు వారి యొక్క నమ్మకాల నుండి మరలుకోవడమే రక్షణ.

యిటువంటి దేవుని రాజ్య వర్తమానాన్ని సర్వలోకమునకు ప్రకటించాలని మనం ఆజ్ఞాపించబడ్డాము. (మత్తయి 28:19-20). మనము దానికి విధేయులమైనపుడు, శత్రుదైవముల అధికారములు, ప్రధానులు మరియు శక్తులు ఒక్కొక్కటిగా మునిగిపోవడం ప్రారంభిస్తాయి. పాతాళలోక ద్వారములు, మృతుల రాజ్యము, పునరుత్థానము ముందు నిలువబడలేదు మరియు సువార్త ప్రకటన ముందు కూడా నిలువబడనేరవు.

యేసు యొక్క సిలువ సమయంలో, యివేమి వాస్తవికముగా అనిపించలేదు శిష్యులకు. కాని వారు త్వరలో ఈ వర్తమానాన్ని నాటకీయంగా, మర్చిపోలేని విధంగా పొందుకోబోతున్నారు.

# పదమూడవ అధ్యాయం
## గొప్ప తిరోగమనం

సువార్తలలో వ్రాయబడిన యేసు యొక్క వృత్తాంతలైన, ఆయన జననం, మరణం, కొండమీద ప్రసంగం వంటివి ప్రక్కనబెడితే నూతన నిబంధనలోని అపొస్తులుల కార్యములు 2వ అధ్యాయంలో చాలా ప్రాముఖ్యమైన భాగం ఒకటి వుంది, అక్కడ పెంతొకొస్తు దినమున యేసు యొక్క అనుచరులందరి మీదకి పరిశుద్ధాత్మ కుమ్మరించబడటం చూస్తాము. యిది సంఘం యొక్క ప్రారంభానికి మరియు యేసునామంలో సార్వత్రిక సువార్త యొక్క ప్రారంభానికి సూచనగా వుంది.

ప్రాధాన్యత కలిగిన భాగంగా గ్రహించిన దానికంటే ఎక్కువగా జరగబోయేది ఈ భాగంలో వుంతీ. అపొస్తులుల కార్యములు 2వ అధ్యాయం వాస్తవానికి బాబేలు తర్వాత ఏర్పడిన పాత నిబంధన యొక్క విశ్వభౌగోళిక శాస్త్రాన్ని తిరోగమనం చేయుటకు ఏర్పాటు చేయబడిన సంభాషణ శిబిరముగా వుంది. ఇశ్రాయేలును మినహాయిస్తే, మిగతా దేశాలన్ని తక్కువ స్థాయి కలిగిన దైవముల యొక్క అధికారం క్రింద వున్నాయి. పెంతుకోస్తు దినమున జరిగినదేమనగా, బాబేలు వ్ద దేవునిచే స్వాస్థ్యం కోల్పోయిన దేశములన్నింటిలోనికి యేసు యొక్క సువార్తతో ఎలా చొచ్చుకుపోవాలి అనే ఒక యుద్ధ ప్రణాళిక ఆత్మ సంబంధమైన యుద్ధం కొరకు చేసిన ప్రాచీన వ్యూహం.

**పెంతుకోస్తు దినం :**

అపొస్తులుల కార్యములు 2వ అధ్యాయం వివరించిన దాని ప్రకారం పెంతుకోస్తు దినమున జరిగినది ఖచ్చితంగా ఒక అసాధారణమైన సంఘటన :

“పెంతుకోస్తును పండుగ దినము వచ్చినప్పుడు, అంరూ ఒక చోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశము నుండి అకస్మాత్తుగా వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్నిజ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరూ పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్శక్తి అనుగ్రహించిన కొలది అన్య భాషలతో మాటలాడసాగిరి. ఆ కాలమున ఆకాశము క్రింద నుండు ప్రతి జనములో నుండి వచ్చిన భక్తిగల యూదులు యెరుషలేములో కాపురముండిరి. ఆ శబ్ధము కలుగగా జనులు గుంపులుగా కూడివచ్చి, ప్రతి మనుష్యుడు తన తన స్వభాషతో వారు మాటలాడుట విని కలవరపడిరి. అంతట అందరూ విభ్రాంతినొంది ఆశ్చర్యపడి, ఇదిగో మాటలాడుచున్న వీరందరూ గలిలయులుకారా? మనలో ప్రతివాడు తాను పుట్టిన దేశపు భాషలో వీరు మాటలాడుట మనము వినుచున్నామే: యిదేమి? (అ.కా 2:1-8).

దేనిలో వున్న కొన్ని విషయాలు పాత నిబంధన యొక్క అదృశ్య ప్రపంచపు సార్వత్రిక కోణంలోనికి మనలను తీసుకువెళ్తాయి. అక్కడ వున్న కొన్ని భాగాలు ఆంగ్ల తర్జుమాలో స్పష్టంగా

లేవు. "వేగముగా వీచు గాలి" అనే పదం పాతనిబంధనలో దేవుని సన్నిధిని ప్రాముఖ్యముగా వివరించిన, ఆత్మబలముగా రావడం అనే పదంలో కలసివుంది. (2రాజులు2:1, 11, యోబు38:1, 40:6) అగ్ని అనే పదం కూడా దేవుని గూర్చి వివరించిన ప్రధానమైన వర్ణనలో ఒకటి. (యెహెజ్కేలు 1:4, యెషయా 6:4, 6, దానియేలు 7:9, నిర్గమ 3:2, 19:18, 20:18).

ఈ వచనముల ద్వారా స్పష్టంగా తెలియపరచబడినేమంటే, ఆ సంఘటన వద్ద దేవుడు వున్నాడు మరియు ఏమి జరుగబోతుంది అనేది ఆయనకు తెలుసు. తాను నియమించిన దేశములను, శత్రువులుగా మారిన తక్కువ స్థాయి దైవముల నుండి (కీర్తన82) తిరిగి తీసుకొనుటకు ఒక శిబిరాన్ని ప్రారంభించాలనేది ఆయన యొక్క ఉద్దేశం.(ద్వితి 4:19-20, 32:8-9).

దానిని చేయడానికి శిష్యుల యొక్క మాటలే దేవుని యొక్క సాధనం, అదే నాలుకల యొక్క సాదృశ్యం. పెంతుకొస్తు దినమున కూడిన యితర యూదులతో, యేసును అనుసరించిన యూదులు మాట్లాడేలా దేవుడు ప్రోత్సహించాడు. శత్రు దైవముల యొక్క అధికారం క్రింద వున్న దేశములన్నిటిలో నివసించే యూదులతో మాట్లాడేలా దేవుడు ప్రోత్సహించాడు. వారు సువార్తను విని, విశ్వసించినపుడు, వారు వారి దేశములకు వెళ్ళి, యుతరులకు యేసును గూర్చి ప్రకటిస్తారు.

**బాబేలు మరియు పెంతుకోస్తు:**

బాబేలు గాపురం దగ్గర జరిగిన సంఘటన, దేశములను బెదరగొట్టి వాటిని యితర దైవముల యొక్క అధికారము క్రింద వుంచాలన్న దేవుని నిర్ణయాన్ని గుర్తు చేస్తుంది. (ద్వితి 4:19-20, 32:8-9). ఈ సంఘటనకు, అపొస్తులుల కార్యములు 2వ అధ్యాయములో జరిగిన దానికి సంబంధం వున్నట్లుగా మనకు మొదటి చూపులో అనిపించదు. అయితే మూల భాషలో, ఈ రెండు సంఘటనలకు స్పష్టమైన సంబంధం వుంది.

అపొస్తులుల కార్యములు 2వ అధ్యాయములో వున్న రెండు ప్రధాన అంశాలు, ఈ సంఘటనలకు, బాబేలుతో సంబంధాన్ని కలుపుతున్నాయి. మొదటిది, అగ్ని నాలుకలు "విభాగింపబడెను" అని వివరించబడటం, రెండవది, సమూహం, అనగా అన్ని దేశముల నుండి వచ్చిన యూదులు "కలవరపడ్డారు" అని చెప్పబడటం. యిది, మనకు ఆంగ్ల తర్జుమాలో అంత స్పష్టంగా అనిపించదు. లూకా గ్రీకు భాషలో వ్రాశాడు, యిక్కడ వాడబడిన "విభాగింపబడుట" మరియు "కలవరపడుట" అనే గ్రీకు పదాలు ఆది11:7 నుండి మరియు ద్వితి 32:8 నుండి వచ్చాయి. ఈ రెండు వచనాలు భాషలు విభజించబడుట మరియు బాబేలు వద్ద దేశముల తారుమారు అనే దానిని వివరిస్తున్నాయి.

అపొస్తులుల కార్యములు యొక్క రచయిత, లూకా, ఒక అన్యుడు. అతడు గ్రీకు భాష మాత్రమే చదువగలడు. పర్యవసానంగా, అతడు, విస్తృత పరిధిలో ఈరోజుకు కూడా వాడబడుతున్న సెప్టుజెయింట్() అనే పాత నిబంధన యొక్క గ్రీకు తర్జుమాను మాత్రమే అతడు ఉపయోగించాడు.

హెబ్రీ భాష చదువగలిగినవారు కొంతమంది ఉన్నప్పటికి, ఆదిమ సంఘం పాత నిబంధన యొక్క ఈ అనువాదాన్ని మాత్రమే ఉపయోగించాడు. లూకా, తాను అపొస్తులుల కార్యములు 2వ అధ్యాయం వ్రాస్తున్నప్పుడు బాబేలు సంఘటనను గూర్చి ఆలోచించివుండవచ్చు.

కాని ఎందుకు సంబంధం కలపడం? పెంతుకోస్తు దినమున ఏమి జరిగిందో ఒకసారి ఆలోచించండి. ఆత్మ, దేవునిగా రావడం అనేది తరుచుగా పాత నిబంధనలో సుడిగాలి మరియు అగ్నిగా పోల్చబడింది. అనేకమైన భాషల యొక్క గలిబిలి(యిది బాబేలు ఫలితం) తొలగించబడి, అగ్ని నాలుకలు శిష్యులను ప్రోత్సహించినపుడూ, వారు పండగ కొరకు వివిధ దేశముల నుండి యెరుషలేముకు వచ్చిన యూదుల భాషలతో మాట్లాడారు. వారిలో 3,000 మంది యేసును గూర్చిన వర్తమునమును విశ్వసించారు. (అ.కా 2:41).

యేసును మెస్సయగా స్వీకరించిన ఆ నూతన విశ్వాసులు, ఆవర్తమానాన్ని వారి స్వంత దేశాలకు అనగా బాబేలు వద్ద చెదరిపోయిన దేశాలకు తీసుకువెళ్ళారు. ఆదికాండం 11వ అధ్యాయంలో మానవ దేశములకు దేవుడు విముఖత చూపిన తరువాత, ఆదికాండం 12వ అధ్యాయంలో దేవుడు ఒక నూతన జనాంగాన్ని మరియు దేశమును నిర్మించుటకు అబ్రహామును పిలిచాడు. యిప్పుడు అబ్రహాము నుండి వచ్చిన యూద విశ్వాసుల నుండి ఒకప్పుడు తాను తిరస్కరించిన దేశములో వున్న ప్రజలను తన యొక్క విశ్వాసపు కుటుంబంలోనికి తీసుకురాబోతున్నాడు. ఈ సమయంలో దేవుని రాజ్యము శత్రు దైవముల యొక్క రాజ్యములలోనికి విస్తరించబడుతుంది.

ఈ భాగంలో ఆశ్చర్యకరంగా కనబడే భాగం ఏదనగా, అపొస్తులుల కార్యముల 2వ అధ్యాయంలో ప్రస్తావించబడిన దేశముల జాబితా, అవి పొందుపరచబడిన క్రమము. వాటిని ప్రపంచ పటంలో గనక మీరు చూచినట్లయితే, తూర్పు నుండి మొదలుకొని, పాతనిబంధన యొక్క ముగింపులో యూదులు చెరలో వున్న స్థలాలు బబులోను మరియు పర్థియా మొదలుకొని పడమర వరకు సుదూరంగా వుంటాయి. ఆదికాండం 10వ అధ్యాయంలో చెప్పబడిన దేశాలు, ఒకప్పుడు తక్కువస్థాయి దైవముల క్రింద వున్న దేశాల యొక్క దూరంకు సమానంగా వుంటాయి.

మనము పోరాడునది శరీరులతో మరియు రక్తమాంసములలో కాదు :

అపొస్తులుల కార్యముల గ్రంథం ఎక్కువగా పౌలు యొక్క మిషనరీ ప్రయాణములను గూర్చి వుంటుంది. పౌలు అన్యులకు అపొస్తులుడుగా వున్నాడు. ఆ వ్యక్తి ఇశ్రాయేలు దేశమునకు వెలుపల వున్న దేశాలలో సంఘములను స్థాపించుటకు దేవునిచేత పంపబడ్డాడు. పౌలు యొక్క ప్రయాణములు మరియు అతని జీవితంలో జరిగిన సంఘటనలు, రోమియుల చేత బంధీగా పట్టబడటం లాంటివి, అతనిని పశ్చిమము వైపుగా తీసుకువెళ్ళాయి.

అతని యొక్క నూతన నిబంధన పత్రికలలో అంధకార శక్తులు తన యొక్క పరిచర్యను

మరియు సువార్త యొక్క విస్తరణను అడ్డగిస్తున్నాయని పౌలు తరచుగా మాట్లాడాడు. పెంతుకొస్తు నేపథ్యంలో ఎవరి అధికారులనైతే అతడు అతిక్రమించాడో ఆ దుర్మార్గపు వ్యవస్థలను గూర్చి అతడు వాడిన పదాలు, పాతనిబంధన యొక్క విశ్వభౌగోళిక శాస్త్రాన్ని అతడు అర్థం చేసుకొన్నాడని తెలియజేస్తుంది. కనపడని అంధకార శక్తుల సైన్యంను గూర్చి పౌలు వాడిన పదాలలో ఒకే రకమైన అనుసంధానత వున్నదని మీరు గమనించారా?

ప్రధానులు (ఎఫెసీ 1:20–21, 6:12, కొలస్సీ 2:15)

- అధికారులు (ఎఫెసీ 1:20–21, 3:10, 6:12, కొలస్సీ 2:15, I కొరింథీ 2:6)
- శక్తి (ఎఫెసీ 1:20–21, 3:10)
- ప్రభుత్వములు (కొలస్సీ 1:16)
- ప్రభువులు (ఎఫెసీ 1:20–21, I కొరింథీ 8:5)
- సింహాసనములు (కొలస్సీ 1:16)

ఈ పదములన్ని భౌగోళిక పరిపాలన గూర్చి తెలియజేస్తున్నాయి. నిజానికి, యివే పదాలు రాజకీయ అధికారం కలిగిన మానవులను నిర్వచించడానికి నూతన నిబంధనలలోను మరియు యితర గ్రీకు రచనలలోను వ్రాయబడ్డాయి. పౌలు యొక్క భాష ఆ అధికారమును గూర్చినదే. యిది మానవ ప్రపంచంలో, ఆత్మసంబంధమైన ప్రపంచానికి వున్న సంబంధాన్ని గూర్చి పాతనిబంధన వివరించే దానిపైన ప్రభావము చూపిస్తుంది. దేవునిచేత తృణీకరించబడిన దేశాలు అంధకార శక్తుల అధికారము క్రింద వుండి దేవునికి మరియు దేవుని ప్రజలకు విరుద్ధంగా మారారు.

**నేను స్పెయినుకు వెళ్తాను :**

పౌలు రోమాకు ప్రయాణించడంలో అపొస్తులుల కార్యముల గ్రంథం ముగించబడుతుంది. పౌలు ఒక ఖైదీ మరియు అతడు రెండు కారణాల చేత రోమాకు ప్రయాణము చేస్తున్నాడు. కైసరు ముందు తన వాదన వినిపించడానికి మరియు సువార్తను విస్తరింపజేయటానికి అయితే విరుద్ధమైన దైవముల అధికారము క్రింద వున్న దేశములను తిరిగి సంపాదించుకోవాలంటే ఆకాలంలో ప్రపంచానికి చివరగా వున్న ప్రాంతానికి వెళ్ళాలని పౌలుకు తెలుసు. పాతనిబంధన కాలంలో, ఆ స్థలం తర్షీషుగా పిలువబడింది. పౌలు కాలంలో అది స్పెయినుగా పిలుబడింతీ. తన పరిచర్యను ముగించాలంటే పౌలు స్పెయినుకు వెళ్ళాలి. అతడు ఖైదు చేయబడుటకు ముందు రోమీయులతో అతడు పలికిన మాటలు, అతడు స్పెయినుకు అనగా, పడమర దిశగా అతని కాలంలో భూమికి చివరగా వున్న స్థలానికి, ప్రతి దేశాన్ని యేసు కొరకు సంపాదించడానికి వెళ్ళే ఉద్దేశం కలిగివున్నాడని తెలియజేస్తున్నాయి.

“నేను స్పెయిను దేశమునకు వెళ్ళునప్పుడు మార్గములో మిమ్మును చూచి, మొట మీ సహవాసము వలన కొంత మట్టుకు సంతృప్తి పొంది...

ఈ పనిని ముగించి యీ ఫలమును వారికప్పగించి, నేను మీ పట్టణము మీదుగా స్పెయినుకు ప్రయాణము చేతును" (రోమా 15:24, 28).

దేవుని రాజ్యాన్ని తిరిగి స్థాపించే దేవుని ప్రణాళిక తన జీవిత దినాలలోనే ప్రారంభించబడింది అన్న గుర్తించడం ద్వారానే పౌలు ప్రేరణ పొందాడు. అన్యజనుల ప్రవేశము సంపూర్ణమవుట" మరియు "ఇశ్రాయేలు జనులందరూ రక్షించబడుట" అన్న ఆలోచనను అతడు విశ్వసించాడు (రోమా 11:25-26). పెంతుకోస్తు దినమున ప్రారంభించింది తాను ముగించాలని అతడు ఆలోచించాడు.

**ఎందుకు ఈ విషయాలు :**

పౌలు తన జీవితాన్ని గూర్చి అదృశ్య ప్రపంచపు దృష్టి కోణాన్ని కలిగి వున్నాడు. తనను తాను దేవుని యొక్క సాధనముగా చూశాడు. అలాగే వున్నాడు కూడా. అలాగే పెంతుకోస్తు తరువాత తనకంటే ముందుగా యెరుషలేము నుండి వారు నివసిస్తున్న దురాత్మల బలగం వున్న స్థలాలలోనికి యితర నూతన విశ్వాసులంరూ కూడా చొచ్చుకుపోయారు.

మనం కూడా అలాగే వెళ్ళాలి.

పౌలు దేవుని యొక్క సాధనముగా వున్న రీతిగానే మనం కూడా దేవుని సాధనాలైతే, కేవలం పౌలు మాత్రమే బలమైనవాడుగా మరియు ప్రభావితము చూపగలిగినవాడుగా వున్నాడు? తన జీవితం దేనిని గూర్చి వున్నదో ఆ ఒక్క వ్యత్యాసాన్ని పౌలు అర్థం చేసుకొన్నాడు. భూమి మీ అధికారం కలిగిన శక్తులు వాస్తవమైనవి అని పౌలు విశ్వసించాడు. మరియు తన వెనకాల వుండి తనను నడిపించే శక్తి వాటికంటే గొప్పదని పౌలు విశ్వసించాడు.

మీరు వాటిని నమ్ముతున్నారా? బైబిల్ వాటిని మన ముందుకు తెస్తుంది. వాటిని పౌలు తన స్వంత జీవితంలో గుర్తించాడు.

వాస్తవానికి ప్రపంచము ఎంత పెద్దదో పౌలుకు తెలియదు. ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, చైనా, భారతదేశము, నార్వే, ఆస్ట్రేలియా, ఐస్లాండ్ మరియు యింకా చాలా స్థలాల గురించి అతనికి తెలియదు. కాని దేవునికి తెలుసు. ప్రపంతమంతటికి సువార్తను విస్తరింపజేయాలన్న లక్ష్యం పౌలు గ్రహించిన దానికంటే గొప్పదిగా వుండబోతుందని దేవునికి చిలుసు. భూమి మీద ప్రతి స్థలములోనికి సువార్తను వ్యాప్తిచేయడమే పౌలు యొక్క లక్ష్యమయితే దానిని మిగతావారు కూడా అనుసరిస్తారని దేవునికి తెలుసు. ఈ ఉద్దేశాన్ని పూర్తి చేయడానికి మనం ప్రయత్నించకపోతే భూమి మీద దేనిని చేయడానికి మనం ఉన్నామో దానిని చేయటంలేదు అని అర్థం. దేవుడు మాత్రమే మన అవసరాలను తీర్చడానికి రావాలని మనం కోరుకుంటే బాబేలు దగ్గర వున్న ప్రజలకంటే ఎక్కువగా యేసును 12 మంది శిష్యులను మరియు పౌలును పోలి మనం వున్నాము. మనము పరిశీలన చేసిన లేఖన భాగలాలో నుండి గ్రహించవలసిన మరియొక భావము ఏమనగా

దురాత్మల బలగం అనునది లేఖానాను సారమైనది దురాత్మల యొక్క ప్రదేశాలు లేక సరిహద్దులను గూర్చి లేక అంధకారములో వున్న శక్తుల క్రమమును గూర్చి పూర్తి వివరణ మనకు యివ్వబడలేదు. కాని అదృశ్యపు శక్తులు భూమిని వారి యొక్క అధికారముగా చూస్తున్నాయని మాత్రం మనకు చెప్పబడింది. ఆ శక్తులు దేవుని రాజ్యాన్ని వ్యతిరేకిస్తున్నాయి మరియు తన మంచి పరిపాలన అంతటా విస్తరించబడాలి అన్న దేవుని ప్రణాళికలో ప్రజలు భాగస్వాములు కాకూడదని కోరుకుంటున్నాయని మనకు చెప్పబడింది. దాని అర్థం వ్యతిరేకత వుంటుంది అని మనం అర్థం చేసుకోవాలి. దీనిని తర్కంతో వివరించలేం లేక ఆధారాలతో వివరించలేం మరియు మన స్వంత బలముతో జోడించలేము. పరిచర్య ముందుకు కొనసాగటానికి మనకు సహాయం చేయటానికి దేవుడు తన ఆత్మను మరియు తన యొక్క అదృశ్య ప్రతినిదులను మన కొరకు యిచ్చాడు. (I కొరింథీ 3:16, 6:19, హెబ్రీ 1:13, I యోహాను 4:4)

మనల్ని మనం ప్రశ్నించుకోవలసినది ఒకటి యిక్కడ వుంది. పౌలు జీవితంతో దతపర్చబడిన అదృశ్య ప్రపంచపు ప్రభావముతో మరియు ప్రపంచపు దృష్టి కోణంతో మనం ప్రతి రోజు లేచినట్లయితే మన జీవితాలు ఎలా వుంటాయి? అంధకారం నుండి మన సహోదరులను విడిపించడం లక్ష్యంగా, దేవుని కుటుంబంలో మన భాగస్వామ్యాన్ని స్థానాన్ని గుర్తిస్తు మన జీవితాలు వుంటే ప్రతిరోజు ఎలా వుండాలి? మనం తీసుకొనే ప్రతి నిర్ణయం మరియు మనం మాట్లాడే ప్రతి మాట యాదృచ్ఛికముగా ఉద్దేశపూరకమైనది కాదు అని ఉద్దేశపూర్వకంగా మనం జీవిస్తే ఏమవుతుంది? మనం వారిని చూడకపోయినా, గుర్తించకపోయినా కాని అదృశ్య ప్రపంచపు వ్యక్తులు మన నిర్ణయాలను, మన క్రియలను, మన మాటలను ఉపయోగించుకొని యితరులను ప్రభావితము చేస్తారని నమ్మితే ఏమవుతుంది? మనం ఎవరము, ఏమవుతాము. మరియు ఎంవీకు యిక్కడ వున్నాము అనే వాటిని మనం తెలుసుకొన్నప్పుడు, మన ఉద్యోగాలు, మన ఆదాయం, మన తలాంతులు, చివరికి మన సమస్యలు కూడా ఎటువంటి పర్యవసానాలను కలిగించవు. మనం అదృశ్య ప్రపంచాన్ని చూడలేము లేదా సూక్ష్మ ప్రపంచాన్ని చూడలేం. కాని వాటిలో పాలిభాగస్తులుగా వుండగలము. ఆదిమ విశ్వాసులు ఈ రీతిగా ఆలోచించారు. తమ చుట్టూ వున్న ప్రపంచము అంధకారమునకు బానిసగా వుంది ఒక రోజున దానిని మేం విడిపిస్తాము అని వారు విశ్వసించారు. ఆ విషయం మనం తర్వాతి అధ్యాయంలో చూస్తాం. విరుద్ధమైన ప్రపంచము మరియు వాటి శక్తులు వారికి వ్యతిరేకంగా, వాస్తవికమైన యుద్ధం చేస్తున్నప్పటికి, మనము క్రైస్తవ్యము అనిపిలిచే సార్వత్రిక విషయాన్ని, దేవుని సహాయంతో మరియు వారితో కలసి పనిచేస్తున్న అదృశ్య ప్రతినిధులతో కలసి నెమ్మదిగా ప్రతిచోట ప్రవేశపెట్టారు. ఆత్మసంబంధమైన యుద్ధం వాస్తవము మరియు చివరికి దానిలో మేము ఓడిపోము అని వారు విశ్వసించారు. వారు అలా జీవించారు అనడానికి మనమే సజీవమైన సాక్ష్యము.

## పద్నాలుగవ అధ్యాయం
## ఈ లోక సంబంధ కాదు

విచారణ కొరకు ఖైదు చేయబడక ముందు గెత్సెమనే తోటలో, యేసు యొక్క సుపరిచితమైన ప్రార్థనలో, తనను వెంబడించే వారిని గూర్చి ఆయన యిలా చెప్పాడు. "నేను లోక సంబంధిని కానట్టు వారును లోకసంబంధులుకారు" (యోహాను 17:16). విశ్వాసులు ఖచ్చితంగా ఈ లోకం వున్నారు, ప్రత్యేకించి సర్వలోకమునకు సువార్తను ప్రకటించాలన్న లక్ష్యాన్ని దేవునిచేత నిర్ధేశించబడిన వారుగా వున్నారు (మత్తయి 28:19-20). కాని వారు ఈ లోకానికి సంబంధించిన వారు కాదు. ఈ విరుద్ధమైన అభిప్రాయము. లోకములో వుండి, లోకానికి సంబంధించిన వారు కాదు. అనే ఆలోచన ఆదిమ క్రైస్తవులలో అనేకమైన మార్గములలో వ్యక్తీకరించబడింది.

**పవిత్ర స్థలం, పరిశుద్ధ భూమి మరియు దేవుని యొక్క సన్నిధి :**

8వ అధ్యాయంలో పవిత్ర స్థలము అనే భావనను గూర్చి మనం సంభాషించాము. పాతనిబంధన ఇశ్రాయేలీయులకు, దేవుడు పూర్తిగా భిన్నమైనవాడు ఆయన సన్నిధి వున్న స్థలం మిగతా స్థలముల నుండి ప్రత్యేకించబడినది. యిది దేవుడు సర్వాంతర్యామి అనగా అన్ని సమయములలో అన్ని స్థలములందు వుండువాడు అన్న ఆలోచనను తిరస్కరించడ్ లేదు కాని తన ప్రజలను కలుసుకొనుటకు తాను ఎంచుకొన్న భూభాగాన్ని ప్రత్యేకంగా చూపిస్తుంది. ప్రత్యక్షపు గుడారము మరియు మందిరమును కలిగి వుండే ఉద్దేశాలలో యిది ఒకటి. పవిత్ర స్థలం అనే భావన కేవలం ఇశ్రాయేలియుల యొక్క ఆచారాలు మరియు న్యాయవిధులకు సంబంధించినది మాత్రమే కాదు కాని, విశ్వ భౌగోళిక శాస్త్రం అనే ఆలోచనలో, అనగా ఇశ్రాయేలు దేవుడు అయిన సర్వోన్నతుడు మరియు తక్కువ స్థాయి కలిగిన దైవముల మధ్గన లోకం ఎలా విభజించబడింది. అన్న ఆలోచనలో తిరిగి ప్రవేశపెట్టబడింది.

పవిత్ర స్థలం అనే భావన నూతన నిబంధనలో ఒక నాటకీయ మార్గంలో తీసుకురాబడింది. మనమందరము అడవలసిన ప్రశ్న , "ప్రస్తుతము దేవుని యొక్క సన్నిధి ఎక్కడ వుంది?" దేవుడు ప్రతి స్థలమందు వుంటాడు, ప్రత్యేకించి ప్రతి విశ్వాసి యొక్క హృదయంలో నివసిస్తాడు. నమ్మినా, నమ్మకపోయినా, నీవు ఒక పవిత్ర స్థలముగా వున్నావు. పౌలు ఈ విషయాన్ని చాలా స్పష్టంగా వ్రాశాడు. "మీ దేహము మీలో వున్న పరిశుద్ధాత్మకు ఆలయము" (౹ కొరింథీ 6:9).

యిదే సత్యము విశ్వాసులు ఒక సమూహముగా కూడుకొన్న చోటకు కూడా అన్వయించబడుతుంది. కొరింథీ సంఘానికి పౌలు వ్రాస్తూ, వారందరిని కలిపి ఈ రీతిగా చెప్పాడు, "మీరు దేవుని ఆలయము" (౹ కొరింథీ 3:16). ఎఫెసు సంఘ విశ్వాసులతో యిలా చెప్పాడు "మీరు దేవుని యింటివారునైయున్నారు.. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి ప్రభువు నంవీ పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధి పొందుచున్నది. ఆయనలో మీరు కూడా ఆత్మ

మూలముగా దేవునికి నివాస స్థలమై యుండుటకు కట్టబడుచున్నారు" (ఎఫెసీ 2:19, 21-22).

ఈ భావనలతో చిక్కులతో వున్నాయి. యేసు చెప్పిన ఒక వాక్యము మనకందరికి తెలిసినదే "యిద్దరు, ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యను ఉందును" (మత్తయి 18:20) కాని పాతనిబంధనలో చెప్పబడిన పవిత్ర స్థలం అనే కోణం నుండి చూచినపుడు, ఈ వాక్యం యొక్క అర్ధం, ఎక్కడైతే విశ్వాసులు కూడి వుంటారో, వారు ఆక్రమించిన ఆత్మీయ స్థలం, అంధకార శక్తుల మధ్య పరిశుద్ధ పరచబడుతుంది.

పాతనిబంధనలో ఇశ్రాయేలీయులకు యెహోవా కోరుకొనిన చివరి నివాస స్థలము యెరుషలేములో వున్న మందిరము. ఇశ్రాయేలు దేశం పరిశుద్ధ భూమిగా మారిపోయింది ఎందుకంటే అక్కడ దేవుని యొక్క సన్నిధి నివాసముంది. కాని ఆ పరిశుద్ధ భూమి దాని చుట్టూ వున్న దేశముల చేత మరియు వారి యొక్క విరుద్ధమైన దైవముల చేత బెదిరించబడినది. అదే రీతిగా ఈ రోజున విశ్వాసులు కూడా ఆత్మసంబంధమైన యుద్ధంలో వున్నారు. యిప్పుడు మనము దేవుని ఆలయము, దేవుని ఆత్మ నివసించే ఒక ప్రత్యేక స్థలము, ఆయన సన్నిధి కాంతి ప్రకాశించే స్థలము అయి వున్నాము. మరియు అంకార శక్తుల బానిసత్వము లోనికి ప్రపంచమంతా చెదరగొట్టబడియున్నాము.

సాతాను అప్పగించుట :

ఈ భావన స్థానిక సంఘం యొక్క పరిశుద్ధతను గూర్చి పౌలు యొక్క దృష్టి ఆధారంగా వివరించబడింది. విశ్వాసుల యొక్క ప్రతి సమూహం పరిశుద్ధ భూమియే. దానిలో మారు మనస్సు పొందకుండా వున్న పాపమునకు చోటులేదు.

8వ అధ్యాయంలో ఇశ్రాయేలు శిబిరము దాని యొక్క పవిత్ర స్థలాన్ని లేక శిబిరము యొక్క పరిశుద్ధను కాపాడుటకు పాపము పట్ల వారు ఏ రీతిగా ప్రవర్తించాలో మనం చూశాము. ప్రాయశ్చితార్థ దినము గూర్చి (లేవి 16), ఎక్కడైతే దేశము యొక్క పాపములన్ని "అజాజేలు" అనే మేక మీదకు ఆచార పూర్వకముగా బదిలీ అవుతాయో దానిని గూర్చి మనం మాట్లాడాము. అజాజేలు అనునది అరణ్యములో నివాసమున్న దురాత్మ స్థావరము అనేది ఒక ఆలోచన ఇశ్రాయేలియులు వారి పాపములన్ని మోసికొనిపోవుటకు ఒక మేకను అరణ్యములోనికి పంపేవారు. ఈ క్రియ ప్రజలు ఏ ప్రాంతానికి చెందినవారో ఆ అరణ్య స్థలమునకు అనగా ఆత్మీయ అంధకారము కలిగిన స్థలములోనికి వారి పాపములను పంపించుటకు సాదృశ్యముగా వున్నది.

కొరింథీయుల పాపమును గూర్చి పౌలు యిదే రీతిగా సరిచేస్తున్నాడు. వారు ఏ ప్రాంతానికి చెందిన వారో అక్కడికే పంపడం. I కొరింథీ 5వ అధ్యాయములో లైంగిక అపవిత్రలో నివసిస్తూ మారుమనస్సు అవసరమైన వ్యక్తిని గూర్చి పౌలు కొరింథీయులకు వ్రాస్తున్నాడు. "వానిని సాతాను అప్పగించండి" అని అతడు ఆజ్ఞాపించాడు. (I కొరింథీ 5:5). ఈ తర్కం స్పష్టంగా వుంది. పరిశుద్ధ భూమి మీద పాపమునకు చోటు లేదు. సంఘము నుండి మారుమనస్సు పొందని

విశ్వాసులను, విశ్వాసులు తొలగించాలి. (I కొరింథీ 5:9-13) సంఘము నుండి బహిష్కరించడము అనగా సాతాను రాజ్యమునకు తిరిగి లోకములోనికి పంపడమే.

"ప్రభువైన యేసు దినమందు వాని ఆత్మ రక్షింపబడునట్లు, శరీరేచ్ఛలు నశించాలి" అని మారు మనస్సు పొందని వ్యక్తిని గూర్చి పౌలు ఆశ కలిగియున్నాడు. (I కొరింథీ 5:5) (ఈ వచనము శారీరక మరణము గూర్చి కాదు కాని మానవుని బుద్ధిని చెరిపే శరీర సంబంధ కోరికల యొక్క మరణము గూర్చి ఈ వచనము చెప్తుంది. (గలతీ 5:24, I కొరింథీ 11:32-33)

ఆత్మ సంబంధమైన యుద్ధముగా బాప్తీస్మము :

ఈ సమస్య గూర్చి పౌలు వలెనె పేతురు యొక్క ప్రామాణికత కూడా వుంది. అంధకార శక్తులకు వ్యతిరేకంగా విశ్వాసులు నిలువబడ్డారు. అతని యొక్క యుద్ధసంబంధమైన ఆలోచన నూతన నిబంధనలో ఆశ్చర్యాన్ని కలిగించే ఒక భాగములో మనం కనుగొనగలము (I పేతురు 3:14-2).

"మీరొకవేళ నీతి నిమిత్తము శ్రమ పడినను మీరు ధన్యులే. వారి బెదిరింపునకు భయపడకుడి. కలవరపడుకుడి. నిర్మలమైన మనస్సాక్షి కలిగినవారై, మీలో వున్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికముతోను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా వుండి, మీ హృదయములయందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుడి అప్పుడు మీరు దేని విషయమై దుర్మార్గులని దూషింపబడుదురో దాని విషయమై క్రీస్తునందున్న మీ సత్ ప్రవర్తన మీ అపనింద వేయువారు సిగ్గుపడుదురు. దేవుని చిత్త మాలాగున్న యెడల కీడు చేసి శ్రమపడుటకంటే మేలు చేసి శ్రమపడుటయే మంచిది. ఏలయనగా, మనలను దేవునియొద్దకు తెచ్చుటకు అనీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయములో చంపబడియు, ఆత్మ విషయములో బ్రదికింపబడి, పాపముల విషయములో ఒక్క సారే శ్రమపడెను. దేవుని దీర్ఘశాంతము ఇంక కనిపెట్టుచుండినప్పుడు పూర్వము నోవాహు దినములలో జోడ సిద్ధపరచబడుచుండగా, అవిధేయులైన వారియొద్దకు అనగా చెరలో వున్న ఆత్మలయొద్దకు ఆయన ఆత్మరూపిగానే వెళ్ళి వారికి ప్రకటించెను. ఆ ఓడలో కొందరు, అనగా ఎనిమిది మంది నీటి ద్వారా రక్షణ పొందిరి దానికి సాదృశ్యమైన బాప్తీస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది. అదేదనగా శరీర మాలిన్యము తీసివేయుట కాదు కాని యేసుక్రీస్తు పునరుత్థానమూలముగా దేవుని విషయము నిర్మలమైన మనసాక్ష్యమిచ్చు ప్రత్యుత్తరమే. ఆయన పరలోకమునకు వెళ్ళి దూతల మీను, అధికారుల మీదను, శక్తులమీదను అధికారము పొందినవాడై దేవుని కుడిపార్శ్వమున ఉన్నాడు.

ఈ భాగములో వున్న సంక్లిష్టతను మీరు గమనించారని నేను అనుకొంటున్నారు. బాప్తీస్మమునకు మరియు ఓడకు నోవాహు మరియు చెరలో వున్న ఆత్మలకు సంబంధమేమిటి? బాప్తీస్మము మనలను రక్షిస్తుంది అని ఈ భాగము చెప్తుందా? రోమా 5వ అధ్యాయములో పౌలు

చేసిన దానికి సమాంతరంగా యిక్కడ పేతురు చేస్తున్నాడు. పౌలు ఆ భాగములో యేసుని గూర్చి మాట్లాడాడు, కాని ఆదామును గూర్చి కూడా మనస్సులో వుంది. యేసుని గూర్చి ఆలోచిస్తే, కొన్ని మార్గాలలో, ఆదాముకు పూర్తి వ్యతిరేకంగా వున్నవాడు. అందుచేతనే “ఒక మనష్యుని అవిధేయత మన (ఆదాము), అనేకులు పాపులుగా ఎలాగు చేయబడిరో, అలాగే ఒకని విధేయత వలన (యేసు), అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు” (రోమా 5:19). అన్న విషయాలను పౌలు చెప్పాడు. పేతురు, యేసును గూర్చి వ్రాసేటపుడు ఆదామును కాకుండా, హునోకును దృష్టిలో వుంచుకొని వ్రాశాడు. (౧ పేతురు 3) కాని పేతురు దృష్టిలో యేసు మరియు హునోకు వ్యతిరేక భావాలు కాదు. అయితే పేతురు యేసును గూర్చి చెప్పాలనుకొన్న దానికి హునోకు ఒక సారూప్యతగా వున్నాడు.

ఏమిటి ఆ సారూప్యత అని మీరు ఆశ్చర్యపోవచ్చు? ఎందుకంటే పాతనిబంధనలో వున్న కొన్ని వచనాలు మాత్రమే హునోకును గూర్చి చూపిస్తున్నాయి (ఆది 5:18–24) మనమందరము అక్కడ నేర్చుకొనేదేమిటంటే, అతడు గొప్ప జళప్రళయమునకు ముందు నివసించినాడు మరియు “హునోకు దేవునితో నడిచిన తరువాత దేవుడతనిని తీసుకొనిపోయెను గనుక అతడు లేకపోయెను” (ఆది 5:24) అని నేర్చుకొంటాము. ౧ పేతురు 3వ అధ్యాయంలో యేసుని గూర్చి పేతురు చెప్పిన దానికి ఆ వచనాలతో వాస్తవానికి ఏ సంబంధము లేదు.

యేసును గూర్చి చెప్పడానికి పేతురు ద్వారా హునోకు ఎందుకు జ్ఞాపకం చేయబడ్డాడో అర్థం చేసుకోవాలంటే, పాతనిబంధనకు వెలుపల వున్న యూదుల పుస్తకాలలో వ్రాయబడిన హనోకును గూర్చి పేతురు చదివాడు అని మనం అర్థం చేసుకోవాలి. ప్రత్యేకించి, హనోకును గూర్చి ఎన్నో విషయాలు చెప్పిన ప్రాచీన యూదుల పుస్తకం పేతురుకు చాలా సుపరిచితము ఆ పుస్తకము 1వ హనోకు గ్రంథంగా చెప్పబడింది. జలప్రళయము సమయములో ఏమి జరిగింది, ప్రత్యేకించి ఆదికాండం 6:1–4లో చెప్పబడిన విషయాలు, దేవుని కుమారులు (హనోకు వారిని కావలివారు అని పిలిచాడు) నరుల కుమార్తెల ద్వారా సంతానము పొందారు (నెఫీలీయులు) అన్న విషయాలను గూర్చిన చాలా వివరాలతో ఆ పుస్తకము నింపబడి వుంటుంది. నోవాహు కాలములో పాపము చేసిన దేవదూతలను గూర్చి పేతురు మరియు యూదులు వ్రాసినప్పుడు (2 పేతురు 2:4–5, యూదా 6) జళప్రళయమును గూర్చి బైబిల్‌లో లేని అంశాలు, ౧వ హనోకు గ్రంథంలో మాత్రమే వ్రాయబడిన ఆలోచనలతో వారు నింఫబడ్డారు. ఉదాహరణకు, ఆదికాండములో వున్న జలప్రళయ సంఘటన, దేవుని కుమారులు మృతుల రాజ్యములో అంత్యదినాల వరకు బంధించబడి వున్నారని చెప్పదు. కాని 1వ హనోకు గ్రంథంలో వుంది. (౧ హనోకు 6:1–4, 7:1–7, 10:4, 11–13).

1వ హనోకు గ్రంథంలో వున్న “చెరలో వున్న ఆత్మలకు” పేతురు ద్వారా యివ్వబడిన

యేసు యొక్క అంతర్ దృష్టి ద్వారా ఏదో జరిగింది. 1వ హనోకు గ్రంథంలో వ్రాయబడిన ప్రకారం, చెరలో వున్న ఆత్మలు వారి పక్షముగా దేవునికి విజ్ఞాపన చేయమని అడుగుతున్నట్లుగా హనోకు ఒక ర్శనాన్ని చూశాడు. హనోకు దేవునితో నడిచినవాడు కాబట్టి, వారిని విడిపించమని దేవుని అడిగే మంచి వ్యక్తి యింకెవరుంటారు? హనోకు ప్రార్థించాడు కూడా కాని అతడు చెడ్డ వర్తమానాన్ని పొందుకున్నాడు. దేవుని యొక్క ఖచ్చితమైన సమాధానం "వద్దు" అని హనోకు వారికి ఈ వర్తమానం చెప్పటానికి, చెరలో వున్న ఆత్మలయొద్దకు దిగి వెళ్ళాడు. వారు యింకా తీర్పులో వున్నారని హనోకు వారికి చెప్పాడు.

పేతురు ఈ వృత్తాంతాన్ని యేసుకు పోల్చి చెప్పాడు. అతడు చెప్పదలచుకున్న అంశం ఏమిటంటే యేసు మరణించినప్పుడు, మృతుల రాజ్యములోనికి దిగి వెళ్ళి, అక్కడ వున్న పడిపోయిన దైవిక వ్యక్తులకు వర్తమానం చెప్పాడు అని మృతుల స్థలములో యేసు ప్రవేశించుట వారు చూచినపుడు, వారి యొక్క సహ దురాత్మలు గెలిచారు, యిక వారు త్వరలో చెరలో నుండి విడిపించబడతారు అని తలంచారు. బదులుగా వారు యింకా అతనిని చూడరు. ఎందుకంటే ఆయని తిరిగి లేవబోతున్నాడని యేసు వారితో చెప్పాడు. యిదంతా దేవుని ప్రణాళికలో ఒక భాగం. వారు గెలవలేదు. వారు యింకా తీర్పులో వున్నారు మరియు ఎప్పటికి నశించిన వారుగా ఉంటారు. అందుచేత ఈ క్లిష్టమైన భాగం, యేసు "పరలోకమునకు వెళ్ళి దూతల మీదను, అధికారుల మీదను, శక్తుల మీదను, అధికారము పొందినవారై దేవుని కుడి పార్శ్వమున ఉన్నాడు" అనే వాక్యంతో ముగించబడింది (I పేతురు 3:22).

ఎందుచేత పేతురు ఈ విషయాలన్నింటికి బాప్తీస్మముతో సంబంధం కలిపాడు? పేతురు యొక్క తలంపులలో, యేసు యొక్క మరణము మరియు పునరుత్థానము అనేది, తన విజయాన్ని గూర్చి దురాత్మ శక్తులకు చెప్పిన పరిపూర్ణమైన ప్రకటన యిది బాప్తీస్మముతో పోల్చబడింది. బాప్తీస్మము యేసు యొక్క మరణము, పాతిపెట్టబడుట మరియు పునరుత్థానములకు సాదృశ్యముగా వుంది (రోమా 6:1-11)

పేతురుకు సంబంధించి బాప్తీస్మము అనునది వీటన్నింటికి అనుసంధానముగా వుంది. ఎందుకంటే యిది "యేసుక్రీస్తు పునరుత్థానము మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనసాక్షినిచ్చు ప్రత్యుత్తరమే" (I పేతురు 3:21) ప్రత్యుత్తరము అనే మాటకు వాడబడిన గ్రీకు పదము. ఒక వ్యక్తి తీసుకునే ప్రతిజ్ఞను సూచిస్తుంది. మనసాక్షి () అను మాటకు వాడబడిన గ్రీకుపదం తరచుగా తప్పిదముల నుండి మంచికి మారగలిగే సామర్థ్యమును సూచిస్తుంది. అయితే యిక్కడ చెప్పబడిన సందర్భంకాదదు మంచికి, చెడుకు మధ్యగల వ్యత్యాసమును తెలిసుకొని వుండటం అనేది యేసు యొక్క మరణము, పాతిపెట్టబడటం మరియు పునరుత్థానములతో ఎటువంటి ప్రత్యేక సంబంధం లేదు. అయితే యిక్కడ వాడబడిన గ్రీకుపదం మంచి దానికి

"లోబడుట" అనే అర్థం కూడా యిస్తుంది. చెడు విషయాలకు కాదు । పేతురు 3వ అధ్యాయంలో పేతురు చెప్పినది యిదీ. సారాంశం ఏమిటంటే, బాప్తీస్మము అనునది నమ్మకముగా వుండుటకు చేసే ప్రమాణం మరియు ఆత్మసంబంధమైన యుద్ధములో నీవు ఎవరి పక్షమున ఉన్నావో వారిని గూర్చి దురాత్మ శక్తులకు (అలాగే ప్రస్తుతం వున్న ఏ ప్రజలకైనా) చెప్పే ఒక వర్తమానం. ఈ రోజున మనం చేసే దానికంటే ఎక్కువగా, ప్రాచీన క్రైస్తవులు దీనిని అర్థం చేసుకొన్నారు. ఆదిమ సంఘం యొక్క బాప్తీస్మ ఆచారాలు సాతాను మరియు అతని దూతల యొక్క పునరుద్ధరణ భావాలతో నింపబడి వుండేవి. కారణం ఈ భాగంలో వున్న అంశాలనుబట్టి.

**ఎందుకు విషయాలు :**

మొదటిగా విశ్వాసులు పరిశుద్ధ భూమి అని, దేవుని సన్నిధి నివసించే స్థలం అని, పాతనిబంధన యొక్క మహిమ అని అర్థం చేసుకోవాలి. అలాగున మనం జీవిస్తామా? ఇశ్రాయేలీయులు మరియు యేసు కాలంలో వున్న విశ్వాసులు, అవిశ్వాసుల నుండి వేరుగా ఉండవలసిన అవసరం వున్నదని భావించారు. ఈ లక్ష్యం బహిరంగముగా కష్టముగా అనిపించదు అందుచేత అవిశ్వాసులు వారి సంబంధాన్ని వదులుకొంటారని ఆశపడవచ్చు. ఇశ్రాయేలీయులు "యాజకరూపమైన రాజ్యము" మరియు "పరిశుద్ధ జనము" గాను వున్నారు (నిర్గమ 19:6). దేవుడు తన పిల్లలు ఫలభరితముగా, ఆనందమైన జీవితములతో జీవించాలని కోరుకుంటున్నాడు. విరోధమైన దైవములకు బానిసలుగా వున్న ప్రజలను నిజమైన దేవుని వద్దకు నడిపించుటకు ఇశ్రాయేలీయులు వారిని ఆకర్షించాలి.

మన యొక్క ప్రపంచపు కోణం చెప్పేదేమంటే, దేవుని ప్రణాళికలో భాగంగా ప్రతిదేశం నుండి ప్రజలను విడిపించాలి, దేవుని కుటుంబంలో వారిని పాలిభాగస్తులుగా చేయాలి, మరియు మనము ఈ లోకానికి చెందినవారము కాము అని. ఈ లోకానికి చెందినవారముగా లోకపు ఆలోచనలచేత పీడింపబడుతూ వాటి ప్రకారమే జీవిస్తాము అవిశ్వాసులు ఖచ్చితంగా చెప్పగలగాలి మన మాటలు, ప్రవర్తన, నైతిక విలువలు మరియు యితరులతో మనం ప్రవర్తించే తీరు ద్వారా మనం విరక్తి కలిగినవారముకాము సావర్ధం, కఠినత్వము లేనివారము మరియు ప్రజలను ఉపయోగించుకుంటూ ముందుకెళ్ళేవారము కాము అని వారు చెప్పగలగాలి. మనకు మనం ఆనందం కలిగించుకొనుటకు మనం జీవించటం లేదు. వీటన్నింటికి వ్యతిరేకంగా మనం వున్నాము. మరొక మాటలో చెప్పాలంటే యేసు జీవించినట్లుగా మనం జీవించాలి. ప్రజలు అతని చుట్టూ ఉండాలని కోరుకున్నారు ఎందుకంటే అతను అందరివలె వుండలేదు. రెండవది దేవుని గూర్చి మరియు యేసుని గూర్చి ఉజ్జీవింపజేయుటకు మన సంఘాలలో మనం ఏమి చేస్తున్నాం అనేది బైబిల్ కాలంలో ప్రత్యక్షపు గుడారము మరియు మందిరమునకు దర్శించుట అనేవి దేవుని యొక్క పరిపూర్ణతత, మరియు తన పిల్లల పట్ల ప్రేమ అనే ఆలోచనలను ప్రవేశపెట్టాయి. ఈ విషయాలు

ఒకదానికొకటి సమాంతరంగా వెళ్తుంటాయి. ఏమి అవసరం లేని దేవుడు ఎందుకు అన్నిటికన్నా ఉన్నతమైన మానవ కుటుంబాన్ని కోరుకుంటున్నాడు? బాబేలు వర్ద దేశములను విడిచిపెట్టి, వాటిని యితర దైవములకు అప్పగించిన తరువాత ఎందుకు ఒక నూతన కుటుంబాన్ని నిర్మించుటకు దేవుడు తాపత్రయ పడుతున్నాడు? అలాగే వెళ్ళిపోవచ్చుకదా? ఎందుకంటే ఆయన మనలను ప్రేమిస్తున్నాడు కాబట్టి.

వేరే ఏమైనా దేవుడు చేయగలడు అని మనకు తెలుసుకాని దేవుడు అలా చేయలేదు ఎందుకంటే అతని ప్రేమ అర్ధాన్ని సంతరించుకుంటుంది కాబట్టి. దేవుని ప్రేమ లక్షణాలను వ్యతిరేకిస్తున్నప్పుడు ఆ ప్రేమ యొక్క అతిశయాన్ని ఎత్తి చూపకుండా కేవలం దేవుని ప్రేమను గూర్చి మాత్రమే సంఘం మాట్లాడినట్లయితే, అనుగ్రహించబడిన ఆ ప్రేమను విశ్వాసులు స్వీకరిస్తారు. దేవుని పరిశుద్ధత ఎరుగని ప్రజలకు యిది చాలా తక్కువగా అనిపించవచ్చు.

ఈ అధ్యాయంలో మనం మాట్లాడిన దానికి మూడవ అర్ధం ఏమనగా, మన ప్రవర్తనను బట్టి మనం ఎవరి పక్షమున ఉన్నామో అంధకార శక్తులకు తెలుసు. గ్రహించలేని మూర్ఖులుకారు వారు. దేవుని పట్ల మన యొక్క యదార్ధతను, పాపమును వ్యతిరేకించి బాప్తీస్మము ద్వారా యేసును వెంబడించడం వంటి నిర్ణయాలను వారు చూస్తారు. అయితే దేవునిపట్ల యదార్ధతను కోల్పోయినపుడు కూడా వారు చూస్తారు మరియు మన జీవితాలకు పరిచయమయిన హానికలిగించే వాటిని కూడా వారు అర్థం చేసుకొంటారు. మనం నమ్మినా, నమ్మకపోయినా ఆత్మసంబంధమైన యుద్ధంలో వున్న యిరుపక్షాల వారిచేత మనం గమనించబడుతున్నాము.

ఈ సత్యాల ప్రకారం జీవించడం కన్నా యివి అర్థం చేసుకొనుటకు సులభంగా వుంటాయి. మనము విమోచించబడినప్పటికి, మనం పడిపోయినవారమే. ఈ సత్యముల ప్రకారం మనం జీవించాలంటే, మనం ఎందుకు యిక్కడ వున్నాము, మన లోకంలోనే పరదేశులముగా ఎందుకున్నామో మన హృదయముతో, మనస్సుతో అర్థం చేసుకోవలసిన అవసరముంది. యేసువలె, మనము ఈ లోకానికి చెందినవారముకాము. లోకములో వున్నాము, కాని లోకానికి చెందిన వారముకాము (యోహాను 8:23, । యోహాను 4:4) ఆ వ్యత్యాసము మరియు మన స్థానం, దేవుని పిల్లలముగా వుండుట అంటే ఏమిటో మనం అర్థం చేసుకొన్నప్పుడు అది చాలా పదునుగా మారుతుంది.

## పదిహేనవ అధ్యాయము
## దైవ స్వభావములో పాలివారు

**నీవెవరవో నీకు తెలుసా?**

ఈ ప్రశ్న యింతకు ముందు అడిగాను. అయినప్పటికి మరొకసారి ఈ ప్రశ్న లేవనెత్తటానికి యిది సమయం నిజమే, మనము లోకములో వున్నాము కాని లోక సంబంధులము కాదు. యిది వాస్తవం, యేసుక్రీస్తు సిలువ మీద చేసిన త్యాగం నందు విశ్వాసముంచుట ద్వారా, దేవుని కృపనుబట్టి మనం రక్షించబడ్డాము. (ఎఫెసీ 2:8-9) అయితే దేవుడు ఏమైవున్నాడో అర్థం చేసుకొనుటకు అది ఆరంభం మాత్రమే.

ఏదేనులో దేవుని యొక్క అసలైన వుద్దేశం ఏమనగా, సృష్టి నిర్మాణమునకు ముందే దేవుని కుమారులుగా వున్న దైవిక కుటుంబంతో, తన యొక్క మానవ కుటుంబాన్ని కలపడమే. (యోబు 38:7-8). పతనం తర్వాత కూడా దేవుడు ఆ ప్రణాళికను విడిచిపెట్టలేదు. క్రైస్తవుడా, నీవు దైవికమైన వ్యక్తిగా మార్చబడతావు. ఎలోహీమ్ దేవుని యొక్క పిల్లలో ఒకనివలె, యేసుక్రీస్తువలె మార్చబడతావు.(I యోహాను 3:1-3)

వేదాంత పండితులు ఈ ఆలోచనను అనేకమైన కోణాలలో సూచించారు. దానిలో ఎక్కువగా విన్పించేది. "మహిమపర్చబడటం". పేతురు దానిని "దైవ స్వభావములో పాలివారగుట" అని సూచించాడు (2 పేతురు 1:4) యోహాను దానిని ఈ రీతిగా చెప్పాడు. "మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమననుగ్రహించెనో చూడుడి. మనము దేవుని పిల్లలమే" (I యోహాను 3:1). ఈ వర్తమానాన్ని బైబిల్ ఏ రీతిగా వివరించిందో ఈ అధ్యాయంలో మనం చూద్దాం.

**దేవుని కుమారులు, అబ్రహాము సంతానం :**

బాబేలు వద్ద తక్కువ స్థాయి కలిగిన దైవములకు దేశములను అప్పగించినప్పుడు, ఒక నూతన కుటుంబాన్ని తన కొరకు ప్రారంభించబోతున్నాడని దేవునికి తెలుసు. బాబేలు తరువాత దేవుడు అబ్రహామును పిలిచాడు (ఆది 11:1-9, 12:1-8). అబ్రహాము మరియు అతని భార్య శారాల ద్వారా తన యొక్క వాస్తవికమైన ఏదేను ప్రణాళికను దేవుడు తీసుకురాబోతున్నాడు.

దేవుని ప్రజలు, అబ్రహాము యొక్క సంతానం, అయిన ఇశ్రాయేలీయులు, చివరి దేవుని యొక్క మంచి పరిపాలనను భూమి మీద తిరిగి ప్రారంభించుటలో అపజయం పాలైనారు. కాని ఆ సంతానంలో ఒకరు మాత్రం విజయం సాధిస్తారు. దేవుడు శరీరధారియై యేసుక్రీస్తుగా, ఆదాము మరియు అబ్రహాము, దావీదుల వంశావళి నుండి వస్తాడు. బాబేలు వద్ద తాను తీర్పు తీర్చిన దేశాలన్నింటిని ఒక రోజున ఆశీర్వదిస్తాను అన్న దేవుని వాగ్దానం యేసుక్రీస్తు ద్వారా నెరవేర్చబడింది. పౌలు జీనిని గూర్చి చాలా చోట్ల వ్రాసాడు. యిక్కడ రెండు ప్రస్తావిస్తున్నాను.

"ఎట్లనగా, క్రీస్తు మర్మము దేవ దర్శనము వలన నాకు తెలియపరచబడినదను సంగతిని గూర్చి మునుపు సంక్షేపముగా వ్రాసితిని. మీరు దానిని చదివిన యెడల దానిని బట్టి ఆ క్రీస్తు మర్మమును గూర్చి నాకు కలిగిన జ్ఞానము గ్రహించుకొనగలరు. ఈ మర్మమేదనగా, అన్యజనులు, సువార్త వలన క్రీస్తు యేసునందు, యూదులతో పాటు సమానవారసులను, ఒక శీరరమందలి సాటి అవయవములను, వాగ్దానములో పాలివారలునై యున్నారనుదియే" (ఎఫెసీ 3:3-6).

"యేసుక్రీస్తునందు మీరంరూ విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు. యిందులో యూదుడని గ్రీసు దేశస్తుడని లేదు. దాసుడని స్వతంత్రుడని లేదు. పురుషుడని, స్త్రీ అని లేదు. యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా వున్నారు. మీరు క్రీస్తు సంబంవీలైతే ఆ పక్షమందు అబ్రహాము యొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు" (గలతీ 3:26-29).

యింతకు ముందు అధ్యాయాలలో నేను వివరించినరీతిగా, బాబేలు వద్ద ఆయా దేశములను దేవుడు తక్కువస్థాయి కలిగిన దైవములకు అప్పగించాడు. పాతనిబంధన అంతటిలో ఇశ్రాయేలియులు కానివారు ఆ దైవముల అధికారం క్రింద వున్న భూభాగంలో నివసించారు. బాబేలు వద్ద ఇశ్రాయేలు కాని యితర దేశములన్ని నిజమైన దేవునితో వున్న సంబంం నుండి విభజించబడ్డాయి. ఇశ్రాయేలు ఇశ్రాయేలు మాత్రమే మానవాళి నుండి దేవునికి వున్న ఏకైక "స్వాస్థ భాగము" (ద్వితి 32:9). విభజించబడిన దేశములను ఇశ్రాయేలియులు అనేకమైన పాలతో పిలిచారు. వారి యొక్క భౌగోళిక సరిహద్దుల ఆధారంగా లేక వంశావశుల ఆధారంగా పిలువబడ్డారు.

ఉదా : ఐగుప్తీయిలు, మోయాబీయులు, అమాలేకీయులు) అయితే నూతన నిబంధనలో వీరందరిని కలిపి ఒకే పదం వాడబడింది. "అన్యులు" అని, ఈ పదం లాటిన్ భాషలో దేశములకు వాడబడిన "" అనే పదం నుండి వుద్భవించినది. నీవు యూదుడవు కానట్లయితే, నీవు అన్యుజనుడవే. నూతన నిబంధనలో వున్న వృత్తాంతము ఏనగా, అబ్రహాము వంశావళి నుండి వచ్చిన యేసుక్రీస్తు కేవలం అబ్రహాము యొక్క జాతి సంబంవీలైన (ఇశ్రాయేలియులు/యూదులు) వారిని మాత్రమేకాదు కాని, నిజమైన దేవుని నుండి స్వాస్థ్యము కోల్పోయిన ప్రతి దేశములో వున్న ప్రజలను విమోచించడానికి మరణించి, తిరిగిలేచాడు. పైన పేర్కొనబడిన వచనాలలో, దేవుని కుటుంబంలో అనుజనులు ప్రవేశించడం అనేది ఒక మర్మముగా పౌలు సంబోతీంచాడు. దేవుడు తిరస్కరించిన దేశముల నుండి వచ్చిన ప్రజలు, మరియు ఒకప్పుడు యితర దైవముల నియంత్రణలో వున్నవారు అబ్రహాముకు యివ్వబడిన వాగ్దానములను స్వతంత్రించుకొనుట అనేది అతనిని ఆశ్చర్యపరిచింది.

సువార్తను స్వీకరించినవారందరూ క్రీస్తునందు నిజమైన దైవుడైన యెహోవా, లేక అబ్రహాము ఇస్సాకు, యాకోబుల దేవుని యొక్క పిల్లలు (యోహాను 1:12, గలతీ 3:26, రోమా 8:14) యిందుచేతనే నూతన నిబంధనలో విశ్వాసులను గూర్చి కుటుంబానికి సంబంధించిన పాలను వాడటం జరిగింది. (కుమారులు, పిల్లలు, వారసులు) మరియు దేవునిచేత "దత్త పుత్రులముగా"

చేయబడ్డాము అనే భాషా ప్రయోగం వాడబడింది. (రోమా 8:15, 23, ఎఫెసీ 1:5, గలతీ 4:4) స్వాస్థ్యమునకు సంబంధించిన భాష స్పష్టముగాను, బహిరంగముగాను వున్నది. మనము ఎవరమో అది తెలియజేస్తుంది. మనము దేవుని యొక్క ఒక నూతన మానవ దైవిక కుటుంబము విశ్వాసి యొక్క అంతిమ గమ్యం ఏమనగా ఆదాము మరియు హవ్వ ప్రారంభములో వాస్తవికముగా ఏమైవున్నారో ఆవిధముగా అనగా అక్షయమైనవారుగా, దేవుని యొక్క మహిమ స్వరూపులుగా, దేవుని యొక్క సన్నిధిలో నివసించేవారుగా మార్చబడటమే.

అయితే అది కూడా మనం ఏమైవున్నామో పూర్తిగా వివరించలేదు. చాలా ఆశ్చర్యకరమైన భాగము ఏనగా యేసుక్రీస్తు మనలను ఎలా చూస్తున్నాడు అనేది.

కుటుంబం ఐక్యపరచబడుట :

హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో మొదటి రెండు అధ్యాయాలు దేవుని యొక్క మిశ్రమ కుటుంబం అయిన మానవ మరియు దైవిక కుటుంబం గూర్చి నాటకీయ సాదృశ్యాన్ని మనకు తెలియజేస్తున్నాయి. నాకైతే బైబిల్ ఆ శక్తిని రేకెత్తించే భాగాలలో యిది ఒకటి.

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక మొదటి అద్యాయం యేసుక్రీస్తు “దేవదూతల కంటే గొప్పవాడు” అన్న అంశాన్ని తెలియజేస్తుంది. యేసుకంటే గొప్పవారు రీవునియొక్క పరలోకపు సభలో ఎవరూలేరు. ఎందుకంటే ఆయన దేవునిగా వున్నాడు. నిజానికి, రచయిత, ఏ దేవదూత కూడా మానవుడిగా మారి రాజ్యాన్ని స్వతంత్రించుకోవడానికి సరిపోరు. దేవదూతలు, యేసును ఆరాధించవలసిన అవసరం వున్నదని తెలియజేస్తున్నాడు. (5-6). యేసుక్రీస్తు రాజుగా వున్నాడు.

గుర్తించదగిన దేమిటంటే, యేసుక్రీస్తు మానవుడిగా మారినపుడు, కొంతకాలం వరకు ఆయన దేవదూతలకంటే తక్కువవాడిగా వున్నాడు. మనలో ఒకనివలె ఆయన మారియున్నాడు. దైవికవ్యక్తులు అయిన దేవదూతలకంటే మానవులు తక్కువస్థాయిలో వున్నారు. హెబ్రీ రచయిత ఈ రీతిగా ప్రశ్నిస్తాడు.

“నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడే పాటివాడు? నీవు వానిని దేవదూతలకంటే వానిని కొంచెము తక్కువవానిగా చేసితివి. మహిమ ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసితిని నీ చేతి పనుల మీద వానికధికారము అనుగ్రహించితివి, వాని పాదముల క్రింద సమస్తమును ఉంచితివి. దేవుని కృప వలన ఆయన ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించునట్లు, దూతలకంటే కొంచెము తక్కువవాడుగా చేయబడిన యేసు మరణము పొంది నందున మహిమా ప్రభావములతో కిరీటము ధరించిన వానిగా ఆయనను చూచుచున్నాము” (హెబ్రీ 2:6-9).

యేసుక్రీస్తు చేసిన దాని వలన వచ్చిన ఫలితమేంటి? రక్షణ అని మనం చెప్పవచ్చు. అతీ వాస్తవమేకావచ్చు కాని హెబ్రీ రచయిత ఆశించిన రీతిగా మనం తెలుసుకోవాలన్న సత్యాన్ని

మనం విలివేస్తున్నాము. యేసుక్రీస్తు శరీరధారిగా వచ్చుటనుబట్టి, అతనిని వెంబడించే క్షయమైన వ్యక్తులు. దైవికమైన వ్యక్తులుగా మరియు ఒకే కుటుంబానికి చెందిన సభ్యులుగా మార్చబడతాము.

ఒకదినాన మన మరణంలో కాని లేక భూమి మీదకు ఆయన తిరిగి వచ్చే సమయంలోకాని, భూమి మీ రాజ్యము యొక్క ముగింపు దశ, ఒక నూతన ఏదేనులో దైవికమైన సభకు యేసుక్రీస్తు మనలను పరిచయం చేస్తాడు. మరియు దైవిక సభను మనకు పరిచయం చేస్తాడు. ఆయన మనవలె మార్చబడ్డాడు ఎందుకంటే మనం ఆయనవలె మార్చబడుట కొరకు.

"ఎవని నిమిత్తము సమస్తమును ఉన్నవో, యెవని వలన సమస్తమును కలుగుచున్నవో ఆయన అనేకులైన కుమారులను మహిమకు తెచ్చుచుండగా వారి రక్షణకర్తను శ్రమల ద్వారా సంపూర్ణునిగా చేయుట ఆయనకు తగును. పరిశుద్ధ పరచువారికిని పరిశుద్ధపరచబడువారికిని అందదరికిని ఒక్కటే మూలము. ఈ హేతువుచేతను వారిని సహోదరులని పిలుచుటకు ఆయన సిగ్గుపడక, నీ నామమును నా సహోదరులకు ప్రచురపరతును, సమాజము మధ్య నీ కీర్తిని గానము చేతును అనెను. ఇదిగో నేనును దేవుడు నాకిచ్చిన పిల్లలను అనియు చెపుచునానడు" (హెబ్రీ 2:10-13)

ఎలోహీమ్ యొక్క దేవుని సభ ముందు మానవుడిగా మారేటపుడు బాధపడుటకు బదులుగా వారికంటే తక్కువ స్థాయిలోనికి మార్చబడటం అంటే ఏమిటో యేసు ప్రత్యక్షపరిచాడు. యిదంగా ఒక గొప్ప వ్యూహంలో ఒక భాగం. సభలో నిలువబడి (సమాజములో నిలువబడి) ఆయన మనలను పరిచయం చేస్తున్నాడు. ఇతీగో, నేనును దేవుడు నాకిచ్చిన పిల్లలును. యిప్పటి నుండి మనమందరము శాశ్వతముగా కలిసి వుంటాము. అది ప్రారంభము నుండి వున్న ప్రణాళిక.

దేవుని యొక్క గీవక, మహిమగల కుటుంబంలోనికి ప్రవేశించడమే మన గమ్యం. పౌలు దీనిని రోమా 8:18-23 వరకు గల వచనాలలో చక్కగా వివరిస్తాడు.

"మనయెడల ప్రత్యక్షమము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్న తగినవి కావని యెంచుచున్నాను. దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల ఆశతో తేరి చూచుచు కనిపెట్టుచున్నది. అంతేకాదు, ఆత్మ యొక్క ప్రథమ ఫలములనొందిన మనము కూడా దత్త పుత్రత్వము కొరకు, అనగా మన దేహము యొక్క విమోచనము కొరకు కనిపెట్టుచు మనలో మనము మనులుగుచున్నాము"

యిదే వర్తమానంలో పౌలు విశ్వాసులను ప్రోత్సహిస్తున్నాడు. రోమా విశ్వాసులతో అతడు యిలాగు చెప్పాడు. "తన కుమారుడు అనేక సహోదరులలో జేష్ఠ్యుడగునట్లు, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను" (రోమా 8:29) కొరింథీ సంఘంలో అతడు యిలా చెప్పాడు "మనమందరమును ముసుకులేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయును, మహిమ నుండి అధిక మహిమను పొందుచూ, ప్రభువగు ఆత్మచేత

ఆ పోలికగానే మార్చబడచున్నాము" (II కొరింథీ 3:18) మరియు మన యొక్క మానవ దేహం మార్చబడబోతుంది. "క్షయమైన యిలా శరీరము అక్షయతను ధరించుకొనవలసియున్నది. మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించుకొనవలసియున్నది" (I కొరింథీ 15:53) పేతురు యిలా చెప్పాడు, దేవుని యొక్క కుటుంబసభలో ప్రవేశించడం అనగా అర్థం "దేవస్వభావమునందు పాలివారగుట" (2 పేతురు 1:4) యోహాను దీనిని యింకా క్లుప్తంగా చెప్పాడు. "ఆయనను పోలియుందుము" (I యోహాను 3:2)

ఎందుకు ఈ విషయమాలు :

క్రైస్తవులముగా బహుశా చాలాసార్లు విని వుండవచ్చు మనం యేసువలె వుండవలసిన అవసరం వుందని ఖచ్చితంగా వుంటాము కూడా కాని మనం దానిని మనం విన్నప్పుడు ఆ క్రమమును మంచిగా వుండటం లేక "చెడు లేకుండటం" అనే కోణంలో ఆలోచిస్తాము. వాస్తవానికి మనం గ్రహించలేని ఆలోచనను నుండి మనం తప్పిపోతాము, అదేమనగా ఒక దినాన మనం యేసవీవలె ఉండబోతున్నాము అనే ఖచ్చితమైన ఆలోచన.

యేసువలె మనం ఎంత వరకు ఉండలేదు అని బాధపడటంకు బదులుగా మరియు 'మంచి చెయ్యి' అని మన హృదయాలలో ప్రతిజ్ఞ చేయుటకు బదులుగా, ఆయన చేసిన మరియు చేయబోయే కార్యముల ద్వారా కలిగే ఆశీర్వాదములు ఏమిటో అని, అలాగే ఆయనవలె ఉండుట అంటే ఏమిటో ఆలోచించవలసిన అవసరం వుంది. క్రీస్తును పోలి వుండుట అనే లక్ష్యం నుండి మనం తప్పిపోతే, దేవుడు మన మీద కోపం చూపిస్తాడు అనేది ఒక వ్యర్థమైన వేదాంతం. ఆ వేదాంతం దేవుని కృపను బాధ్యతగా మారుస్తుంది. లేక మనం ఏమై వుండాలని ఆయన నిర్ణయించాడో మనల్ని సృజించుట ద్వారా దేవును దేనియందు ఆనందపడ్డాడో దీనిని బట్టి ఒక దినాన మనం ఆయనకు కృతజ్ఞులై యుంటాము. (రోమా 8:29) మరియు దేవుని కుటుంబంలో మనతో కలసి వుండేటకు అంధకార శక్తుల బానిసత్వములో వున్న ప్రజలు వచ్చేలా మనం జీవిస్తాము. ఒక కోణం అంతరంగంలోకి చూస్తుంది. మరియొక కోణం పరలోకము వైపు చూస్తుంది.

యిప్పువీ ఒక క్రైస్తవుని జీవితం, మనం యింకా అంధకారమునకు బానిసలముగా వున్నప్పుడు, మనలను ప్రేమించిన వ్యక్తిని సంతోషపరచడం తప్పిపోతామామో అనే భయమును గూర్చి కాదు. కాని ఒక క్రైస్తవుని జీవితం నిజముగా రెండు భావాలను గ్రహించడం ఉంటుంది. దేవుని కుటుంబంలోనికి మన యొక్క దత్తత, దాని అర్థం యేసుక్రీస్తు మన సహోదరుడు, మరియు దేవుడు యేసుక్రీస్తును ప్రేమించినట్లుగానే మనల్ని కూడా ప్రేమిస్తున్నాడు మరియు భూమి మీద తన రాజ్యాన్ని ప్రారంభించాలి అన్న దేవుని ప్రణాళిక మన ఉద్దేశం అయి వుండాలి. మనం అలాగు వున్నాము మరియు అలాగు వుండాలి కూడా, దేవుని యొక్క నూతన దైవిక సభ ఆయన మన తండ్రి మనం ఆయన పిల్లలము, ఆయన ఎక్కడ నివసిస్తున్నాడో అక్కడ శాశ్వతముగా నివసించటానికి

నిర్ణయించబడ్డాము. మనము ఆయన జతపనివారము, అదృశ్య అంధకార శక్తుల చెరలో వున్న వారిని మరియు మృతులకు ప్రభువుగా వున్నవాని ఆధీనంలో వున్న వారిని మరియు మృతులకు ప్రభువులి వున్నవాని ఆజీనంలో వున్న వారిని విడిపించటానికి దేవునితో కలసి పనిచేయుటకు నిర్ణయించబడ్డాము.

ఏదేను నుండి ఏదేను వరకు బైబిల్ చెప్పేది అంతా అదే. అదే నీ అంతిమ గమ్యం. యిప్పుడు నీ జీవితం దేవుని కుటుంబంలో నీ స్థానాన్ని సంపాదించుకోవడం కాదు. అది సంపాదించుకొనేతీకాదు. అది ఒక వరం. యిప్పుడు నీ జీవితం, నీ యొక్క దత్తతనుబట్టి వందనాలు చెప్పడం, దానియందు ఆనందించడం మరియు యితరులను మీతో భాగస్వాములుగా చేయడం.

# పదహారవ అధ్యాయము
# దూతలను పరిపాలించుట

క్రైస్తవులముగా మనం ఏమై వున్నాము అనేది మనం అర్థం చేసుకొనుట మన యొక్క విశ్వాసానికి అత్యంత ప్రాధాన్యమైనది. మనము దేవుని యొక్క కుమారులము, కుమార్తెలము మరియు మన తండ్రి రాజ్యములో, భాగస్వామ్యం కలిగివున్న దైవిక సభలో తిరిగి పునరుద్ధరించబడిన వారముగా వున్నాము.

అయితే దానికి మించిన విషయాలు యింకా వున్నాయి. అవును, మనము దేవుని యొక్క సభకు చెందిన వారము-అయితే ముగింపు ఎలా వుంటుంది?

మనము ముందుగానే ఆయన రాజ్యములో వున్నప్పటికి (కొలస్సీ 1:13), ఆ రాజ్యము యొక్క పూర్తి ప్రత్యక్షతను మనం యింకా చూడలేదు, ప్రపంచము ఏదేనుగా మార్చబడటము మనం యింకా చూడలేదు. "ముందుగానే వున్నాము", "కాని యింకా చూడలేదు" అన్న విరుద్ధ అభిప్రాయాలు బైబిలంతటిలో చాలా చోట్ల ప్రస్తావించబడ్డాయి. ఈ అధ్యాయంలో, "యింకా చూడలేదు" అన్న అంశమును గూర్చిన సూక్ష్మదృష్టిని నేను యివ్వాలని ఆశపడుతున్నాను. "ముగింపు ఏంటి" అన్న ప్రశ్నకు అది సమాధానముగా వుంటుంది.

**ప్రస్తుత కాలంలో రాజ్య భాగస్వామ్యం :-**

దేవుని రాజ్యములో మన భాగస్వామ్యం ముందుగా నిర్ణయించబడలేదు, దీని యొక్క అర్థం, మన కొరకు నిర్ణయించబడిన పనులు చేయుటకు మనం మర యంత్రాలం కాదు. దేవుని స్వరూపులముగా, ఆయన ప్రతినిధులముగా మనం వున్నాం అనే ఆలోచనను అది అతిక్రమిస్తుంది. మనం ఆయనవలె వుండుటకు సృజించబడ్డాము. ఆయన స్వతంత్రుడు. ఒకవేళ మనం సరియైన స్వతంత్రత కలిగివుండకపోతే, మనం ఆయన వలె వుండము నిర్వచనం ఆధారంగా, మనం ఆయన వలె
ఉండబోము. విధేయత చూపుటకు, మరియు ఆరాధించుటకు, లేకా తిరుగుబాటు చేయుటకు మరియు మనకు మనమే పతనమైపోవుటకు మనం స్వతంత్రులము. మరియు మనం ఏదైతే విత్తుతామో అదే కోస్తాం. మనం ఏమైతే విత్తుతామో అది ముందుగా నిర్ణయించబడలేదు.

అయితే మనకంటే దేవుడు గొప్పవాడు. ఆయన ఒక ప్రణాళికను కలిగివున్నాడు, అదే అమలుచేయబడుతుంది. ఆప్రణాళిక యొక్క అమలు మన మీద ఆధారపడిలేదు లేకా మానవ స్వతంత్రతకు బలవంతంగా ఆపాదించబడదు.
మనము దానిని గ్రహించలేము, లేకా స్వేచ్ఛా సంకల్పం కలిగిన దైవిక వ్యక్తులు కూడా గ్రహించలేరు.

ఈ పుస్తకం యొక్క మొదటి అధ్యాయములో నేను మీకు చూపించిన పరిశుద్ధ సభను గూర్చి ఆలోచించండి. బైబిల్ చెప్తున్న అంశాలను మీరు విశ్వసిస్తున్నారా అనే ప్రశ్నను అడిగాను. మరియు 1 రాజులు 22వ అధ్యాయంలో పరలోకపు సభతో దేవుని యొక్క సభను గూర్చి ప్రస్తావించును. దుర్మార్గుడైన ఆహాబు మరణించుటకు అది సమయం అని దేవుడు నిర్ణయించాడు (కాబట్టి అది జరగాల్సిందే). కాని దానిని ఎలా నెరవేర్చాలి అనే దానికొరకు తన సభలో వున్న ఆత్మలు నిర్ణయించేలా దేవుడు అవకాశం యిచ్చాడు. (1రాజులు 22:19-23).

దేవుని యొక్క రాజ్య పరిపాలనలో ముందుగా నిర్ణయించబడటము మరియు స్వేచ్ఛా సంకల్పము కలసి వెళ్తుంటాయి. ఆయన యొక్క ఉద్దేశాలు ఎప్పుడు ఆగిపోవు లేకా త్రోసివేయబడలేదు. పాపము మరియు తిరుగుబాటును ఆయన తీసివేయగల మరియు తానే ఏమైతే కోరుకుంటున్నాడో దానిని యితర స్వేచ్ఛ కలిగిన ప్రతినిధుల చేత నెరవేర్చగలడు. సి.యస్. లూయిస్ (పరేలాంద్ర అనే పుస్తకంలో) ఒకసారి దేవుని గూర్చి చెప్పాడు, "నీవు ఏమి చేసినా, దానిని ఆయన మంచిగా చేస్తాడు. అది నీవు విధేయత చూపిస్తేనే, నీకొరకు సిద్ధపరచిన మంచి కాదు".

దేవుని యొక్క కుటుంబపు సభకు చెందిన వారముగా యిప్పుడు, యిక్కడ ముగింపు ఏంటి? అంధకారం నుండి ప్రజలను విడిపించుటకు మనం దేవునితో పాల్గొంటున్నాము. నీతిగా మరియు దయతో ఎలా జీవించాలో ప్రజలకు చూపించుటకు,
ఉదాహరణ అవసరమయిన వారికి దేవున్ని అనుకరించే వారముగా వున్నాము.

అసూయ కలిగిన అదృశ్య వ్యక్తుల అధికారం క్రింద వున్న నాశనకరమైన ప్రపంచంలో నిజమైన దేవుని గూర్చిన సత్యాన్ని విస్తరింపజేసేవారముగా, సత్యాన్ని గూర్చి వాదించేవారముగా వున్నాము.

ఈ పిలుపులన్ని కూడా రాబోయే రాజ్యానికి ఒక తర్ఫీదు వలె వున్నవి. పౌలు కొరింధీయులను, యిహలోక సంబంధమైన వాజ్యములను గూర్చిన కలహములతో దైవిక కోణాన్ని మరచిన వారికి ఈరీతిగా ప్రశ్నవేశాడు. "మనము దేవదూతలకు తీర్పు తీర్చుదామని ఎరుగరా?" (1కొరింధీ 6:3). యీ విషయంలో అతడు తీవ్రంగా స్పందించాడు. ఈ మాటలలో ఒక ఖచ్చితమైన అంశాన్ని పౌలు ప్రస్తావించాడు.

**దేశముల మీద నిర్ణయించబడుట :-**

రాజ్యము యొక్క ముగింపు దశ రాబోతుంది. అది వచ్చినపుడు, అంధకార శక్తులు ఓడిపోతాయి. దయ్యపు దైవములు దేశముల మీద వారికున్న అధికారాన్ని శాశ్వతంగా కోల్పోతాము: మరియు ఆదేశముల మీద అధికారము దేవుని యొక్క మహిమ గల మానవ కుటుంబంతోను, సభతోను పునరుద్ధరించబడుతుంది. ప్రకటన గ్రంథంలో యేసుక్రీస్తు ఏం చెప్పాడో ఒకసారి చూద్ధాం.

"నేను వచ్చువరకు మీకు కలిగియున్న దానిని గట్టిగా పట్టుకొనుడి. నేను నా తండ్రి వలన అధికారము పొందినట్టు జయించుచు, అంతమువరకు నాక్రియలు జాగ్రత్తగా చేయువానికి జనుల మీద అధికారము యిచ్చెదను. అతడు యినుపదండముతో వారిని ఏలును. వారు కుమ్మరవాని పాత్రలవలె పగులగొట్టబడుదురు మరియు అతనికి వేకువ చుక్కను యిచ్చెదను (ప్రకటన 2:25-28).

నూతన భూమి మీద, నూతన సార్వత్రిక ఏదేను మీద తన సింహాసనమును స్థాపించుటకు యేసుక్రీస్తు తిరిగి వచ్చినపుడు, ఆ అధికారాన్ని ఆయన తన సహోదరులతో పంచుకొంటాడు. ప్రధానులు మరియు అధికారులు వారి సింహాసనములనుండి తొలగించబడతారు, మరియు వారి స్థానాలను మనం తీసుకొంటాం. వారి అధికారములు దేవునికి నమ్మకముగా వున్న దూతలకు యివ్వబడవు, కాని దేవుని యొక్క చివరి ఏదేను రాజ్యములో మనము దేవ దూతలను మించిన వారుగా వుండబోతున్నము. అధికారమును యేసుక్రీస్తు తన యొక్క మానవ సహోదరులకు మరియు సహోదరీలకు యిస్తాడు.

ప్రకటన 2:28లో చివరిగా చెప్పబడిన మాట, "మరియు అతనికి వేకువ చుక్కను యిచ్చెదను" మీకు అర్థం కాలేదా? యిది కష్టతరంగా వుండవచ్చు, అయితే యిది దురాత్మ శక్తులు తొలగించబడిన తరువాత దేశముల మీద యేసుక్రీస్తుతో కలసి పరిపాలించుటను గూర్చి మాట్లాడుతుంది. "వేకువచుక్క" (ఉదయ నక్షత్రం) అనే పదం దైవిక వ్యక్తులను వివరించుటకు వాడబడింది.(యోబు 38:7). అలాగే మెస్సీయాను గూర్చి కూడా వాడబడింది, మెస్సీయా దైవికమైన వాడు కాబట్టి "నక్షత్రము అనే పదం" కొన్ని సందర్భాలలో అతని యొక్క రాబోయే రాజ్యమును గూర్చి వివరిస్తుంది. సంఖ్యాకాండము 24:17 ఈ రీతిగా చెప్తుంది "నక్షత్రము యాకోబులో ఉదయించును, రాజదండము ఇశ్రాయేలిలులో నుండి లేచును". ప్రకటన గ్రంథంలో తనను గూర్చి యేసుక్రీస్తు ఈరీతిగా చెప్పుకొన్నాడు: "నేను దావీదు వేరు చిగురును, సంతానమును, ప్రకాశమానమైన వేకువ చుక్కయునైయున్నాను" (ప్రకటన 22:16).

ప్రకటన 2:25-28లో వున్న పదాలు చాలా శక్తివంతమైనవి. తాను మాత్రమే మెస్సీయా యొక్క వేకువ చుక్క అని యేసు చెప్పలేదు కాని, మనకు వేకువ చుక్కను యిస్తాను అని చెప్పాడు. అంటే తన యొక్క మెస్సీయా పరిపాలనను ఆయన మనతో పంచుకుంటున్నాడు. ప్రకటన 3:20-21 లో వున్న భాగం మనలను యింకో అడుగు ముందుకు తీసుకువెళ్తుంది కావున విశ్వాసులు ఈ అంశాన్ని వదిలిపెట్టకూడదు :

"ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైననూ నా స్వరము విని తలుపు తీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడా అతడును భోజనము చేయుదుము. నేను జయించి నా తండ్రితో కూడా ఆయన సింహాసనమందు కూర్చుండి యున్న ప్రకారము జయించు వానిని నాతో కూడా నా సింహాసనమందు కూర్చుండనిచ్చెదను" (ప్రకటన 3:20-21).

దైవ స్వభావములో పాలిభాగస్థులుగా చేయబడ్డ మన యొక్క ముగింపు ఏంటి? ఎందుకు యేసుక్రీస్తు మనలను తన సభలో ఆయన యొక్క సహోదరులుగా మరియు సహోదరీలుగా పరిచయం చేశాడు? తద్వారా వాస్తవికముగా తాను ఆశించిన భూమిమీద అధికారాన్ని దేవుడు మనకు యిస్తున్నాడు. పరలోకము భూమిమీదకు ఒక నూతన, సార్వత్రిక ఏదేనులా రాబోతుంది.

**నిత్యమైన ఏదేను :-**

ఆదికాండము యొక్క మొదటి అధ్యాయాల నుండి, మానవుని కొరకైన దేవుని ప్రణాళికలో, మరియు యితర దేవుని స్వరూపులు మరియు ఆయన రాజ్య ప్రణాళికలో, ఏదేను గుర్తించదగిన అంశం. కాబట్టి ప్రకటన గ్రంథం యొక్క చివరి అధ్యాయం మనలను మరలా ఏదేనుకు తీసుకువెళ్ళడం అనేది ఆశ్చర్యమేమి కాదు లేకా యాధృచ్ఛికం కూడా కాదు:

"మరియు స్ఫటికము వలె మెరయునట్టి జీవజలములనది దేవుని యొక్కయు, గొర్రెపిల్ల యొక్కయు సింహాసనమునొద్ద నుండి ఆ పట్టణపు రాజ వీధి మధ్యను ప్రవహించుట ఆదూత నాకు చూపెను. ఆ నది యొక్క ఈవలను, ఆవలను జీవవృక్షముండెను. అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. ఆవృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరుచుటకై వినియోగించును. ఇకమీదట శాపగ్రస్థమైన దేదియు దానిలో వుండదు, దేవుని యొక్కయు సింహాసనము దేనిలో వుండును. ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖదర్శనము చేయుచుందురు. ఆయన నామము వారి నొసళ్ళయందుండును. రాత్రి యికనెన్నడు ఉండదు. దీనకాంతియైనను సూర్యకాంతియైనను వారికక్కరలేదు. దేవుడైన ప్రభువే వారి మీద ప్రకాశించును. వారు యుగయుగములు రాజ్యము చేయుదురు". (ప్రకటన 22:1-5).

జీవవృక్షము దేశములను స్వస్థపరుస్తుంది అన్న మాటను మీరు గమనించారా? దేశములు అనగా, ఒకప్పుడు ప్రధానుల చేత, అధికారుల చేత పరిపాలించబడినవి దేవుని యొక్క నూతన కుమారులు మరియు కుమార్తెల చేత అనగా నీద్వారా, నాద్వారా పరిపాలించబడతాయి.

ప్రకటన గ్రంథంలో జీవవృక్షమును గూర్చి చెప్పడం యిది మొదటి సారికాదు. ముగింపు వరకు విశ్వాసముంచే వారిని గూర్చి చెప్తూ యేసు ఈ మాట చెప్పాడు. ప్రకటన 2:7,11లో యిలాగు వుంది, "జయించు వానికి దేవుని పరదైసులో వున్న జీవవృక్ష ఫలములు భుజింపనిత్తును ..........జయించు వాడు రెండవ మరణము వలన ఏహానియు చెందడు".

జీవవృక్షమును గూర్చిన అంశం స్పష్టంగా ఏదేనుకు సంబంధించినది. మొదటి మరణం అనగా ఆదాము యొక్క పాపం ద్వారా మరియు ఏదేను నుండి బహిష్కరించబడుట ద్వారా తీసుకురాబడిన శారీరక మరణమును సూచిస్తుంది.

మానవులందరూ, విశ్వాసులయినా, మరియు అవిశ్వాసులైన తీర్పు ముందు తిరిగిలేపబడి రెండవ మరణము అయిన అంత్యతీర్పులో నిలువబడతారు. (ప్రకటన 21:8). అయితే నూతన ఏదేనులో ఎవరైతే దేవునితో నివసించుటను కొనసాగిస్తారో వారు రెండవ మరణము ద్వారా ఏహానియు చెందరూ.

ఎందుకు ఈ విషయాలు?

మరణానంతర జీవితమును గూర్చి చాలా మంది క్రైస్తవులకు తక్కువ అవగాహన మాత్రమే వుంది. అది ఎలా వుంటాది అనే దానిని గూర్చి ప్రతి అంశము లేఖనము మనకు చెప్పలేదు, కాని కొన్ని అంశాలు మాత్రం ఖచ్చితమైనవి. మన చుట్టు మేఘములు వున్నప్పుడు మనం నిరంతరము వీణలు వాయించుకుంటూ, పాటలు పాడుకుంటూ వుండము. లేకపోతే, పరలోకంలో మన ప్రియులైన వారితో, లేకా గతంలో మనకు బాగా తెలిసిన విశ్వాసులతో మాట్లాడుకుంటూ కూర్చోము.

బదులుగా, ఏదేను మనకు యిచ్చిన జీవితమును మనం గడుపుతాము, దేనికొరకైతే దేవుడు మనల్ని చేశాడో ఆ ప్రదేశాన్ని నెరవేర్చేవారిగా, మరియు దేవునికి నమ్మకంగా వున్న దైవిక వ్యక్తులతో కలసి ఆనందించే వారముగా వుంటాము. పరలోకము మరియు భూమి యిక వేర్వేరు ప్రదేశాలుగా వుండవు.

మన యొక్క గమ్యం తెలిసిన వారముగా యిప్పుడు, యిక్కడ మన ఆలోచనను మార్చుకోవలసి వుంది. పౌలు చెప్పినరీతిగా, "దేవుడు తన్ను ప్రేమించు వారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు" (1కొరింథీ 2:9). ఈ అద్భుతం తెలిసిన వారముగా, ప్రస్తుత పరిస్థితుల దృక్పధములను జయించుటకు ఈ అద్భుత ఫలితం మనకు సహాయపడుతుంది. మనం యిప్పుడు చదివిన మాటలను పౌలు వ్రాసిన తరువాత, కొరింథీయులకు వ్రాసిన తన రెండవ పత్రికలో పౌలు యిలా చెప్పాడు :

కనికరము చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు, మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియునైన దేవుడు స్తుతింపబడును గాక.... సహోదరులారా, ఆసియాలో మాకు తటస్థించిన శ్రమను గూర్చి మీకు తెలియకుండుట మాకిష్టము లేదు. అదేదనగా మేము బ్రదుకుదుమను నమ్మకము లేక యుండునట్లుగా, మాశక్తికి మించిన అత్యధిక భారము వలన కృంగిపోతిమి మరియు మృతులను లేపు దేవునియందేగాని, మాయందే మేము నమ్మిక యుంచకుండునట్లు మరణమగుదుమను నిశ్చయము మామట్టుకు మాకు కలిగియుండెను" (2కొరింథీ 1:3-9).

దేవుడు మన యొక్క జీవమును భద్రపరచగలడు, మరణములో కూడా, యేసుతో పాటు సింహాసనము మీద కూర్చునుట కొరకు మనం తిరిగి లేపబడ్డాము. (ప్రకటన 3:21).

మన గమ్యస్థానాన్ని దృష్టిలో పెట్టుకొని మనం జీవించవచ్చు లేక జీవించకపోవచ్చు మరియు మన గమ్యస్థానాన్ని గూర్చిన మన గ్రహింపు మన ప్రవర్తనను మార్చుకొనుటకు మనలను ప్రేరేపిస్తుంది. నీవు విమర్శించిన వ్యక్తితోనే కలసిఒకదినాన ఒకే కార్యాలయంలో పనిచేయాలి అని గాని లేకా అతనితో కలసి నీ గృహమును పంచుకోవాలని నీకు తెలిసినట్లయితే, అతనితో సమాధానపడుటకు, అతనిని ప్రోత్సహించేవాడిగా, లేకపోతే బహుశా అతనికి స్నేహితుడిగా వుండటానికి నీవు ప్రయత్నిస్తావు. యివి తెలిసి కూగా నీ తోటి విశ్వాసిని నీవు చాలా తక్కువగా ఎలా చూస్తావు? ఆయనతో కలసి పనిచేసే వారముగా ఒక అవిశ్వాసిని యేసు వద్ధకు నడిపించడానికి మనశక్తిని మనం ఎందుకు వుపయోగించము?

నిత్యత్వాన్ని గూర్చిన ఆలోచన మనం కలిగివున్నాము లేకా అదిలేకుండా జీవిస్తున్నాము.

నిన్ను ఆనందంగా వుంచడానికి యేసుకు ఎన్ని నియమాలు అవసరం? ఈ ప్రశ్న కష్టతరముగా కనిపించవచ్చు, ఎందుకంటే యేసు నుండి వచ్చే ప్రతి బహుమానము అద్భుతమైనదే. అయితే ఎందుకు స్థాయిని గూర్చి విశ్వాసులతో పోటీపడతాము? సార్వపూరిత లాభముల కొరకు ఎందుకు ఒకరితో ఒకరు వాదులాడుకుంటాము? పౌలు వారి యొక్క గమ్యస్థానాన్ని గుర్తు చేసిన కొరింథీయుల కంటే మనం గొప్పవారిమా? ఆయనతో కలిసి మనం పరిపాలించే వారమా, కాదా?

ఒక క్రైస్తవునిగా, నీ పట్ల దేవుని ప్రణాళికలు తెలిసిన వానిగా, నీవేమిటో నీకు తెలిసిన వ్యక్తిగా నీవు జీవించుటకు యిది సమయం.

# ముగింపు

మనము మన ప్రయాణంలో ముగింపుకు వచ్చాము. కాని వాస్తవానికి చెప్పాలంటే మనము యిప్పుడే ప్రారంభించాము అని చెప్పడం ఉత్తమం. కొన్ని ప్రాథమిక ప్రశ్నలను గూర్చి మనం ఆలోచించడం జరిగింది: యితర దైవములు ఉనికిలో వున్నాయా? ఒకవేళ ఉంటే, మనం బైబిల్‌ను అర్థం చేసుకొన్న విషయాలలో వాటికున్న తేడా ఏంటి? బైబిల్ వర్ణించిన అదృశ్య ప్రపంచం నిజముగా వున్నది అని ఒకవేళ మనం నమ్మితే, మన యొక్క విశ్వాసానికి అర్థమేమిటి ? కేవలం ప్రాముఖ్యమైన మరియు అంగీకరించిన భాగములే కాకుండా, ఎక్కువగా చెప్పబడని, తరచుగా వదిలివేసిన భాగముల సంగతి ఏమిటి? లేఖనములో పొందుపరచబడిన అదృశ్య ప్రపంచపు విషయాలను తెలుసుకొనడం ప్రారంభించిన తరువాత, అన్ని విషయాలను విభిన్నముగా ఆలోచించాలని నేను గ్రహించాను. కాని వాటినన్నిటిని రెండు మాటలలో క్లుప్తంగా చెప్పాను: గుర్తింపు మరియు ఉద్దేశం. ఈ పుస్తకమును చదివిన తరువాత, ఈ రెండు విషయాలలో మీరు సవాలు చేయబడతారని నేను ఆశిస్తున్నాను.

**మన గుర్తింపు-దేవుని యొక్క కుటుంబంలో మనకు స్థానం వుంది :-**

ఈ పుస్తకంలో చర్చించిన అంశాలు ప్రాధాన్యమైన ఆలోచనలు కలిగివున్నవి అవేమనగా క్రైస్తవుడనగా అర్థం ఏమిటో మనం అవగాహన చేసుకోవటం. అది నూతన నిబంధన తరుచుగా చెప్పిన రీతిగా "క్రీస్తునందు" వుండటం అని తెలియచేస్తుంది. పాత నిబంధనలో వున్న దైవములు నిజము అని మనం గ్రహించిన తరువాత, ఇశ్రాయేలు దేవుడైన యెహోవా తప్ప వేరొక ఉండకూడదు అన్న ఆజ్ఞకు అర్థం మన దృష్టిలోనికి వస్తుంది. ఈ ఆజ్ఞ ధనమునకు, పడవలు, కార్లకు ప్రాముఖ్యత యివ్వటం లేని దాని గూర్చి కాదు. యిది తన ప్రజల పట్ల దేవుని యొక్క ప్రేమకు సంబంధించినది. మరొక మాటలో చెప్పాలంటే, ఆ ఆజ్ఞ దేని గూర్చి చెప్తుందో అదే ఆ ఆజ్ఞ యొక్క అర్థం. దైవములందరికి దేవుడైన వానిని కాకుండా యితర ఏ దైవములకైన యధార్థత చూపించడం అనేది అర్థం చేసుకోవడానికి కష్టంగా వుంటుంది.

దేవుడు యితర దైవములకు మరియు వారి ప్రజలకు (దేశములకు) తీర్పు తీర్చుట ద్వారా కలిగిన ఫలితములతో జీవించటం కష్టం అనేది స్పష్టంగా అర్థమవుతుంది. ఒకప్పుడు మనం విభజించబడ్డాము, యితర దైవముల యొక్క అవినీతి మరియు దోపిడికి బానిసలుగా వున్నాము. పౌలు చెప్పిన రీతిగా, ఒకప్పుడు మనం, దేవునికి దూరస్థులముగా మరియు వాగ్దాన నిబంధనలు లేని పరజనులముగా వున్నాము. (ఎఫెసీ 2:12).

మనం నశించిన వారముగా, అంధకారమైన మనస్సు కలిగి, అదృశ్య ప్రపంచపు ప్రభువులకు దాసులుగా వుంటూ దేవునికి శత్రువులముగా వున్నాము (ఎఫెసీ 4:18, కొలస్సీ 1:21).

వీటన్నిటిని మనం గ్రహించగలిగినపుడు దత్తత మరియు స్వాస్థ్యము వంటి సిద్ధాంతపరమైన అంశాలను మరింత అర్థవంతంగా తెలుసుకోవడం జరుగుతుంది. వాటి యొక్క సందర్భాన్ని ఈ ఆలోచన యిస్తుంది. తన కుటుంబంతో భూమి మీద నివసించుట మరియు తన స్వహస్తాలతో సృజించబడిన ప్రపంచముతో ఆనందించుట అనే తన ప్రణాళికను నాశనం చేయటం దేవునికి యిష్టం లేదు. నిజమే, బాబేలు వద్ద మనుష్యులకు వ్యతిరేకంగా ఆయన తన ముఖమును త్రిప్పుకొన్నాడు, కాని తర్వాత సంఘటనలో, ఒక నూతన కుటుంబాన్ని లేవనెత్తడానికి, మరియు వారి ద్వారా స్వాస్థ్యమును కోల్పోయిన వారు వారి మార్గమును తెలుసుకొని తిరిగి దేవుని వద్దకు రావటానికి దేవుడు అబ్రహామును పిలిచాడు (అ.కా 10:26-28).

బైబిల్ యొక్క అదృశ్య ప్రపంచపు వాస్తవికతను గ్రహించడం అనేది బైబిల్‌ను అర్థం చేసుకోవడానికి ఎంతో ప్రాముఖ్యమైనది. పాత నిబంధనలో ముందుకెళ్తున్నకొలది, విగ్రహారాధన అనే పాపం యితర ఏ పాపముల వలె ఎందుకు లేదో అది వివరిస్తుంది. విగ్రహారాధన పాపం. దేవునికి నమ్మకముగా ఉండటానికి ఇశ్రాయేలియులు నిర్మించబడ్డారు. ఎప్పుడైతే వారు యితర దైవముల వైపుకు మళ్ళారో, బదులుగా, వారు చెరలోనికి వెళ్ళారు, యితర దేశముల వలె వారు కూడా చెదరగొట్టబడ్డారు. బైబిల్‌లో వున్న రక్షణ ఎల్లప్పుడు విశ్వాసము అనే పదాలతో ఎందుకు వివరించబడింది అనేదానికి యిది ప్రధాన కారణం.

దేవుడు చివరికి ఒక మంచి ప్రవర్తన కొరకు చూడటం లేదు. ఆయన విశ్వాసము కొరకు, యధార్థత యందు నమ్మకముంచుట కొరకు చూస్తున్నాడు. దైవములందరికి దేవుడైన వానితో మన హృదయాలు కలిసి వుండుటకు మనం కోరుకున్నప్పుడు, ఆయన మనలను రక్షిస్తాడు. యితరులను మనం కోరుకున్నప్పుడు, మనం ఏమైతే విత్తుతామో అదే ఒకరోజున మనం కోస్తాం.

ఈ రోజున మన కొరకు, యధార్థంగా నమ్మకముంచుట అనగా అర్థం సిలువ మీద యేసు ఏమి చేశాడో గుర్తించడం, ఎందుకంటే ఆయన శరీరధారిగా వున్న దేవుడు. మన యొక్క నీతి సూత్రాలు మరియు మన ప్రవర్తన (మన క్రియలు) దేవుని పట్ల మనం యధార్థంగా వుండటానికి సరిపోవు. మనం ఆయన ఆజ్ఞలను పాటిస్తున్నాము ఎందుకంటే మనం ముందుగానే ఆయనను కోరుకున్నాము. మరియు ఆయన ఆజ్ఞలు మనలను సంతోషము వైపుగా నడిపిస్తాయి ఎందుకంటే అవి మనలను యితరుల నుండి, అలాగే స్వనాశనము నుండి దూరంగా నడిపిస్తాయి. దేవునితో వుండే సత్సంబంధంయొక్క జీవితాన్ని, మరియు ఆయన యొక్క కుటుంబంతో, మన కుటుంబం, దృశ్య మరియు అదృశ్య ప్రపంచపు కుటుంబాలు ఒక నూతన ఏదేనుతో, ఆయన రాజ్యములో వుండే సంబంధాన్ని సూచన ప్రాయంగా అవి మనకు తెలియజేస్తాయి.

**మన ఉద్ధేశం - ఏదేనును పునరుద్ధరించే దేవుని ప్రణాళికలో మనమందరము పాలిభాగస్థులం :-**

దేవుని కుటుంబంలో సభ్యత్వం ఒకే ఒక్క షరతుతో యిమిడి వుంది : దైవములందరికి దేవుడైన వ్యక్తి, యేసుక్రీస్తుగా మనయొద్ధకు వచ్చిన దేవుని యందు దృఢమైన విశ్వాసమును కలిగియుండుటమే. ఆ సభ్యత్వం కేవలం అద్భుతమైన ధన్యతలను స్పష్టమైన ఉద్ధేశాన్ని కూడా దయచేస్తుంది.

దేవుని కుటుంబంలో వున్న సభ్యులు పనిని కలిగివున్నారు: దేవుని యొక్క మంచి పరిపాలనను భూమి మీద పునరుద్ధరించడానికి మరియు ఆయన కుటుంబం యొక్క సభ్యత్వాన్ని విస్తరింపజేయటానికి దేవుని యొక్క ప్రతినిధులముగా వున్నాం. అపొస్తులుల కార్యములు 2వ అధ్యాయములో ప్రారంభించబడిన గొప్ప తిరోగమనము అనగా సంఘము యొక్క ప్రారంభము, క్రీస్తు యొక్క శరీరమును, ప్రభువు తిరిగి వచ్చేంత వరకు ముందుకు తీసుకువెళ్ళే దేవుని సాధనములుగా వున్నాము. మొదటి ఏదేనులో పతనం తర్వాత మానవుల ద్వారా దుర్మార్గం ఒక అంటువ్యాధిలా ఎలా వ్యాపించిందో, అలాగే అంటువ్యాధి సోకిన అదే ప్రజల ద్వారా సువార్త అనేది ఒక విరుగుడు ఔషదములాగ వ్యాపించాలి. సృష్టి ప్రారంభము నుండి తన కుటుంబంతో భూమి మీద నివసించాలి అనే మార్పులేని దేవుని ప్రణాళికను, అన్ని దేశముల కొరకైన ఆయన ప్రేమను, దైవములందరికి దేవుడుగా వున్న వ్యక్తిని గూర్చిన సత్యమును తీసుకొని వెళ్ళే సాధనములుగా మనం వున్నాము. ఏదేను మరలా ఉనికిలోనికి వస్తుంది.

ప్రతి సంవత్సరం ప్రపంచపు ఖండములన్ని దూరంగా జరుగుతున్నాయి అనేది సైన్సు చెప్పే వాస్తవం. కాని ఈ ఖండాల కదలిక యొక్క అభివృద్ధిని మానవ భావాలు గుర్తించలేకపోతున్నాయి. అది జరిగినపుడు మాత్రమే మనకు తెలుసు ఎందుకంటే వాస్తవముల తర్వాత మనం చేయగలిగే పరిశీలనను బట్టి. అలాగే యిది దేవుని రాజ్యము యొక్క స్థిరమైన, నిరంతరమైన పురోగతితో కూడా వుంటుంది. అంధకార శక్తులు, దైవముల యొక్క రాజ్యములు రోజు రోజుకు ఎలా కుచించుకుపోతున్నాయో మన కంటితో మనం చూడలేము లేకా వారియొక్క పరిపాలనలో వున్న ఒక్కొక్కరిని సువార్త ఎలా విడిపిస్తుందో మనం చూడలేము. కాని యిది ఖచ్చితంగా వేరుచేయలేని సత్యం.

ఈ దృశ్యంలో మనల్ని మనం చూసుకున్నప్పుడు గ్రహించవలసిన బలమైన అంశం ఏమనగా జరిగే కార్యములను మనం చూడలేకపోయినా, దేవుడు మాత్రం తన ప్రణాళిక కొరకు యింకా పనిచేస్తున్నాడు. మానవ చరిత్ర యొక్క కార్యాలలో మరియు మన యొక్క జీవితాలలో దేవుని యొక్క జ్ఞానమైన సహాయమును విశ్వసించకుండా, అదృశ్య ప్రపంచం నందు విశ్వాసముంచుటను మనం నిజాయితీగా ప్రస్తావించలేము. మనం ఉద్ధేశ పూర్వకంగా  జీవించాలని అనగా ఆయన యొక్క అదృశ్య హస్తాన్ని మరియు అదృశ్య ప్రతినిధులు ఆయన పట్ల మరియు మనకు కూడా యదార్థంగా వున్నారనే విశ్వాసముతో మనం జీవించాలని దేవుడు కోరుకుంటున్నాడు (హెబ్రీ 1:14) వారు మన పరిస్థితులలో జోక్యం చేసుకుంటున్నారని, తద్వారా, మనము కలసి , దేవుని యొక్క లక్ష్యమైన సార్వత్రిక ఏదేనును ఆపకుండా ముందుకు తీసుకెళ్ళగలరని విశ్వసించాలి.

రాజ్యము కొరకైన ఒకరి యొక్క మార్గములో మనమందరము ప్రధానమైన వారము మరియు ఆ రాజ్యము కొరకు పోరాడే వారముగా వున్నాము. అంధకార రాజ్యపరిపాలనలో వున్న ప్రజలను కలిసికోవడానికి ప్రతిరోజు మనకు శక్తి యివ్వబడుతుంది మరియు పరిపూర్ణత లేని ఈ ప్రపంచంలో కష్టతరమైన మన లక్ష్యాన్ని, మన ఉద్ధేశాన్ని నెరవేర్చుకోవడానికి, ఒకరినొకరు ప్రోత్సహించుకొనే అవకాశాలు యివ్వబడుతున్నాయి. అవి ఎలా, ఎందుకు అనే విషయాలు మనకు ఎప్పటికి తెలియకపోయినా, మనం చేసే ప్రతి పని మరియు చెప్పే ప్రతి మాట పరిగణలోనికి తీసుకొనబడుతున్నాయి. కాని మన పని చూడటం కాదు, చేయడం. విశ్వాసముతో నడుచుకోవడం అనేది నిర్ణయాత్మకమైనదే కాదు కాని, అది ఉద్ధేశముతో కూడుకున్నది.

# క్షమాపణ ప్రార్థన

**క్షమాపణ ప్రార్థన: ఒక విలువ కలిగిన బహుమానం**

జీవితంలో ఏదో ఒకచోట ఈ క్షమాపణ ప్రార్థనను మనమందరము వెతుకుతున్నాము. క్షమాపణ అనేది విలువ గలిగిన బహుమానం దానిని సులభంగా సంపాదించుకోలేము. సులభంగా యివ్వలేం కూడా. క్షమాపణ అనేది జీవితానికి అవసరమైనది. అది గత తప్పిదాల నుండి మనకు విడుదల యిస్తుంది. క్షమించడం కొరకే యేసుక్రీస్తు భూమి మీదకి వచ్చి మానవాళి కొరకు మరణించాడు.

**క్షమాపణ ప్రార్థన: యేసుక్రీస్తు ద్వారా సాధ్యమయింది :-**

క్షమాపణ ప్రార్థన అనేది దేవుని వరకు అర్పించబడిన ప్రార్థన. ప్రత్యక్షంగా మనం ఒకరినొకరు బాధ పెట్టినప్పటికి, మన యొక్క అపరాధములన్ని చివరికి దేవున్ని బాధిస్తున్నాయి. యిది ఎలా సాధ్యం అని మీరు ఆశ్చర్యపోవచ్చు. విశ్వాన్ని చేసిన సర్వశక్తిమంతుడైన సృష్టికర్తన మన యొక్క తప్పిదాలు ఎలా బాధిస్తాయి? వాటి గురించి దేవుడు పట్టించుకుంటాడా? ఆదికాండం 6వ అధ్యాయంలో, మానవులు ఒకరిపట్ల ఒకరు చేసిన తప్పిదములన్నిటి ద్వారా దేవుడు ఎలా సంతాపపడ్డాడో మనం చూడగలము: "నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి, తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను" (ఆది 6:5-6).

అన్ని తెలిసిన వానిగా, చెడుతనము అనే ఆలోచనను బట్టి కూడా దేవుడు సంతాపపడుతున్నాడు. అయితే, చివరికి క్షమాపణ కూడా దేవుని దగ్గర నుండే రావాలి. ఏది ఏమైనప్పటికి, తన యొక్క న్యాయమును బట్టి, క్షమాపణ అనేది ఉచితంగా యిచ్చేది కాదు. దేవుడు నీతిమంతుడైన తీర్పరి కాబట్టి ప్రతి తప్పిదము కూడా లెక్కచెప్పబడాలి. మన స్థానంలో, కల్వరి దగ్గర, సిలువ మీద యేసుక్రీస్తు మరణించాడు కాబట్టి బహుశా మన పాపములు క్షమించబడవచ్చు. ఆయన శ్రమ మన అపరాధములకు తగ్గ మూల్యం చెల్లించింది. "యిది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము" (మత్తయి 26:28).

ఆయన ప్రేమలో, మన మనసాక్షి అవమానం నుండి మరియు తీర్పు నుండి విడుదల పొందాలని దేవునికి తెలుసు. పాపక్షమాపణ అనేది మనకు గొప్ప అవసరత అని ఆయనకు తెలుసు. ప్రేమ యొక్క చివరి కార్యములో, మన యొక్క తప్పిదములను బట్టి దేవుడు శ్రమను అనుభవించడం మాత్రమే కాదు, దాని యొక్క పర్యవసానములకు కూడా బాధ అనుభవించాడు తద్వారా మనం పాపం చేసినప్పుడల్లా మనకు క్షమాపణ దయచేయబడుతుంది. అయితే మనం చేయాల్సిందల్లా క్షమాపణ అనే ఆయన యొక్క ఉచిత బహుమానమును అంగీకరించడమే.

**క్షమాపణ ప్రార్థన : క్షమాపణ కొరకు దేవున్ని అడగండి:**

బాధింపబడిన ఆత్మను ఓదార్చడానికి క్షమాపణ ప్రార్థన కోసం ఈ వెబ్‌పేజీలో చూచి బహుశా మీరు పొరబడివుండవచ్చు. లేకా మిమ్మల్ని తీవ్రంగా బాధపెట్టిన మరొకరిని క్షమించటానికి మీరు కష్టపడుతున్నారు. యేసుక్రీస్తును తన ప్రభువుగా మరియు రక్షకునిగా అంగీకరించిన వారికందరికి క్షమాపణ ఉచితంగా యివ్వబడింది. మన తప్పులను మనం గుర్తించి, క్షమాపణ అడిగినట్లయితే, ప్రశ్నలేమి అడగకుండా దేవుడు మనలను క్షమిస్తాడు:

"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును" (1యోహాను 1:9).

స్వభావరీత్యా, మనం యేసును తృణీకరిస్తే, క్షమాపణ అనే దేవుని బహుమానమును మనం తృణీకరించినట్టే. నిజానికి దేవునితో సమాధానపడుటకు మనకు యిష్టం లేదని చెప్తున్నాము. (1యోహాను 1:10). దేవుని నుండి క్షమాపణ అంగీకరించకపోవడం, మన యొక్క వ్యక్తిగత స్వతంత్రత అయినప్పటికి, ఈ జీవితము యొక్క ముగింపులో మనం చేసిన పాపములన్నిటికి మనం లెక్క అప్పజెప్పాలి. నీతో సమాధానపడాలి అనేది దేవుని యొక్క ప్రగాఢమైన కోరిక. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడను నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహను 3:16). నిజముగా క్షమించబడాలని నీవు ఆశపడినట్లయితే, యేసు ఏమి చెప్పాడో దాని గూర్చి ఆలోచించు మరియు నిజాయితీగా ఆయనను ప్రభువుగా మరియు రక్షకునిగా అంగీకరించు. తద్వారా నీవు క్షమించబడతావు. మరియు నీ జీవితంలో మార్పుతో కూడిన పనిని దేవుడు ప్రారంభిస్తాడు.

**క్షమాపణ ప్రార్థన: నూతన జీవితమును పొందుకుంటుంది :-**

క్షమాపణ ప్రార్థన మనకు ఒక నూతన నిరీక్షణను మరియు నూతన ప్రారంభాన్ని యిస్తుంది. మన పాపములన్ని దేవునిచే తుడిచి వేయబడుతాయి. "నేను వారి దోషముల విషయమై దయకలిగి, వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనను" (హెబ్రీ 8:12).

నీవు పాపివని నీవు అర్థం చేసుకొన్నట్లయితే, మరియు పాపములను విమోచించడానికి వచ్చిన ఒకే ఒక్క వ్యక్తి యేసుక్రీస్తు అని నీవు విశ్వసించినట్లయితే, ఖచ్చితంగా క్షమాపణ ప్రార్థనను నీవు అర్థం చేసికొంటావు. యిక్కడ ప్రశ్న ఏంటంటే–ఈ ప్రార్థనను చేయడానికి నీవు సిద్ధముగా వున్నావా? దేవుని యొక్క బహుమానముగా యివ్వబడిన ఆయన కుమారుడైన యేసుక్రీస్తును స్వీకరించడానికి నీవు సిద్ధముగా వున్నావా? అలా అయితే, యేసుక్రీస్తునందు విశ్వాసముంచు, నీ పాపములకు మారుమనస్సు పొందు, మరియు అయనను ప్రభువుగా చేసికొని మిగిలిన నీ జీవితమంతా ఆయనకు అప్పగించు:

"తండ్రీ, నేను నీ ఆజ్ఞలను పాటించలేదు మరియు నా యొక్క పాపములు నీ నుండి నన్ను దూరపరిచాయని నేను తెలుసుకొన్నాను. నేను నిజముగా పశ్చాతాపపడుతున్నాను మరియు నాపాత పాపపు జీవితము నుండి మరలుకొని నీవైపుకు తిరగాలని ఆశపడుతున్నాను. దయచేసి నన్ను క్షమించు, మరలా పాపము చేయకుండా వుండుటకు నాకు సహాయం చేయుము. నీ కుమారుడైన యేసుక్రీస్తు నా పాపముల కొరకు మరణించి, మృతులలోనుండి తిరిగిలేచాడని, జీవిస్తున్నాడని, మరియు నాప్రార్థన వింటున్నాడని నేను విశ్వసిస్తున్నాను నా జీవితమునకు ప్రభువుగా ఉండమని, ఈ రోజునుండి నా హృదయంలో పరిపాలించమని యేసును ఆహ్వానిస్తున్నాను. నీకు విధేయత చూపించేలా నాకు సహయం చేయుటకు నీ యొక్క పరిశుద్ధాత్మను పంపుము. మరియు మిగిలిన నా జీవితమంతా నీ చిత్త ప్రకారం చేయుటకు నీ పరిశుద్ధాత్మను పంపుము. యేసు నామములో ప్రార్థిస్తున్నాను : ఆమెన్".

"మీరు మారు మనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతి వాడు యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు". (అ.కా 2:38).

ఈ రోజున యేసును స్వీకరించడానికి నీవు నిర్ణయించుకున్నట్లయితే, దేవుని యొక్క కుటుంబంలోనికి నీకు స్వాగతం. యిప్పుడు, ఆయనను దగ్గరగా సమీపించేకొలది, కొన్ని నిర్ణయాలను పాటించమని బైబిల్ సెలవిస్తుంది.

1) క్రీస్తు ద్వారా ఆజ్ఞాపించబడిన ప్రకారము బాప్తీస్మము పొందాలి.

2) క్రీస్తునందు నీ యొక్క నూతన విశ్వాసమును గూర్చి యితరులకు ప్రకటించు.

3) ప్రతిరోజు దేవునితో సమయాన్ని గడపాలి. ప్రతిరోజు దేవునికి ప్రార్థించడం మరియు ఆయన వాక్యంను చదవడం అలవాటుగా చేసుకోవాలి. నీ విశ్వాసాన్ని వృద్ధి పొందించుకుని మరియు బైబిల్‌ను అర్థం చేసుకొనుటకు సహాయం చేయమని దేవున్ని అడగండి.

4) యేసును వెంబడించే యితరులతో సహవాసం కలిగివుండండి. నీ ప్రశ్నలకు సమాధానం చెప్పి బలపరిచే విశ్వాస సంబంధమైన స్నేహితుల సమూహంతో సంబంధం కలిగివుండండి.

5) దేవున్ని నీవు ఎక్కడ ఆరాధించగలవో ఆ స్థానిక సంఘాన్ని కనుగొని అక్కడికి వెళ్ళండి.

ఈరోజున యేసుయొక్క అనుచరుడిగా మారతావా? మీ సమాధానం అవునా, కాదా చెప్పండి.

నీవు యింతకు ముందు నుండే యేసు యొక్క అనుచరుడిగా వున్నావా?

నీవు ఏమి ఆలోచిస్తున్నావు?

మనమందరము పాపము చేసి దేవుని తీర్పును కోరుకుంటున్నాము. తండ్రియైన దేవుడు, తన అద్వితీయ కుమారుని పంపి ఆయన యందు విశ్వాసముంచేవారిని ఆతీర్పు నుండి తప్పించాడు. యేసుక్రీస్తు, సృష్టికర్త మరియు నిత్యుడగుదేవుని కుమారుడు, పాపము లేని జీవితమును జీవించాడు, మనలను ప్రేమించి, మన పాపముల కొరకు మరణించాడు, మనము పొందవలసిన శిక్షను ఆయన భరించాడు, పాతిపెట్టబడ్డాడు, మరియు లేఖనాను సారముగా మృతులలోనుండి తిరిగి లేపబడ్డాడు. ఈ సత్యాన్ని నమ్మి నిజముగా నీ హృదయములో విశ్వసించి, యేసుక్రీస్తును మాత్రమే నీ రక్షకునిగా స్వీకరించి, "యేసుక్రీస్తు ప్రభువు" అని నీవు ప్రకటించినట్లయితే, నీవు రక్షించబడతావు, మరియు తీర్పు నుండి తప్పించబడి పరలోకములో దేవునితో నిత్యత్వాన్ని గడుపుతావు.

నీ స్పందన ఏమిటి?

అవును, ఈ రోజున యేసును వెంబడించడానికి నేను తీర్మానం చేసుకున్నాను.

అవును, నేను యేసును యింతకుముందు నుండి వెంబడిస్తున్నాను.

నాకు యింకా కొన్ని ప్రశ్నలు వున్నాయి.

# రచయిత నుండి కోరిక

"పరలోక సంబంధమైనది" అనునది నా యొక్క విద్యా సంబంధమైన పుస్తకానికి పూర్తి నిర్వచనం. అదృశ్య ప్రపంచం : బైబిల్ యొక్క అదృశ్య ప్రపంచపు సార్వత్రిక కోణమును తిరిగి సంపాదించుకొనుట (LEXHAM PRESS, 2015) అదృశ్య ప్రపంచం అనే పుస్తకము ఇంగ్లీషు భాషలో AMAZON.Com లో అందుబాటులో వుంది.

పరలోక సంబంధమైనది అను ఈ పుస్తకం మీ ఆత్మీయ స్థితిని బలపరుస్తుంది అని నేను ఆశపడుతున్నాను. అనేకమంది హృదయ పూర్వకముగా సహాయము చేసిన దానిని బట్టి ఈ పుస్తకమును అందించగలుగుతున్నాను. యింకా ఎక్కువగా యిటువంటి సమాచారమును ఉచితముగా అందించగలుగుటకు మీ విరాళములను miqlat.org కు లేకా nakedbible.org కు పంపగలరు.

యింకా ఎక్కువ బైబిల్ సిద్ధాంతాల కొరకు, drmsh.com అనే మా వెబ్‌సైట్‌ను దర్శించగలరు, మరియు nakedbible podcast.com అనే మా వెబ్‌సైట్ ద్వారా మా ప్రసంగాలను వినగలరు. "naked bible" అనే పేరు ఆధునిక ఆచారాల ద్వారా, సంఘుశాఖల ద్వారా, మరియు యితర మత అంశాల నుండి బహిర్గతం చేయబడకుండా వున్న బైబిల్ బోధలను బోధించాలనే నా ఆశక్తిని తెలియజేస్తుంది. Biblical theologyను ప్రజలకు పరిచయం చేయడానికి సైన్సు ఫిక్షన్‌ను కూడా వ్రాస్తున్నాను. అది మీరు నా వెబ్‌సైట్‌లో చూడగలరు. నా యొక్క నవలలు (ప్రస్తుతం ది ఫేక్‌డ్ అండ్ యిట్స్ సీక్వెల్, ది పోర్టెంట్) ఆమెజాన్. కామ్ ద్వారా ఆంగ్లంలో అందుబాటులో వున్నాయి.